ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం
: fb.com/vaartha Digital
Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem
23-2-2026 సోమవారం సంపుటి: 32 సంచిక: 23 పేజీలు: 16 వెల: 6.50

ట్రంప్ రిసార్ట్‌లో కాల్పులు: ఆగంతకుడు హతం 2లో

భారత్-యుఎస్ వాణిజ్య చర్చలకు బ్రేక్ 5లో

తగ్గనున్న వంటనూనె ధరలు!

ముడి నూనెలపై దిగుమతి సుంకం 10శాతానికి తగ్గింపు

కేంద్రం నిర్ణయం

మే 31 నుంచి అమలులోకి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22: దేశీయ అవసరాలకు గాను దిగుమతి చేసుకుంటున్న వంటనూనెలపై దిగుమతి సుంకాలను ప్రస్తుతం ఉన్న 20 శాతంనుంచి పదిశాతానికి తగ్గించాలని కేంద్రం నిర్ణయించింది. బేసిక్ కస్టమ్స్ డ్యూటీని వంటనూనెలు అంటే పామాయిల్, సోయాబీన్, సన్‌ఫ్లవర్ వంటి ముడినూనెలపై ఈ సుంకాలు తగ్గిస్తోంది. తగ్గించిన సుంకాలు వెంటనే అమలులోకి వస్తాయని అంచనా.

వ్యవసాయ మౌలిక వనరుల అభివృద్ధి సెస్ కింద, సాంఘిక సంక్షేమ సర్‌ఛార్జి మొత్తం దిగుమతి సుంకాలు ఇప్పటి వరకూ 27.5శాతంగా ఉన్నాయి. ఇకపై 16.5శాతంగా ఉంటాయని తేలింది. పసుపు బఠాణీలు, శెనగల పైనా కూడా దిగుమతి సుంకాలు విధించి స్థానిక రైతులకు మేలుచేసే విధంగా నిర్ణయించింది. కేంద్ర బడ్జెట్‌లో ఈ అన్ని ఉత్పత్తులను తగ్గిస్తామని కూడా ప్రకటించారు. వ్యక్తిగత అవసరాలకు వినియోగించే అన్ని వనరులపైనా దిగుమతి సుంకాలు 20 నుంచి 10శాతానికి తగ్గించనున్నట్లు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో తెలిపిన సంగతి తెలిసిందే. పునర్‌వ్యవస్థీకరించిన సుంకాలన్నీ కూడా వచ్చే మేనెల ఒకటవ తేదీనుంచి అమలులోకి వస్తాయని కేంద్రం ప్రకటించింది. ఇప్పటి వరకూ ఈ బఠాణీలపై 30శాతం సుంకాలు విధించింది.

ఇపుడు తగ్గిస్తున్న సుంకాలు దిగుమతి వ్యాపారులకు మేలుచేస్తాయని పేర్కొంటున్నారు. పప్పుదినుసులు ఎక్కువగా మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌లలో పండిస్తుంటారు. ఈ సుంకాల ప్రభావం రైతులపైనా ఉంటుందని అంచనా.

దేశం పరువు తీయొద్దు

ఎఐ సదస్సులో కాంగ్రెస్ మురికి రాజకీయాలు

కాంగ్రెస్ పార్టీ సైద్ధాంతికంగా దివాలా తీసింది

సీటు ఆక్రమించుకోండంటూ మహిళా ఎంపీలను పంపినంత మాత్రాన మీరు ప్రధాని కాలేరు

రాహుల్‌గాంధీపై ప్రధాని మోడీ ఘాటు విమర్శలు

కాంగ్రెస్‌ను విమర్శించిన ఇండియా కూటమి భాగస్వాములకు మోడీ ధన్యవాదాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22: కృత్రిమ మేధ భవిష్య త్తుపై ప్రపంచ స్థాయి చర్చలు జరుగుతున్న వేదికను కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తమ రాజకీయ నిరసనలకు వేదికగా మార్చు కున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అంతర్జా తీయ ప్రతినిధులు, టెక్ దిగ్గజాలు పాల్గొ న్న ఈ సదస్సులో కాంగ్రెస్ కార్యకర్తలు షర్ట్‌లెస్ (చొక్కాలు లేకుండా) నిరసనలు చేపట్టడంపై మోడీ అసహనం వ్యక్తం చేశారు. ప్రపంచం ముందు దేశం పరువు తీస్తున్నారని, భారతదేశం గ్లోబల్ టెక్ హబ్‌గా ఎదుగుతున్న తరుణంలో, ఇటు వంటి చర్యలు దేశ ప్రతిష్ఠను దిగజార్చు తాయని ఆయన మండిపడ్డారు. సదస్సు ను కాంగ్రెస్ తన మురికి రాజకీయాలకు వాడుకుందని ప్రధాని మోడీ విమర్శిం చారు. ప్రపంచం మొత్తం భారతదేశం వైపు ఆశగా చూస్తోందని, మన యువత మేధస్సును చూసి గర్విస్తోందని ప్రధాని మోడీ చెప్పారు. కానీ విపక్షాలు మాత్రం ఇలాంటి గొప్పవేదికలపై బాధ్యతా రహి తంగా వ్యవహరిస్తూ దేశ అభివృద్ధికి అడ్డుపడుతున్నాయని విచారం వ్యక్తం చేశారు. ఎఐ వల్ల ఉద్యోగ అవకాశాలు దెబ్బతింటాయని, లేదా నిర్దిష్ట అంశా లను లేవనెత్తుతూ కాంగ్రెస్ శ్రేణులు చొక్కాలు తీసి వినూత్న నిరసనకు దిగాయి. అయితే, టెక్నాలజీ సదస్సులో ఇటువంటి ప్రదర్శనలు అప్రస్తుతమని బీజేపీ వర్గాలు వాదిస్తున్నాయి. ఈ సమ్మిట్ కేవలం ఒక సమావేశం కాదని, ఇది భారతదేశాన్ని ఎఐక్యాపిటల్‌గా నిలబెట్టే ప్రయత్నమని బీజేపీ నేతలు, ప్రభుత్వ పెద్దలు అంటున్నారు. వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించే మార్గం ఇదని భవిష్యత్తు తరాలకు ఉపాధి కల్పించే దిశగా వేసిన అడుగు అని వాళ్లు చెప్పుకొస్తున్నారు. ఇలాంటి వేదికల్లో భారత పరువు నిలపాల్సిన ప్రతిపక్షాలు, విశ్వవేదికల సాక్షిగా స్వదేశపరువు తీసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.

ఎఐ సదస్సులో ఆ రెండు ఆవిష్కరణలు

ప్రపంచ నేతలను ఆశ్చర్యపరిచాయి

జంతువుల చికిత్సకు, పురాతన గ్రంథాల సంరక్షణ కోసం ఎఐ వినియోగం: మన్‌కీ బాత్‌లో ప్రధాని 5లో

సిఎం చంద్రబాబు, కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి బిసి జనార్దన్ రెడ్డి సమక్షంలో ఆదివారం డిజిటల్ భారత్ నిధి- ఎపి ప్రభుత్వం మధ్య ఎంఒసి దృశ్యం

యేడాదిన్నరలో ప్రతి ఇంటికీ హైస్పీడ్ ఇంటర్నెట్

టెక్నాలజీతో పౌర సేవలు సులభతరం

అంతర్జాతీయ స్థాయి విజ్ఞానాన్ని గ్రామీణ ప్రాంతాలకు చేరేలా చూడాలి

ఎఐతో మరిన్ని ఉద్యోగాలు వచ్చేలా యువతలో నైపుణ్యం పెంచుతున్నాం

ఇన్నోవేషన్లకు ఎపి టెస్ట్ బెడ్

గత ప్రభుత్వం ఫైబర్ నెట్ వ్యవస్థను నాశనం చేసింది

రూరల్ డిజిటల్ కనెక్టివిటీపై జరిగిన ఎంఒసి కార్యక్రమంలో సిఎం చంద్రబాబు

గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ కనెక్టివిటీ పెంచేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య కీలక సహకార ఒప్పందం

5 లక్షల ఇళ్లకు ఫైబర్ కనెక్షన్లు ఇచ్చే లక్ష్యంతో ఎపిలో అమెండెడ్ భారత్ నెట్ ప్రాజెక్ట్

సిఎం చంద్రబాబు- కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా సమక్షంలో ఎంఒసి

విజయవాడ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త ప్రతినిధి: ఏడాదిన్నర కాలం లో రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ హైస్పీడ్ ఇంటర్నెట్ అందు బాటులో ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. అమెండెడ్ భారత్ నెట్ ప్రాజెక్టులో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో హైస్పీడ్ ఇంటర్నెట్‌ను అందించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. టెక్నాలజీ ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరవేయాలంటే ప్రతి ఇంటికీ డిజిటల్ కనెక్టివిటీ ముఖ్యమని సిఎం వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ కనెక్టివిటీ పెంచేలా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఆదివారం సిఎం క్యాంప్ కార్యాలయంలో కీలక సహకార ఒప్పందం కుదిరింది.సుమారు 5లక్షల గ్రామీణ ప్రాంతాల్లోని ఇళ్లకు ఫైబర్‌కనెక్షన్లు అందించే లక్ష్యంతో అమెండెడ్ భారత్ నెట్ ప్రాజెక్ట్‌ఎబిఎన్‌పి అమలు చేసేలా ఒప్పందం కుదుర్చు కున్నారు. ఎపిలో ఎబిఎన్‌పి అమలుకు రూ.2,432

>>2

సునీల్ కుమార్ సస్పెన్షన్ పొడగింపు

విజయవాడ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త ప్రతినిధి: ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్ సస్పెన్షన్ పొడిగిస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆల్ ఇండియా సర్వీసెస్ రూల్స్ 1969 లోని రూల్ 3 ప్రకారం ఈ నిర్ణయం తీసుకుంది. క్రిమినల్ కేసు పూర్తి లేదా పదవీ విరమణల ఏది ముందైతే అప్పటి వరకు సస్పెన్షన్ కొనసా గుతుంది. సునీల్‌కుమార్‌పై ఇప్పటికే పలు కేసులు నమోదయ్యాయి. ప్రభుత్వ అనుమతి లేకుండా విదేశీ పర్యటనలకు వెళ్లడం, వైకాపా హయాంలో అప్పటి ఎంపీ, ప్రస్తుత డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజును వేధించిన కేసుతో పాటు అగ్రిగోల్డ్‌నిధుల దుర్వినియోగం వ్యవహారంలో సునీల్‌కుమార్‌పై ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యం లో గతంలో ప్రభుత్వం ఆయన్ను సస్పెండ్ చేసింది.

టెక్నాలజీ పెరిగినా

డాక్‌సేవక్‌లకు తిరుగు లేదు

దేశానికి కీలకమైన లాజిస్టిక్స్ వ్యవస్థ డాక్ సేవక్‌లే

ఎలక్ట్రిక్ సైకిళ్లు ఇచ్చి వారికి మరింత సదుపాయం కల్పించాలి

డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే దేశంలో డబుల్ స్పీడ్‌తో అభివృద్ధి 2లో

గుంటూరులో గ్రామీణ డాక్ సేవక్ సమ్మేళనంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

ఆదివారం తిరుమల విచ్చేసిన కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు పుష్పగుచ్ఛం అందచేస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు. చిత్రంలో టిటిడి సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి

సేద్యానికి చేయూత

రూ.400కోట్లు నిధులు విడుదల చేయండి

సూక్ష్మసేద్యం విస్తరణ, నీటివనరుల సమర్థ వినియోగానికి సహకరించండి

కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్‌చౌహాన్‌కు రాష్ట్రమంత్రి అచ్చెన్నాయుడు వినతి

తిరుమల,ఫిబ్రవరి 22ప్రభాతవార్తప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయరంగాన్ని మరింత బలోపేతం చేయాలని,సూక్ష్మసేద్యం విస్తరణ నీటివనరుల సమర్థ వినియోగంకు దోహదపడతుందని రాష్ట్రవ్యవసాయశాఖ మంత్రి కె.అచ్చెన్నా యుడు విజ్ఞప్తి చేశారు. కేంద్రం నుండి రావాల్సిన 400 కోట్ల రూపాయలు విడుదల చేయాలని కోరారు. ఆదివారం ఉదయం తిరుమలలో కేంద్రవ్యవ సాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్‌చౌహాన్‌ను రాష్ట్రమంత్రి అచ్చెన్నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో వ్యవసాయ అభివృద్ధి, రైతు సంక్షేమ కార్యక్రమాలు అమలు, కేంద్ర పథకాల సమర్థవంతమైన అమలుచే యడాన్ని కేంద్రమంత్రికి అచ్చెన్నాయుడు వివరించారు. రాష్ట్రంలో రైతులకు మద్దతుగా కేంద్రప్రభుత్వం అందిస్తున్న సహకారం,నిధులు,వివిధ పథకాలు అమలుపై మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రంలో అమలవుతున్న సూక్ష్మ సేద్యం పథకానికి సంబంధించి కేంద్రం నుండి 695కోట్లు >>2

మావోయిస్టు అగ్రనేత

దేవ్ జీ లొంగుబాటు

సెంట్రల్ కమిటీ సభ్యుడు మల్లా రాజిరెడ్డి కూడా

తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయిన మరో 20 మంది మావోలు

ఆసిఫాబాద్ అటవీ ప్రాంతంలో లొంగిపోయినట్లు సమాచారం

ధ్రువీకరించిన చత్తీస్‌గఢ్ డిప్యూటీ సిఎం విజయ్ శర్మ

నేడు మీడియా ఎదుట ప్రవేశపెట్టనున్న తెలంగాణ పోలీసులు?



మల్లా రాజిరెడ్డి(ఫైల్)

హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: మావోయిస్టు విముక్త్ భారత్ కోసం కేంద్రం చేబట్టిన ఆపరేషన్ గడువు మార్చి 31వ తేదీ దగ్గర పడుతున్న వేళ మావోయిస్టు పార్టీకి మరోసారి భారీ ఎదురు దెబ్బ తగిలింది. ఆ పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శిగా వున్న తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీతో పాటు అగ్రనేతలు మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, నర్సింహా రెడ్డి అలియాస్ గంగన్న సహా 20 మంది తెలంగాణ పోలీసుల ఎదుట ఆదివారం లొంగిపోయినట్లు తెలిసింది. మావోయిస్టుల ఏరి వేతకు ఛత్తీస్‌ఘడ్, తెలంగాణ సరిహద్దులో గల కర్రెగుట్టల్లో కేంద్ర బలగాలు మరో సారి భారీగా కూంబింగ్ చేబట్టిన క్రమంలో వీరంతా తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయేందుకు సంప్రదింపులు జరుపుతున్నట్లు వార్తలు వస్తున్న వేళ ఆసిఫా బాద్ అటవీ ప్రాంతంలో తెలంగాణ పోలీసుల ఎదుట ఆయుధాలతో లొంగిపోయినట్లు సమాచారం. అయితే వీరి లొంగుబాటును >>2

ఉగ్ర కుట్ర భగ్నం

8 మందిని పట్టుకున్న ఢిల్లీ పోలీసులు

తమిళనాడులోని తిరుప్పూర్‌లో ఆరుగురు, బెంగాల్‌లోమరో ఇద్దరు అరెస్టు 2లో

అరెస్టయిన వారిలో బంగ్లాదేశ్ పౌరులు

ఐఎస్ఐ, బంగ్లాదేశ్ లింకులు

దర్యాప్తు కోసం ఢిల్లీకి తరలింపు

నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

10,57,312 మంది విద్యార్థులు, 1,537 కేంద్రాలు ఏర్పాటు 2లో

ఒక్క నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ

గంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని అధికారుల సూచన

23-2Pg2exHNWMJQE.qxd:23-2Pg2exHNWMJQE.qxd 1/1/02 6:18 AM Page 1

మావోయిస్టు అగ్రనేత దేవ్‌జీ లొంగుబాటు

>> తెలంగాణ పోలీ సులు ధృవీకరించక పోగా ఛత్తీస్‌ఘడ్ డిప్యూటీ సిఎం విజయ్ వర్మ ధృవీకరించడం గమనార్హం. కాగా లొంగిపోయిన మావోయిస్టులను సోమ వారం హైదరాబాద్‌లో మీడియా ఎదుట ప్రవేశపెట్టనున్నారని తెలిసింది. మరో వైపు దేవ్‌జీ లొంగు బాటుపై సోదరుడి కుమార్తె సుమ బావోద్వేగంతో కూడిన లేఖను మీడియాకు విడుదలచేశారు. మావోయిస్టుల లొంగుబాట్లు కొనసాగుతూనే వున్నాయి. ఇప్పటికే ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఎపిలతో పాటు తెలంగాణలో పదుల సం ఖ్యలో నక్సలైట్లు ఆయుధాలతో లొంగిపోతుండడం తెలిసిందే. ఈ ఏడాది మార్చి ఆఖరుకు దేశంలో నక్సలైట్లు లేకుండా చేయడం లక్ష్యంగా ఎంచుకున్నట్లు కేంద్రం ప్రకటించి అందుకు అనుగుణంగా నక్సల్స్‌కు పట్టున్న ఛత్తీస్‌ఘడ్‌లో వేల సంఖ్యలో కేంద్ర బల గాలతో కూంబింగ్ నిర్వహిస్తుండడం విదితమే.

ఈ క్రమంలో ఛత్తీస్‌ఘడ్‌తో పాటు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లతో పాటు ఎపి లోనూ ఎన్‌కౌంటర్లు జరిగి పదుల సంఖ్యలో నక్సలైట్లు మరణిం చారు. ఇదే సమయంలో రెండు వేల మంది వరకు లొంగి పోయారు. లొంగిపోయిన వారిలో అగ్రనేతలు పలువురు వుండగా ఎన్‌కౌంటర్లో మరణించిన వారిలో హిడ్మా సహా పలువురు కీలక నేతలున్నారు. అజ్ఞాతంలో వున్న నక్సలైట్ల కోసం కేంద్ర బల గాలతో పాటు ఆయా రాష్ట్రాల పోలీ సులు గాలింపు జరుపుతున్న వేళ మావోయిస్టు పార్టీలో మిగిలిన ఐదారు మంది అగ్రనేతలు దేవ్‌జీ, రాజిరెడ్డి, నర్సింహా రెడ్డి తదితరులు లొంగిపో యేందుకు సిద్ధంగా వున్నారని, ఇందుకోసం మధ్యవర్తులతో మాట్లాడుతున్నట్లు వారం రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఒక దశలో వీరంతా హైదరా బాద్‌లో లొంగిపోయారని ప్రచారం జరిగింది. అయితే వీరంతా ఆసిఫాబాద్ అడవుల్లో తెలంగాణ పోలీసులకు లొంగి పోయారని తెలిసింది.

రెండు నెలల క్రితం ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన 40 మంది నక్సలైట్లు ఆసిఫాబాద్ అడవుల్లో తెలంగాణ పోలీసులకు లొంగిపోవడం తెలిసిందే. వీరంతా ఛత్తీస్ ఘడ్ నుంచి ఆసిఫాబాద్ అడవుల్లో రాగా ఇక్కడి పోలీసులు అడువులోకి తీసు కున్నట్లు స్థానికులు తెలిపారు. అయితే వీరంతా లొంగిపోయారని మ రుసటి రోజు డిజిపి కార్యాలయంలో మీడియా సమావేశంలో డిజిపి సహా ఇతర ఉన్నతాధికారులు తెలిపారు. తాజా లొం గుబాటు కూడా ఇదే తర హాలో జరిగిందని సమాచారం. వీరి లొంగుబాటులో ఛత్తీస్‌ఘడ్ క్రైం దళం అధికారులు తెలంగాణ పోలీసులకు సహకరించినట్లు తెలిసింది. కాగా లొంగిపోయిన నక్సలైట్లలో పలువురు అనారోగ్యంతో వుండడంతో ఆదిలాబాద్‌లో ఓ రహస్య ప్రాంతంలో వుంచి, వైద్యం, ఆహారం అందిస్తున్నట్లు తెలిసింది. వీరు కోలుకున్న తరువాత సోమవారం నాడు హైదరాబాద్‌లో మీడియా ఎదుట ప్రవేశపెట్టే వీలుందని తెలిసింది. కాగా దేవ్‌జీ స్వస్థలం జగిత్యాల జిల్లా కోరుట్ల. తెలంగాణలో నక్సల్స్ ఉద్యమంలో ఆయన అనేక హోదాలో పనిచేశారు. పార్టీ కార్యదర్శిగా వున్న నంబాళ్ల కేశవరావు ఎ దురు కాల్పుల్లో చని పోయాక దేవ్‌జీ కేంద్ర కమిటీ కార్యదర్శిగా నియమితులయ్యారు. మరోవైపు అజ్ఞాతంలో వున్న నక్స లైట్లు వెంటనే లొంగిపోవా లని డిజిపి శివధర్ రెడ్డి కోరడం తెలిసిందే. రెండేళ్ల కాలంలో 588 మంది నక్సలైట్లు లొంగిపోయారని ఆయన తెలిపారు.

నిజమేనని ఛత్తీస్‌ఘడ్ డిప్యూటీ సిఎం వెల్లడి: కాగా, మావోయిస్టు పార్టీ కార్యదర్శి దేవ్‌జీ సహా ఇతర అగ్రనేతలు లొంగిపోవడంపై తెలంగాణ పోలీసులు ధృవీకరించడం లేదు. ఇదంతా అవాస్తవమని వారు చెబుతున్నారు. అయితే ఛత్తీస్‌ఘడ్ డిప్యూటీ సిఎం విజయ్ వర్మ మాత్రం మావోయిస్టు పార్టీ కార్యదర్శి దేవ్‌జీ సహా ఇతర అగ్రనేతలు లొంగిపోవడం నిజమేనని తెలిపారు. వారంతా తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయినట్లు తమకు సమాచారం వుందని రాయ్‌పూర్‌లో తెలిపారు. మావోయిస్టుల ఏరివేతలో ఇది కీలక ముం దడుగుగా ఆయన అభివర్ణించారు. నక్సలైట్లు ఎక్కడ లొంగి పోయినా ఒకటేనని ఆయన తెలిపారు. వచ్చే మార్చి నెలాఖరుకు నక్సలైట్లను ఏరివేస్తామన్న కేంద్ర లక్ష్యం కచ్చితంగా నెరవేరు తుందని ఆయన తెలిపారు.

దేవ్‌జీ లొంగుబాటుపై సోదరుడి కుమార్తె బావోద్వేగ పోస్ట్

ఇదిలావుండగా మావోయిస్టు అగ్రనేత దేవ్‌జీ లొంగపోయారన్న వార్తపై ఆయన సోదరుడి కుమార్తె సుమ ఆదివారం సోషల్ మీడియాలో బావోద్వేగంతో కూడిన పోస్ట్ వుంచడంతో పాటు మీడియాకు లేఖ విడుదల చేశారు. దేవ్‌జీ రాకకోసం తమ కుటుం బం ఎంతో కాలంగా ఎదురు చూస్తుందని, ఇది దశాబ్దాల నిరీక్షణగా ఆమె తెలిపారు. తన కొడుకు ఎప్పటికైనా తిరిగి రావాలని వృద్ధ తల్లిదండ్రుల ఆశ అని సుమా తెలిపారు. దేవ్‌జీ తనకు పెదనాన్న అవుతాడని, ఇప్పటి వరకు చూడలేదని, ఆయనను చూసేందుకు ఆసక్తిగా వున్నానని సుమా తెలిపారు. దేవ్‌జీ మాకు కొండంత ధైర్యమని ఆమె వెల్లడించారు. ఇంత కాలం అడవిబాట పట్టిన పెదనాన్న జనజీవన స్రవంతిలోకి రావడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు ఆమె తెలిపారు.

ఉగ్ర కుట్ర భగ్నం

తమిళనాడు, బెంగాల్‌లో పోలీసుల దాడులు

ఆరుగురు బంగ్లా టెర్రరిస్టుల సహా ఎనిమిది మంది అరెస్టు

హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: దేశ రాజధాని ఢిల్లీలో విధ్వంసం సృష్టించేందుకు పాక్ ఉగ్రవాద సంస్థ ఐఎస్ఐ సహకారంతో బంగ్లా ఉగ్రవాదులు పన్నిన కుట్రను ఢిల్లీ పోలీసులు భగ్నం చేశారు. ఈ సందర్భంగా తమిళనాడు, బెంగాల్‌లో నిర్వహించిన దాడుల్లో ఎనిమిది మంది ఉగ్ర వాదులు అరెస్టయ్యారు. వీరిలో ఆరుగురు బంగ్లాదేశీయులు వుండగా ఇద్దరు స్థానికులు కావడం గమనార్హం. ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం సంద ర్భంగా ఢిల్లీలో ఖలిస్థాన్ ఉగ్రవాదులకు అనుకూలంగా, కాశ్మీర్ పాక్‌దేనంటూ ఢిల్లీలోని పలు మెట్రో స్టేషన్‌లలో రెచ్చగొట్టే విధంగా పోస్టర్లు వెలిశా యి. ఖలిస్తాన్ కోసం ఢిల్లీలో విధ్వంసం సృష్టిస్తామని అందులో వుండంతో దీనిపై వున్న కుట్రను చేధించేందుకు రంగంలో దిగిన ఢిల్లీ పోలీసులు మె ట్రో స్టేషన్లలో వున్న పోస్టర్లను స్వాధీనం చేసుకుని పరిశీలించగా ఇందులో పాక్ ఉగ్రవాదుల హస్తం వున్నట్లు తేలింది. పాక్ ఉగ్రవాద సంస్థ ఐఎస్ఐ సహకారంతో బంగ్లాకు చెందిన ఉగ్రమూకలు ఈ దాడులకు కుట్ర పన్నినట్లు తేలింది. వీరంతా తమిళ నాడు, బెంగాల్‌లో తలదాచుకున్నట్లు నిర్ధారణ అయ్యాక శనివారం రాత్రి ఢిల్లీ ప్రత్యేక బృందం పోలీసులు రెండు రాష్ట్రాలలో మెరుపుదాడులు నిర్వహించారు. తమిళనాడులోని తిరుప్పూరులో గల ఓ గార్మెంట్ పరిశ్రమలో పనిచేస్తున్న ఆరుగురు ఇందులో భాగస్వాములుగా తేలడంతో వారిని అరెస్టు చేశారు. వీరంతా పాక్‌కు అనుకూలంగా జీహా దిని ప్రోత్సహించడం, ఖలీస్తాన్‌కు మద్దతు తెలపడం చేస్తున్నట్లు తేలింది. పట్టుబడ్డ ఉగ్రవాదులను మిజనూర్ రహమాన్ (33), మహమ్మద్ సపెట్ (35), ఒమర్ (32), మహమ్మద్ లిటన్ (40), మహమ్మద్ జగీత్ (40), మహమ్మద్ ఉజల్ (29)గా గుర్తించారు. వీరిని స్థానిక మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచి పిటి వారంట్‌పై వెంటనే ఢిల్లీకి తరలించారు. వీరు బంగ్లాదేశీయులు కాగా బెంగాల్‌కు చెందిన ఇద్దరి సహకారంతో నకిలీ ఆధార్ కార్డు లు, ఐడి కార్డులతో భారతీయులుగా చలామణి అవుతూ తమిళనాడులో ఉద్యోగం చేస్తున్నారు. వీరి వద్ద ఎనిమిది సెల్‌ఫోన్లతో నాటు 16 సిం కా ర్డులు, కొంత ఉగ్రవాద సాహిత్యం పట్టుబడింది. వీరికి సహకరించిన బెంగాల్‌కు చెందిన మరో ఇద్దరిని కూడా అరెస్టు చేశారు. బంగ్లాదేశీయులు ఎ ప్పటి నుంచి భారత్‌లో వుంటున్నారనే దానిపై విచారణ చేస్తున్నారు.

హైస్పీడ్ ఇంటర్నెట్

>> కోట్ల మేర నిధుల విడుదలకు కేంద్ర ప్రభుత్వం అంగీకరిం చింది. ఎబిఎన్‌పి కోసం ఆంధ్రప్రదేశ్ భారత్‌నెట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (ఎపిబిఐఎల్) పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌పివి ఏర్పాటు చేసింది. డిజిటల్ భారత్ నిధిరాష్ట్ర ప్రభుత్వం పరస్పర అంగీకారంతో నిధులు సమకూర్చి ప్రాజెక్టు అమలు చేసేలా చర్యలు తీసుకోనున్నారు. సిఎం చంద్రబాబు, కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి బిసి జనార్దన్ రెడ్డి సమక్షంలో డిజిటల్ భారత్ నిధి- ఎపి ప్రభుత్వం మధ్య ఎంఒసి కుదుర్చుకున్నారు. డిజిటల్ భారత్ నిధి అడ్మినిస్ట్రేటర్ శ్యామల్ మిశ్రా, రాష్ట్ర ఐ అండ్ ఐ శాఖ స్పెషల్ సీఎస్ ఎంటీ కృష్ణబాబు ఎంఒసిపై సంతకాలు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ ఇన్‌ఫ్రా బలోపేతం, గ్రామ పంచా యతీలకు బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీని అందించేలా సహకార ఒప్పం దం చేసుకున్నారు. త్వరితగతిన అనుమతులు, మౌలిక సదుపా యాల కల్పన, క్షేత్ర స్థాయి సమన్వయానికి పూర్తి సహకా రం అందించేలా రాష్ట్ర ప్రభుత్వం సహకరించనుంది. రాష్ట్రవ్యాప్తంగా 13,426 గ్రామ పంచాయతీల్లో ప్రాజెక్టు అమలు చేసేలా ప్రణాళికలు రూపొందించారు. 1,692 ఫేజ్-1 పంచాయతీల్లోని నెట్ వర్క్ అప్ గ్రేడ్ చేయడం, 11,254 ఫేజ్-2లోని గ్రామాల డిజటల్ కనెక్టివిటీని పూర్తి చేయడం, ఇక కొత్తగా ఏర్పడిన 480 గ్రామ పంచాయతీలకు కనెక్టివిటీ ఇచ్చేలా చర్యలు తీసుకోవడం వంటి వాటిపై ఈ ఎబిఎన్‌పి ప్రాజెక్టుతో పని చేయనుంది. 3,942 గ్రామాల్లో డిమాండ్ ఆధారంగా లాస్ట్ మైల్ కనెక్టివిటీ పెంచే అంశంపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. డిజిటల్ కనెక్టివిటీ ద్వారా డిజిటల్ గవర్నెన్స్, ఆన్‌లైన్ విద్య, టెలిమెడిసిన్, డిజిటల్ చెల్లింపులు, ఈగవర్నెన్స్ వంటి సేవలను మరింత బలోపేతం చేసేలా ప్రభుత్వం ప్రణాళికలను రూపొందించింది. ఈ సహకార ఒప్పందం కార్యక్రమం సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "తొలిసారి ముఖ్యమంత్రి అయినప్పుడు బాండ్ విడ్త్ పెంచమని బిఎస్ఎన్ఎల్‌ను అడిగాను. పెంచిన బ్యాండ్ విడ్త్‌తో టెలికా న్ఫరెన్స్, వీడియో కాన్ఫరెన్సులు పెట్టేవాడిని. టెలికం రంగంలో సంస్కరణలు తీసుకురావాలని నాటి ప్రధాని వాజ్‌పేయిని కోరాను. అప్పట్లో జాతీయ స్థాయిలో కమిటీ వేస్తే టెలికం రంగంలో సంస్కరణలు చేపట్టాలని నివేదిక ఇచ్చాం. ఆ తర్వాత దేశవ్యా ప్తంగా డిరెగ్యులేషన్ అమల్లోకి వచ్చింది. భారతదేశంలో డిజిటల్ విప్లవానికి, డిజిటల్ కనెక్టివిటీ ప్రధాని మోడీ, కేంద్ర మంత్రి జ్యోతి రాదిత్య సింధియా చక్కగా పని చేస్తున్నారు" అని ముఖ్యమంత్రి అన్నారు.

చక్కటి వ్యవస్థను నాశనం చేశారు: "2014-19 మధ్య కాలంలో ఫైబర్ నెట్ వ్యవస్థను ఏర్పాటు చేశాం... కరెంట్ పోల్స్‌పై ఫైబర్ కేబుల్స్ వేసి కనెక్టివిటీ కల్పించాం. 9.78 లక్షల ఇళ్లకు ఫైబర్ నెట్ కనెక్షన్లు ఇచ్చాం. ఆ తర్వాత 2019లో వచ్చిన ప్రభుత్వం ఫైబర్ నెట్ వ్యవస్థను ఇబ్బందుల్లోకి నెట్టింది. గత ప్రభుత్వం దురుద్దేశ్యంతో చేసిన నిర్వాకం వల్ల కనెక్షన్ల సంఖ్య 3.80 లక్షలకు పడిపోయింది. ఇప్పుడు మళ్లీ కేంద్ర సహకారంతో డిజిటల్ కనెక్టివిటీని పెంచుతాం. వికసిత్ భారత్ 2047 దిశగా అడుగులు వేయడానికి ఈ చర్యలు ఉపకరిస్తాయి. ఏఐ క్వాంటం టెక్నాల జీలకు ప్రధాని చాలా ప్రాముఖ్యత ఇస్తున్నారు. అందుకే ఢిల్లీలో ఏఐ ఇంపాక్ట్ సదస్సు నిర్వహించారు. ఏఐ ఇంపాక్ట్ సదస్సుకు వివిధ దేశాల నుంచి దిగ్గజ కంపెనీలకు చెందిన ప్రముఖులు వచ్చారు. గ్లోబల్ నాలెడ్జిని గ్రామీణ ప్రాంతాలకు అందుబాటులోకి తీసుకురావాలంటే బ్యాండ్ విడ్త్ పెరగాలి... దానికి కేంద్రం సహకరిస్తోంది. డిజిటల్ కనెక్టివిటీ ఉంటే ప్రజలకు సేవలు కూడా చాలా సులువుగా అందుతాయి. వాట్సాప్ ద్వారా 900కు పైగా ప్రభుత్వ సేవలు అందిస్తున్నాం. టెక్నాలజీతో పట్టాదార్ పాస్ పుస్తకాలను ముద్రించి భద్రత కల్పిస్తున్నాం. భూ రికార్డులకు బ్లాక్ చైన్ టెక్నాలజీతో సెక్యూర్టీ కల్పిస్తున్నాం. టెక్నాలజీని అనుసంధానించి ప్రజారోగ్య రంగంలో సంజీవని ప్రాజెక్టు అమలు చేయబోతున్నాం. ఏఐ సహకారంతో విద్య, వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నాం. వివిధ ఏఐ అప్లికేషన్లను అందుబాటులోకి తెస్తాం. ఏఐతో ఉద్యోగాలు పోవడం కాదు.. ఉద్యోగాలు క్రియేట్ అయ్యేలా యువతలో నైపుణ్యం పెంచుతున్నాం" అని సిఎం చంద్రబాబు చెప్పారు.

నెంబర్1 స్థానం దక్కించుకునే సత్తా బిఎస్ఎన్ఎల్‌ది

"టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో... ఇతర దేశాల కంటే భారతదేశం చాలా ముందుంది. భారతదేశంలో బ్రాండ్ న్యూ టెక్నాలజీ అందుబాటులో ఉంది. కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా నేతృత్వంలో బిఎస్ఎన్ఎల్ నెంబర్1 నెట్ వర్క్ అవుతుందనే నమ్మకం ఉంది. బిఎస్ఎన్ఎల్ సంస్థకు ఆ కెపాసిటీ ఉంది. గూగుల్ డేటా సెంటర్ ఎపికి రాబోతోంది... విశాఖ నుంచి ఇతర దేశాలకు సబ్ సీ కేబుళ్ల ద్వారా డేటాను పంపే పరిస్థితి వస్తుంది. ఎపిలో 5 లక్షల మంది వర్క్ ఫ్రం హోం ద్వారా పని చేస్తున్నారు. పారిశ్రామిక విప్లవాన్ని భారతదేశం అందు కోలేకపోయింది. సర్వీస్ రంగాన్ని అందుకున్నాం అభివృద్ధి చెందు తున్నాం. ఎపిలో చాలా ప్రముఖ సంస్థలు, జిసిసిలు వస్తున్నాయి. వన్ ఫ్యామిలీవన్ ఏఐ ఎక్స్‌పర్ట్ అనే విధానాన్ని ప్రజల్లోకి తీసు కళ్తున్నాం. ఐబిఎంటిసిఎస్ఎల్ అండ్ టి కన్సార్షియంతో దేశంలో తొలిసారి క్వాంటం కంప్యూటర్ తెస్తున్నాం. వచ్చే రెండు మూడే ళ్లల్లో క్వాంటం కంప్యూటర్లను అమరావతి నుంచి ఉత్పత్తి చేయా లని ఆలోచన చేస్తున్నాం. బ్యూరోక్రసీ కూడా ఏఐలో నైపుణ్యం పెంచుకోవాలి. టెలికాం, టెక్నాలజీ రంగంలో ఎలాంటి ప్రయోగాలు చేయాలన్నా... టెస్ట్ బెడ్‌గా ఉండేందుకు ఎపి సిద్ధం" అని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఫైబర్ నెట్ ఎండి గీతాంజలి శర్మ, బిఎస్ఎన్ఎల్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

విజయవాడ.ఫిబ్రవరి 22.ప్రభాతవార్తప్రతినిధి:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు 2026 సోమవారం ఫిబ్రవరి 23 నుంచి ప్రారంభం కానున్నాయి. పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ మేరకు ఇప్పటికే హాల్ టికెట్లు కూడా ఇంటర్ బోర్డు..విడుదల చేసింది.ఆయా తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ పరీక్షలు జరగనున్నాయి. పరీక్ష కేంద్రాల్లోకి విద్యార్థులను ఉదయం 8.30 గంటల నుంచి అనుమతిస్తారు. పరీక్షల ప్రారంభ సమయానికి ఒక్క నిమిషం ఆలస్యమైన హాలులోకి అనుమతించరు.ఈ నిబంధన కచ్చితంగా అమలు చేస్తారు.సోమవారం నుంచి ఫస్ట్ ఇయర్ పరీక్షలు, మంగళవారం నుంచి సెకండ్ ఇయర్ విద్యా ర్థులకు పరీక్షలు మొదలవుతాయి.రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఏడాది ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పరీక్షలకు మొత్తం 10,57,312 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఇక ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 1,537 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రతి పరీక్ష కేంద్రంలో మంచినీటితోపాటు విద్యుత్, టాయిలెట్లు వంటి తదితర మౌలిక సదుపాయాలు విద్యార్థుల సౌకర్యార్థం కల్పించినట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి పి రంజిత్ బాషా ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 144 అమలు చేయనున్నట్లు వివరించారు. అలాగే పరీక్షలు మరింత పారదర్శంగా జరిగేందుకు పరీక్ష గదుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాని, పటిష్ట నిఘాలో పరీక్షలు జరుగుతాయని అన్నారు. మరోవైపు పరీక్షల పర్యవేక్షణకు జిల్లా పరీక్ష కమిటీలు, ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్లు తనిఖీలు చే స్తాయని తెలిపారు. ఇంటర పరీక్షలు ఫిబ్రవరి 23 నుంచి మార్చి 24వ తేదీ వరకు జరగనున్నాయి. మార్చి 3న జరగాల్సిన సెకండ్ ఇయర్ మ్యాథ్‌మెటిక్స్,సివిక్స్ పేపర్లు మార్చి 4కి, మార్చి 20న జరగాల్సిన ఫస్ట్ ఇయర్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, లాజిక్ పేపర్లు మార్చి 21కి మార్చిన సంగతి తెలిసిందే. ఈ మేరకు విద్యార్థులు, తల్లిదండ్రులు, కాలేజీలు గమనించాలని, తదనుగుణంగా పరీక్షలకు సిద్ధమవ్వాలని ఇప్పటికే బోర్డు సూచించింది కూడా. మార్చి 3న హోలీ, మార్చి 20 రంజాన్ పండగ సెలవుల నేపథ్యంలో ఈ మార్పు లు చేసింది. మిగిలిన పరీక్షలు యథాతథంగా గతంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే జరుగుతాయి. పరీక్షలు రాసే విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అ దనపు బస్సు సర్వీసులు నడపనుంది. ఈ మేరకు ఆర్టీసీని కోరినట్లు విద్యాశాఖ తెలిపింది. విద్యార్థులు ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించబోమని స్పష్టం చేసింది. చివరి నిమిషంలో గందరగోళానికి గురికాకుండా గంట ముందే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. సెల్‌ఫోన్లు, స్మార్ట్‌వాచ్‌లు,కాలిక్యులేటర్లు వంటి ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించబోమన్నారు. పరీక్షలకు సంబంధించి ఇతర సందేహాలు, సమస్యలకు 1800-425-1531 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా విద్యార్థులు ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సంప్రదించవచ్చని సూచించారు.

టెక్నాలజీ పెరిగినా డాక్‌సేవక్‌లకు తిరుగులేదు

గుంటూరు, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త ప్రతినిధి: దేశంలో అత్యంత కీలకమైన లాజిస్టిక్స్ వ్యవస్థగా డాక్ సేవక్‌లు సేవలందిస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. టెక్నాలజీ పెరిగినా, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ లాంటి సాంకేతికత అందు బాటులోకి వచ్చినా డాక్ సేవక్‌ల స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరని సిఎం స్పష్టం చేశారు. గుంటూరులో నిర్వహించిన గ్రామీణ డాక్ సేవక్ సమ్మేళన్ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు జ్యోతిరాదిత్య సింధియా, పెమ్మసాని చంద్రశేఖర్‌తో కలిసి ముఖ్యమంత్రి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా తపాలా శాఖలో ఉత్తమ ప్రతిభ కనబ రిచిన పోస్ట్ మాస్టర్‌లను సన్మానించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ "గ్రామీణ డాక్ సేవకుల సేవలు చిరస్మరణీయం. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకూ పార్సిల్ వెళ్లాలంటే డాక్ సేవకుల వల్లే సాధ్యం. నేను చదువుకునే రోజుల్లో ఏ పని కావాలన్నా తపాలా వ్యవస్థపైనే ఆధార పడేవాళ్లం. గతంలో అతిపెద్ద కమ్యూనికేషన్ వ్యవస్థ పోస్టల్ సేవలే. పార్సిళ్లు, మనీ ఆర్డర్ల కోసం పోస్ట్ మ్యాన్ ఎప్పుడు వస్తారా అని ఎదురు చూసే పరిస్థితి. టెలీ కమ్యూనికేషన్ రంగంలో సంస్కరణలు రావాలని బలంగా కోరుకున్నాం. నేడు 4జీ సేవలు అందు బాటులోకి వచ్చినందుకు గర్వపడుతున్నాం. భారతీయ తపాలా శాఖకు ఉన్నంత నెట్‌వర్క్... మరే దేశంలోనూ ఏ పోస్టల్ సంస్థకు లేదు. మనకు స్వాతంత్రం రాక ముందు నుంచే బలంగా ఉన్న వ్యవస్థల్లో భారతీయ తపాలా శాఖ ఒకటి. దేశ స్వాతంత్ర్య పోరాటంలో పరోక్షంగా కీలక పాత్ర పోషించిన ఘనత పోస్టల్ శాఖకు ఉంది. దేశంలో 1.64 లక్షలకు పైగా పోస్టాఫీసులు ఉంటే, అందులో 90 శాతం గ్రామాల్లోనే ఉన్నాయి. ఇందులో దాదాపు 2.7 లక్షల గ్రామీణ డాక్ సేవకులు పనిచేస్తున్నారు. మన రాష్ట్రంలో 9,100కు పైగా పోస్టాఫీసుల ద్వారా 17,000కు పైగా గ్రామీణ డాక్ సేవక్‌లున్నారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందంటే అందుకు డాక్ సేవకులే కారణం. 33శాతం మేర డిబిటి ద్వారా ఆర్థిక

ఆదివారం గుంటూరులో ఉత్తమ డాక్ సేవక్‌లకు ప్రశంసాపత్రాలు అందచేస్తున్న సిఎం చంద్రబాబు. చిత్రంలో కేంద్రమంత్రులు జోతిరాధిత్య సింధియా, పెమ్మసాని

సాయం డాక్ సేవకుల ద్వారానే జరడం అభినందనీయం. బ్యాంకింగ్ సేవలు, బీమా సేవలు, డిబిటి అను సంధాన సేవలు, డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు డాక్ సేవకుల ద్వారానే అందుతున్నాయి. వికసిత్ భారత్, స్వరాంధ్ర సాధనకు డాక్ సేవకులు వెన్నెముక" అని సిఎం చంద్రబాబు అన్నారు.

డాక్ సేవకులకు ఎలక్ట్రికల్ సైకిళ్లు: "డాక్ సేవకుల గౌరవం పెంచేలా కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా పనిచేస్తున్నారు. జ్యోతిరాదిత్య తండ్రి మాధవరావ్ సింధియాతో కలిసి పని చేశాను. విశాఖలోని గాజువాకలో ఒక ప్రాంతానికి సింధియా పేరుంది. త్వరలోనే ఆ ప్రాంతాన్ని జ్యోతిరాదిత్య సందర్శించాలని కోరుతు న్నాను. టెక్నాలజీ ఎంత పెరిగినా మానవత్వంతో పని చేసిది డాక్ సేవకులే. వారి కోసం కేంద్ర మంత్రి డ్రెస్ కోడ్‌ను డిజైన్ చేశారు. డాక్ సేవకులకు ఎలక్ట్రికల్ సైకిళ్లు కూడా ఇవ్వాలని ఈ సందర్భంగా కేంద్రమంత్రిని కోరుతున్నా. దీనివల్ల పొల్యూషన్ బెడద ఉండదు. డాక్ సేవక్‌లు విధులు నిర్వహించటంలోనూ చక్కగా ఉపయోగపడుతుంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

డబుల్ ఇంజన్ సర్కార్‌తో డబుల్ స్పీడ్‌లో అభివృద్ధి

"ఆనాడు టెక్నాలజీని ప్రమోట్ చేశాను. తాను రూపొందించిన విజన్ కారణంగా దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయం తెలంగాణ నుంచి వస్తోంది. 2047 నాటికి మన దేశం నెంబర్ వన్‌గా ఉండాలనే లక్ష్యంతో ప్రధాని మోడీ పనిచేస్తున్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారుతో డబుల్ స్పీడ్‌లో అభివృద్ధి జరుగుతోంది. 20 నెలల్లో సంక్షేమం అందించాం. అభివృద్ధి పరుగులు పెట్టిస్తున్నాం. సుపరిపాలనకు నాంది పలికాం. వాట్సా ప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వ సేవలను పౌరుల ఇంటి వద్దకే అందిస్తున్నాం. గత పాలకులు అమరావతిని స్మశానం, ఎడారి అన్నారు. దేవతల రాజధాని అమరావతి. ప్రపంచం మెచ్చేలా రాజధానిని నిర్మిస్తాం. గడిచిన ఐదేళ్లలో పోలవరాన్ని గోదావరిలో కలిపేశారు. 2027 గోదావరి పుష్కరాలకంటే ముందే గోదావరిని పూర్తి చేసి జాతికి అంకితమిస్తాం. కేంద్ర ప్రభుత్వ సహకారంతో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటు పరం కాకుండా లాభాలబాట పట్టించాం. జనవరిలో రూ.54 కోట్ల లాభాలు ఆర్జించేందుకు ఎన్డీఏ పాలన సామర్థ్యమే కారణం. ఢిల్లీలో జరిగిన ఏఐ సదస్సుకు 80 దేశాల ప్రతినిధులు హాజరయ్యారు. విద్య, వైద్య, వ్యవసాయ రంగాల్లో మన దేశ నూతన ఆవిష్కరణలు చూసి వారంతా ఆశ్చర్యపోయారు. ప్రధాని మోడీ ఆధ్వర్యంలో మంచి కార్యక్రమం నిర్వహిస్తే దేశ పరువు తీసే విధంగా కాంగ్రెస్ అర్థనగ్న ప్రదర్శనలు చేసింది. వారికి ఏఐ తెలీదు. టెక్నాలజీపై అవగాహన లేదు. బ్రాండ్ దెబ్బతీసేలా వ్యవహరించడం మంచి పద్ధతి కాదు" అని ముఖ్యమంత్రి చంద్రబాబు హితవు పలికారు.

ట్రంప్ రిసార్ట్‌లో కాల్పులు: ఆగంతకుడు హతం

ఫ్లోరిడా, ఫిబ్రవరి 22: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యాజమాన్యంలోని ఫ్లోరిడా రిసార్ట్ లో తీవ్ర కలకలం రేగింది. పామ్ బీచ్‌లోని ప్రఖ్యాత మార్‌ఎలాగో ఎస్టేట్‌లోకి షాట్‌గన్, ఇంధనం క్యాన్‌తో చొరబడేందుకు ప్రయత్నించిన ఓ వ్యక్తిని సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు కాల్చి చంపారు. ఈ ఘటన గత అర్ధరాత్రి దాటాక 1:30 గంటల సమయంలో చోటుచేసుకుంది. మార్‌ఎలాగో రిసార్ట్ ఉత్తర గేటు నుంచి ఒక వాహనం బయటకు వస్తుండగా, అదే అదనుగ

23-02Pg3exHMNWJQE.qxd:23-02Pg3exHMNWJQE.qxd 1/1/02 5:53 AM Page 1

అమరావతి కోసం కృష్ణానది వరద పరిరక్ష పనులకు రూ.308.60 కోట్లతో టెండర్లు

రాజంపేట, ఫిబ్రవరి22 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి, కృష్ణా నదికి కుడి ఒడ్డున నేరుగా ఉండడంతో భవిష్యత్తులో వరద ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభు త్వం కీలకమైన నిర్ణయం తీసు కుంది. ఉంది. రాజధాని!!కోర్ సిటీ జోన్‌లో దూరం చాలా తక్కువగా ఉండడం, !!కొత్త రాజధాని ప్రాంతం యొక్క పరిపాలనా, చట్టపరమైన న్యాయ కేంద్రం కృష్ణ నదికి కుడి ఉన్న నేపథ్యంలో వరద పరిరక్షణ పనుల కోసం ప్రపంచ బ్యాంకు ఏడిపి నిధులను కేటాయించింది. ఈ ప్రాంతంలోని కుడి ఒడ్డు ప్రాంతం వరదలకు గురయ్యే చదునైన, సారవంతమైన భూమిని కలిగి ఉండడంవల్ల నివాస ప్రాంతాలకు ముప్పు లేకుండా రక్షి ంచడానికి వరద రక్షణ గోడలను నిర్మించేందుకు అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ తాజాగా 308.60 కోట్ల రూపా యల అంచనా వ్యయంతో టెండర్లను పిలిచింది. రాజధాని నిర్మాణం పనులు భాగంగా ఈ 1 రహదారి ప్రాంతంలో 37వ ప్యాకేజ్ 104.55 కోట్ల తోను, 38వ ప్యాకేజీ 101.74 కోట్ల తోను, 39వ ప్యాకేజీ102.31 కోట్లతోనూ ఎడిసిఎల్ టెండర్లు పిలిచింది. టెండర్లు దాఖలు చేసేందుకు మార్చి 11 వరకు గడువు ఇచ్చారు. ఇదే రోజున టెక్నికల్ బిడ్ ను ఓపెన్ చేస్తారు. అనంతరం ఫైనాన్స్ బిడ్ ఓపెన్ చేసి టెండర్లు ఖరారు చేస్తారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం

- గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా ప్రచురణ

విజయవాడ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త ప్రతినిధి: అసెంబ్లీ ఓటర్ల మదర్ లిస్ట్ (జనవరిఆరంభం -2026), (05ఫిబ్రవరి)వరకు అప్డేట్స్ తప్పనిసరిగా పొందాలని ఏపీ ఎన్నికల సంఘం వెల్లడించింది. ఓటర్లు జాబితా హార్డ్ కాపీలు మండలాల వారీగా డిప్యూటీ ఎంపీడీవోలకు అందజేయాలి. పంచాయతీ కార్యదర్శులు తమ పంచాయతీకి సంబంధించిన ఓటర్లను వెరిఫై చేయాలి. గ్రామ పంచాయతీ వారీగా డాటా ఇన్‌పుట్ షీట్ తయారు చేసి మ్యాపింగ్ చేయాలి. నెట్ ఓటర్స్ సంఖ్య మండల నెట్ ఓటర్స్‌తో సరిపోలాలి ఒక్క ఓటరు కూడా మిస్ కాకూడదు. సాఫ్ట్‌వేర్ లో డాటా ఫీడ్ డోర్ నెంబర్ మరియు విలేజ్ వైస్ సార్టింగ్ చేసి ఫైనల్ ఓటర్ లిస్ట్ తయారు చేయాలి. డోర్ నంబర్ ఎర్రర్ ఉంటే కరెక్ట్ చేసి తిరిగి సార్టింగ్ చేయవచ్చే. సార్టింగ్ సాధ్యం కాకపోతే మాన్యువల్ మ్యాపింగ్ ద్వారా కూడా ఓటర్ లిస్ట్ తయారు చేసే అవకాశం ఉంది. పంచాయతీ రాజ్ యాక్ట్ -1994 సెక్షన్ -11 మరియు జీవో -254 నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి. గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా ప్రచురణ తేదీ:09-03-2026. ఈ సమాచారాన్ని సంబంధిత సిబ్బందితో వెంటనే షేర్ చేయండి.

ఎపి వాటా మేరకే 465 టీఎంసీలు వాడుకున్నాం

- రాష్ట్ర జలవనరుల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ నరసింహమూర్తి

విజయవాడ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రస్తుత నీటి సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ కృష్ణా నది నుంచి 465.66 టీఎంసీలు నీటిని వినియోగించుకుంది. అంటే, మా వాటా మేరకు మాత్రమే తీసుకున్నాం. రెండు రాష్ట్రాల సాగు, తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకున్నాం. ఇంకా ఏపీకి ఉమ్మడి జలాశయాల్లో 40.51 టీఎంసీల నీళ్లు వాడుకునే హక్కు ఉంది అని రాష్ట్ర జలవనరుల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ నరసింహమూర్తి కృష్ణా బోర్డు ఛైర్మన్‌కు లేఖ రాశారు. వరద కాలంలో మళ్లించిన నీటిని లెక్కలోకి తీసుకోకూడదు. ఆ నీటిని లెక్కించినా రాష్ట్ర వాటాగా పరిగణించకూడదు. సాగర్ కుడి, ఎడమ కాలువల కింద సాగు, తాగునీటి అవసరాలకు మే నెలాఖరు వరకు 73.50 టీఎంసీలు నీరు అవసరం అని లేఖలో పేర్కొన్నారు. 2025-26 నీటి సంవత్సరంలో శ్రీశైలం ప్రాజెక్టుకు వరద ప్రవాహం ఆశించిన మేర వచ్చింది. 2025 జూన్ 13 నుంచి నవంబరు చివరి వరకు 2,343 టీఎంసీల జలాలు ఈ రిజర్వాయర్‌కు చేరాయి. జూరాల ప్రాజెక్టు నుంచి ప్రకాశం బ్యారేజ్ వరకు కృష్ణాలో మిగులు జలాలున్న సమయంలో 58 రోజుల పాటు 1513 టీఎంసీలు శ్రీశైలానికి వచ్చాయి. అలా భారీగా వరద పోటెత్తిన సందర్భంలోనే విద్యుత్ కేంద్రం, స్పిల్ వేతో పాటు శ్రీశైలం అన్ని అవుట్ లెట్‌ల ద్వారా నీళ్లు వదిలేశాం. వెరసి, నీటి వనరులను ఉత్తమంగా వినియోగించాం.

కార్యకర్తలకు సొంత ఇల్లులా పార్టీ కార్యాలయం

ప్రజల సేవకు కృతనిశ్చయంతో పనిచేస్తాం

తిరుపతిలో టిడిపి ప్రాంతీయకార్యాలయం భూమిపూజ

తిరుపతి,ఫిబ్రవరి 22ప్రభాతవార్తప్రతినిధి: కార్యకర్తలకు సొంత ఇల్లులా పార్టీ కార్యాలయాన్ని నిర్మించి ,అందుబాటులో ఉండేలా చూస్తామని తెలుగుదేశంపార్టీ నాయకులు ముక్తకంఠంతో తెలిపారు. ప్రజల సేవకు పార్టీ నాయకులు కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. తిరుపతి జిల్లాలో నూతనంగా టిడిపి పార్టీ కార్యాలయం నిర్మాణానికి ఆదివారం ఉదయం ఎంఆర్‌పల్లి అవిలాల మార్గంలోని శ్రీజడెయిరీ సమీపంలో భూమిపూజ నిర్వహించారు. తిరుపతి పార్లమెంట్ జిల్లా అధ్యక్షురాలు పనబాకలక్ష్మి, ప్రధాన కార్యదర్శి దివాకర్‌రెడ్డి, రాష్ట్ర పచ్చదనం సుందరీకరణ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ సుగుణమ్మ, యాదవ సంక్షేమకార్పొరేషన్ ఛైర్మన్ నరసింహయాదవ్, ఎమ్మెల్యేలు బొజ్జలసుదీర్‌రెడ్డి, నెలవల విజయశ్రీ, పార్టీ నాయకులు డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, దంపూరి భాస్కర్, రవినాయుడు, శ్రీధర్‌వర్మ, మన్నెం శ్రీనివాసులు, జెబి శ్రీనివాస్ తదితరులు పాల్గొని శాస్త్రోక్తంగా టిడిపి కార్యాలయానికి భూమిపూజ చేశారు.

త్వరగా భవననిర్మాణం పూర్తిచేసి కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉండేలా చూస్తామన్నారు. శ్రీవారి పాదాలచెంత టిడిపి కార్యాలయం నిర్మించుకోవడంఆనందంగా ఉందన్నారు.

మాజీ ఎంపి బుట్టా రేణుక ఆస్తుల వేలం!

కర్నూలు ఫిబ్రవరి 22 ప్రభాతవార్త ప్రతినిధి: వైసీపీ నాయకురాలు మాజీ ఎంపీ బుట్ట రేణుక ఆమె భర్త నీలకంఠకు చెందిన కోట్ల రూపాయల ఆస్తులను వేలం వేయడానికి ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ నిర్ణయం తీసుకోవడం ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. బుట్ట ఇన్ఫ్రాస్ట్రక్చర్, బుట్ట కన్వెన్షన్ సర్వీసెస్, మేరేడియాన్ ఎడ్యుటెక్ సంస్థల పేరుతో గతంలో వీరు తీసుకున్న 340 కోట్ల రుణం వడ్డీలతో కలిపి ప్రస్తుతం 782 కోట్ల భారీ బకాయిగా మారింది. ఈ బకాయిల వసూలు కోసం వారు తనకబెట్టిన అత్యంత ఖరీదైన ఆస్తులు కూకట్పల్లిలోని మెరీడియన్ స్కూల్ సుమారు 65 కోట్లు బంజారా హిల్స్లోని స్కూల్ భవనం ఫర్నిచర్ కంప్యూటర్లతో పాటు మాదాపూర్ సమీపంలోని ఖానామెట్ లో ఉన్న 725 చదరపు గజాల ఖాళీ స్థలం మరియు ప్రసిద్ధ బుట్టా కన్వెన్షన్ సెంటర్లను మార్చి 24న ఈ వేలం వేయనున్నారు. బుట్టా రేణుక ఒక సాధారణ బిసి సామాజిక వర్గానికి చెందిన మహిళగా రాజకీయాల్లోకి అడుగుపెట్టి ఒక పక్క వ్యాపారవేత్తగా రాణిస్తూనే మరోపక్క వెనుకబడిన వర్గాల ప్రతినిధిగా గుర్తింపు పొందారు. 2014లో వైసీపీ తరఫున కర్నూలు ఎంపీగా గెలిచిన ఆమె ఆ సమయంలో ఆ పార్టీకి ఉన్న బలమైన బీసీ నేతల్లో ఒకరిగా నిలిచారు. రాజకీయాల్లోకి రాకముందే ఆమె కుటుంబం విద్యాసంస్థలు ఇన్ఫ్రాస్ట్రక్చర్ రంగాల్లో భారీగా పెట్టుబడులను పెట్టినప్పటికీ నేడు ఆ ప్రతిష్టాత్మక ఆస్తులన్నీ వేలానికి రావడం ఆమె ఆర్థిక పతనానికి అద్దం పడుతోంది. కోవిడ్ వళ్ళ వ్యాపారాలు దెబ్బ తిన్నాయని రుణాన్ని రీషెడ్యూల్ చేయాలనీ వారు కోరినప్పటికీ నిబంధనల ప్రకారం చెల్లింపులు జరగకపోవడంతో ఎల్ఐసి ఈ కఠిన నిర్ణయం తీసుకుంది. అయితే గతంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఒక బహిరంగ వేదికపై బుట్టా రేణుక సామాజిక వర్గాన్ని ప్రస్తావిస్తూ ఆమె ఆర్థిక స్థితిగతులపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యాయి. ఆమె ఆర్థికంగా అంతంత మాత్రమే అని ఆమె వద్ద పెద్ద ఆస్తులు లేవని జగన్ మాట్లాడటం అప్పట్లో పెద్ద దుమారాన్ని రేపింది వందల కోట్ల వ్యాపారాలు చేస్తున్నా ఒక ఎంపీ స్థాయి మహిలను అలా తక్కువ చేసి మాట్లాడటంపై అప్పట్లో నెటిజన్లో తీవ్రంగా ట్రోల్ చేశారు. కానీ నేడు సీన్ కట్ చేస్తే ఆమె ఆస్తులన్నీ వేలానికి వచ్చి నిజంగానే ఆర్థికంగా రోడ్డున పడే పరిస్థితి రావడం గమనార్హం . నాడు జగన్ ఏదో ఉద్దేశంతో అన్న మాటలు నేడు ఆమె పరిస్థితికి అక్షరాలా సరిపోతున్నాయని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతుంది. రాజకీయంగా జగన్ ఇచ్చిన హామీలను నమ్మి టిడిపిని వీడి తిరిగి వైసిపిలోకి వచ్చిన బుట్టా రేణుకకు ఐదేళ్ల అధికార కాలంలో కనీసం ఎమ్మెల్సీ పదవి కూడా దక్కకపోగా 2024 ఎన్నికల్లో సీటు కూడా నిరాకరించడం గమనార్హం ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు అందకపోవడం లేదా రాజకీయ సహకారం లేకపోవడంతోనే ఈ ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయని ప్రచారం సాగుతోంది. ఒకవేళ ఆమె టిడిపిలోనే కొనసాగి ఉంటే బీసీ కోటాలో కచ్చితంగా మంత్రి అయ్యే వారని జగన్ హామీలు నమ్మి అటు రాజకీయ పదవులు ఇటు వ్యాపార సామ్రాజ్యం రెండిటిని కోల్పోయారని ఆమె అనుచరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రుణాల వ్యహారం ఇప్పటికే నేసీఎల్ టి పరిధిలో ఉండగా మార్చి 24 న జరగనున్న వేళా ఆమె భవిష్యత్తును నిర్ణయించనుంది.

సమస్యలు మా దృష్టికి తీసుకురండి

: డయల్ యువర్ ఎస్పీడిసిఎల్ సిఎండి

తిరుపతి,ఫిబ్రవరి 22ప్రభాతవార్తప్రతినిధి: తిరుపతి ఎస్‌పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయం పరిధిలోని తొమ్మిదిజిల్లాల విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం నేటి ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు "డయల్ యువర్ ఎస్పీడిసిఎల్ సిఎండి కార్యక్రమం" నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని సంస్థ సిఎండి సిఎండి శివశంకర్ లోతేటి స్వయంగా పాల్గొని వినియోగదారుల సమస్యలపై పరిష్కారం చూపుతారు. ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి వినియోగదారులు 8977716661కు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. వినియోగదారులు తమ వద్ద విద్యుత్ సర్వీసు నంబరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని కోరారు. సర్కిల్ స్థాయిలోనూ డయల్ యువర్ ఎస్ఈ సర్కిల్ స్థాయిలో కూడా ప్రతి సోమవారం ఉదయం 8.30 నుండి 9.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని సిఎండి తెలిపారు. జిల్లాస్థాయిలో తమ విద్యుత్ సమస్యలను సూపరింటెండింగ్ ఇంజనీర్ దృష్టికి తీసుకు వచ్చేందుకు వీలుగా వినియోగదారులు తిరుపతి: 8712652679చిత్తూరు: 7993 147979 నెల్లూరు: 08612320427 అన్నమయ్య: 94408 17449కడప: 08562242457 కర్నూలు: 7382614308 నంద్యాల: 73826 18976అనంతపురం: 9154790 350శ్రీసత్యసాయి: 9963707847 సదవకాశాన్ని విద్యుత్తు వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

దేవుడితో రాజకీయం చేసే వైఎస్సార్సీకి గుణపాఠం

- 7 జిల్లాల్లో టిడిపి కార్యాలయాల నిర్మాణం - పార్టీకి కార్యకర్తే అధినేత

- పార్టీ కార్యాలయ నిర్మాణ భూమిపూజలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, ఎంపి దగ్గుమళ్ళ, జిల్లా తెలుగుదేశం అధ్యక్షుడుషణ్ముగరెడ్డిలు

చిత్తూరు, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: తిరుమల శ్రీవారితో రాజకీయం చేస్తున్న ప్రతిపక్ష వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి మరోసారి గుణపాఠం తప్పదని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షణ్ముగంరెడ్డిలు అన్నారు. చిత్తూరు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఆదివారం నూతన జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ నిర్మాణం కోసం జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షణ్ముగంరెడ్డిలు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్, ప్రభుత్వ విప్, జిడినెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ విఎం థామస్, నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్, చిత్తూరు మేయర్ అముద తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి మాట్లాడుతూ సిఎం నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో పని చేయడం సంతోషంగా వుందని, రాష్ట్ర వ్యాప్తంగా మొదటి దశలో ఏడు జిల్లాల్లో నూతన పార్టీ కార్యాలయాల నిర్మాణం చేపట్టాలని పార్టీ అధినేత నిర్ణయించడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టికి కార్యకర్తే అధినేత అని, పార్టీ కార్యకర్తలు, నాయకులకు ఎంపీలు, ఎమ్మెల్యేలు అందుబాటులో వుండటం కోసం జిల్లా కేంద్రంలో నూతన హంగులతో జిల్లా పార్టీ కార్యాలయంను నిర్మిస్తున్నట్లు చెప్పారు. కార్పొరేట్ హంగులతో నిర్మించున్న జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎంపీ, ఎమ్మెల్యేలు, జిల్లా పార్టీ నాయకులకు ఒకొక్క గది నిర్మిస్తున్నామన్నారు.

భూమి పూజ చేస్తున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, ఎంపి దగ్గుమళ్ళ, అధ్యక్షుడు షణ్ముగంరెడ్డి

అలాగే కార్యకర్తలకు సైతం రాత్రి బస చేయడానికి వీలుగా కార్యాలయ నిర్మాణం వుంటుందన్నారు.

ప్రతిపక్ష వైకాపా తన రాజకీయ మనుగడ కోసం ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న కూటమి ప్రభుత్వంపై బురద జల్లుతుందని ధ్వజమెత్తారు.

కేంద్రం సహకారంతో కాణిపాకం ఆలయ అభివృద్ధి : మంత్రి రామ్మోహన్‌నాయుడు

కాణిపాకం,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వ సహకారంతో కాణిపాకం ఆలయాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. ఆయన గుంటూరు మాజీ ఎంపీ గల్లా జయదేవ్‌తో కలసి ఆదివారం కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. కాణిపాకం ఆలయ దర్శనానంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత 25 ఏళ్ళ క్రితంతో పోలిస్తే కాణిపాకం ఆలయం ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. నేడు కాణిపాకం ఆలయం ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్నట్లు తెలిపారు. అయితే పెరుగుతున్న భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయం మరింత అభివృద్ధి చెందాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే మురళీమోహన్ అభ్యర్థన మేరకు కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న ప్రశాంత్ పథకంలో చేర్చి ఆలయాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేస్‌బాబులు కేంద్రంలో మోదీ ఇస్తున్న సహకారంలో రాష్ట్రాన్నా బ్రాండ్ అంబాసిడర్‌గా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. దేశంలోని పెట్టుబడులే కాకుండా ప్రపంచంలో వున్న పెట్టుబడులకు కూడా ఏపీ కేంద్రంగా అభివృద్ధి తయారైందన్నారు. భవిష్యత్తు టెక్నాలజీకి ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రంల వేదికగా తయారైందన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలో ప్రజాపాలన సాగుతోందని, ఇందుకు స్వామివారి ఆశీస్సులు కూడా కావాలని ప్రార్థించినట్లు మంత్రి రామ్మోహన్‌నాయుడు తెలిపారు. కాణిపాకంలో కొనసాగుతున్న భక్తుల రద్దీ కాణిపాకం శ్రీవరసిది వినాయక స్వామి అలయం ఆదివారం కూడా భకు ంతల రద్దీ కొన సాగింది. సాధారణంగా ఆలయంలో వారంతపు రోజులు శని, ఆదివారాలు, వరుస సెలవు రోజుల్లో భారీ స్థాయిలో రద్దీ వుంటుంది. ఈ మేరకు శని,ఆదివారాలు వారంతపు రోజులు కావడం ఆదివారం సెలవు రోజు కావడంతో ఆలయ దర్శనార్థం వివిధ ప్రాంతాల నుండి పెద్దఎత్తున తరలివచ్చారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాలకు చెందిన భక్తులతో పాటు తిరుమల వెళ్ళే భక్తులు కూడా కాణిపాకం స్వామివారి దర్శనార్థం భారీగా తరలి రావడంతో ఆలయంలో తీవ్రస్థాయిలో రద్దీ నెలకొంది. దీనితో ఆలయంలోని క్యూలైన్లుతో పాటు క్యూకాంప్లెక్స్ పూర్తిగా నిండి పోవడంతో స్వామి దర్శనం కోసం ఆలయం వెలుపల బారులు తీరి నిలబడ్డారు. దీనితో భక్తులు గంటల తరబడి స్వామి దర్శనం కోసం వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది.

మంత్రి రామ్మోహన్‌నాయుడు,గల్లా జయదేవ్‌లకు స్వామివారి జ్ఞాపికలను అందజేస్తున్న ఛైర్మన్ ఇఒలు

తిరుమల సమాచారం

26నుండి తెప్పోత్సవాలు

తిరుమల,ఫిబ్రవరి 22ప్రభాత వార్తప్రతినిధి: కలియుగప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవేంకటేశ్వం స్వామి వార్షిక సాలకట్ల తెప్పోత్సవాలు ఈనెల 26వతేదీ నుండి ఐదురోజులు వైభవంగా జరగనున్నాయి. ఇందుకోసం ప్రత్యేకంగా టిటిడి ఇంజనీరింగ్ అధికారులు, నీటివిభాగం అధికారులు బలమైన తండ్లుతో తెప్పను తీర్చిదిద్దారు. నేటి సాయంత్రం పుష్కరిణిలో తెప్పలను ట్రయల్‌రన్ నిర్వహించి సౌకర్యవంతంగా తీర్చిదిద్దనున్నారు .తిరుమలలో శ్రీవారి ఆలయానికి పక్కనే ఉన్న పవిత్రమైన స్వామివారి పుష్కరిణిలో ఐదురోజులు జరిగే ఈ తెప్పోత్సవాలకు టిటిడి అన్ని చర్యలు తీసుకుని ఏర్పాట్లు చేస్తుంది. ఫిబ్రవరి 26వతేదీ గురువారం సాయంత్రం నుండి మార్చి 2వతేదీ సోమవారం వరకు ఐదురోజులపాటు ఉత్సవాలు నిర్వహిస్తారు. ఈ తెప్పోత్సవాలు ప్రతిరోజూ రాత్రి 7గంటల నుండి 8గంటల వరకు ఆలయ పుష్కరిణిలో వేడుకగా నిర్వహిస్తారు. తెప్పోత్సవాల్లో తొలిరోజు సాయంత్రం సీతాలక్ష్మణ ఆంజనేయస్వామి సమేత శ్రీరామచంద్రమూర్తిగా తెప్పలపై పుష్కరిణిలో మూడుచుట్లు తిరిగి రెండవరోజు మూడుచుట్లు, మూడవరోజు ఐదు చుట్లు. నాలుగు,ఐదు రోజుల్లో పలురకాల అలంకరణల్లో మలయప్ప తెప్పలపై విహరి స్తారు. రెండురోజులు సహస్ర దీపాలంకారసేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలు రద్దు చేశారు.

శ్రీవారి దర్శనంతో మనసు ఆనందం లోకక్షేమం కోసం భగవంతుని ఆశీస్సులుండాలి

- కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్‌చౌహాన్

తిరుమల,ఫిబ్రవరి 22ప్రభాత వార్త ప్రతినిధి: అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దివ్యమంగళ రూపం దర్శనంతో మనసు ఆనందంగా ఉందని కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్‌చౌహాన్ విశ్వాసం వ్యక్తం చేశారు. భగవంతుని ఆశీస్సులతో లోకక్షేమంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. భారతదేశం అన్ని రంగాల్లో మరింతగా అభివృద్ధిచెందాలని, ఆ దేవదేవుని కరుణాకటాక్షాలు మెండుగా కలగాలని వేడుకున్నానన్నారు. భారతదేశం అభివృద్ధిని ప్రపంచదేశాలు కూడా గుర్తిస్తున్నాయన్నారు. ఆదివారం ఉదయం ఆలయంలోనికి చేరుకున్న కేంద్రమంత్రి చౌహాన్‌కు టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి, బిజెపి నాయకులు రమేశ్‌నాయుడు, పురుషోత్తంనాయుడు కేంద్రమంత్రి వెంట ఉన్నారు. ఆలయంలోపల శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

వేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నా : మంత్రి అచ్చెన్నాయుడు

తిరుమల,ఫిబ్రవరి 22ప్రభాతవార్తప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు నడుస్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నారని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. చేస్తున్న అభివృద్ధితో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ఆదివారం ఉదయం మంత్రి అచ్చెన్నాయుడు కుటుంబంతో కలసి వేంకటేశ్వర స్వామికి మొక్కులు తీర్చుకుని ఆశీస్సులందుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. ప్రభుత్వ విఫ్ బొలిశెట్టి శ్రీనివాస్ శ్రీవారిని దర్శించుకున్నారు.

అనంతాళ్వార్ జీవితం అందరికీ ఆదర్శప్రాయం: టిటిడి జెఇఒ డాక్టర్ శరత్

తిరుమల,ఫిబ్రవరి 22ప్రభాతవార్తప్రతినిధి: వైష్ణవ భక్తాగ్రేసరుడు, ఆళ్వారులలో అనంతాళ్వార్ జీవితం అందరికీ ఆదర్శప్రాయమని టిటిడి జెఇఒ డాక్టర్ ఎ.శరత్ పేర్కొన్నారు. తిరుమలలోని అనంతాళ్వార్ తోట (పురశైవారితోట) లో అనంతాళ్వార్ 972వ అవతార మహోత్సవాలు ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జెఇఒ డాక్టర్ శరత్ భక్తులనుద్దేశించి మాట్లాడుతూ అనంతాళ్వార్ అవతార మహోత్సవాల్లో పాల్గొనడం తన పూర్వజన్మ సుకృతమన్నారు. భక్తి అంటే ప్రార్థన మాత్రమే కాదని, భక్తి అంటే సేవ అని నిరూపించిన మహానుభావుడు అనంతాళ్వార్ అని కీర్తించారు. 972 సంవత్సరాలుగా అనంతాళ్వార్ వంశీకులు శ్రీవారికి పుష్ప కైంకర్యం చేస్తున్నారని, వారి పరంపర ఎల్లప్పటికీ కొనసాగాలని ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా అనంతాళ్వార్ వంశీకులు నాలాయిర దివ్య ప్రబంధ గోష్ఠిగానం నిర్వహించారు. అనంతరం పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్ స్వామి భక్తులకు అనుగ్రహ భాషణం చేశారు. ఈ సందర్భంగా వేంకటాచల ఇతిహాసమాల, రామానుజులవారి తిరుమల యాత్ర, స్వామి పుష్కరిణి వైభవం, శ్రీ రామాయణ కాలక్షేపం, తిరుమలనంబి - తన్నీరముదు ఉత్సవం, మూలవర్ల తిరుమంజనం - తిరునామం, తిరుమలలో రామానుజ సన్నిధి ప్రతిష్ట, సహస్రనామార్చన వైభవం, తిరుమలలో జీయర్ మఠం స్థాపన, శ్రీవారి సుప్రభాతంఏకాంత సేవ, తిరుమలలో దివ్యప్రబంధ క్రమం, తిరుమలలో పుణ్య తీర్థాలు తదితర అంశాలపై వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన పండితులు ఉపన్యసించారు. ఈ కార్యక్రమంలో అనంతాళ్వార్ వంశస్తులు వేంకట కృష్ణ స్వామి, భరద్వాజస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ట్రెజరీస్, అకౌంట్స్ గెజిటెడ్ ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు కృషి

సంఘం అధ్యక్షుడు కె.రాజకుమార్, కార్యదర్శి డిజె సంపత్ కుమార్

విజయవాడ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ట్రెజరీస్ మరియు అకౌంట్స్ గెజిటెడ్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర స్థాయి కార్యవర్గ ఎన్నికలు ఆదివారం విజయవాడ మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం బాలోత్సవ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రక్రియను ఎన్నికల అధికారి జి.నాగసాయి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ పర్యవేక్షణలో పారదర్శకంగా, సజావుగా నిర్వహించారు. రాష్ట్ర నలుమూలల నుండి హాజరైన గజిటెట్ ఉద్యోగులు ఉత్సాహంగా ప

23-2 pg4.qxd:23-2 pg4.qxd 1/1/02 5:57 AM Page 1

వార్త

బలీయమైన విశ్వాసాలకు, నైతిక సూత్రాలకు కట్టుబడని వారు ఏ పార్టీలో ఉన్నా వారికి ఆ పార్టీకి కూడా క్షేమం కలగదు.

న-ఆండర్సన్

వన్యప్రాణులను కాపాడుకోలేమా?

అటవీ రక్షణకు వేలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా అడవులను ధ్వంసం చేసేవారిని ఉక్కుపాదంతో అణచివేస్తామని అటు కేంద్రపాలకులు, ఇటు ఆయా రాష్ట్రాల పాలకులు ఎన్ని హెచ్చరికలు చేస్తున్నా ఆశించిన ఫలితాలు లభించడం లేదు. అంతకంతకు అటవీ విధ్వంసం పెరిగిపోతున్నది. కొందరు అధికారుల అవినీతి, నిర్లక్ష్యం, వీటన్నింటికి మించి రాజకీయ జోక్యంతో చట్టాలు నిరుపయోగం అవుతున్నాయి. అరణ్యాలను స్మగ్లర్లకు వదిలి కొందరు అధికారులు జనారణ్యాలకే పరిమితం కావడంతో పరిస్థితి అంతకంతకు దిగజారిపోతున్నది. ఒకనాడు దేశంలో కాకులు దూరని కీకారణ్యాలుగా పేరొందిన అరణ్యాలు సైతం మైదానాలుగా మారిపోతున్నాయి. ఈ అటవీ సంపదతోపాటు వీటి ఆధారంగా శతాబ్దాల తరబడి జీవనం సాగిస్తున్న పెద్ద పులులు, చిరుత పులులు, దుప్పులు, అడవి పందులు, ఏనుగులు, ఇలా ఒక్కటేమిటి సమస్త ప్రాణులు వేటగాళ్ల బారినుంచి తప్పించుకోలేక కాలగర్భంలో కలిసిపోతున్నాయి. అడవుల విస్తీర్ణం తగ్గడం, స్మగ్లర్ల కార్యకలాపాలు పెరగడంతో ఈ వన్యప్రాణులకు అటవీ ప్రాంతాల్లో ఆహారం దొరకక జనారణ్యాలపై పడుతున్నాయి. ఇటీవల కాలంలో తెలుగు రాష్ట్రాల్లోకూడా పులులు,ఎలుగుబంట్లు, ఏనుగులు, అడవిపందులు తదితర వన్యప్రాణులు ఎన్నో జనారణ్యంలోకి చొచ్చుకువచ్చి ఆహారం కోసం రైతుల పంటలపై పడుతున్నాయి. శ్రీకాకుళం, విజయనగరం తదితర ఉత్తరాంధ్ర జిల్లాల్లో రాయలసీమలోని చిత్తూరు ప్రాంతంలో అడవి ఏనుగులు పంటలపై దాడిచేస్తున్నాయి. దీంతో ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి సాగు చేసుకున్న పంటలు నోటికి అందుతున్న దశలో వన్యప్రాణులు ధ్వంసం చేస్తుండటంతో పురుగు మందులు, కరెంటు తీగలు పెట్టి కొందరు చంపుతున్నారు. ఇది రాను రాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ఒకనాడు ఆహారం కోసం ఆ తర్వాత సరదాగా ఆరంభమైన వన్యప్రాణుల వేట ఇప్పుడు వ్యాపారంగా మారిపోయింది. ఆదిమానువుని జీవనం వేటతోనే ఆరంభమైనట్లు చరిత్ర చెబుతున్నది. కేవలం తమ ఆకలి తీర్చుకునేందుకే ఆనాటి ఆదిమానవుడు వేటాడేవారని చరిత్ర ఆధారాలు వెల్లడిస్తున్నాయి. రాజుల కాలంలో వేటను సరదాగానో, తమ ప్రతిష్టకోసం కొనసాగించారు. ఆ తర్వాత వేట క్రమేపీ వ్యాపారంగా రూపాంతరం చెందడంతో 1526 నుండి 1857 వరకు వేటజోరుగా సాగినట్లు ఆధారాలున్నాయి. మనదేశానికి బ్రిటిష్ కాలంలో తుపాకులు రావడంతో వేట మరింత సులభం అయింది. దీంతో వన్యప్రాణులతోపాటు ప్రధానంగా పులుల సంఖ్య విపరీతంగా పడిపోయింది. స్వాతంత్ర్యం వచ్చేనాటికి దేశంలో నలభై వేలకుపైగా పులులు ఉండగా, 1972 ప్రాంతానికి మూడువేల వరకు తగ్గిపోయాయి. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే అసలు పులుల జాతితోపాటు మరికొన్ని వన్యప్రాణుల జాతి కూడా ఆనవాళ్లు లేకుండా అంతరించిపోతుందని ఆందోళనలు వ్యక్తం కావడంతో ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ వన్యప్రాణుల సంరక్షణ చట్టాన్ని 1972 సంవత్సరంలో ప్రవేశపెట్టారు. వేటాడటం నిషేధించడంతోపాటు పులుల పెంపుదలకు కొన్ని ప్రత్యేక పథకాలు చేపట్టారు. అందులోభాగంగా దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో ఇరవైమూడు టైగర్ ప్రాజెక్టులను ప్రారంభించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో శ్రీశైలంవల్ల ఒక ప్రాజెక్టు ప్రారంభమైంది. అయినా ఆశించిన మేరకు పెద్దపులుల సంఖ్య పెరగడం లేదని చెప్పొచ్చు. ముఖ్యంగా అడవుల్లో వేట కారణంగా జింకలు,కుందేళ్లు లాంటి వన్యప్రాణుల సంఖ్య తగ్గిపోవడంతో పులులు ఆహారం దొరకక జనారణ్యంలోకి ప్రవేశిస్తున్నాయి. రైతుల పశువులు, గొర్రెలు, మేకలు లాంటి వాటిపై దాడి చేసి చంపుతున్నాయి. దాదాపు ఏడువందల కిలోమీటర్లకుపైగా ప్రయాణించి పెద్దపులి ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రికి చేరుకున్నది. ఆహారం దొరకక పశువులపై దాడి చేస్తున్న దానిని పట్టుకునేందుకు పెద్దఎత్తునే ప్రయత్నం చేశారు. అదృష్టవశాత్తు అది ఒక ఇంట్లోకి దూరడంతో మత్తుతూటాతో పట్టుకొని ముందు జూకు తరలించి ఆతర్వాత అభయారణ్యాలకు పంపారు. ప్రస్తుతం సిద్ధిపేట జనగాం జిల్లాలో మరొక పెద్దపులి తిరుగుతున్నది. దాన్ని పట్టుకునేందుకు గత నెల రోజులుగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇంకా ఒక కొలిక్కి రాలేదు. ఆ ప్రాంతవాసులకు ఈ పులివల్ల ఇబ్బందులు, భయాందోళనలు కలుగుతున్న మాట వాస్తవమేకావొచ్చు. అసలు ఆ పులి ఎందుకు అరణ్యాలను వదిలి వస్తున్నదో ఆలోచించాల్సిన అవసరం ఉంది. అడవులు అంతరించడం, జనసంచారం పెరిగిపోవడం, జంతువుల సంఖ్య తగ్గిపోతుండడంతో ఆ ప్రభావం పులితోపాటు అన్ని వన్యప్రాణులపై పడుతున్నది. ఇప్పుడు వేటకు తుపాకులు కూడా అవసరం లేకుండాపోయింది. మేకనో, గొర్రెనో ఏదో పశువునో ఎరగావేసి దానికి క్రిమిసంహారక మందులు ప్యాకెట్లు కట్టి పులులను మట్టుపెడుతున్నారు.ఒకపక్క అడువులు తగ్గిపోవడం, మరొకపక్క విజృంభించిన విష ప్రయోగాలు, విద్యుత్ కంచెల ఉచ్చులతో వన్యప్రాణులు బలైపోతున్నాయి. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. అవసరం అనుకుంటే చట్టాన్ని సవరించి మరింత కట్టుదిట్టంగా అమలు చేయాలి. అడవులను పర్యవేక్షించాల్సిన అధికారుల కార్యాలయాలు, పరిధులు నగరాలకే పరిమితం చేయకుండా ఆయా ప్రాంతాలకు తరలించాలి. వన్యప్రాణులను కాపాడేందుకు త్రికరణశుద్ధిగా అన్ని స్థాయిల్లోనూ ప్రయత్నాలు జరగాలి. ఇందులో స్వచ్ఛంద సంస్థలు కూడా పాలుపంచుకోవాలి.

ఎన్నికల్లో ఏదీ మహిళా సాధికారత?

చట్టబద్ధమైన రిజర్వేషన్లతో మహిళలకు ఒనగూడాల్సిన రాజకీయ ప్రయోజనాలు ఆచరణలో ప్రశ్నార్థకంగా మారి వారి వారి భర్తలూ, కుటుంబంలోని పురుషులే అధికార కేంద్రాలుగా మారి రాజ్యాంగ బద్ధంగా సంక్రమించిన రాజకీయ అధికారాన్ని అనుభవించలేని ఉత్సవ విగ్రహాలుగా మహిళలు మిగిలిపోక తప్పదు. ఈ నేపథ్యంలో మహిళలు తమ ఉదాసీనతతో రాజ్యాంగేతర శక్తులుగా రూపాంతరం చెందుతున్న భర్తలతో, సోదరులతో, ఇతర పురుష కుటుంబ సభ్యుల జోక్యంతో తమ అస్థిత్వానికీ, సమానత్వ సాధనకు ఒనగూడుతున్న ప్రమాదాల బారినుండి తమను తాము కాపాడుకుంటూ మేమూ పురుషులతో సమానమేనని నినదిస్తూ గెలిచి నిలుస్తారో లేదా మనుధర్మ స్మృతి మాయలోపడి పురుష ప్రపంచం నీడలోనే నిలిచి తరించే ద్వితీయ శ్రేణిపౌరులుగా తమ జీవితాలను కొనసాగిస్తారో రాబోయే కాలమే తేల్చిచెప్పాలి.

డాక్టర్ నీలం సంపత్

తెలంగాణా రాష్ట్రంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో 73,74 వ రాజ్యాంగ సవరణలను అనుసరించి నలభై ఆరుశాతం రిజర్వేషన్లను సొంతం చేసుకున్న మహిళలు ,నిన్నటికి నిన్న మున్సిపాల్టీలకు జరిగిన ఎన్నికలలో ఏభై శాతంతో ఆయా రాజకీయ పార్టీల బి.ఫాం లు అందుకున్నప్పటి నుండి ప్రచార పర్వంలో ప్రజల మధ్యకు వెళ్లేక్రమంలో బి.సి,యస్.సి, యస్.టి సామాజిక వర్గాలనే తేడా లేకుండా, ఆర్థిక మూలాలతో, విద్యార్హతలతో సంబంధం లేకుండా మెజారిటీ మహిళలు తమ తమ భర్తల పేరుని మోయాల్సి రావడం మహిళా సాధికారతను మరుగున పడేసే చర్యగా భావించక తప్పదు. మహిళా సమానత్వానికి తామే ఛాంపియన్లమని ప్రకటించుకున్న కొన్ని ప్రసార సాధనాలు సైతం బి.ఫారాలు భర్తల పేరు పైనే వచ్చినట్లు కలర్ ఇస్తూ ప్రచారం చేయడంశోచనీయమే. అంతే కాకుండా అన్ని రకాల ప్రచార సామగ్రి పైన పోటీలో వున్న భార్యల కన్నా భర్తల ఫోటోలూ,పేర్లేముందు వరసలో ఉండడం మాత్రమే కాకుండా మా ఆవిడను గెలిపిస్తే మీ వార్డు లేదా కార్పొరేట్ డివిజన్‌ల అభివృద్ధికై నేను నిరంతరం పోరాడుతానని ఎమ్మెల్యేలు, ఎంపిలుమంత్రుల సమక్షంలో ప్రసార సాధనాలలో బహిరంగ ప్రకటనలు చేస్తుండడమే కాకుండా సోషల్ మీడియా వేదికగా పులులూ, సింహాలుగా తమను తాము చిత్రీకరించుకుంటూ విస్తృత ప్రచారం చేస్తున్న వైనంతో ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన మహిళలు వారి భర్తల చేతుల్లో కీలు బొమ్మలుగా కొనసాగక తప్పదనే భావన సర్వత్ర వెల్లువెత్తుతోంది.ఆకాశంలోసగం ,అవనిలో సగం అంటూ ఆధునిక ప్రపంచంలో విద్యా,వైద్య, శాస్త్ర, సాంకేతిక,పోలీస్,మిలట్రీ లాంటి విభిన్న రంగాలతో పాటు,ఐ.ఏ.యస్, ఐ.పి.యస్ ఆఫీసర్లుగా పరిపాలనా రంగంలో, సామాజిక వేత్తలుగా, న్యాయవాదులుగా, న్యాయ మూర్తులుగా, పాత్రి కేయులుగా సైతం తమ ఉనికిని అత్యంత ప్రభావ పూరితంగా చాటుకుంటున్న మహిళలు రాజకీయ రంగంలో ఎమ్మెల్యేలుగా, యం.పిలుగా ముఖ్య మంత్రులుగా, దేశాధ్యక్షులుగా ఎంతో విజయవంతంగా తమ కర్తవ్యాలను నిర్వర్తిస్తున్నప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికలలో మాత్రం తమ భర్తలు,సోదరులు ఇతర పురుష కుటుంబ సభ్యుల చేతుల్లో మర బొమ్మలుగా మారుతున్న వైనం పురుషులతోపాటు మహిళలకుసమానత్వ హక్కులకు ప్రధాన ప్రతిబంధకంగా భావించక తప్పదు. నిజానికి ఎన్నికల ముందే ఏ పదవీ లేకున్నా భార్యలపై భర్తల ఆజమాయిషీ ఇలా కొనసాగుతూ ఉంటే రేపు అధికారంలోకి వచ్చిన తర్వాత పదవుల్లో స్త్రీలు పెత్తనం మాత్రం పురుషులదే అవుతుందనే భావన నిజం కాక తప్పదనే గుసగుసలు ఊపందుకుంటున్నాయి. ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలతో వారు దైనందిన జీవనంలో ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంపట్ల వ్యక్తిగత శ్రద్ధా సక్తులను ప్రదర్శించే చట్టపరమైన బాధ్యతను నెరవేర్చాల్సిన సర్పంచులు,యం.పి.టి.సిలు, జడ్.పి.టి.సిలు, మున్సిపల్ కౌన్సిలర్లు, కార్పొరేటర్లు మహిళా అభ్యర్థులుగా ఎన్నికలలో విజేతలుగా ఆవిర్భవిస్తున్న నేపథ్యంలో కనీసం వారిని ఫోన్ ద్వారా నైనా సంప్రదించే అవకాశమే లేకుండా వారి భర్తలే ఆఫీస్ వ్యవహారాలను నడిపిస్తారేమోననే భావన ప్రజలకు ఆందోళన కలిగిస్తోంది. రాష్ట్రంలో అక్కడక్కడా కొన్నికొన్ని

స్థానిక సంస్థల ప్రధాన కార్యాలయాల్లో అధికారంలో వున్న మహిళలకు తోడుగా వారికి కేటాయించిన గదుల్లోనే ప్రత్యేక సీట్లను ఏర్పాటు చేసుకుని సమాంతర అధికారాన్ని చలాయిస్తుండడం విస్తుగొలిపేదే. ఈ చర్యకు కొనసాగింపుగా మహిళలు వార్డ్ మెంబర్లుగా, ఛైర్మన్‌లుగా ఎన్నికైనప్పటికీ వారి భర్తలే వార్డ్ మెంబర్లుగా, ఛైర్మన్‌లుగా వ్యవహరిస్తూ రాజ్యాంగేతర శక్తులుగా మారి పాలనను కొనసాగిస్తున్న వైనం దురదృష్టకరమే. గతంలో గ్రామ సభల్లో, మండల స్థాయి సమావేశాలలో, కొన్నికొన్ని మున్సిపాలిటీల్లో రాజకీయ నేతల ఒత్తిళ్లతోనో,అధికారుల అలసత్వం లేదా పర్యవేక్షణ లోపం ఫలితంగానో గాని ఆయా అధికారిక సభలూ, సమావేశాల్లో భార్యల తరపున భర్తలే పాల్గొన్న ఉదంతాలు వంద శాతం రాజ్యాంగ నిబంధనల ఉల్లంఘనగా భావించక తప్పదు. నిన్నటికి నిన్న మున్సిపల్ కార్పొరేషన్ల ఎన్నికల ఫలితాల ప్రకటనల తర్వాత అందులో విజయం సాధించిన మహిళా అభ్యర్థులను అభినందించే క్రమంలో అధికార, విపక్ష శాసన సభ్యులతోపాటు మంత్రులు తదితర బడాబడా రాజకీయ నాయకులు సైతం అసలు విజేతలైన మహిళలను అలక్ష్యం చేస్తూ వారిభర్తలే గెలిచి నట్లుగా వారినే హీరోలుగా వర్ణిస్తూ అభినందిస్తున్న వైనం మహిళల స్వతంత్రత, సాధికారతకు ఇబ్బందిని కలిగిం చేదేననే సత్యాన్ని జీర్ణించుకోక తప్పదు. నేటికీ మనుస్మృతి ఆధిపత్యం చేస్తున్న భారతీయ సమాజంలో కార్యేషు దాసి, కరణేషు మంత్రి, భోజ్యేషు మాతా,శయనేషు రంభా అనే ఆర్యోక్తిని తిరగ రాస్తూ అత్యున్నత విద్యా సముపార్జనతో ఉద్యోగ ప్రస్తానంలో కొనసాగుతున్న నేపథ్యంలో వివిధ కార్యాలయాల్లో, కార్ఖానాల్లో ఎదురౌతున్న అనేక అవరోధా లకు, అమానవీయ వేధింపులకు ఎదురొడ్డి అప్రతిహతంగా ముందుకు సాగుతున్న మహిళలు స్థానిక సంస్థల పాలనా వ్యవహారాలను నడిపించలేమనే భావంలోకి నెట్టి వేయబడడానికి కారణం పురుషాధిక్య భావజాలపు ఒత్తిళ్లా ? లేదా మహిళలకు తమ సామర్థ్యంపై తమకు విశ్వాసం లేని ఆత్మన్యూనత భావమా? అనేది తేల్చు కోవాల్సిన బాధ్యత నిస్సందేహంగా మహిళా లోకానిదేనని చెప్పక తప్పదు. నిజానికి కుటుంబ పరమైన పెళ్లిళ్లు, పేరంటాలు, గృహ ప్రవేశాలు, నామకరణ మహోత్సవాలూ, తదితర వివిధ శుభ కార్యాల నేపథ్యంలో అచ్చు వేసి పంపిణీ చేసేఆహ్వాన పత్రికలలో భార్యలతో పాటు భర్తల ఫోటోలు సైతం ముద్రించే సాంప్రదాయాన్ని ,ఆచారాలను నేటి సమాజం ఆదరిస్తుండడం అభినందనీయమే. ఐతే రాజ్యాంగ నిబంధనల ప్రకారం జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు మహిళలైనప్పుడు వారికి జారీ చేసే బి.ఫామ్ మినహా వారిఎన్నికల ప్రచార సామగ్రిలో భాగంగా పోస్టర్లు, ఫ్లెక్సీలు, బ్యానర్లపై భర్తల ఫోటోలే ప్రముఖంగా కనపడుతుండడమే కాదు విజయోత్సవాలలోనూ మహిళలకు తోడుగా కాదు వారే విజేతలుగా ఎన్నికైనట్లు చేస్తున్న ప్రదర్శనలతో కొన్నికొన్ని సందర్భాల్లో వారే చట్టబద్ధంగా ఎన్నికైన భావన కలిగిస్తోంది. ఇదేదీ చాలదన్నట్లు కొన్ని టెలివిజన్ ఛానల్స్ గెలిచిన మహిళా విజేతలను మొక్కుబడిగా అభినందించి వారి భర్తలతో సుదీర్ఘ ఇంటర్వ్యూలు తీసుకుంటున్న వైనం ఎన్నికైన మహిళా ప్రతినిధులు భర్తల చాటు భార్యలే తప్ప స్వతంత్రంగా ప్రజా ప్రతినిధులుగా తమ తమ రాజ్యాంగ బద్ధమైన విధులను నిర్వహించలేరేమోననే అపోహను కలిగిస్తున్న భావన ప్రజలకు కలగక తప్పదు. ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగితే చట్ట బద్ధమైన రిజర్వేషన్లతో మహిళలకు ఒనగూడాల్సిన రాజకీయ ప్రయోజనాలు ఆచరణలో ప్రశ్నార్థకంగా మారి వారివారి భర్తలూ, కుటుంబంలోని పురుషులే అధికార కేంద్రాలుగా మారి రాజ్యాంగ బద్ధంగా సంక్రమించిన రాజకీయ అధికారాన్ని అనుభవించలేని ఉత్సవ విగ్రహాలుగా మహిళలు మిగిలిపోక తప్పదు. ఈ నేపథ్యంలో మహిళలు తమ ఉదాసీనతతో రాజ్యాంగేతర శక్తులుగా రూపాంతరం చెందుతున్న భర్తలతో, సోదరులతో, ఇతర పురుష కుటుంబ సభ్యుల జోక్యంతో తమ అస్థిత్వానికీ, సమానత్వ సాధనకు ఒనగూడుతున్న ప్రమాదాల బారి నుండి తమను తాము కాపాడుకుంటూ మేమూ పురుషులతో సమానమేనని నినదిస్తూ గెలిచి నిలుస్తారో లేదా మనుధర్మ స్మృతి మాయలోపడి పురుష ప్రపంచం నీడలోనే నిలిచి తరించే ద్వితీయ శ్రేణిపౌరులుగా తమ జీవి

ప్రాణాలు పిండేస్తున్న నకిలీ వైద్యులు!

ఈ. శ్రీనివాస్ రావు

వైద్య వృత్తి ముసుగులో కొందరు మోసగాళ్లు అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. అక్షరం ముక్క రాకపోయినా తెల్లకోటు తగిలించుకుని, మెడలో స్టెతస్కోపు వేసుకుని క్లినిక్‌లు నడుపుతున్న నకిలీ వైద్యుల ఘటనలు రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తున్నాయి. వైద్య విద్య లేకపోయినా వైద్యుడిగా నటించడం కేవలం చట్టవ్యతిరేక చర్య మాత్రమేకాదు, అది ప్రత్యక్షంగా ప్రాణహానికి దారితీసే నేరం. ఆంధ్రప్రదేశ్‌లోని సింగరాయకొండలో రక్తపరీక్ష కేంద్రం నిర్వహించే వ్యక్తి తనను తాను వైద్యుడిగా ప్రకటించుకుని నాలుగేళ్ల బాలుడికి చికిత్స పేరుతో ప్రాణాపాయం కలిగించిన సంఘటన ప్రజలను కలచివేసింది. అలాగే చిత్తూరు జిల్లాలో పదో తరగతి కూడా చదవని వ్యక్తులు క్లినిక్‌లు ప్రారంభించి అమాయకులను మోసం చేస్తున్న ఘటనలు వెలుగులోకి వచ్చాయి. తెలంగాణలోని సూర్యాపేటలో నకిలీ వైద్యుల నిర్లక్ష్యంతో కొద్ది రోజుల్లోనే ఇద్దరు మహిళలు మృతి చెందిన ఘటనలు నమోదయ్యాయి. టెక్నీషియన్‌గా పనిచేసే వ్యక్తి వైద్యుడిగా నటించి గర్భిణీలపై అక్రమ శస్త్రచికిత్సలు చేయడం వంటి సంఘటనలు మరింత భయాందోళన కలిగిస్తున్నాయి. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, మల్కాజిగిరి జిల్లాల్లోనే అనుమతులు లేని వందలాది ఆసుపత్రులు నడుస్తున్నాయని అంచనాలు చెబుతున్నాయి. ఇవన్నీ కేవలం బయటపడిన సంఘటనలే కాని, లోతులో ఇంకా ఎన్నో ఉదంతాలు దాగి ఉన్నాయనే అనుమానం వ్యక్తమవుతోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికల ప్రకారం భారతదేశంలో అల్లోపతి వైద్యులుగా చలామణీ అవుతున్న వారిలో సగానికి పైగా మందికి సరైన అర్హతలు లేవని వెల్లడైంది. వీరిలో గణనీయమైన శాతం కేవలం పాఠశాల విద్యతోనే సరిపెట్టుకున్నవారేనని అధ్యయనాలు చెబుతున్నాయి. భారతీయ వైద్య సంఘం అంచనాల ప్రకారం దేశవ్యాప్తంగా లక్షల సంఖ్యలో నకిలీ వైద్యులు కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. చికిత్స సమయంలో సంభవిస్తున్న మరణాల్లో గణనీయమైన శాతం ఈనకిలీ వైద్యుల నిర్లక్ష్యం అవగాహనలేమి కారణంగానే జరుగుతున్నట్లు వివిధ అధ్యయనాలు సూచిస్తున్నాయి. తెలంగాణలో రాష్ట్ర వైద్య మండలి గత కొంతకాలంలో వందలాది కేసులు నమోదు చేసినప్పటికీ, అర్హతలు లేని వేలాది మంది ఇంకా వైద్యం పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారనే అంచనాలు ఉన్నాయి. ఉన్నత న్యాయస్థానం కూడా గతంలో నకిలీ వైద్యం సమాజానికి పెనుముప్పు అని హెచ్చరించినప్పటికీ, ఆ హెచ్చరికలు కాగితాలకే పరిమితమ వుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. నకిలీ వైద్యుల వల్ల కలిగే నష్టం కేవలం తక్షణ ప్రాణాపాయం మాత్రమే కాదు, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు కూడా దారితీస్తోంది. అధిక మోతాదులో యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్లు ఇవ్వడం వల్ల శరీర నిరోధక శక్తి దెబ్బతింటోంది. మందులకు పనిచేయని వ్యాధులు పెరుగుతున్నాయి. చిన్న జ్వరమే ప్రాణాంతకంగా మారే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. శస్త్రచికిత్సల పేరిట అవగాహనలేని చర్యలు తీసుకుని రోగుల అవయవాలను దెబ్బతీయడం, శాశ్వత వైకల్యాలకు గురి చేయడంవంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యంగా పేదలు, గ్రామీణులు, నగర పేదవర్గాలు తక్కువ ఖర్చుతో చికిత్స దొరుకుతుందనే నమ్మకంతో ఈ మోసగాళ్ల వద్దకు వెళ్లి ప్రాణాలు కోల్పోతున్నారు. ఈసమస్యకు మూల కారణాలు అనేకం. చట్టాల అమలులో సమన్వయ లోపం, వైద్య మండలి, పోలీసు శాఖ, ఔషధ నియంత్రణ విభాగాల మధ్య సమర్థవంతమైన అనుసంధానం లేకపోవడం, తక్కువ శిక్షలు, అవినీతి ఆరోపణలు, గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైన వైద్యుల కొరత వంటి అంశాలు నకిలీలకు అవకాశాలుగా మారుతున్నాయి. రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ పేరుతో కొందరు చట్టపరమైన సందిగ్ధతను ఉపయోగించుకుని అల్లోపతి వైద్యంచేయడం పరిస్థితిని మరింత సంక్లిష్టం చేస్తోంది. ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం అత్యవసరం. అనుమతులు లేని క్లినిక్‌లు, ఆసుపత్రులను గుర్తించి వెంటనే మూసివేయాలి. మోసం, ప్రజారోగ్యానికి హాని వంటి నేరాల కింద కఠిన శిక్షలు విధించి, బెయిల్ సులభంగా లభించని విధంగా చట్టాలను అమలు చేయాలి. ప్రతి వైద్యుడి నమోదు సంఖ్యను ప్రజలకు అందుబాటులో ఉంచి, రోగులు సులభంగా ధృవీకరించుకునే విధానాలను అమలు చేయాలి. ప్రజల్లో అవగాహన పెంపొందించి అర్హత లేని వ్యక్తుల వద్ద చికిత్స పొందడం ప్రాణాపాయం అని స్పష్టంగా తెలియజేయాలి. మందుల దుర్వినియోగాన్ని నియంత్రించే కార్యక్రమాలు అమలు చేయాలి. స్వాతంత్ర్యం సాధించి దశాబ్దాలు గడిచినా, అర్హతలు లేని వారు వైద్యులుగా కొనసాగడం ప్రజాస్వామ్య వ్యవస్థకు మచ్చ. వైద్యం ప్రాణరక్షణ మార్గం కావాలి గాని ప్రాణహానికర యమపాశం కాకూడదు. ప్రభుత్వాలు, వైద్యసంఘాలు,మీడియా, ప్రజలు అందరూ కలిసి ఈనకిలీ వైద్యుల వ్యవస్థను పూర్తిగా నిర్మూలించాలి. ప్రజారోగ్యాన్ని కాపాడటం ప్రభుత్వాల బాధ్యత

ఊడిగం చేస్తేనే ఉన్నత పదవులా?

ఎం. నారాయణ స్వామి

ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా ఊడిగం తప్పదు. ప్రమోషన్లలు, ఉన్నత పదవుల కోసం 'హుజూర్' అంటూ పోలీసు అధికారులు, ఉన్నతాధికారులు అధికార పార్టీ నేతలకు సేవలు చేస్తున్నారు. అక్రమ సంపాదన కోసం అడ్డదారులు తొక్కుతున్నారు. అధికార పార్టీ అన్యాయం కేసులకు న్యాయం చేస్తున్నారు. అధికార పార్టీ దుర్మార్గాలు, దౌర్జన్యాలను కవచంలా కాపాడుతూ ఆయా పార్టీకి చెందిన ప్రజాప్రతినిధుల మెప్పులను పొందుతున్నారు. ప్రమాదకరమైన కేసుల్లో కీలకమైన నాయకులు చిక్కుకుపోతే వారిని రక్షించి, ఆయా కేసులను తారుమారు చేసేస్తున్నారు. పాలించే నేతల ఆదేశాల ప్రకారం కీలకమైన కేసులలో నిర్బంధించిన వారిపై చర్యలు తీసుకొంటున్నారు. ఇలాంటి దుస్థితి తెలుగు రాష్ట్రాల్లోనే కాదు, దేశంలోని మిగితా రాష్ట్రాల్లోనూ అలుముకొని ఉంది. పోలీసులు కఠినంగా, సమర్థంగా విధులను చేపట్టడం లేదని చెప్పడానికి ఇటీవల రాష్ట్రాలలో జరిగిన అనేక సంఘటనలే సాక్ష్యం.రాజకీయ దాడులు పెరిగాయి. పోలీసువ్యవస్థ కట్టుదిట్టమైన, ముందు జాగ్రత్త చర్యలు తీసుకోకపోవడం వలనే హింసా సంఘటనలు ఎక్కువయ్యాయి. అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీల అధినేతలు, ముఖ్యనాయకులు వారి కార్యకర్తలను రెచ్చగొట్టి చేతులు దులుపుకొంటున్నారు. ఆతర్వాత ఆయా కార్యకర్తలు ఒకరి మీద ఒకరు కక్షలు పెంచుకుంటూ శత్రువులుగా మారి పోతున్నారు. అదను చూసుకొని ఘర్షణలకు దిగుతున్నారు. కొన్నిచోట్ల బాంబులతో దాడులు చేస్తూ విధ్వంసం సృష్టిస్తున్నారు. మారణాయుధాలతో హత్యలు చేస్తూ శాంతికి భంగం కలిగిస్తున్నారు. కొందరు పోలీసులు ఖద్దర్ల సేవలో తన్మయం చెందుతున్నారు. విధినిర్వహణలు చేపట్టే ముందు ఖాకీలు చేసిన వాగ్దానాలన్నిటినీ వాకిట్లో మూటకట్టి, చట్ట వ్యతిరేకులతో చేతులు కలిపి నోట్లకట్టల మూటలను కట్టుకుంటున్నారు. దోషులతో దోస్తీ చేస్తూ, నిర్దోషులను నిలువునా ముంచేస్తున్నారు. పాలించే వారి అడుగులకు మడుగులు ఒత్తుతూ అధికారాన్ని కాపాడుకుంటున్నారు. సమాజ శ్రేయస్సుకన్నా ప్రజాప్రతినిధులే మిన్న అన్న పంథాలో ఖాకీలు పయనిస్తున్నారు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా పోలీసులకు ఊడిగం తప్పదు. నేరగాళ్లపై ఉక్కుపాదం మోపి, ప్రజల మాన, ధన, ప్రాణాలను కాపాడవలసిన పోలీసువ్యవస్థ అధికారి పార్టీ గుప్పిట్లోనలిగి పోతుంది. కింది స్థాయి అధికారుల నుంచి పై స్థాయి అధికారుల వరకు వారి నైతిక విలువలనునేలమట్టం చేసి అధికార పార్టీ కనుసైగల్లో మెలుగుతూ పరిపాలన వ్యవహారాలను సాగిస్తున్నారు. లక్షలు ఖర్చు చేస్తే చాలు రోజులు తిరక్కముందే సివిల్ కేసులు పరిష్కారం అవుతున్నాయి. నెలలు, సంవత్సరాలు తరబడి చెప్పులుఅరిగేలా అధికారుల చుట్టూ తిరిగిన అమాయకుల కేసులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉంటున్నాయి. ప్రజాప్రతి నిధులకు తలవంచకుండా, విధినిర్వహణలను పటిష్టంగా నిర్వహించాలి. ప్రజలకు అండగా నిలబడాలనుకున్న నిజాయితీ గల అధికారులను ప్రాముఖ్యత లేని విభాగాలకు బదిలీచేసి,వారి సేవలను తొక్కిస్తున్నారు.అధికార పార్టీ అస్తవ్యస్త పరిపాలన నచ్చక స్వచ్ఛందంగా రాజీనామాచేసిన ఐఎఎస్, ఐపిఎస్‌లు లేకపోలేదు. ఎన్నికలలో అధికారంలో ఉన్నపార్టీయే తిరిగి అధికారంలోకి వస్తే విధులునిర్వహించే పోలీసు ఉన్నతాధికారులు, అధికారులకు ధోకా ఉండదు. వేరే పార్టీ అధికారంలోకి వస్తేనే ఇబ్బందులు ఎదురవు తాయి. తెలంగాణ రాష్ట్రంలో గత రెండు పర్యాయాలు (2014, 2018) జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో తిరిగి టిఆర్ఎస్ విజయదుందుభి మోగించి అధికారం చేజిక్కించు కోవడంతో పోలీసు అధికారులు, ఉన్నతాధికారులు యధా విధంగా విధులను కొనసాగించారు.వీరిలో కొంతమందిని కీలకమైన విభాగాలకు బదిలీచేసి నియమించారు. మరికొందరికి కోరుకున్న విభాగాలకు బదిలీ చేసారు. 2023 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత బిఆర్ఎస్ ప్రభుత్వానికి 'హుజూర్' అన్న వారందరి పైన వేటుపడింది. కాంగ్రెస్‌కు జై కొట్టిన వారందరికి అవకాశా లు లభించాయి. 2014 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తెలుగు దేశం పార్టీలో విధులు నిర్వహించిన అధికారులను 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్ఆర్ సిపి ఆయా అధికారులను ప్రాముఖ్యత లేని విభాగాలలో నియమించి వారికి (వైఎస్ ఆర్ సిపి)మ

23-2Pg5exTCK.qxd:23-2Pg5exTCK.qxd 1/1/02 6:03 AM Page 1

ఎఐ సదస్సుతో విప్లవాత్మక మార్పులు

మన్‌కీబాత్‌లో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22: భారత సాంకేతిక రంగ అభివృద్ధిలో కృత్రిమమేధ ఇంపాక్ట్ సదస్సు ఒక కీలకమలుపు అని ప్రధానిమోడీ అన్నారు. ఈ సదస్సులో తాను ప్రపంచస్థాయి టెక్ లీడర్స్, సీఈఓలను కలుసుకున్నట్టు తెలిపారు. భారత్‌లో జరుగుతున్న అనేక ఆసక్తికర సాంకేతిక అంశాల గురించి వారికి వివరించానని అన్నారు. పశు పోషణ, వ్యవసాయ రంగంలో ఏఐ సాంకేతికతను ఎలా ఉపయోగిస్తున్నదీ వివరించానని, ఏఐతో రైతులు తమ పశు సంపద, పంటలను నిరంతరం ఓ కంట కనిపెట్టుకుని ఉండగలుగుతున్నారని తెలిపారు. భారత తయారీదార్లు, స్టార్టప్ సంస్థలు నాణ్యమైన వస్తువుల తయారీపై దృష్టిపెట్టాలని అన్నారు. వంకపెట్టడానికి వీలులేని వస్తుసేవలతో అంతర్జాతీయ స్థాయిలో గౌరవమన్ననలను పొందాలని సూచించారు. నెలవారీ రేడియో కార్యక్రమం మన్ కీ బాత్‌లో ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. సృజనాత్మకతకు కేంద్రంగా దేశాన్ని నిలపాలని తెలిపారు. భారతీయ యువత, ఇన్నోవేటర్స్, వ్యాపారవేత్తలకు ఆ శక్తి ఉందని విశ్వాసం వ్యక్తం చేశారు అవయవ దానానికి ముందుకొచ్చే వారిపై కూడా ప్రధాని ప్రశంసలు కురిపించారు. ఇటీవల మరణించిన కేరళ చిన్నారి ఆలిన్ షేరిన్ అబ్రహామ్‌ను గుర్తు చేశారు. మరణించిన తమ బిడ్డ అవయవాలతో ఇతరులకు ప్రాణదానం చేసినందుకు ఆలిన్ తల్లిదండ్రులను అభినందించారు. 10 నెలల వయసున్న ఆలిన్ ఇటీవల జరిగిన యాక్సిడెంట్‌లో తీవ్ర గాయాలపాలై కన్నుమూసిన విషయం తెలిసిందే. తల్లిదండ్రులు ఆమె అవయవదానానికి అంగీకరించడంతో దేశంలోనే అత్యంత పిన్న వయసు అవయవదాతగా ఆలిన్ నిలిచింది. ఇక వలస సంస్కృతి, చిహ్నాలను వదిలిపెట్టి భారతీయత వైపు మళ్లాలని ప్రధాని మోదీ తన ప్రసంగంలో సూచించారు. గతంలో ఎర్ర కోట వద్ద తను చేసిన ఆజాదీ కీ అమృత్ మహోత్సవ్ ప్రసంగాన్ని గుర్తు చేశారు. బానిస మనస్తత్వాన్ని వీడి ఆలోచనల్లో స్వతంత్రతను సాధించాలని పిలుపునిచ్చారు. డిజిటల్ అక్షరాస్యత, సైబర్ సెక్యూరిటీ ఆవశ్యకత గురించి కూడా ప్రధాని పేర్కొన్నారు. డిజిటల్ వేదికల వినియోగంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డిజిటల్ అంశాలపై అవగాహన పెరుగుతున్నా ఆన్‌లైన్ మోసాలు ఎక్కువవుతున్న వైనంపై ప్రజలను అప్రమత్తం చేశారు. కేవైసీ నిబంధనలు, ఇతర డిజిటల్ అంశాల గురించి అవగాహన పెంచుకోవాలని అన్నారు. ఏఐడీఎమ్‌కే దివంగత నేత, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలితను కూడా ప్రధాని మంత్రి ప్రశంసించారు. ఈనెల 24న జయలలిత జయంతి నేపథ్యంలో ఆమెకు నివాళులు అర్పించారు. ఆమె తన జీవితాన్ని ప్రజాక్షేమానికి అంకితం చేశారని అన్నారు. తమిళనాడు ప్రజల మనసుల్లో ఆమె చిరస్థాయిగా నిలిచిపోయారని కీర్తించారు.

ఆఫ్ఘన్ సరిహద్దుల్లో పాక్‌దాడులు

డజన్లకొద్దీ అమాయక పౌరులు మృతిచెందారన్న ఆఫ్ఘన్

తగిన సమయంలో ప్రతీకారం తప్పదని పాకిస్థాన్‌కు హెచ్చరిక

కాబూల్, ఫిబ్రవరి 22: ఉగ్రవాదులే లక్ష్యంగా దాడులుచేసామని చెపుతూ అఫ్గానిస్థాన్ పై పాకిస్థాన్ దాడులకుతెగబడింది. పాకిస్థాన్ అఫ్గానిస్థాన్ సరిహద్దుల్లోని నివాస ప్రాంతాలపై దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో పలువురు అఫ్గాన్ పౌరులు మృతిచెందారు. తమ దేశంలో జరిగిన ఆత్మాహుతి దాడులకు ప్రతీకారంగా ఈ దాడులు నిర్వహించినట్లు పాకిస్థాన్ పేర్కొన్నది. నంగర్హార్, పాక్టికా ప్రావిన్స్‌లలో అర్ధరాత్రి దాటాక ఈ దాడులు జరిగాయి. తమ పౌరుల నివాసాలపై పాకిస్థాన్ బాంబులతో దాడి చేసిందని, ఈ ఘటనలో డజన్ల కొద్దీ చనిపోయారని అఫ్గాన్ ప్రభుత్వ ప్రతినిధి జబిహుల్లా ముజాహిద్ చెప్పారు. గాయపడిన వారిలో మహిళలు, చిన్నారులు ఉన్నారని తెలిపారు. ఈ దాడి ఘటనను పాకిస్తాన్ ధ్రువీకరించింది. ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా ఏడు టెర్రరిస్ట్ క్యాంపులపై దాడులు చేపట్టినట్లు ఆ దేశ సమాచారశాఖ మంత్రి తరూర్ ఎక్స్‌లో పోస్టు చేశారు. పాకిస్థానీ తాలిబాన్, దాని అనుబంధ సంస్థలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేసామన్నారు. ఐసిస్ అనుబంధ గ్రూప్‌పై సైతం దాడి చేసినట్లు తరూర్ పేర్కొన్నారు. ఇటీవల ఇస్లామాబాద్‌లో మసీద్‌లో జరిగిన ఆత్మాహుతి దాడిని తామే చేసినట్లు ఐసిస్ ప్రకటించుకుంది. ఈ ఘటనలో 31 మంది పాక్ పౌరులు మృతి చెందగా, 161 మంది గాయపడ్డారు. పాక్ వైమానిక దాడులు జరపడంపై అఫ్గానిస్థాన్ ఆగ్రహావేశాలు వ్యక్తంచేసింది. తగిన సమయంలో ప్రతీకారం తీర్చుకుంటామని తాజాగా హెచ్చరించింది. అఫ్గానిస్థాన్‌లో దాక్కున్న ఉగ్రవాదులను తాము టార్గెట్ చేశామని పాక్ ప్రకటించుకుంది. పాక్ ఎదుర్కొంటున్న అంతర్గత సవాళ్లను ఈ దాడులతో కప్పిపుచ్చలేరని వ్యాఖ్యానించింది. అఫ్గానిస్థాన్‌లో జాతీయ సంస్థలు, ప్రార్థనా కేంద్రాలపై జరిగిన ఈ దాడులు పాక్ నిఘా, భద్రతా వ్యవస్థల వైఫల్యానికి నిదర్శనమని వ్యాఖ్యానించింది. తగిన సమయంలో దీటుగా జవాబు చెబుతామని హెచ్చరించింది. అంతర్జాతీయ చట్టాలను పాక్ ఉల్లంఘించిందని మండిపడింది. పొరుగుతో సఖ్యతగా ఉండాలన్న కనీస ఇస్లామిక్ విలువలను నిలుపుకోలేకపోయిందని మండిపడింది. నన్‌గర్హార్, పక్టికా ప్రావిన్సుల్లో జరిగిన ఈ దాడుల్లో మహిళలు, చిన్నారులు సహా డజన్ల కొద్దీ సాధారణ పౌరులు కన్నుమూశారని తెలిపింది. తమ దేశ ప్రాదేశిక సమగ్రత, ప్రజల భద్రత పరిరక్షణే తమ తొలి ప్రాధాన్యమని అఫ్గానిస్థాన్ రక్షణ శాఖ ఎక్స్ వేదికగా పేర్కొంది. అది తమ చట్టబద్ధ బాధ్యత అని పేర్కొంది. కాబట్టి, తగిన సమయంలో, తగిన రీతిలో దీటుగా బదులిస్తామని వ్యాఖ్యానించింది. తమ భూభాగంలో జరిగిన పలు ఆత్మాహుతి దాడుల వెనక అఫ్గానిస్థాన్ ప్రేరేపిత ఉగ్ర శక్తులు ఉన్నాయని పాక్ ఆరోపిస్తుంటే తాలిబాన్లు మాత్రం పాక్ ఆరోపణలను ఎప్పటికప్పుడు తోసిపుచ్చుతున్నారు. తమ భూభాగంలో ఉగ్రకార్యకలాపాలకు స్థానం లేదని ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేశారు.

భారత్-యుఎస్ వాణిజ్య చర్చలకు బ్రేక్

వాషింగ్టన్ భేటీ వాయిదా!

వాషింగ్టన్, ఫిబ్రవరి 22: భారత్, అమెరికా దేశాల మధ్య కుదరాల్సిన అత్యంత కీలకమైన వాణిజ్య ఒప్పందంపై ప్రస్తుతానికి నీలినీడలు కమ్ముకున్నాయి. వాషింగ్టనన వేదికగా ఈ నెల 23 నుంచి మూడు రోజులపాటు జరగాల్సిన ఇరు దేశాల ప్రధాన చర్చాకర్తల సమావేశం అర్థాంతరంగా వాయిదా పడింది. ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలను ఓ కొలిక్కి తెచ్చి, లీగల్ డ్రాఫ్ట్‌ను సిద్ధం చేయడమే లక్ష్యంగా ఈ సమావేశం జరగాల్సి ఉండగా అనూహ్య పరిణామాల నేపథ్యంలో దీనిని రీషెడ్యూల్ చేశారు.

వాయిదా వెనుక అసలు కారణం ఏమిటి?

పిటిఐ నివేదికల ప్రకారం.. ఈ భేటీ వాయిదా పడటానికి ప్రధాన కారణం అమెరికాలో వేగంగా మారుతున్న వాణిజ్య విధానాలేనని తెలుస్తోంది. ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన 'రెసిప్రోకల్ టారిఫ్' విధానంపై అక్కడి సుప్రీంకోర్టులో ప్రతికూల తీర్పు రావడంతో ఈ చర్చల దిశను మార్చివేసింది. తాజా రాజకీయ, న్యాయపరమైన పరిణామాలు.. వాటి వల్ల కలిగే ఆర్థిక ప్రభావాలను లోతుగా విశ్లేషించడానికి ఇరు దేశాలకు మరింత సమయంల అవసరమని చర్చాకర్తలు భావించారు. ఈ నేపథ్యంలోనే పరస్పర అంగీకారంతో సమావేశాన్ని వాయిదా వేసినట్లు సమాచారం.

ట్రంప్ టారిఫ్ నిరణయాల సెగ

అమెరికా సుప్రీంకోర్టు తీర్పు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వానికి బిగ్ షాక్ ఇచ్చింది. సుంకాల విధింపుపై కోర్టు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో, అధ్యక్షుడు ట్రంప్ వెంటనే అప్రమత్తమయ్యారు. సెక్షన్ 122ను ఉపయోగించి భారత్ సహా ప్రపంచ దేశాలన్నింటిపై మొదట 10 శాతం గ్లోబల్ టారిఫ్ విధిస్తున్నట్లు ప్రకటించారు. అయితే ఆ నిర్ణయం తీసుకునన 24 గంటల వ్యవధిలోనే ఆ పన్నును ఏకంగా 15 శాతానికి పెంచుతూ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఈ అనూహ్య మార్పుల వల్ల భారత్ నుంచి జరిగే ఎగుమతులపై భారీ భారం పడే అవకాశం ఉండటంతో, చర్చల కొనసాగింపునకు ముందు వ్యూహాత్మక విశ్లేషణ అవసరమని భారత బృందం భావిస్తోంది.

మార్చి ఒప్పందంపై నీలినీడలు

కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ గతంలో వెల్లడించిన ప్రకారం ఈ కీలక వాణిజ్య ఒప్పందంపూ మార్చి నెలలో సంతకాలు జరగాల్సి ఉంది. ఏప్రిల్ నుంచి ఈ ఒప్పందాన్ని అమలులోకి తేవాలని ఇరు దేశాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. అయితే తాజా పరిస్థితులు, వాషింగ్టన్ భేటీ వాయిదా పడటంతో ఈ గడుబు మారుతుందా లేదా అనే సందిగ్ధత నెలకొంది. లీగల్ డ్రాఫ్ట్ పూర్తి కాకపోతే ఒప్పందం కుదరడం కష్టమౌతుంది. ట్రంప్ ప్రభుత్వం విధిస్తున్న కొత్త టారిఫ్ నిబంధనలను భారత్ ఏవిధంగా ఎదుర్కోబోతుంది? ఈ ఒప్పందం ద్వారా భారత్ పొందే ప్రయోజనాలు ఏమిటి? అనే అంశాలపై ఇప్పుడు అందరి దృష్టి నిలిచింది.

అందుబాటులోకి ఆర్ఆర్‌టిఎస్

రూ.12వేలకోట్ల విలువైన ప్రాజెక్టులు ప్రారంభించిన ప్రధాని మోడీ

మీరట్, ఫిబ్రవరి 22: దేశంలోనే తొలిసారిగా రూపొందిన నమో భారత్ రీజనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ (ఆర్ఆర్‌టీఎస్)ను ప్రధాని మోడీ ఆదివారం ప్రారంభించారు. ఉత్తర ప్రదేశ్‌లోని మీరట్‌లో ఇది అందుబాటులోకి వచ్చింది. ఈ కారిడార్ మొత్తం పొడవు 82 కిలోమీటర్లు. అంటే 82 కి.మీ. దూరాన్ని 45 నిమిషాల్లో చేరుకోవచ్చు. ఇది దేశ రాజధాని ఢిల్లీని, సమీపంలోని ఇతర ప్రధాన నగరాలను కలుపుతుంది. ఈ రైలు మార్గం ద్వారా ఘజియాబాద్, సహీబాబాద్, మోదీనగర్, మీరట్‌ను అత్యంత వేగంగా చేరుకోవచ్చు. దీని ద్వారా ఆయా మార్గాల్లో కాలుష్య రహిత, ట్రాఫిక్ రహిత రవాణా సౌకర్యం కలగనుంది. ఢిల్లీమీరట్‌లోని ఈ రైలు మార్గం నిర్మాణానికి రూ.30,274 కోట్లు ఖర్చైంది. ఇది దేశంలోని తొలి ఆర్ఆర్‌టీఎస్ మార్గం. ఈ రైలు మార్గంలో 180 కిలోమీటర్ల వేగంతో రైలు ప్రయాణిస్తుంది. ఆర్ఆర్‌టీఎస్‌తోపాటు మీరట్ మెట్రో రైలును కూడా ప్రధాని ప్రారంభించారు. ఇది దక్షిణ మీరట్ నుంచి మోదీపురం మధ్య నడుస్తుంది. ఇది కూడా అత్యం వేగవంతమైన రైలు. గంటకు 160 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. సౌత్ మీరట్ స్టేషన్ నుంచి మోదీపురం స్టేషన్ వరకు 23 కిలోమీటర్ల దూరాన్ని 30 నిమిషాల్లోపే చేరుకుంటుంది. ఈ రైలు సేవలు నేటి సాయంత్రం ఆరు గంటల నుంచి అందుబాటులోకి వస్తాయి. నమో భారత్, మీరట్ మెట్రో ఒకే స్టేషన్ సంబంధిత సేవల్ని వాడుకుంటాయి. మెట్రోను ప్రారంభించిన అనంతరం ప్రధాని మోడీ యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌తో కలిసి మీరట్ సౌత్ స్టేషన్ వరకు మెట్రోలో ప్రయాణించారు. ఢిల్లీమీరట్ మెట్రో సేవలు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే ప్రతి 10 నిమిషాలకో ట్రైన్ నడుస్తుంది. ప్రస్తుతం మాత్రం ప్రతి 15 నిమిషాలకు ఒక ట్రైన్ నడుస్తుంది. నమో భారత్, మెట్రో రైలుతోపాటు రూ.12,390 కోట్ల విలువైన ప్రాజెక్టుల్ని ప్రధాని మోడీప్రారంభించారు. రైలు సర్వీసులను ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని మాట్లాడుతూ, ఉత్తరప్రదేశ్, అభివృద్ధి భారత్ దిశగా నూతన విప్లవం ఈరోజు ఊపందుకుందని, తొలిసారి ఒకే ప్లాట్‌ఫాం నుంచి ఒకేరోజు నమో భారత్ ర్యాపిడ్ రైలు, మెట్రో రైలు ప్రారంభమయ్యాయని అన్నారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం పనితీరు తనకెంతో సంతృప్తి నిచ్చిందని, బీజేపీ డబుల్ ఇంజన్ ప్రభుత్వం పని సంస్కృతిని ఇవాల్టి కార్యక్రమం ప్రతిబింబిస్తుందని చెప్పారు. శంకుస్థాపన రాయి పడినప్పటి నుంచి రేయుంబవళ్లు పనిచేసి ప్రాజెక్టును పూర్తి చేయడమే తమ వర్క్ కల్చర్ అని వివరించారు. మెట్రోలో ప్రయాణం అనంతరం మొహియుద్దీన్‌పూర్‌కు మోదీ వెళ్లారు. అక్కడి బహిరంగసభలో పాల్గొన్నారు. పశ్చిమ యూపీలో మౌలిక వసతులు, పట్టణాభివృద్ధి, ప్రజాపనులకు సంబంధించి రూ.12,930 కోట్ల విలువచేసే పలు అభివృద్ధి ప్రాజెక్టులకు మోదీ శంకుస్థాపన చేశారు.

లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు: 10 మంది మృతి, 50 మందికి గాయాలు

బీరూట్, ఫిబ్రవరి 22: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరోసారి భగ్గుమన్నాయి. లెబనాన్‌లోని బెకా లోయ లక్ష్యంగా ఇజ్రాయెల్ వైమానిక దాడులకు పాల్పడింది. ఈ దాడిలో ఓ సీనియర్ హిజ్బుల్లా ఫీల్డ్ కమాండర్‌తో సహా 10 మంది మరణించారు. మరో 50 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. నవంబర్ 2024లో రెండు దేశాల మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం తర్వాత జరిగిన అతిపెద్దదాడి ఇదే కావడం గమనార్హం. కాగా ఈ ఘటనపై లెబనాన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ స్పం దించింది. మృతుల్లో సాధారణ పౌరులు కూడా ఉన్నారని, గాయపడిన వారిలో చిన్నారులు ఉన్నారని తెలిపింది. మరణించిన 10మందిలో ముగ్గురు చిన్నారులు ఉన్నట్లు కొన్ని నివేదికలు పేర్కొం టున్నాయి. ఈ దాడితో బెకా లోయ ప్రాంతం శోక సంద్రంలో మునిగిపోయింది. మరోవైపు ఈ దాడిని ఇజ్రాయెల్ ధ్రువీకరించింది. తమపై దాడి చేసేందుకు హిజ్బుల్లా సన్నాహాలు చేస్తున్నట్లు కచ్చితమైన సమాచారం అందడంతోనే ఈ చర్యలు తీసుకున్నామని తెలిపింది. బెకా లోయలోని హిజ్బుల్లా కమాండ్ సెంటర్‌ను లక్ష్యంగా చేసుకుని దాడి చేసినట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. అయితే ఈ ఘటనపై హిజ్బుల్లా వైపు నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. తాజా పరిణామంతో ఇరుదేశాల మధ్య మళ్లీ ఉద్రిక్తతలు పెరిగే అవకాశం కనిపిస్తోంది.

పెళ్లిపీటలెక్కాల్సిన అక్కాచెల్లెళ్లు ఆత్మహత్య

జోధ్‌పూర్‌లో విషాదం నింపిన వివాహ వేదిక

జోధ్‌పూర్, ఫిబ్రవరి 22: కొన్నిగంటలాగితే పెళ్లి కుమార్తెలుగా ఒకే వేదికపై కూర్చోవాల్సిన అక్కాచెల్లెళ్లు ఇదరూ ఆత్మహత్యచేసుకోవడంతో పెళ్లికి వచ్చిన బంధువులు కూడా కన్నీటి పర్యంతం అయ్యారు. రాజస్థాన్ రాష్ట్రం జోధ్‌పూర్ జిల్లాలోని మనాయ్ గ్రామంలో గుండెను పిండేసే ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. ఆత్మహత్యలకు పాల్పడ్డ పెళ్లి కుమార్తెలు శోభ (25), విమ్ల (23) ఇద్దరూ ప్రైవేట్ స్కూల్‌లో టీచర్లుగా పనిచేస్తున్నారు. శనివారం వారి పెళ్లిళ్లు జరగాల్సి ఉండటంతో శుక్రవారం అర్ధరాత్రి వరకు ఇంట్లో పెళ్లి వేడుకలు, సంప్రదాయ బంధోళి కార్యక్రమం సందడిగా సాగాయి. శనివారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో ఇద్దరూ పురుగుల మందు సేవించారు. వారి ఆరోగ్య పరిస్థితి విషమించడంతో కుటుంబసభ్యులు వెంటనే ఆస్పత్రికి తరలించగా పరిశీలించిన వైద్యులు అప్పటికే వారు మరణించినట్లు ప్రకటించారు. దాంతో మృతదేహాలను ఇంటికి తీసుకెళ్లిన కుటుంబసభ్యులు పోలీసులకు సమాచారం ఇవ్వకుండానే అంత్యక్రియలకు ఏర్పాట్లు చేశారు. కానీ ఇంతలో మృతుల మేనమామ జస్వంత్ సింగ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు వచ్చి అంత్యక్రియలను నిలిపేశారు. మృతదేహాలను పోస్టుమార్టానికి తరలించారు. మరో ఐదు నిమిషాలు ఆలస్యం జరిగి ఉంటే అంత్యక్రియలు పూర్తయ్యేవని జస్వంత్ సింగ్ చెప్పారు. మృతదేహాలు నీలి రంగులోకి మారాయని, ఇది విష ప్రయోగంవల్ల జరిగిన ఆత్మహత్యేనని మృతుల మేనమామ ఆరోపించారు. బాధితుల బాబాయ్‌లు, ఈ పెళ్లిళ్ల విషయంలో తీవ్ర ఒత్తిడి తెచ్చారని, మొదట కుదిరిన పెళ్లి సంబంధాలను రద్దుచేసి, బాబాయ్‌ల ఒత్తిడి మేరకు పోఖ్రాన్ ప్రాంతానికి చెందిన వ్యక్తులతో పెళ్లిళ్లు నిశ్చయించారని చెప్పారు. ఈ బలవంతపు పెళ్లి ఇష్టంలేకనే తన మేనకోడళ్లు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. పోలీసులు మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి కుటుంబసభ్యులకు అప్పగించారు. పోస్టుమార్టంలో వారి మరణానికి పురుగుల మందే కారణమని తేలింది. వారు పురుగుల మందు తాగినట్లుగా ఆధారాలు లభించాయి. ఘటనా స్థలంలో ఎలాంటి ఆత్మహత్య లేఖ లభించలేదు. దీనిపై కుటుంబ సభ్యులందరినీ విచారిస్తున్నామని ఏడీసీపీ రోషన్ మీనా తెలిపారు.

కిష్త్వార్‌లో ఎన్‌కౌంటర్: ఇద్దరు ఉగ్రవాదుల మృతి

శ్రీనగర్, ఫిబ్రవరి 22: జమ్మూకాశ్మీర్‌లోని కిష్త్వార్ జిల్లాలో ఆదివారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. తీవ్రవాదుల నుంచి రెండు ఏకే47 రైఫిళ్లను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. జమ్మూకాశ్మీర్‌లోని కిష్ట్వార్ జిల్లా ప్రాంతంలో ఇద్దరు ఉగ్రవాదులు ఉన్నట్లు ఇంటెలిజెన్స్ నుంచి సమాచారం అందింది. దీంతో ఆపరేషన్ ట్రాష్‌ఐ పేరుతో భారత భద్రతా బలగాలు వేట మొదలుపెట్టాయి. ఇందులో భాగంగా ఇక్కడి చాత్రూ ప్రాంతంలో దాక్కున్న ఉగ్రవాదుల కోసం జమ్మూకాశ్మీర్ పోలీసులు, సీఆర్‌పీఎఫ్, ఐబీ దళాలు కలిసి సంయుక్తంగా ఆపరేషన్ ప్రారంభించాయి. మంచుతో నిండిన ఈ అటవీ ప్రాంతాన్ని బలగాలు చుట్టుముట్టాయి. పర్వత ప్రాంతంలోని ఒక మట్టి ఇంటిలో దాక్కున్న ఉగ్రవాదుల్ని ఉదయం 11 గంటల సమయంలో గుర్తించారు. ఈ క్రమంలో ఉగ్రవాదులు మన బలగాలపై కాల్పులు జరిపారు. దీంతో మన బలగాలు ఎదురు కాల్పులు ప్రారంభించాయి. కొంతసేపటి తర్వాత కాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. ఉగ్రవాదుల స్థావరం నుంచి రెండు ఏకే47 తుపాకులు, అలాగే కొంత యుద్ధ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ప్రాంతంలో ఇంకా సోదాలు కొనసాగుతున్నాయి. చాత్రూ ప్రాంతంలో ఇటీ వలఉగ్రవాదుల కార్యకలాపాలు ఎక్కువయ్యాయి. గత నెలలో ఆరు కుపైగా ఎన్‌కౌంటర్లుజరిగాయి. లష్కరే తొయిబా దేశంలో దాడులకు కుట్రపన్నిందన్న సమాచారం నేపథ్యంలో భారత భద్రతా దళాలు మరింత అప్రమత్తమయ్యాయి. ఈ నేపథ్యంలో భద్రతను కట్టు దిట్టం చేసి, తనిఖీలు నిర్వహిస్తున్నారు.

సంక్షిప్తంగా..

రూ.5కోట్ల విదేశీ సిగరెట్లు స్వాధీనం

అహ్మదాబాద్, ఫిబ్రవరి 22: భారత జలాల్లోకి ప్రవేశించిన ఒక ఇరాన్ బోటును భారత కోస్ట్ గార్డ్ అడ్డు కున్నది. రూ.5 కోట్ల విలువైన విదేశీ సిగరెట్లను స్వాధీనం చేసుకున్నది. ఆ బోటులో ఉన్న నలుగురు ఇరాన్ పౌరులను అదుపులోకి తీసుకున్నది. గుజరాత్ తీరంలోని అరేబియా సముద్రంలో ఈ సం ఘటన జరిగింది. ఈనెల 21వ తేదీన ద్వారకాకు పశ్చిమాన సుమారు 115 నాటికల్ మైళ్ల దూరంలో అనుమానాస్పద విదేశీ పడవను భారత కోస్ట్ గార్డ్ సిబ్బంది గుర్తించారు. షిప్‌లో ఆ బోటు వద్దకు చేరుకున్నారు. కాగా, భారత సముద్ర జలాల్లో ఉన్న ఆ బోటు ఇరాన్‌కు చెందినట్లు భారత కోస్ట్ గార్డ్ సిబ్బంది తెలుసుకున్నారు. ఆ బోటులో 200 కార్టన్ల విదేశీ బ్రాండ్ సిగరెట్లు ఉన్నట్లు గుర్తించారు. రూ.5 కోట్ల విలువైన సుమారు లక్ష ప్యాకెట్ల విదేశీ బ్రాండ్ సిగరెట్లను స్వాధీనం చేసుకున్నారు.

కర్ణాటకలో 16యేళ్లలోపు మైనర్లకు మొబైల్‌ఫోన్లు బంద్!

బెంగళూరు, ఫిబ్రవరి 22: పిన్నవయసు పిల్లలు స్మార్ట్‌ఫోన్లకు బానిసలుగా మారుతూ మానసిక అనారోగ్యం కొనితెచ్చుకోవడంతోపాటు చదువులో రాణించలేకపోతున్నారని నిర్ణయించిన కర్ణాటక ప్రభుత్వం 16 ఏళ్లలోపు విద్యార్థులు మొబైల్ ఫోన్ వాడకాన్ని నిషేధించే ప్రణాళికను పరిశీలిస్తోంది. ఈ అంశంపై రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అన్ని ప్రభుత్వ విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్ల అభిప్రా యాన్ని కోరారు. విద్యార్థులలో సోషల్ మీడియా వ్యసనం, మాదకద్రవ్యాలకు గురయ్యే ప్రమాదం పెరు గుతున్నందున, ప్రభుత్వం ఈ చర్య తీసుకుంటోంది. ఆస్ట్రేలియా వంటి ఇతర దేశాల ఉదాహరణలను ఉటంకిస్తూ, విద్యార్థుల ప్రవర్తన, విద్య, మానసిక ఆరోగ్యంపై మొబైల్ ఫోన్ల ప్రభావం గురించి ముఖ్యమంత్రి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

పోలీస్ వాహనాన్ని ఢీకొట్టిన ట్రక్కు: ఐదుగురు మృతి

ఝార్సుగూడ(ఒడిశా), ఫిబ్రవరి 22: ఒడిశాలోని ఝార్సుగూడ జిల్లా లో ఆదివారం తెల్లవారుజామున పెను విషాదం చోటుచేసుకుంది. జాతీయ రహదారిపై, ఝార్సుగూడ సదర్ పోలీస్ స్టేషన్ సమీపంలో పోలీసులు ప్రయాణిస్తున్న బొలెరో వాహనాన్ని, వేగంగా దూసుకొచ్చిన ట్రక్కు బలంగా ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఐదుగురు పోలీసులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడటంతో వారిని దగ్గరలోని ఆస్పత్రికి తరలించారు. ట్రక్కు ఢీకొన్న వేగానికి బొలెరో వాహనం నుజ్జునుజ్జు అయ్యింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులను ఆస్పత్రిలో చేర్పించారు. మరణించిన సిబ్బందిని సాయుధ పోలీస్ రిజర్వ్ కానిస్టేబుళ్లు కాశీరామ్ భోయ్, దేబేంద్ర సా, హవల్దార్ లింగరాజ్ ధరువా, సబ్‌ఇన్‌స్పెక్టర్ నిరంజన్ కుజుర్, హోంగార్డు భక్త బంధు మిర్ధాగా గుర్తించారు.

ఉత్తర చెన్నైనుంచి టివికె చీఫ్ విజయ్ పోటీ

చెన్నై, ఫిబ్రవరి 22: రాబోవు తమిళనాడు ఎన్నికల్లో తమిళగ వెట్ర కళగం (టివికె) పార్టీ కీలకంగా మార నుంది. తాజాగా తమిళనాడు ఎన్నికల్లో పోటీకి రోడ్ మ్యాప్ సిద్ధం చేసుకుంటున్నారు టీవీకే చీఫ్‌విజయ్ నార్త్ చెన్నై నుంచి పోటీకి విజయ్ రెడీ అయ్యారు. ఉత్తర చెన్నైలోని ఒక నియోజకవర్గం నుంచి విజయ్ పోటీ చేస్తారన్న టీవీకే ప్రధాన కార్యదర్శి స్పష్టం చేశారు. నార్త్ చెన్నై వెనుకబాటుకు డీఎంకేనే కారణమంటున్న విజయ్ పార్టీ ఇప్పటికే ఆరోపిస్తోంది. నార్త్ చెన్నైని స్టాలిన్ ప్రభుత్వం నిరక్ష్యం చేసిందని అక్కడి నుంచే తాము పోటీ చేయాలనుకుంటున్నట్లు పార్టీ నిర్ణయించుకుంది.

ఆమెకు 28, ఆయనకు 60

పాట్నా, ఫిబ్రవరి 22:బీహార్‌లోని ఔరాయ్ ప్రాంతానికి చెందిన 60ఏళ్ల ప్రైవేట్ స్కూల్‌యజమానిరాకేష్‌షా, అదే పాఠశాలలో పనిచేస్తున్న 28 ఏళ్ల ఉపాధ్యాయురాలు ప్లైస్తాపర్వీన్‌తో ప్రేమలోపడ్డారు. రహస్యంగా నేపాల్‌లోని ఒక ఆలయంలో వివాహంచేసుకున్నారు. ప్రస్తుతం వీరి పెళ్లికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

కుమ్మరి కుటుంబానికి రూ.1.25 కోట్ల జీఎస్టీ నోటీసు

రాయ్‌బరేలి, ఫిబ్రవరి 22: ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీలో ఓ నిరుపేద కుమ్మరి కుటుంబానికి ఊహించని షాక్‌కు ఎదురైంది. మట్టి కుండలు అమ్ముకుంటూ జీవనం స

23-02pg6exHMNWJQETCK.qxd:23-02pg6exHMNWJQETCK.qxd 1/1/02 6:26 AM Page 1

కూటమిలో చిచ్చు పెట్టాలని వైసిపి కుయుక్తులు

లా అండ్ ఆర్డర్ దెబ్బతీయాలని ఆలోచన - శవ రాజకీయాలు జగన్‌కు కొత్త కాదు : ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్

నరసాపురం ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :రాష్ట్రంలో సమాజాన్ని అస్థిర పరచాలని వైయస్సార్ పార్టీ నాయకులు ఆ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ఎప్పటికప్పుడు విఫలయత్నం చేస్తున్నారని వారి కుయుక్తులు కూటమి ముందు సాగడం లేదని ఎంతకైనా తెగించి దిగజారుడు రాజకీయాలు నడుపుతున్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ విమర్శించారు. ఆదివారం టిడిపి నాయకులు పి రామరాజు తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో కూటమిలో చిచ్చు పెట్టడానికి వైకాపా నాయకులు చేయని ప్రయత్నం లేదని చేయని విమర్శలు లేవని అన్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ దెబ్బతీయాలని దుర్మార్గమైనటువంటి ఆలోచనతో వారు ఉన్నారని అయితే కూటమి నేతలు సమయమునతో అన్ని చూస్తున్నారన్నారు. గతంలో 151 మంది ఎమ్మెల్యేలు ఉన్నప్పటి అహంకారంతో ఇప్పటికే వారు అదే ధోరణిలో కొనసాగుతున్నారని ఇది ఎంత మాత్రం సరికాదన్నారు. శాసనమండలిలో కలియుగ దైవం వెంకటేశ్వరుని యొక్క చిత్రపటాన్ని పట్టుకుని వారు చేసిన అరాచకం మొత్తం హిందూ సమాజం ముక్కున వేలే సుకున్నట్లు అయింది అన్నారు. వారి సంస్కారహీనమైన చర్యలు చూసి ప్రజలు తీవ్ర ఆవేదనకు గురయ్యారన్నారు. విశ్వ మానవాళి ఆరాధ్య దైవమైన వెంకటేశ్వరుని చిత్రపటానికి తీవ్రమైన అవమానాన్ని తెచ్చారని మండలిలో వారు చేసిన చర్యలు స్వామి వారిని క్షమాపణ కోరినా తీరదన్నారు. అంతటి హేయమైన దుశ్చర్యలకు పాల్పడ్డారని ఏ మతాన్ని అయినా గౌరవించాలని ఇటువంటి ఆలోచన జగన్మోహన్ రెడ్డి కానీ 11 మంది ఎమ్మెల్యేలు కానీ లేదన్నారు. లడ్డుకు సరఫరా చేసిన నెయ్యి విషయంలో తప్పులు చేసి బొంకుతున్నారని ఖచ్చితమైన ఆధారాలు ఉండి ముఖ్యులు ఆ తప్పును అంగీకరించిన జగన్ మాత్రం బొకా య్నేచటం విడ్డూరంగా ఉంద న్నారు. రాష్ట్రంలో వైసిపి డైవర్షన్ పాలిటిక్స్ నడుపుతోందని ప్రజలు దీనిని గమనిస్తున్నారు. రాజ్యాంగబద్ధంగా ఎవరి మత విశ్వాసాలు వారికి ఉంటాయని కానీ రాజకీయ డిప్రెషన్ లో ఉన్న వైసీపీకి మాత్రం అది తెలియడం లేదన్నారు. సభలో వారి నడక తీరును ప్రజలు గమనించారన్నారు. కూటమి ప్రభుత్వంలో రాబోయే దశాబ్ద కాలం లో విడిపోయేది లేదని స్వర్ణాంధ్ర దిశగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెళ్ళడం ఖాయమన్నారు. గతంలో పోలవరం విషయంలో అనిల్ కానీ అంబటి కానీ ఏనాడేనా పోలవరం పూర్తి చేస్తామని చెప్పారా పోనీ చేసింది ప్రకటించారా అని ప్రశ్నించారు. ఇవాళ రాబోయే పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేస్తామని అమరావతికి రాజధాని శోభను తెస్తామని ధైర్యంగా చెప్పగలుగుతున్న నాయకులు చంద్రబాబు పవన్ కళ్యాణ్ అని అన్నారు. జగన్ పాలనలో అనేక పరిశ్రమలు వెళ్లిపోయాయని తిరిగి వాటిని తేవడంలో లోకేష్ చేస్తున్న కృషి ఎనలేనిది అన్నారు. ఏఐ టెక్నాలజీ క్వాంటం వ్యాలీ వంటి డిజిటల్ వ్యవస్థను రాష్ట్రానికి తేవడంలో చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారని ఇవాళ ఐటీ దిగ్గజ సీఈఓ లు వచ్చి రాబోయే ఆంధ్రప్రదేశ్ను డిజిటల్ ప్రదేశ్ గా చూడగలమని ప్రకటించడమే అందుకు

నిదర్శనం అన్నారు. జగన్ పాలన్లో కూల్చడం కేసులు పెట్టడం తప్ప ఏ అభివృద్ధి జరిగిందన్నారు. సూపర్ సిక్స్ పథకాలను నూరు శాతం అమలు చేస్తున్న రాష్ట్రం ఏపీ ఒక్కటేనన్నారు. జరుగుతున్న అభివృద్ధిని చూడలేక వైకాపా నిరాధార ఆరోపణలు చేయడం మండలిలో హిందూ సమాజాన్ని అవమానపరిచేలా ప్రవర్తించడం ఎంత మాత్రం క్షమించరాదని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పి రామరాజు అన్నారు.

వైసీపీ అంటేనే పెద్ద అబద్దాల గుట్ట అని ఎద్దేవా చేశారు. హిందూ దేవుడంటే దేవాలయాలంటే వైసీపీ పార్టీకి ఏమాత్రం భయంగానే భక్తి కానీ లేవని వారికి కేవలం రాజకీయం ఒక్కటే అవసరం అన్నారు. లడ్డు నెయ్యి కుంభకోణంలోకి హెరిటేజ్ ను తేవాలని చూస్తున్నారని అందుకోసం చేయని కుతంత్రాలు లేవు అన్నారు.

బిజెపి రాష్ట్ర నాయకులు సీనియర్ న్యాయవాది గునిశెట్టి శ్రీనివాస్ వలవల నాని టిడిపి రాష్ట్ర నాయకులు కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్ పట్టణ జనసేన అధ్యక్షులు కోటిపల్లి వెంకటేశ్వరరావు మాజీ మండల అధ్యక్షులు వాతాడి ఉమా కౌన్సిలర్లు జనసేన వీర మహిళలు టిడిపి నాయకులు పాల్గొన్నారు

పెట్టుబడి వాతావరణానికి నష్టం కలిగించిన వ్యక్తి జగన్ : మంత్రి నారా లోకేష్

విజయవాడ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త ప్రతినిధి: పెట్టుబడి వాతావరణానికి దేశంలో అత్యంత ఎక్కువ నష్టం చేసిన వ్యక్తి వైకాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ అని మంత్రి నారా లోకేశ్ ఆరోపించారు.అటువంటి వ్యక్తి ఇప్పుడు దేశ ప్రయోజనాల కోసం చింతిస్తున్నట్లు నటించడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. దిల్లీలో ఏఐ ఇంపాక్ట్ సదస్సులో యూత్ కాంగ్రెస్ నిరసనలపై జగన్ ఆందోళన వ్యక్తం చేయడం ఆయన ద్వంద్వ వైఖరికి నిదర్శనమని ఎక్స్ వేదికగా శనివారం ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్టుబడుల్ని అడ్డుకోవడానికి , పారిశ్రామికవేత్తల్ని బెదిరించడానికి గతంలో జగన్ చేసిన చర్యలని పలు సంఘటనల్ని ఈ సందర్భంగా మంత్రి వివరించారు. 2017 లో ఇన్వెస్ట్‌మెంట్ సదస్సుకు భంగం కలిగించేందుకు ఎయిర్‌పోర్ట్ వద్ద ధర్నా చేశారు. 2019లో ప్రపంచ పెట్టుబడిదారులతో కుదుర్చుకున్న విద్యుత్తు ఒప్పందాల్ని రద్దు చేశారు. 2020లో అమరావతిలో సింగపూర్ ప్రభుత్వం పెట్టుబడుల్ని అడ్డుకున్నారు. 2025లో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న నిధుల సమీకరణను అడ్డుకోవడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు లేఖ రాశారు. 2026లో ఏఐ సదస్సులో చోటుచేసుకున్న ఘటనపై ఆందోళన అంటూ ఆకస్మాత్తుగా నటిస్తున్నారు అని ఎద్దేవా చేశారు.

పోలవరం నిర్మాణ పనులు 81.45% పూర్తి :కేంద్ర జలశక్తి శాఖ

విజయవాడ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త ప్రతినిధి: పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు 2025 అక్టోబరు నాటికి 81.45% పూర్తయినట్లు కేంద్ర జలశక్తి శాఖ వార్షిక నివేదిక వెల్లడించింది. భూసేకరణ, సహాయ, పునరావాస కల్పన 27.40% చేసినట్లు తెలిపింది. ప్రాజెక్టు నిర్మాణ పనులు, భూసేకరణ, సహాయ, పునరావాస కార్యక్రమాలను కలిపి చూస్తే ఓవరాల్‌గా 60.40% పూర్తయినట్లు పేర్కొంది.

ఈ వార్షిక లెక్కల ప్రకారం ఏడాదిలో ప్రాజెక్టు ఓవరాల్ పనుల్లో 6.94% మే పురోగతి నమోదైంది. ఇందులో నిర్మాణ పనుల్లో 4.66% సహాయ-పునరావాసంలో 4.82% వృద్ధి కనిపించింది. ప్రాజెక్టులో తొలిదశ కింద ముంపునకు గురయ్యే కుటుంబాలు 38,060 మేర ఉండగా ఇప్పటివరకు 14,371 కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. గతేడాది కాలంలో కొత్తగా 1,574 కుటుంబాలను ముంపు ప్రాంతం నుంచి తరలించినట్లు వార్షిక లెక్కలు వెల్లడించాయి. ఇంకా 23,689 కుటుంబాలను తరలించాల్సి ఉంది. 2025 డిసెంబరు నాటికి మట్టి పనులు 90.20% కాంక్రీట్ పనులు 85%, స్ట్రక్చర్స్ 55% పూర్తయినట్లు నివేదిక వెల్లడించింది.

ఆర్5 జోన్ భూములపై సమావేశంలో చంద్రబాబు

రాజధాని కట్టడాలకు అనుగుణంగా నిర్మాణాలు జరగాలి :సిఎం చంద్రబాబు

విజయవాడ,ఫిబ్రవరి22,ప్రభాతవార్తప్రతినిధి: రాజధాని అమరావతి నిర్మాణ డిజైన్‌కు అనుగుణంగా నిర్మాణాలు జరగాల్సిఉంటుందనిసీఎం చంద్రబాబు స్పష్టం చేసారు. అమరావతిలో గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన ఆర్5 జోన్ భూములపై అధికారులకు కీలక దిశా నిర్దేశం చేసారు ఆ జోన్ కిందకు వచ్చే భూములను వెనక్కి తీసుకునేలా రెవిన్యూ శాఖకు నోటీసులు ఇవ్వాలని సూచించారు. అక్కడ స్థలాలు కేటాయించిన వారిలో రాష్ట్ర ప్రభుత్వ విధానానికి అనుగుణంగా వారి ప్రాంతాల్లోనే ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని రెండు జిల్లాల కలెక్టర్లను ముఖ్యమంత్రి ఆదేశించారు.రాజధాని అమరావతి పరిధిలో పనులకు సంబంధించి అమరావతి గ్రోత్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు పనులు బదలాయించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గత రాత్రి సిఆర్‌డిఎ 58వ అథారిటీ సమావేశం జరిగింది. వైసీపీ హయాంలో విజయవాడ, గుంటూరు నగరాలకు చెందిన 50 వేల మందికి అమరావతిలో ఆర్ 5 జోన్ లో ఇళ్ల స్థలాలు కేటాయించారు. ఇందు కోసం సీఆర్డీఏకు చెందిన 900 ఎకరాలను రెవిన్యూ శాఖకు బదిలీ చేసారు. అయితే, ఈ విధంగా స్థలాలు కేటాయించటం ద్వారా అమరావతి మాస్టర్ ప్లాన్ కు విఘాతం ఏర్పడుతుందని సీఆర్డీఏ అధికారులు చెబుతున్నారు. దీంతో, వైసీపీ హయాంలో అక్కడ కేటాయించిన భూములను వెనక్కు తీసుకొని.. వారి ప్రాంతాల్లోనే ప్రభుత్వ విధానం మేరకు అర్హులకు ఇంటి స్థలాలు కేటాయించాలని చంద్రబాబు ఆదేశించారు. దీనికోసం భూసమీకరణ, భూసేకరణ విధానాలలో ముందుకు వెళ్లాల్సిందిగా సూచించారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పేదలందకీ ఇళ్ల పథకంలో భాగంగా ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలకు సంబంధించి పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన దాదాపు 51 వేల మందిని ఎంపిక చేసింది. వారికి అమరావతిలోని ఆర్5 జోన్‌లో లే అవుట్లు వేసి ఇళ్ల పట్టాలను కేటాయించింది.

ఈ స్థలాల విషయంలో స్పష్టత ఇచ్చారు. 2023 కు ముందు ఉన్న విధంగానే ఆర్ 5 జోన్ కొనసాగించాలని నిర్ణయించారు. అదే విధంగా గత ప్రభుత్వ హయాంలో సీఆర్డీఏ నుంచి రెవిన్యూ శాఖకు బదిలీ చేసిన భూములకు సంబంధించిన చెల్లించాల్సి నగదు చెల్లించలేదు. దీంతో, రెవిన్యూ శాఖకు తుది నోటీసులు జారీ చేసి.. ఆ భూములు సీఆర్డీఏ వెనక్కు తీసుకునే విధంగా నిర్ణయం తీసుకున్నారు. ఇక.. అమరావతిలో బీజేపీ కార్యాలయానికి గతంలో 2.8 ఎకరాల భూమి కేటాయించగా.. సాంకేతిక ఇబ్బందుల కారణంగా దానిని 1.43 ఎకరాలకు తగ్గించి.. వేరే చోట కేటాయించినట్లు మంత్రి నారాయణ వెల్లడించారు. కొత్తగా ఏడు సంస్థలకు భూములు కేటాయిస్తూ.. గతంలో కొన్ని సంస్థలకు చేసిన కేటాయింపుల్లో మార్పులు చేస్తూ మంత్రివర్గ ఉపసంఘం తీసుకున్న నిర్ణయాలకు సీఆర్డీఏ సమావేశంలో ఆమోదం తెలిపారు. శాసనసభ, హైకోర్టు భవనాల ఎంఈపీ పనులకు టెండర్లు పిలిచేందుకు సీఆర్డీఏ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా తీసుకున్న నిర్ణయాలను మంత్రి నారాయణ మీడియాకు వివరించారు. బ్యాంకులకు, బిజెపి కార్యాలయానికి స్థలానికి సంబంధించి అథారిటీ ఆమోదం తెలిపింది. కేబినెట్ సబ్ కమిటీ సిఫార్సులను ఆమోదించారు.హైకోర్టు, అసెంబ్లీకి సంబంధించి ఎంపి వర్కులకు అనుమతినిచ్చారు. ఎజిఐసిఎల్‌కు హైకోర్టు, ఐకానిక్ భవనాల నిర్మాణాల పనులను కేటాయించారు. రివర్‌ఫ్రంట్ కూడా దానికే బదలాయించారు. ఇప్పటి వరకూ సిఆర్‌డిఎ, ఎడిడిఎస్ నిర్వహిస్తున్న పనులను ఇక నుండి గ్రోత్ కార్పొరేషన్ కూడా చేపట్టనుంది. రెండోదశలో చేపట్టనున్న పనులనూ దీనికే అప్పగించాలని నిర్ణయించినట్లు తెలిసింది. అమరావతిలో రోడ్లు, డ్రెయిన్లతోపాటు గ్రీన్ అండ్ బ్లూ డిజైన్లపైనా చర్చ జరిగింది. వీటిపై ఇప్పటికే పలు సంస్థలు ఇచ్చిన డిజైన్లను పరిశీలించి ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. అలాగే ఇతర దేశాల్లో ఉన్న పార్కులనూ పరిశీలించాలని ఎడిసిఎల్‌కు సూచించారు. ఇక రాజధానిలో ఏ వైపు చూసినా వేల మంది కార్మికులు, వాహనాలు, యంత్రాలు, భారీ నిర్మాణ సామగ్రి దర్శనమిస్తున్నాయి. రాజధాని సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు ఐకానిక్ టవర్స్, ట్రంక్ రోడ్లు, మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, జడ్జిలు, ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, అఖిల భారత సర్వీసు అధికారుల భవన సముదాయాల పనులు వేగంగా జరుగుతున్నాయి. దానితోపాటు మరో వైపున రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతుల రిటర్నబుల్ ప్లాట్ల అభివృద్ధికీ శరవేగంగా ఎల్‌పీఎస్ లేఔట్ నిర్మాణ పనులు చేస్తున్నారు. ప్రస్తుతమున్న లేఔట్‌లలో జంగిల్ క్లియరెన్స్ పనులతో పాటు రోడ్లు, సరిహద్దు రాళ్ల ఏర్పాటు చేసే పనులను చేస్తున్నారు. ఏపీ ఎన్ఆర్‌టీ, హ్యాపీనెస్ట్ ప్రాజెక్టు పనులు చురుగ్గా సాగుతున్నాయి.

డి సిఎం పవన్ కల్యాణ్ చొరవతో కొణిదెల గ్రామానికి మహర్దశ

విజయవాడ,ఫిబ్రవరి 22,ప్రభాతవార్తప్రతినిధి: ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చొరవతో నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం కొణిదెల గ్రామానికి మహర్దశ పట్టింది. పవన్ కల్యాణ్ ఇంటి పేరు, ఆ ఊరి పేరు కొణిదెలఖిఖి కావడం విశేషం. 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలో ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటనలో ఉండగా అక్కడ సమస్యలను స్థానికులు పవన్ దృష్టికి తెచ్చారు. తన ఇంటి పేరుతో ఉన్న కొణిదెల గ్రామాన్ని దత్తత తీసుకుంటానని పవన్ వారికి హామీ ఇచ్చారు. 2025లో నందికొట్కూరు నియోజకవర్గంలో ఫారం పాండ్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వెళ్లిన సందర్భంలో

కొణిదెల గ్రామాభివృద్ధికి రూ.50 లక్షల విరాళం అందించారు. జిల్లా యంత్రాంగం సూచన మేరకు ఆ నిధులతో 90 వేల లీటర్ల సామర్థం ఉన్న ఓవర్ హెడ్ నీటి ట్యాంకు నిర్మించారు. దీంతో పాటు పల్లెపండుగ 1.0, పల్లెపండుగ 2.0, సాస్కీ, గ్రామీణ రహదారి అభివృద్ధి సబ్ ప్లాన్ తదితర పథకాల ద్వారా వచ్చిన నిధులతో రోడ్లు, డ్రెయిన్లు, కాలువల అభివృద్ధి, గోకులాలు, ఇళ్ల నిర్మాణం తదితర కార్యక్రమాలు చేపడుతున్నారు. కేవలం ప్రభుత్వ పథకాల నుంచే ఇప్పటివరకు సుమారు రూ.6 కోట్లకు పైగా నిధులు కొణిదెల గ్రామాభివృద్ధికి వెచ్చించారు. గ్రామానికి అవసరం ఉన్న అభివృద్ధి పనులను చేపట్టాలని అధికారులకు సూచించారు. గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు రూ.50 లక్షలతో 90 వేల లీటర్ల రక్షి త తాగునీటి ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం చేపట్టారు. దీని వల్ల ఆ గ్రామ పరిధిలో 2 వేల మంది దాహార్తి తీరనుంది. వేసవికి ముందే ట్యాంక్ నిర్మాణం పూర్తి కావడంపై పవన్ ఆనందం వ్యక్తం చేశారు. సకాలంలో నిర్మాణం పూర్తి చేసేందుకు సహకరించిన అధికారులను అభినందించారు. కొణిదెల గ్రామానికి ఖిపల్లె పండుగ 1.0ఖిలో రూ.20 లక్షలకు పైగా వెచ్చింది 3 అంతర్గత రోడ్లు నిర్మించారు. ఖిపల్లె పండుగ 2.0ఖిలో రూ.45 లక్షలతో చేపట్టిన 7 సీసీ రోడ్ల పనులు పురోగతిలో ఉన్నాయి. ఉప ప్రణాళిక నిధులతో స్థానిక జిల్లా పరిషత్తు స్కూల్ నుంచి పగిడ్యాల మండల పరిధిలోని లక్ష్మాపురం వరకు 5 కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.4 కోట్లు, ఆర్అండ్ బీ రోడ్డు నుంచి గ్రామం వరకు రోడ్డు పునరుద్ధరణకు రూ.45 లక్షలు డిప్యూటీ సీఎం పవన్ మంజూరు చేయించారు. కొణిదెల గ్రామస్థుల అభ్యర్థన మేరకు 4 గోకులాలు, గృహ నిర్మాణ శాఖ సహకారంతో 19 ఇళ్లు, నీటి తొట్టెలు నిర్మించారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద రైతుల కోసం 49 ఫీడర్ ఛానళ్లు అభివృద్ధి చేశారు. కాలువల పునరుద్ధరణ, కమ్యూనిటీ చెక్ డ్యాంలు బాగు చేశారు.

అమెరికాతో పోరాటానికి భారత్ సిద్ధం

- మోడీకి రాజకీయ సంకల్పశక్తి తగ్గింది : సిపిఐ నారాయణ

తిరుపతి,ఫిబ్రవరి 22ప్రభాతవార్తప్రతినిధి: ్దేశ ప్రధాని నరేంద్ర మోడీ అమెరికా అక్రమ ఆర్థిక దౌర్జన్యాన్ని ఎదుర్కొనలేని స్థితిలో ఉన్నాడని, ఆయనకు రాజకీయసంకల్పశక్తితగ్గి పోయిందని సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె.నారాయణ విమర్శించారు. ఈ సమయంలో అమెరికాతో పోరాటానికి దేశప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన స్పష్టం చేశారు.ఆదివారం తిరుపతి బైరాగి పట్టెడలో సిపిఐ కార్యాలయంలో తిరుపతి జిల్లా సమితి సమావేశం చిన్నం పెంచలయ్య అధ్యక్షతన జరిగింది .ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కే నారాయణ మాట్లాడుతూ అమెరికా దేశ అధ్యక్షుడు భారతదేశంలో విధిస్తున్న సుంకాలవల్ల భారత ప్రజానీకంపై మరింత భారం పడుతుందని అన్నారు. ఈ అక్రమ ఆర్థిక దౌర్జన్యాన్ని ఎందుకు మోడీ ప్రశ్నించలేని దౌర్భాగ్య స్థితిలో ఉన్నాడో ప్రజలకు సూటిగా సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అమెరికా కోర్టులే ట్రంప్ విధానాలను బహిరంగంగా వ్యతిరేకిస్తుంటే భారత ప్రభుత్వం ,మోడీ ఎందుకు నిస్సిగ్గుగా తప్పించుకు తిరుగుతున్నాడని వాపోయారు. న్యూయార్క్ లో అదాని లంచం ఇచ్చిన కేసు బయటపడింది అతనిని కాపాడుకోవడానికి మోడీ అమెరికాకు వెళ్లి ట్రంప్ కు సాష్టాంగం నమస్కారం చేస్తున్నాడని తీవ్రంగా విమర్శించారు. అమెరికాతో పోరాటానికి భారత ప్రజలు సిద్ధంగా ఉన్నారని, అవసరమైతే చైనా, రష్యా, యూరప్ దేశాలు భారత్‌కు మద్దతుగా నిలబడడానికి సిద్ధంగా ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. పార్లమెంట్లో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ నోరు నొక్కేసి ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలో కి నెట్టుతున్నారని అన్నారు .ఓటు బ్యాంకు కోసం హిందువుల్ని రెచ్చగొడుతూ బిజెపి ప్రయత్నాలు చేస్తుందని, ఏమి చేసినా కేరళలో బిజెపి రాదని స్పష్టం చేశారు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి తూట్లు పరచడానికే పేరు మార్చుకున్నారనే విషయాన్ని గుర్తు చేశారు .స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న మహాత్మా గాంధీ ,జవహర్లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ పేర్లు కనబడకుండా చేయడానికి మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. అటవీ సంపద లాక్కోవడానికి ఆపరేషన్ కగార్ పేరు తో నక్సలైట్ల మారురూపంలో మనుషులని చంపుతున్నారని ఇది రాజ్యాంగ విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పి హరినాథ్ రెడ్డి , సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎ రామానాయుడు, పి.మురళి, జిల్లా కార్యవర్గ సభ్యుడు చిన్నం పెంచలయ్య, కే రాధాకృష్ణ, ఎ .చిన్నిరాజ్, జె విశ్వనాథ్, పి బాలకృష్ణ, జె గురవయ్య, సుధాకర్ రెడ్డి, బి నదియా తదితరులు పాల్గొన్నారు.

అనంతబాబుకు అనుకూలంగా వ్యవహరించిన నలుగురు పోలీసు అధికారుల సస్పెన్షన్

విజయవాడ,ఫిబ్రవరి 22,ప్రభాతవార్తప్రతినిధి: వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసులో పోలీసులు కుమ్మక్కు అయ్యారంటూ సుప్రీం కోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే క్రమశిక్షణ చర్యలు చేపట్టింది. 2022, మే 19న జరిగిన హత్య కేసు విచారణలో నిందితుడైన అనంతబాబుకు అనుకూలంగా వ్యవహరించిన నలుగురు పోలీసు అధికారులను సస్పెండ్ చేస్తూ శనివారం రాత్రి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసు విచారణలో లోపాలపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. నిందితుడైన వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబుకు డిఫాల్ట్ బెయిల్ అందించడానికి అన్ని ప్రయత్నాలు జరిగాయని, అత్యంత హేయమైన నేరంలో పోలీసుల తీరు ఆక్షేపణీయమని సుప్రీం కోర్టు మండిపడింది. కేసు విచారణలో నిరక్ష య్యంగా వ్యవహరించి నిందితులకు కొమ్ము కాసిన పోలీసులపై ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదని నిలదీసింది. అప్పటి పోలీసులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోకపోవడాన్ని తప్పుపట్టింది. ఈ నేపథ్యంలో కేసులో కీలక ఆధారాలు కావాలని విస్మరించి నిందితుడైన అనంతబాబుకు సహకరించిన నలుగురు పోలీస్ అధికారులపై డీజీపీ ఇచ్చిన నివేదిక ఆధారంగా ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. సస్పెండ్ అయిన వారిలో కేసు విచారణలో కీలకంగా వ్యవహరించిన అప్పటి కాకినాడ డీఎస్పీ, ప్రస్తుతం భీమవరం అడిషనల్ ఎస్పీగా పనిచేస్తున్న వి.భీమారావు, వెయిటింగ్‌లో ఉన్న డీఎస్పీ మురళీకృష్ణారెడ్డి, అప్పట్లో సర్పవరం సీఐగా పనిచేసి ప్రస్తుతం బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఆకుల మురళీకృష్ణ, అప్పట్లో కేసు నమోదైన సర్పవరం స్టేషన్ ఎస్ఐగా ఉండి, ప్రస్తుతం కాకినాడ పోర్టు పోలీసస్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఎన్.సతీష్ బాబు ఉన్నారు.

ఈ పోలీసు అధికారులపై వెంటనే క్రమశిక్షణ ప్రొసీడింగ్స్ ప్రారంభించాలని, శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. విచారణ సజావుగా సాగేందుకు క్రమశిక్షణ ప్రొసీడింగ్స్ పూర్తయ్యే వరకు వీరి సస్పెన్షన్ కొనసాగుతుంది. వీరిపై హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆధ్వర్యంలో విచారణ జరుగుతుంది. 15 రోజుల్లో విచారణ పూర్తి చేసి నివేదిక ప్రభుత్వానికి సమర్పిస్తారు.

పథకం ప్రకారమే నాపై, నా కుటుంబంపై దాడి : అంబటి రాంబాబు

మీడియాతో మాట్లాడుతున్న అంబటి రాంబాబు

రైల్వేకోడూరు, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి తనపై తమ కుటుంబంపై కక్ష పెంచి దాడిని చేసిందని వైసిపి మాజీమంత్రి అంబటి రాంబాబు అన్నారు. ఆదివారం తిరుపతి జిల్లా రైల్వేకోడూరు వైసీపీ కార్యాలయంలో విలేకరులను ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ఆయన కుమారుడు రెడ్ బుక్ అధినేత నారా లోకేష్‌లు కక్షతో తనపై తమ కుటుంబంపై కక్ష పెంచి పూర్తిస్థాయిలో విధ్వంసానికి గురి చేశారు. ముఖ్యంగా భావ స్వేచ్ఛతో వైసిపి వారు ఏదైనా మాట్లాడితే అక్రమ కేసులు దాడులు కూటమి ప్రభుత్వంలో ఎక్కువగా అలజడులు జరుగుతున్నాయని ఆయన విమర్శించారు. లౌకిక రాజ్యంలో వాస్తవాలను మాట్లాడిన కూటమి ప్రభుత్వం అందరిపై కక్ష కడుతుందని అన్నారు ఇప్పటికే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అక్రమాలను ప్రజలు గమనిస్తున్నారని, రానున్నది జగనన్న ప్రభుత్వమేనని ఆయన అన్నారు. దేశ చరిత్రలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అక్రమాలు భూ దందాలు చరిత్రలో నిలిచిపోతాయని అంబటి అన్నారు. అనంతరం వెంకటరెడ్డి పల్లి పంచాయతీ చిల్ల గురువిరెడ్డి కుమారుడి వివాహ రిసెప్షన్‌కు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కే.శ్రీనివాసులు, కోడూరు ఉప మండల అధ్యక్షుడు రామిరెడ్డి ధ్వజ రెడ్డి, చెవ్వు శ్రీనివాసులరెడ్డి, కిషోర్‌రెడ్డి,

తోట శివసాయి, గుత్తిరెడ్డి హరినాథ్ రెడ్డి, నాయని హరికృష్ణ రెడ్డి, రాజారెడ్డి, చియ్యవరం విష్ణు దొమ్మరాజు, సుబ్రహ్మణ్యం రాజు, రామకృష్ణ, ఆర్‌విరమణ, భూంపల్లి నాగరాజా ఆంజనేయులు, కృష్ణారెడ్డి, గౌతంరెడ్డితోపాటు వైసీపీకి చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్రిటిష్ వారి వెన్నులో వణుకు పుట్టించిన తొలితరం తెలుగు యోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి : సిఎం చంద్రబాబు

విజయవాడ,ఫిబ్రవరి22,ప్రభాతవార్తప్రతినిధి:బ్రిటిష్ వారి వెన్నులో వణుకు పుట్టించిన తొలితరం తెలుగు యోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి నరసింహారెడ్డి అని ఏపీ సీఎం చంద్రబాబు శ్లాఘించారు. ఉయ్యాలవాడ తెగబాటులో తెల్లదోరలు ఉక్కిరిబిక్కిరయ్యారు అన్నారు.సీమ ఆడబిడ్డల పట్ల అమానుషంగా వ్యవహరించిన వారికి ఆయన తగిన గుణపాఠం చెప్పారన్నారు.మరణాన్ని పూలహారంగా స్వీకరించిన ఘనుడు ఉయ్యాలవాడ అని స్తుతించారు.స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి సందర్భంగా క్యాంప్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ముఖ్యమంత్రి చంద్రబా

23-02Pg7exHMNWJQETCK.qxd:23-02Pg7exHMNWJQETCK.qxd 1/1/02 6:27 AM Page 1

హైదరాబాద్ - మచిలీపట్నం జాతీయ రహదారి, విజయవాడ నగర పరిధిలో ఎలివేటెడ్ ఫ్లై ఓవర్ నిర్మాణం!

విజయవాడ.ఫిబ్రవరి22.ప్రభాతవార్తప్రతినిధి: హైదరాబాద్ -మచిలీపట్నం జాతీయ రహదారి, విజయవాడ నగర పరిధిలో ఉన్న మేరకు ఆ మార్గంలో ఎలివేటెడ్ ఫ్లై ఓవర్ ను నిర్మించే ప్రతిపాదనను అధికారులు ప్రస్తుతం పరిశీలిస్తున్నారు. విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ సమీపంలోని రాజీవ్ పార్క్ వద్దనున్న కనకదుర్గ ఫ్లై ఓవర్ నుంచి మచిలీపట్నం వైపు వెళ్లే మార్గంలో గంగూరు కూడలి వరకు మొత్తం 14 కిలోమీటరల వరకు దాదాపు 6 వరుసలతో పై వంతెనను నిర్మించాలని ఆలోచిస్తున్నారు. ముఖ్యంగా దీని వలన జాతీయ రహదారిలో ప్రయాణించే వారికి ఏ ఆటంకాలు ఉండవని, అంతేకాకుండా విజయవాడ నగర ట్రాఫిక్ కష్టాలు కూడా తీరతాయని సంబంధిత శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే ఈ ప్రాజెక్టును ఏ విధంగా చేపట్టవచ్చిన్న భిన్నమైన ప్రణాళికలపై దిల్లీ స్థాయిలో ఉన్నటువంటి జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్ వాచ్ ఏఐ) అధికారులు చర్చలు జరుపుతున్నారు. హైదరాబాద్ విజయవాడ మచిలీపట్నం రహదారి65 విజయవాడ పరిధిలో ఇబ్రహీంపట్నం, గొల్లపూడి, భవానీ పురం, కనకదుర్గ ఫ్లైఓవర్, కృష్ణలంక, వారధి జంక్షన్, బెంజ్ సర్కిల్, ఆటోనగర్ గేట్, కానూరు, పోరంకి, పెనమలూరు వైపు వెళ్తుంది. అయితే ప్రస్తుతం హైదరాబాద్ విజయవాడ మధ్య హైవేను ప్రధానంగా 6 వరుసలుగా విస్తరించే ప్రాజెక్టును చేపట్టడం గమనార్హం. దీనిని ముఖ్యంగా గొల్లపూడి వద్ద విజయవాడ బైపాస్ కు క్రాస్ అయ్యే పాయింట్ వరకే విస్తరించాల్సిందిగా మొదట భావించారు. ఏపీ ప్రభుత్వం ఒత్తిడితో భవానీపురం వద్ద కనకదుర్గ ఫ్లైఓవర్ వరకు విస్తరించేందుకు గాను జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ సన్నాహాలను చేసేందుకు సిద్ధపడుతుంది. మరొకవైపు ఉన్న విజయవాడమచిలీపట్నం రహదారిని 6 వరుసలుగా విస్తరించేటటుంటి ప్రాజెక్టును సైతం చేపడుతుండటం గమనార్హం. అదే విధంగా దావులూరు టోల్ ప్లాజా సమీపంలో ఔటర్ రింగ్ రోడ్ క్రాస్ అయ్యే ప్రదేశం నుంచి మచిలీపట్నం వరకు 6 వరుసలుగా విస్తరించనున్నారు. విజయవాడ నగర పరిధిలోని కనకదుర్గ ఫ్లైఓవర్ తర్వాత నుంచి వరుసగా కృష్ణలంక, వారధి జంక్షన్, స్కూల్ బ్రిడ్జి, బెంజ్ సర్కిల్ వరకు, అక్కడ నుంచి మచిలీపట్నం వైపు కానూరు, పోరంకి, పెనమలూరు, గంగూరు, కంకిపాడు వైపుగా దావులూరు టోల్ ప్లాజా వరకు 4 వరుసలుగానే ఈ రహదారి మిగిలిపోనుంది. తాజాగా జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ఉన్నతాధికారుల సమావేశంలో ఈ అంశం ప్రధానంగా చర్చకు వచ్చింది. అంతేకాకుండా విజయవాడకు ఇవువైపులా 6 వరుసలుగా విస్తరించి వాహన రద్దీ ఎక్కువగా ఉండే నగరం మధ్యలో మాత్రం 4 వరుసలుగా మిగిలిపోతే ఎలాగైనా ప్రశ్న తలెత్తింది. దీనికి నగరంలో 6 వరుసలతో ఎలివేటెడ్ నిర్మించడమే పరిష్కారమనే ఓ అంచనాకు వచ్చారు. దీని ద్వారా కనకదుర్గ ఫ్లైఓవర్ నుంచి గంగూరు కూడలి వరకు 6 వరుసలతో ఎలివేటెడ్ వంతెన ప్రతిపాదనలను సిద్ధం చేయాల్సిందిగా ఉన్నతాధికారులు ఇప్పటికే ఆదేశించారు. ఎలివేటెడ్ ఫ్లై ఓవర్ నిర్మాణానికి గాను బెజవాడ నగర పరిధిలో భూసేకరణ అవసరం ఎక్కువగా ఉండదు. వివిధ జంక్షన్ల వద్ద వంతెనపైకి వెళ్లేందుకు, అదే విధంగా బయటకు వెళ్లేందుకు నిర్మించేటటువంటి అప్రోచ్ లకు మాత్రం భూమిని సేకరించాల్సిన అవసరం ఉంటుంది. కానీ మొత్తంగా 14 కిలోమీటర్ల పొడవునా ఒకే వంతెనను నిర్మించాలా? లేక 2 భాగాలుగా విభజించాలా అనే చర్చ మాత్రం ఎక్కువగా నడుస్తుంది. దాదాపు ఒకే వంతెనను నిర్మించాలంటే మధ్యలో బెంజ్ సర్కిల్ వద్దన ఇప్పటికే 2 వంతెనలు ఉన్నాయి. దాంతో వాటిపై నుంచి బందరు వైపు మలుపు తిరిగే విధంగా ఎలివేటెడ్ ఫ్లైఓవర్ డిజైన్ ను చేయాల్సి ఉంటుంది. వీటికి బదులుగా కనకదుర్గ వారధి నుంచి కృష్ణలంక, వారధి కూడలి మీదుగా జెంజ్ సర్కిల్ సమీపం వరకు మొత్తం 5 కిలోమీటర్ల ఒక ఎలివేటెడ్ ఫ్లై ఓవర్, అదే విధంగా బెంజ్ సర్కిల్ నుంచి గంగూరు కూడలి వరకు 9 కిలోమీటర్ల మరో ఫ్లై ఓవర్ ను నిర్మిస్తే ఎలా ఉంటుదనే విషయాన్ని ప్రస్తుతం పరిశీలించనున్నారు. దాంతో మొత్తంగా హైదరాబాద్ విజయవాడ మధ్య, విజయవాడ మచిలీపట్నం మధ్య హైవే విస్తరణ పేరుపై ఒకే హైవేపై మొత్తం 2 ప్రాజెక్టులకు డీపీఆర్ ను రూపొందిస్తున్నారు. అందులోనే ఈ ఎలివేటెడ్ ఫ్లై ఓవర్ ను సైతం చేర్చే అంశాన్ని ప్రస్తుతం పరిశీలిస్తున్నారు.

శరద్‌పవార్‌కు అస్వస్థత: ఆసుపత్రికి తరలింపు

పూణె, ఫిబ్రవరి 22: నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) వ్యవస్థాపక అధ్యక్షుడు, మహారాష్ట్ర రాజకీయ దిగ్గజం శరద్ పవార్ (85) మరోసారి అస్వస్థతకు గురయ్యారు. ఆదివారం ఉదయం ఆయనను పుణెలోని ప్రసిద్ధ రుబీ హాల్ క్లినిక్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఫిబ్రవరి నెలలోనే ఆయన ఆసుపత్రిలో చేరడం రెండోసారి కాగా ఆయన అభిమానులంతా తీవ్ర ఆందోళన చెందుతున్నారు. అయితే ప్రస్తుతం ఆయన ఆరోగ్యం స్థిరంగా ఉందని, వైద్యుల బృందం ఆయనకు నిరంతరం చికిత్స అందిస్తోందని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. కొద్దిరోజులుగా శరద్ పవార్ వయస్సు సంబంధిత ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. ఈనెల 9వ తేదీన ఆయన తీవ్రమైన దగ్గు, గొంతు ఇన్‌ఫెక్షన్, ఛాతిలో ఇబ్బంది కారణంగా ఇదే రుబీ హాల్ ఆసుపత్రిలో చేరారు. ఐదు రోజుల పాటు చికిత్స పొందిన అనంతరం 14వ తేదీన ఆయన డిశ్చార్జ్ అయ్యి ఇంటికి చేరుకున్నారు. వైద్యులు ఆయనకు కనీసం వారం రోజుల పాటు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఆయన కూడా ఇంట్లోనే ఉంటూ రెస్ట్ తీసుకుంటున్నారు. అయినప్పటికీ పూర్తిగా కోలుకోకుండా మళ్లీ అస్వస్థతకు గురయ్యారు. ప్రస్తుతం శరద్ పవార్ డీహైడ్రేషన్, తీవ్రమైన నీరసంతో బాధపడుతున్నట్లు వైద్యులు ప్రాథమికంగా గుర్తించారు. ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ పుర్వేజ్ గ్రాంట్ పర్యవేక్షణలో ఆయనకు సెలైన్ ఎక్కించడం, ఇతర వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఆయన ప్రాణానికి ప్రమాదం ఏమీ లేదని సాధారణ ప్రైవేట్ రూమ్‌లోనే చికిత్స పొందుతున్నారని వైద్యులు చెప్పారు. కనీసం రెండు రోజుల పాటు ఆయన ఆసుపత్రిలోనే ఉండి చికిత్స తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు.

కల్తీనెయ్యి పై ఏకసభ్యకమిటీకి ఆదిలోనే అభ్యంతరం!

- రాష్ట్ర ప్రభుత్వం తీరుపై సుప్రీంకోర్టుకు సుబ్రమణ్యస్వామి

- సిబిఐ సిట్ నివేదిక పరిణామాలపై నేడు విచారణ

తిరుమల.ఫిబ్రవరి 22ప్రభాతవార్తప్రతినిధి: ఏడుకొండల వేంకటేశ్వరస్వామి లడ్డూలకు కల్తీనెయ్యి సరఫరా,వినియోగించారనే ఆధారాలు సేకరించిన సిబిఐ సిట్ ,ఇందులో సూత్రధారులను కనిపెట్టే క్రమంలో రాష్ట్రప్రభుత్వం విశ్రాంత ఐఎఎస్ అధికారి దినేశ్‌కుమార్‌తో ఏర్పాటుచేసిన ఏకసభ్య కమిటీపై అభ్యంతరాలు మొదలయ్యాయి. ఈకమిటీ కల్తీనెయ్యి కేసులో లోతుగా అధ్యయనం చేయనుందని ముందుగానే ఊహించిన ప్రత్యర్థులు,గత టిటిడి పెద్దలు ఇప్పుడు మాజీ ఎంపి ,సినీయర్ న్యాయవాది సుబ్రమణ్యస్వామిని రంగంలోకి దించారనేది వినిపిస్తున్న హాట్‌టాఫిక్. ఆయన ఏకసభ్య కమిటీ నియామకాన్ని తప్పుబడుతూ సుప్రీంకోర్టులో పిల్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ సోమవారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం విచారణచేయనుంది. సుబ్రమణ్యస్వామి దాఖలుచేసిన పిటిషన్ కేసు లిస్టుఅయ్యింది. అంతేగాక ప్రతివాదులుగా సిట్, సిబిఐ, ముఖ్యమంత్రి, టిటిడిని పేర్కొన్నారు. ఇప్పటికే లడ్డూలకు కల్తీనెయ్యి దుమారం ఆంధ్రప్రదేశ్ శాసనసభ, శాసనమండలిలో కూడా వివాదాంశంగా మారడంతో ఇప్పుడు అందరూ సుప్రీంకోర్టు నేడు(సోమవారం)ఇవ్వనున్నా తీర్పుపై ఆసక్తిగా చూస్తున్నారు. లడ్డూలకు కల్తీనెయ్యి సరఫరా చేయడం, వినియోగించి స్వామివారి ప్రసాదాలు తయారుచేసి విక్రయించారనే అంశంలో ఇప్పటికే గత ఏడాదిన్నరకాలంలో సుప్రీంకోర్టు నియమించిన సిబిఐ సిట్ అధికారులు దర్యాప్తు చేసి నివేదిక సమర్పించారు. ఆ నివేదికలో గత టిటిడి బోర్డు పెద్దలు, ఓ అధికారి పేర్లు లేకపోవడంతో కొంత అనుమానాలు లేకపోలేదు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా విశ్రాంత ఐఎఎస్ అధికారి, విశ్రాంత ప్రధాన కార్యదర్శి దినేశ్‌కుమార్‌ను కమిటీలో నియమించడంతో కల్తీనెయ్యి పాపంలో సూత్రధారులు బయటకు వస్తారని భయం పట్టుకుంది. ఇదే సమయంలో ఏకసభ్యకమిటీ నియామకం సవాల్‌చేస్తూ సుబ్రమణ్యస్వామి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సంచలనం రేకెత్తించిన కల్తీనెయ్యి లడ్డూల విషయంలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఇప్పటికే సిట్ చాలావరకు పాత్రధారులను, కొందరు సూత్రధారులను అరెస్ట్ చేసింది. 11మంది టిటిడి అధికారుల పాత్ర ఉందని తేల్చింది. అంతేగాక ఈ కేసులో ఇప్పటికే గత టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్‌పై బదలీ వేటు వేసింది. అసలు సూత్రధారులు ఎవరనేది తేల్చలేకపోవడంతో ఇప్పుడు ఏకసభ్యకమిటీ నియామకం అవసరమని రాష్ట్రప్రభుత్వం, మంత్రివర్గం కూడా నిర్ణయించింది. ఈ కమిటీ నియామకమైన వెంటనే న్యాయవాది సుబ్రమణ్యస్వామి సుప్రీంకోర్టులో పిల్ దాఖలు చేయడంతో నేడు ఏం జరగనుందనేది అందరిలోనూ ఆసక్తికర అంశంగా మారింది. తిరుమల వెంకన్న లడ్డూల తయారీలో కల్తీనెయ్యి కేసులో లోతుగా దర్యాప్తుచేసి అసలు సూత్రధారులను తేల్చాలనేది రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఇందుకు విశ్రాంత ఐఎఎస్ అదికారి దినేశ్‌కుమార్‌తో నియామకమైన ఏకసభ్యకమిటీ పై సుప్రీంకోర్టుకు వివాదం చేరింది. సోమవారం జరగనున్న విచారణలో సుప్రీంకోర్టు ధర్మాసనం రాష్ట్రప్రభుత్వానికి అనుకూలంగా ఉత్తర్వులు ఇస్తే ఆ కమిటీ వెనువెంటనే తిరుపతికి చేరుకుని కార్యాచరణ ప్రారంభించనుంది. తదుపరి ఈ కల్తీనెయ్యి బాగోతంలో ఏకసభ్య కమిటీకి పూర్తిస్థాయి అధికారాలు బదలాయిస్తే గత టిటిడి బోర్డు పెద్దలను, ఓ అధికారిని విచారణ చేసే అవకాశం ఉంది. 2019-2024 మధ్యకాలంలో సరఫరా జరిగిన తీరు, టెండర్లు దక్కించుకున్న విధానం తదితర అంశాలు, దానివెనుక నడిచిన పెద్ద స్కామ్ ,ఇందుకు సహకరించిన పెద్దలు ఎవరనేది నిగ్గు తేల్చేందుకు ఏకసభ్య కమిటీ సిద్ధంకానుంది. ఇప్పటికే ఈ కల్తీనెయ్యికేసులో సుప్రీంకోర్టు ఆదేశాలతో సిబిఐ సిట్ అధికారులు అంతిమంగా భారీగా కోట్లరూపాయలు లబ్ధిపొందారని నిర్ధారించింది. కల్తీనెయ్యి కేసులో తొలినుండి టెండర్లు పిలవడం, కాంట్రాక్టర్లు పాల్గొనడం, తదుపరి నిబంధనలు ఉల్లంఘించి నెయ్యిసరఫరా చేయడం వంటి అంశాల్లో భారీగా ఆర్థిక లావాదేవీలు నడిచాయనేటి సిబిఐ సిట్ అధికారులు నివేదికలు. 235కోట్లు రూపాయలు వరకు నిధులు లాభంపొందారని, 36మందిని పాత్రదారులు, సూత్రదారులను నిందితులుగా సిట్ తేల్చింది. వీరిలో 12మంది టిటిడి మార్కెటింగ్,కొనుగోళ్ళకమిటీ అధికారులే కావడం విశేషం.

తల్లి పాడె మోసిన కూతుళ్లు!

నెల వ్యవధిలోనే తల్లిదండ్రులు గుండెపోటుతో మృతి

కోనరావుపేట రూరల్, ప్రభాతవార్త: ఆ తల్లిదండ్రులకు ఆస్తులు, సంపదలు సంపాదించుకోకపోయినా నలుగురు కూతుళ్లు ఉన్నారు. అయితే ఆ తల్లిదండ్రులు నెల వ్యవధి రోజుల్లోనే గుండెపోటుతో మృతి చెందడంతో ఆ నలుగురు కూతుళ్లు రోడ్డున పడ్డారు. తల్లి అంతిమ సంవత్సరాలు చేసేందుకు వారి చేతిలో చిల్లిగవ్వ లేకున్నా, ఆ తల్లి పాడెను నలుగురు కూతుళ్లు మోసి దహన సంస్కారాలు చేశారు. ఈ ఘటన కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు,బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. సుద్దాల గ్రామానికి చెందిన ఎగదండి నర్సవ్వ (54) అనే మహిళ గుండెపోటుతో మృతి చెందింది.

నరసవ్వ భర్త బాబు ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. నెల రోజుల క్రితం ఇంట్లో గుండెపోటుతో గుండె పోటుతో మృతి చెందగా ఆ కుటుంబం పెద్దదిక్కును కోల్పోయింది. భర్త మరణం తట్టుకోలేక నలుగురు కూతుళ్లను ఎలా పోషించాలని మనో వేదనతో నరసవ్వ నిత్యం పొంగిపోయేది.

ఎఐ సదస్సులో కాంగ్రెస్ ప్రవర్తించిన తీరు ఆవేదన కలిగించింది : సిఎం చంద్రబాబు

విజయవాడ.ఫిబ్రవరి 22.ప్రభాతవార్తప్రతినిధి: ఏఐ సదస్సులో కాంగ్రెస్ ప్రవర్తించిన తీరు ఆవేదన కలిగించింది. 70కి పైగా దేశాల ప్రతినిధులు పాల్గొన్న సదస్సులో కాంగ్రెస్ కార్యకర్తల అర్ధనగ్న ప్రదర్శన దేశ ప్రతిష్ఠకు నష్టమని, ఇలాంటి చర్యాల్ని ఖండిస్తున్నా అని సీఎం చంద్రబాబు అన్నారు.ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో చంద్రబాబు ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ ఏఐ సదస్సులో ప్రపంచంలోని చాలా దేశాలు ఆవిష్కరణలు ప్రదర్శించగా, మన ఆవిష్కరణల్ని చూపించి ప్రపంచ దేశాల అభినందనలు అందుకున్నమని అన్నారు. ఐటీ, ఏఐల్లో ముందుండటంతో ప్రపంచ నాలెడ్జ్ ఎకానమీకి నాయకత్వం వహించే ఏకైక దేశం మనదేనని అందరూ కితాబిచ్చారు. మన యువత ప్రయోజనాలు కాపాడాల్సిన కాంగ్రెస్ బాధ్యతారహితంగా వ్యవహరించడం దుర్మార్గమన్నారు. ఖిఖిమన రాష్ట్రంలోను కూడా వైఎస్సార్సీపీ వంటి పార్టీని ఎప్పుడూ చూడలేదు. నేను బాంబులకు భయపడలేదు. అలిపిరిలో నాపై దాడి చేసినప్పుడు వేంకటేశ్వరస్వామి నన్ను కాపాడారు. ఆ స్వామికి అపచారం కలిగే పనులు వైఎస్సార్సీపీ నాయకులు చేస్తున్నారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా బూతులే తిడుతున్నారు. ఇది న్యాయమేనా? మనం తిట్టించుకోవడానికి రాజకీయం చేస్తున్నామా? రెచ్చగొట్టే రాజకీయాలు చేస్తున్నారు. రాష్ట్రాన్ని గంజాయిమయం చేశారు. మదనపల్లెలో ఒకరు గంజాయి తాగి మృగంలా ప్రవర్తించారు. గంజాయి తాగి ఆడబిడ్డల జోలికి వస్తే అదే చివరి రోజు అవుతుందని చెప్పిన మాటకు కట్టుబడి ఉంటాను. అలాంటి మృగాలు జైల్లో ఉండాలి లేదా ఉరిశిక్షతో పైకి పోవాలి, చట్టం తన పని తాను చేస్తుందిఖిఖి అని సీఎం పేర్కొన్నారు. నెయ్యే కాదని సిట్ తేల్చింది: తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)లో నాసిరకం ప్రసాదాలు గత 5 ఏళ్లు అందరూ తిన్నారు. వైఎస్సార్సీపీ వారు భక్తుల నమ్మకాన్ని దెబ్బ తీశారు. మేము పవిత్రతను కాపాడుతున్నాం. ఎన్నికల్లో నేను ఇచ్చిన హామీ ప్రకారం టీటీడీ ఈవోగా శ్యామలరావును నియమించి ప్రక్షాళనకు శ్రీకారం చుట్టామని అన్నారు. నెయ్యి నాణ్యంగా లేదని ల్యాబ్ కు పంపితే జంతు కొవ్వు ఉందని తేల్చారు. ప్రజలకు తెలియజేయకపోతే అప్రతిష్ఠ వస్తుందని ల్యాబ్ రిపోర్టునే నేను ప్రకటించానని సీఎం అన్నారు. దీన్ని రాజకీయం చేసి సుప్రీం కోర్టు వరకు వెళ్లేలా చేశారని దీనిపై సిట్ వేస్తే అసలు నెయ్యే కాదని, రసాయనాలు ఉన్నాయి అని తేల్చిందని అన్నారు. సిట్ స్పష్టంగా చెప్పినప్పటికీ తిరిగి దాన్ని మా పై రుద్దే ప్రయత్నం చేస్తున్నారని హెరిటేజ్ కంపెనీని తీసుకు వచ్చి నా పేరు ప్రస్తావించి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని సీఎం మండిపడ్డారు. కరడుగట్టిన నేరస్థులతో రాజకీయం చేయాలా? రాష్ట్రాన్ని కాపాడుకునే బాధ్యత నా ఒక్కడి పైనే లేదని మీ అందరిపై ఉందని తెలిపారు. చెడ్డవారిని దూరం పెట్టినప్పుడే రాజకీయాల్లో ప్రక్షాళన మొదలవుతుందని నాకెందుకులే అని ఇంట్లో కూర్చుంటే మార్పు రాదని పిలుపునిచ్చారు. ప్రజల కోసమే నాడు జైలుకెళ్లానని కేవలం ప్రజలు, రాష్ట్రాభివృద్ధి కోసమే ఇప్పటికీ పోరాటం చేస్తున్నానని సీఎం వివరించారు.

చెత్త, రౌడీ రాజకీయాలు చేస్తున్నారు. పరామర్శల పేరిట బయటకు వస్తారు. మనుషుల్ని బలవంతంగా తెచ్చుకుని బలప్రదర్శనకు దిగుతున్నారు. వాళ్ల కార్ల కింద మనుషుల్ని చంపేసి ప్రభుత్వంపైకి నెట్టేస్తున్నారు. చనిపోయినవారి ఇళ్లకు పరామర్శకు వెళ్లరు వాళ్లనే పిలిపించుకుని పరామర్శిస్తారు. ఇదెక్కడా చూడలేదు. బూతులు తిట్టేవారిని పరామర్శిస్తారు. వాళ్ల కోసం చని పోయిన వారిని మాత్రం పరామర్శించారు. విధ్వంసమైన ఆర్థిక వ్యవస్థ నుంచి రాష్ట్రాన్ని పునర్నిర్మాణం దిశగా తీసుకు వెళ్తున్నామన

మాతృభాషా దినోత్సవం సందర్భంగా జర్నలిస్ట్ కథలు పుస్తకావిష్కరణ

- ఠాగూర్ గ్రంథాలయంలో విజయవాడ భగవద్గీత శిక్షణా తరగతులు ప్రారంభం

విజయవాడ,ఫిబ్రవరి 22,ప్రభాతవార్తప్రతినిధి: మహాత్మా గాంధీ రోడ్డులోని ఠాగూర్ గ్రంథాలయంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా జర్నలిస్ట్ కథల పుస్తకావిష్కరణ జరిగినది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎం. ఎస్. బేగ్ , చైర్మన్ కృష్ణాజిల్లా గ్రంథాలయసంస్థ వారి చేతుల మీదుగా "పుస్తకావిష్కరణ చేసారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ముందుగా అందరికీ అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసారు. మాతృభాష మన ఆలోచనలకు మూలం మన సంస్కృతికి ఆధారం, మాతృభాషను ప్రేమించటం అంటే మనను మనమే గౌరవించుకోవడం అని తెలియజేశారు. జిల్లాలోని రచయితలు, కవులు, సాహితీవేత్తలు, గ్రంథాలయ పాఠకులు, విద్యార్థులు అందరి సూచనలను సలహాలను స్వీకరించి పరిశీలించిన మీదట గ్రంథాలయాలను అభివృద్ధి పథంలో తీసుకువస్తామని తెలియపరిచారు. చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన మొదటిసారిగా ఠాగూర్ గ్రంథాలయమునకు విచ్చేసి నందున గ్రంథాలయం నందలి ప్రతివిభాగాన్ని పరిశీలించి సంతృప్తి చెందారు. జర్నలిస్టు కథలు పుస్తక సమీక్షకులు ఎం తిలక్ విశ్రాంత కార్యదర్శి ప్రెస్ అకాడమీ మాట్లాడుతూ రచయిత దాసరి ఆల్వార్ స్వామి ఇప్పటికీ 54 పుస్తకాలు రాశారని ఆయన ఎన్నో అవార్డులు తీసుకున్నారని అందులో 1994లో కృష్ణాజిల్లా సీనియర్ జర్నలిస్ట్ అవార్డు 2007లో రైతు నేస్తం అవార్డు తీసుకున్నారని 2016లో ఉగాది పురస్కారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా అందుకున్నారని 84 సంవత్సరాల వయసులో కూడా ఈరోజుకి ఇంకా పుస్తకాలు రాస్తానే ఉండటం ఎంతో ఆనందదాయకమన్నారు . రచయిత దాసరి ఆళ్ళవారు గారి నీ చైర్మన్ గారు దుస్సాలువాతో సత్కరించారు. తదుపరి విచ్చేసిన అతిథులు చైర్మన్ గారిని దుస్సాలువాతో సత్కరించబడెను. ఈ కార్యక్రమానికి గ్రంథాలయాధికారి కే రమాదేవి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో కలిమిశ్రీ చలపాక ప్రకాష్ , నాన, ఎస్ ఎం. సుభాని , వశిష్ట సోమేపల్లి,స్నిగ్ధమాధురి, ఆజామ్ ఽ, అజీజ్ రాధాకృష్ణ జగదీష్ , గ్రంథాలయ సిబ్బంది ఉమారాణి, ధనలక్షి ్మ, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, పాఠకులు విద్యార్థులు పాల్గొన్నారు.ఇకఠాగూర్ గ్రంథాల యంలో ప్రతి ఆదివారం నిర్వహించే చదవటం మా ఇష్టం కార్యక్రమంలో భాగంగా ఈ ఆదివారం నుంచి చిన్నారులకు భగవద్గీత శిక్షణా తరగతులు ప్రారంభించబడేను . శ్రీమతి మల్లెల. వరలక్షి ్మ గారు చిన్నారులకు భగవద్గీత శ్లోకాలు నేర్పించారు. ఆమె మాట్లాడుతూ భగవద్గీత పిల్లలకు మంచి మార్గ దర్శని ఇది వారిని మంచి మనుషులుగా దిద్దటంలో ఎంతో సహాయపడుతుంది. చిన్ననాటి నుంచి భగవద్గీత నేర్చుకోవడం వలన వ్యక్తిత్వ వికాసంతో పాటు మానసిక ఉల్లాసం కూడా కలుగుతుంది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి కే రమాదేవి మాట్లాడుతూ తల్లితండ్రులు మీ చిన్నారులను కూడా ప్రతి ఆదివారం ఉదయం 10. గంటలకు జరిగే ఈ క్లాసుకు మీ పిల్లలను కూడా పంపించవలసిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలోవివిధ స్కూల్స్ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తెలంగాణ పోలీసు జట్టు ఘన విజయం ఎన్ఎస్‌జీపై 124 పరుగుల తేడాతో గెలుపు

విజయవాడ. ఫిబ్రవరి 22, ప్రభాతవార్తప్రతినిధి: అఖిల భారత పోలీసు సౌత్ జోన్ టీ-20 క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా మూడవ రోజున విజయవాడ శివారుల్లోని మూలపాడు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ మైదానంలో జరుగుతున్నాయి.నేడు ఉత్కంఠభరితగా జరిగిన .మ్యాచ్ లో తెలంగాణ పోలీసు జట్టు ఎన్ఎస్‌జీ పై 124 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన తెలంగాణ పోలీస్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 259/2 భారీ స్కోర్ సాదించింది. తెలంగాణ పోలీసు జట్టులోని లోకనాథ్ నాయక్ 58 బంతుల్లో 119 పరుగులు చేసి అద్భుత శతకం సాధించాడు. ప్రత్యర్థి బౌలర్లపై నిర్దాక్షి ణ్యంగా విరుచుకుపడి బౌండరీలు, సిక్సర్ల వర్షం కురిపించి జట్టుకు భారీ స్కోరు సాధించడంలో తోడ్పాటు అందించాడు. ఆయన ప్రదర్శన మ్యాచ్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. చేదనలో ఎన్ఎస్‌జీ జట్టు లక్ష్యాన్ని ఛేదించడంలో విఫలమై 18.3 ఓవర్లలో 135పరుగులకే ఆలౌట్ అయింది. తెలంగాణ బౌలర్లు కట్టుదిట్టమైన బౌలింగ్ తో ప్రత్యర్థి జట్టుపై పూర్తి ఆధిపత్యం చెలాయించారు.

అత్యుత్తమ బ్యాటింగ్ ప్రతిభ కనబరచిన లోకనాథ్ నాయక్‌కు ˇ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్" అవార్డు ప్రదానం చేయబడింది.

ఈ మ్యాచ్‌లో తెలంగాణ రాష్ట్ర హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, శ్రీ సి.వి. ఆనంద్, ఐపీఎస్ బ్యాటింగ్ లో రాణించి 40 పరుగులు సాధించి ప్రత్యర్థి జట్టు ముందు భారీ లక్ష్యాన్ని ఉంచడంలో తనదైన పాత్ర పోషించారు. కళాత్మకమైన స్ట్రెయిట్ డ్రైవులు, హుక్ మరియు పుల్ షాట్లతో అలరించారు.

అనంతరం జరిగిన పోస్ట్ మ్యాచ్ ప్రెజెంటేషన్ కార్యక్రమానికి హాజరై విజేతలను సి.వి. ఆనంద్ అభినందించారు.

ఆంధ్రప్రదేశ్ పోలీసు జట్టుపై పుదుచ్చేరి పోలీసు జట్టు ఘన విజయం..

ఉత్కంఠభరితంగా సాగిన మరో మ్యాచ్‌లో ఆంధ్రప్రదేశ్ పోలీస్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 217/6 పరుగులు చేసింది. ఆంధ్రప్రదేశ్ పోలీస్ తరఫున రాహుల్ 62 బంతుల్లో అద్భుతంగా 141 పరుగులు చేసి జట్టుకు భారీ స్కోరు అందించాడు. ఆయన ఇన్నింగ్స్ మ్యాచ్‌లో విశేష ఆకర్షణగా నిలిచింది.

అయితే పుదుచ్చేరి పోలీస్ జట్టు లక్ష్యాన్ని 18.4 ఓవర్లలో 221/6 పరుగులతో లక్ష్యాన్ని విజయవంతంగా ఛేదించి 4 వికెట్ల తేడాతో విజయాన్ని సొంతం చేసుకుంది. జట్టులోని ప్రభు 56 బంతుల్లో 121 పరుగులు చేసి పుదుచ్చేరి జట్టు విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించారు.

మ్యాచ్ అనంతరం జరిగిన బహుమతి ప్రధాన కార్యక్రమంలో ఇరు జట్లలోని ˇమ్యాన్ ఆఫ్ ది మ్యాచ్"లకు తెలంగాణ రాష్ట్ర హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సీవీ ఆనంద్, ఐపీఎస్, డీఐజీ అన్బురాజన్ (స్పోర్ట్స్ అండ్ వెల్ఫేర్ ఆంధ్రప్రదేశ్) మెమోంటోలు అందచేశారు...

దుర్గమ్మ ఆలయాభివృద్ధి పనులు పరిశీలించిన ఇఒ

దాతలకు దుర్గమ్మవారిచిత్రపటం అందిస్తున్న దృశ్యం

ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త : దుర్గమ్మవారి ఆలయంలో లోకసంక్షేమార్థం సూర్యఉపాసన సేవను ఆదివారం నిర్వహించారు. ఆదిత్యహృదయం, సూర్యాష్టకం, అరుణపారాయణ, సూర్యనమస్కారాలు సమర్పిస్తూ పూజాదికాలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఆదివారం దుర్గమ్మవారికి విజయవాడకు చెందిన క్యాపిటల్ అమరావతి కల్చరల్ సొసైటీ నిర్వహకుఉ పివిఎస్‌వి ప్రసాదరావు ఆధ్వర్యంలో కళాకారులు ఆదివారం ˇ కూచిపూడి నృత్య నీరాజనాలర్

23-02pg10exHMNWJQE.qxdo/p:23-02pg10exHMNWJQE.qxd 1/1/02 7:19 AM Page 1

సఫారీల సూపర్ విక్టరీ

కుప్పకూలిన టీమిండియా బ్యాటింగ్

"భయపడుతున్నదంతా జరిగింది. టీమిండియా బ్యాటింగ్ డొల్లతనం బయటపడింది. అసలు సిసలు పరీక్షలో తడబడింది. సఫారీల మేటి బౌలింగ్ ముందు భారత బ్యాట్స్‌మెన్ ఒకరి వెంట ఒకరిగా పెవిలియన్ చేరారు. మరీ పెద్ద లక్ష్యం కాకున్నా ఏ ఒక్కరూ క్రీజ్‌లో కుదురుకుందామన్న ధ్యాస లేకుండా లేజీ షాట్లతో వికెట్లు సమర్పించుకున్నారు. సొంతగడ్డపై ఒత్తిడంతా భారత్‌పైనే ఉంటుందని, ఆ ఒత్తిడినే సద్వినియోగం చేసుకుంటామన్న దక్షిణాఫ్రికా కోచ్ మాటలను నిజం చేస్తూ సూపర్ ఎయిట్‌లో సూపర్ విక్టరీ అందుకుంది"

ఆహ్మదాబాద్: టీట్వంటీ ప్రపంచకప్ సూపర్8 లో ఆడిన తొలి మ్యాచ్‌లోనే టీమిండియా.. సౌతాఫ్రికా చేతిలో 76 పరుగుల భారీ తేడాతో ఘోర పరాజయం పొందింది. 188 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా... మార్కో జాన్సెన్ బౌలింగ్ ధాటికి మరో 7 బంతులు మిగిలి ఉండగానే 111 పరుగులకు ఆలౌటైంది. ఇషాన్‌ను డకౌట్ చేసి మార్కమ్ భారత్ పతనానికి నాంది పలికాడు. ఆ తర్వాత జాన్సెన్ అద్భుత బంతులతో 51 పరుగులకే సగం వికెట్లు కోల్పోయింది. మూడు గోల్డెన్ డక్‌లు ఇచ్చిన అభిషేక్(15) తనపై నమ్మకాన్ని నిలుపుకోలేకపోయాడు. తిలక్ వర్మ(1), సూర్య కుమార్(18), వాషింగ్టన్(11) నిరాశపరిచారు. హార్దిక్ (18), దూబే(42) కొద్దిసేపు వికెట్ల పతనాన్ని ఆపినా... కేశవ్ మహారాజ్ ఎంట్రీతో వెంటవెంటనే పెవిలియన్ చేరారు. రింకూ సింగ్ డకౌటయ్యాడు. చివరి వరుస బ్యాట్స్‌మెన్ స్పిన్ ఉచ్చులో చిక్కారు. దూబే ఒక్కడే ధాటిగా ఆడి 37 బంతుల్లో 3 సిక్స్‌లతో 42 రన్స్ చేశాడు. సౌతాఫ్రికా బౌలర్లలో జాన్సెన్ 4, కేశవ్ మహారాజ్ 3, బాన్ రెండు వికెట్లు పడగొట్టారు. అర్ధసెంచరీతో రాణించిన డేవిడ్ మిల్లర్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ దక్కింది.

బూమ్ బూమ్ బుమ్రా

యార్కర్ల కింగ్ బుమ్రా నిప్పులు చెరిగారు. మొదట బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికాకు పేస్ బౌలింగ్‌తో చుక్కలు చూపాడు. రెండో ఓవర్ వేసిన బుమ్రా అద్భుతబంతితో డికాక్‌ను బోల్తా కొట్టించాడు. నిప్ బ్యాకర్ డెలివరీగా సంధించిన ఈ బంతి లో బౌన్స్‌గా వచ్చి లెగ్ స్టంప్‌ను పడగొట్టింది. ఆశ్చర్యపోవడం డికాక్(6) వంతైంది. ఇక నాలుగో ఓవర్లో రికల్టన్(7)ను స్లోబంతితో అవుట్ చేశాడు. స్లో బంతిని ఊహించని రికల్టన్ బ్యాట్ ఝుళిపించడంతో కవర్ పాయింట్‌లో శివమ్ దూబేకు ఈజీ క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. అంతకుముందు ఓవర్‌లో అర్షదీప్.. ఫామ్‌లో ఉన్న మార్కమ్(4)ను కంగుతినిపించాడు. మిడాప్‌లో ఈక్యాచ్‌ను హార్దిక్ తీసుకున్నాడు.దీంతో సౌతాఫ్రికా 20 రన్స్‌కే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది.

మిల్లర్, బ్రేవిస్ ధనాధన్

డేవిడ్ మిల్లర్(35బంతుల్లో 63), బ్రేవిస్(29 బంతుల్లో 45) దూకుడుగా ఆడారు. 5ఓవర్ వేయడానికి వచ్చిన వరుణ్‌ను టార్గెట్ చేసుకున్నారు. మిల్లర్ వరుసగా రెండో బౌండరీలు బాదాడు. ఆరో ఓవర్ వేసిన అర్షదీప్ బౌలింగ్‌లో మిల్లర్ మరో రెండు ఫోర్లు.. తరువాతి సుందర్ ఓవర్లో మిల్లర్, బ్రేవిస్ చెరో బౌండరీ రాబట్టారు. 9వ ఓవర్ వేసిన వరుణ్ బౌలింగ్‌లో మిల్లర్ ఓ సిక్స్, బ్రేవిస్ ఓ ఫోర్,ఓసిక్స్‌తో మొత్తం 17 రన్స్ పిండుకున్నారు. పదో ఓవర్లో హార్దిక్ బంతిని మిల్లర్ లాంగ్ ఆన్ మీదుగా సిక్స్ బాదాడు. బౌలింగ్ మార్పుగా వచ్చిన దూబే ఓవర్లో బ్రేవిస్ ఓ ఫోర్, ఓ సిక్స్‌తో 15 రన్స్ సాధించి సౌతాఫ్రికా స్కోరు వంద దాటించాడు. ఎట్టకేలకు ఈ జోడీని దూబే విడదీశాడు.ఈ జోడీ 4వ వికెట్‌కు 50బంతుల్లోనే 97రన్స్ జోడించింది. దూబే బౌలింగ్‌లో సిక్స్‌తో హాఫ్ సెంచరీ పూర్తి చేసిన మిల్లర్ అదే జోరు కొనసాగిస్తూ 63 రన్స్ చేసి వరుణ్ బౌలింగ్‌లో అవుటయ్యాడు.

ఆ తర్వాత అర్షదీప్, బుమ్రా వికెట్లు తీయడంతో స్కోరు వేగం తగ్గింది. మరోవైపు స్టబ్స్ ధాటిగా ఆడుతూ 20వ ఓవర్ వేసిన హార్దిక్ బౌలింగ్‌లో ఓ ఫోర్ సహా రెండు సిక్స్‌లతో 20 రన్స్ రాబట్టడంతో సౌతాఫ్రికా స్కోరు 20 ఓవర్లలో 7 వికెట్లకు 187 రన్స్ సాధించింది. బుమ్రా 3, అర్షదీప్ 2 వికెట్లు తీశారు.

ఇంగ్లాండ్ చేతిలో లంక విలవిల

పల్లెకల్: సొంతగడ్డపై లంకేయులు విలవిల్లాడారు. టీ20 ప్రపంచకప్ సూపర్8 గ్రూప్2 లో ఇంగ్లాండ్ చేతిలో చిత్తుచిత్తుగా ఓడింది. ఇంగ్లాండ్ నిర్దేశించిన 147 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన లంకను ఇంగ్లాండ్ స్పిన్ ఉచ్చులో పడేసింది. ఆఫ్ స్పిన్నర్ విల్ జాక్స్ దెబ్బకు బ్యాట్స్‌మెన్ పెవిలియన్‌కు క్యూ కట్టారు. లంక ఓపెనర్లు పథుమ్ నిశాంక(9), కమిల్ మిషారా(6) లను పేసర్ జోఫ్రాఆర్చర్ అవుట్ చేసి తొలి దెబ్బ తీశాడు. ఆతర్వాత విల్ జాక్స్ వంతయింది. విల్ జాక్స్ ఆఫ్ బ్రేక్‌లకు శ్రీలంక 34 పరుగులకే సగం వికెట్లు కోల్పోయింది. డాసన్, అదిల్ రషీద్ రెండేసి వికెట్లు.. జేమీ ఓవర్టన్ ఒక వికెట్ తీయడంతో శ్రీలంక 16.4 ఓవర్లలోనే 95 పరుగులకు కుప్పకూలింది. లంక ఇన్నింగ్స్‌లో దాసున్ షనక సాధించిన 30 పరుగులే టాప్ స్కోరు.

అంతకుముందు టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 146 రన్స్ చేసింది. జాస్ బట్లర్, జాకబ్ బెతెల్, టామ్ బాంటన్ సింగిల్ డిజిట్‌కే అవుటైనా ఇంగ్లాండ్‌ను ఫిల్ సాల్ట్(40 బంతుల్లో 62 రన్స్) ఆదుకున్నారు. లంక బౌలర్లపై బౌండరీలు, సిక్స్‌లతో విరుచుకుపడ్డాడు.మిగతా వారిలో విల్ జాక్స్ 21 రన్స్ చేశాడు.లంక బౌలర్ల లో దునిత్ మూడు, దిల్షాన్ 2,తీక్షణ 2 వికెట్లు పడగొట్టారు.

సంక్షిప్త స్కోర్లు

ఇంగ్లాండ్-146/9(20 ఓవర్లలో) (ఫిల్ సాల్ట్ 62, విల్ జాక్స్ 21, దునిత్ 3/26, మధుశంక 2/25, తీక్షణ 2/21); **శ్రీలంక-95 ఆలౌట్**(16.4ఓవర్లలో) (దాసున్ షనక 30, విల్ జాక్స్ 3/22, జోఫ్రా ఆర్చర్ 2/20, డాసన్ 2/27, అదిల్ రషీద్ 2/13)

విమెన్స్ వండర్స్ : ఆసియాకప్ కైవసం

బ్యాంకాక్: మహిళల ఆసియా కప్ రైజింగ్ స్టార్స్‌ను డిఫెండింగ్ ఛాంపియన్ భారత్-ఎ నిలబెట్టుకుంది. బ్యాంకాక్ వేదికగా జరిగిన ఫైనల్లో బంగ్లాదేశ్‌పై 46 పరుగుల తేడాతో గెలుపొంది వరుసగా రెండోసారి కప్ అందుకుంది.

టాస్ నెగ్గి మొదట బ్యాటింగ్ చేసిన భారత్-ఏ మహిళల జట్టు నిర్ణీత 20ఓవర్లలో7 వికెట్ల నష్టానికి 134 రన్స్ చేసింది. 44 పరుగులకే 4 వికెట్లు కోల్పోయిన తేజల్ హసబ్నిస్(34 బంతుల్లో 51) అర్ధ సెంచరీతో ఆదుకుంది.రాధా యాదవ్ (36 రన్స్)తో కలిసి అయిదో వికెట్‌కు 69 పరుగులు జోడించింది. బంగ్లా బౌలర్లలో ఫహిమా ఖాతూన్ నాలుగు వికెట్లు పడగొట్టింది.

135 పరుగుల లక్ష్యంతోబ్యాటింగ్‌కు దిగిన బంగ్లాదేశ్‌ను భారత మహిళలు కుప్పకూల్చారు. ప్రేమా రావత్ మూడు వికెట్లు.. సోనియా, తనుజా చెరో రెండు వికెట్లు తీయడంతో బంగ్లాదేశ్ 88 పరుగులకు ఆలౌటైంది. ఆ జట్టులో సుల్తానా చేసిన 20 పరుగులకే టాప్ స్కోరు. హాఫ్ సెంచరీతో రాణించిన తేజల్.. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచింది.

ప్రొ హాకీ లీగ్ : భారత్ షూటౌట్

హోబర్ట్: ఎఫ్ఐహెచ్ ప్రొ లీగ్‌లో భారత హాకీ జట్టు ఓటములు కొనసాగుతున్నాయి. సొంతగడ్డపై నిరాశపరిచిన భారత్... ఆస్ట్రేలియా అంచె ప్రొలీగ్ తొలి మ్యాచ్‌లోనే షూటౌట్ ఓటమి ఎదురైంది. ఈ మ్యాచ్‌లో భారత హాకీ వీరులు 45వ నిమిషం వరకు పూర్తి ఆధిపత్యం ప్రదర్శించారు. ఆట 14వ నిమిషంలో అమిత్ రోహిదాస్ గోల్ చేసి 1-0 ఆధిక్యం అందించగా, 43వ నిమిషంలో జుగ్రాజ్ సింగ్ గోల్‌తోఆధిక్యం 2-0కు చేరుకుంది. గెలుపు బాటలో ఉన్న భారత్ ఆశలపై నీళ్లు చల్లుతూ ఆస్ట్రేలియా చివరి నిమిషాల్లో వేగంగా రెండు గోల్స్ చేసింది. 47వ నిమిషంలో, 56వ నిమిషంలో జోయెల్ రింటాలా చేసిన గోల్స్‌తో ఆస్ట్రేలియా 2-2తో సమవుజ్జీగా నిలిచింది. పూర్తి సమయం ముగిసే సరికి రెండు జట్లు 2-2తో సమానంగా నిలవడంతో ఫలితం తేల్చడానికి పెనాల్టీ షూటౌట్ నిర్వహించారు. షూటౌట్‌లో మాత్రం ఆస్ట్రేలియా 5-4 తేడాతో విజయం సాధించింది.

కొడుక్కి హార్దిక్ 4కోట్ల కారు గిఫ్ట్

ముంబై: టీమిండియా స్టార్ క్రికెటర్ హార్దిక్ పాండ్య.. తన కొడుకు అగస్త్యకు 4కోట్ల ఖరీదైన కారును గిఫ్ట్ ఇచ్చాడు. ముంబైలోని ఓ కార్ల షోరూమ్‌లో ల్యాండ్ రోవర్ డిఫెండర్ కారు కీని తన తల్లి నటాషాతో కలిసి అగస్త్య అందుకున్నాడు. దీనికి సంబంధించిన పోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. హార్దిక్ పాండ్య, నటాషా 2020లో పెళ్లి చేసుకున్నారు. వీరి సంతానమే అగస్త్య.మనస్పర్థలతో 2024లో విడాకులు తీసుకున్నారు. నటాషా సంరక్షణలోనే అగస్త్య ఉంటున్నాడు. అధికారికంగా విడిపోయిన తర్వాత కూడా హార్దిక్, నటాషా... తమ కుమారుడి విషయంలో ఎక్కడా రాజీ పడటం లేదు. ప్రస్తుతం మోడల్ మహికా శర్మతో హార్దిక్ పాండ్య చెట్టాపట్టాలేసుకుని తిరుగుతున్నాడు. తామిద్దరం రిలేషన్‌లో ఉన్నట్టు పాండ్య అధికారికంగా వెల్లడించాడు. స్విమ్మింగ్ పూల్‌లో వీరిద్దరి రొమాన్స్ హాట్ టాపిక్‌గా నిలిచింది.

వాణిజ్య బ్యాంకుల నికర లాభాలు రూ.లక్ష కోట్లు!

ముంబయి, ఫిబ్రవరి 22: ప్రభుత్వరంగ బ్యాంకులు రికార్డుస్థాయిలోమూడో త్రైమాసికంలో నికరలాభాలు చవిచూసాయి. మొత్తం షెడ్యూల్డు వాణిజ్య బ్యాంకులు కలిపి రూ.లక్ష కోట్లు రూపాయలు అధిగమించాయి.

బ్యాంకింగ్‌చ రిత్రలోనే మొట్టమొదటిసారిగా ప్రైవేటు బ్యాంకులకంటే ప్రభుత్వ రంగ బ్యాంకులు నికరలాభాలను పెంచుకోగలిగాయి నికరలాభాలు 10.6శాతం వార్షికపద్దతిలో పెరిగాయి.

అలాగే ఇతర ఆదాయవనరులపరంగా కూడా రెండంకెల వృద్ధి కొంత కలిసొచ్చింది. దీనితో బ్యాంకుల మార్జిన్లు మెరుగుపడ్డాయి. స్థిరాస్తిప్రమాణాలు పటిష్టం అయ్యాయి. రుణాల్లోకూడా పెరుగుదల కనిపించింది. అయితే నిర్వహణ ఖర్చులుమాత్రం పెరగడం కొంత నిరాశకలిగించింది. ప్రభుత్వరంగ బ్యాంకుల నికరలాభాలు 17.5శాతం పెరిగి0.55 లక్షలకోట్లుగా ఉంటే ప్రైవేటురంగ బ్యాంకులు 3.2శాతం మాత్రమే వృద్ధిని నమోదుచేసి 0.45 లక్షలకోట్లు ఆర్జించాయి.

కేర్‌ఎడ్జ్ రేటింగ్స్ నివేదిక ప్రకారం ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఎక్కువగా ట్రెజరీ లబ్దిపెరిగింది. రికవరీలు మెరుగుపడ్డాయి. సాంకేతికంగా రద్దుచేసిన ఖాతాలుకూడా తగ్గాయి. విభిన్న కేటగిరీల్లో రుణాలు కూడాపెరిగాయి. ఇక బ్యాంకింగ్ ఆస్తులపై రిటర్నులు షెడ్యూల్డు వాణిజ్య బ్యాంకుల్లో స్వల్పంగా ఒక బేసిస్‌పాయింట్‌పెరిగి వార్షికవృద్ధి ప్రాతిపదికన 1.34శాతానికి చేరింది. కేటాయింపులు ఎక్కువగా ఉండటం వల్ల ప్రభుత్వరంగ బ్యాంకుల్లో రిటర్న్ ఆన్ అసెట్స్ ఆర్వోయే స్వల్పవృద్ధి మాత్రమే ఉన్నట్లు బ్యాంకింగ్‌ర ంగనిపుణులు అంచనావేసారు.

వాణిజ్యం

ఐడిఎఫ్‌సి బ్యాంకులో రూ.590 కోట్ల మోసం!

ఛండీఘర్, ఫిబ్రవరి 22: ప్రైవేటురంగ బ్యాంకింగ్ సంస్థ ఐడిఎఫ్‌సి ఫస్ట్‌బ్యాంకు రూ.590 కోట్లుమేర మోసం జరిగినట్లు గుర్తించింది. హర్యానా రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన ఖాతాల్లో ఛండీఘర్ బ్రాంచ్‌లో ఈ మోసం జరిగిందని, ఇందుకు సంబంధజంచి నలుగురు ఉద్యోగులను కూడా సస్పెండ్‌చేసినట్లు ప్రకటించింది. ప్రభుత్వశాఖల్లో ఒకటి ఐడిఎఫ్‌సి ఫస్ట్‌బ్యాంకులో తమ ఖాతాలను మూసివేసి మరో బ్యాంకుకునిధులను మళ్లించేందుకు నిర్ణయించింది. అయితే ఆ ప్రభుత్వశాఖ వెల్లడించిన మొత్తానికి, ఖాతాలో ఉన్న మొత్తానికి పొంతన లేకుండా ఉంది. కేటాయింపులపరంగా బ్యాంకు కొంతమూలధనం పక్కకకు పెట్టాల్సి ఉంటుంది. ఒకసారి మోసం గుర్తించిన వెంటనే కేటాయింపులు జరపాలి. బ్యాంకు ప్రాథమికంగా గుర్తించినమోసం డిసెంబరులో బ్యాంకు ఆర్జించిన రూ.503 కోట్లకంటే ఎక్కువగా ఉంది. స్టాక్ ఎక్ఛేంజిలకు ఇచ్చిన నివేదికల్లోకూడా బ్యాంకు వాస్తవాలను తెలిపింది. ఫోరెన్సిన్ ఆడిట్‌కోసం బయటి సంస్థలకు బాధ్యతలిచ్చినట్లు ప్రకటించింది. అనధికారిక, మోసపూరిత లావాదేవీలుజరిగినట్లు ముంబయి కేంద్రంగా ఉన్న ఈబ్యాంకు గుర్తించింది. ఒక్క శాఖలోనే వెల్లడి కావడంతో ఇతర ప్రభుత్వసంస్థలు కూడా తమతమ ఖాతాల వివరాలు వెల్లడించాలని కోరాయి. బ్యాంకు రికార్డుల్లోను, ప్రభుత్వశాఖల నివేదికల్లోను తేడాలున్నాయి. ప్రాథమికంగా మోసం జరిగినట్లు తేలడంతో బ్యాంకు నలుగురు ఉద్యోగులను సస్పెండ్‌చేసింది. మోసం చేసిన మొత్తం రూ.590 కోట్లవరకూ ఉంటుందని బ్యాంకు తన ఫైలింగ్‌లో వెల్లడించింది. పోలీసులకు కూడా ఫిర్యాదుచేసామని, ఇతర ఫిర్యాదులను కూడా చట్టపరమైన సంస్థలకు అందచేస్తున్నట్లుప్రకటించింది. దర్యాప్తుసంస్థలకు పూర్తి సహకారం అందిస్తామని ప్రకటించింది.

గ్రీన్ అడ్వాన్స్ పోర్టుపోలియో 10%కి పెంచుతున్న ఎస్‌బిఐ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22: ప్రభుత్వరంగ బ్యాంకింగ్ దిగ్గజం భారతీయ స్టేట్‌బ్యాంకు గ్రీన్ అడ్వాన్సుల పోర్టుఫోలియోను 7.5 నుంచి 10శాతానికి పెంచాలనినిర్ణయించింది. కేంద్రం నిర్దేశించిన కర్బన ఉద్గారాల తగ్గింపు విధానానికి అనుగుణంగా హరిత రుణాలను పదిశాతానికి పెంచేందుకునిర్ణయించింది. ఈ రుణాల్లో 25శాతం పూర్తిగా కేటాయించిన గ్రీన్‌డెట్ కౌంటర్లనుంచే అందించడం జరుగుతుంది. మొత్తం అడ్వాన్సుల్లో హరిత రుణాల పోర్టుఫోలియో 1.56శాతంగా నిలిచింది. ఇప్పటికే బ్యాంకు పునరుత్పత్తి విద్యుత్, విద్యుత్‌మొబిలిటీ, గ్రీన్‌హైడ్రోజెన్ రంగాలకుగాను చక్రా కౌంటర్ ప్రారంభించింది. పర్యావరణ ఫోకస్ ఉన్న పరిశ్రమలకు సత్వర రుణసాయం అందించేందుకు ఈ హరిత రుణ విధానం అనుసరించనున్నట్లు చెపుతోంది. ఎస్‌బిఐ ఇప్పటికే గ్రీన్‌మారథాన్ ఆరో ఎడిషన్‌నిర్వహించింది. రన్‌ఫర్‌ల గ్రీనర్ ఇండియా నినాదంతో ముంబయిలో ఐదు, 10, 21 కిలోమీటర్ల కేటగిరీలో రన్‌నిర్వహించింది. ప్రాధాన్యతా కేటగిరీలో వ్యవసాయ రంగానికి ఎక్కువ కేటాయింపులు జరిపిన ఎస్‌బిఐ ఇపుడు క్లీన్ ఎనర్జీ ఉత్పాదక రంగాలను కూడా ఎంపికచేసింది. ఇందులోభాగంగానే పునరుత్పాదక విద్యుత్‌ప్రాజెక్టులు ఈ హరిత రుణ కేటాయింపులపరిధిలోకి వస్తాయి.

మార్కెట్లకు ట్రంప్ 15% సుంకాల ఎఫెక్ట్

జిడిపి డేటా, ఎఫ్‌అండ్‌ఒ ముగింపు ఈవారం కీలకం

మంబయి, ఫిబ్రవరి 22: ఈక్విటీ మార్కెట్లకు ఈ వారంలో ట్రంప్ కొత్త సుంకాల ప్రభావం పడుతుందన్న అంచనాలుపెరిగాయి. సుప్రీంకోర్టు ట్రంప్ విధించిన ట్యారిఫ్‌లు చెల్లవనిప్రకటించిన క్రమంలో వెనువెంటనే 10శాతం సుంకాలు వేస్తామని, కొన్ని గంటల తర్వాత 15శాతానికి సుంకాలు ప్రపంచ వ్యాప్తంగా 150 రోజులపాటు అమలులో ఉండేటట్లు అమలుచేస్తామని ప్రకటించడంతో ఎగుమతి ఆధారిత కంపెనీల షేర్లపై ఈప్రభావం పడనున్నది. వీటికితోడు ప్రభుత్వం కూడా నాలుగో త్రైమాసిక జిడిపి గణాంకాలను వెల్లడించనున్నది. వీటితోపాటు ఫ్యూచర్స్ ఆప్షన్స్ కాంట్రాక్టులు కూడా ముగింపు ఈ వారంలోనే ఉండటంతో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించే అవకాశం ఉంది.

దేశీయంగా ఇన్వెస్టర్లు కీలక జిడిపి గణాంకాలపై ఆసక్తిచూపిస్తారు. విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్ల కార్యకలాపాలు, ట్రేడర్ల అంచనాలు ముడిచమురుధరలు, ఎంసిఎక్స్‌లో పసిడిధరలు, డాలరుతో రూపాయి మారకం విలువలు వంటివి ఈ వారం మార్కెట్లను ప్రభావితం చేస్తాయని అంచనా. ఈనెల 27వ తేదీ 4వ త్రైమాసిక జిడిపి డేటాను ప్రభుత్వం విడుదలచేస్తుంది. అలాగే 24 వతేదీతోనే నెలవారీ ఎఫ్‌అండ్‌ఒలు ముగుస్తాయి. ఇప్పటివరకూ ఫిబ్రవరిలో ఎఫ్‌పిఐలు కొనుగోళ్లు ముమ్మరంగానే జరిపారు.వీటితోపాటే ఆసియా, యూరోప్, అమెరికా మార్కెట్లధోరణులను కూడా ఇన్వెస్టర్లు గమనిస్తూట్రేడింగ్ చేస్తారు.

వీటన్నింటికీ మూలం 15శాతం సుంకాలేనన్నది తెలిసిందే. విదేశీ కరెన్సీ నిల్వలు, ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులుకూడా కీలకం అవుతాయని అంచనా. విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు ఈనెలలో 14,177 కోట్ల పెట్టుబడులు కుమ్మరించారు. అదనంగా ఎఫ్‌పిఐలు ప్రైమరీ మార్కెట్లలో రూ.2733.89 కోట్లు పెట్టుబడులుపెట్టారు. మొత్తంగా ఫిబ్రవిరిలో పెట్టుబడులు రూ.16,911.55 కోట్లవరకూ ఉన్నాయి. ప్రస్తుతం నెలకొన్న పరిణామాల దృష్ట్యా మార్కెట్లలో అనిశ్చితి తప్పదని, అయితే ఎంపికచేసిన రంగాల్లో కొనుగోళ్లు ఉంటాయని స్టాక్ నిపుణులు చెపుతున్నారు.

టాప్ ఆరు కంపెనీల్లో రూ.64 వేల కోట్లు పెరిగిన ఎంక్యాప్

ముంబయి, ఫిబ్రవరి 22: మార్కెట్లలో ఉన్న టాప్ పది అత్యధిక విలువలున్న కార్పొరేట్ కంపెనీల్లో ఆరు కంపెనీల విలువలు రూ.63,478.46 కోట్లు పెరిగాయి. వీటిలో ఎల్‌అండ్‌టి, భారతీయ స్టేట్‌బ్యాంకులు భారీగా లబ్దిపొందాయి. ఎల్‌అండ్‌టి మార్కెట్ విలువలు రూ.28,523.31 కోట్లు పెరిగి రూ.6,02,552.24కోట్లకుచేరితే ఎస్‌బిఐకి రూ.16,015.12 కోట్లుపెరిగి రూ.11,22,581.56 కోట్లకు చేరింది హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు రూ.9617.56 కోట్లుపెరిగి రూ.14,03,239.48 కోట్లకు చేరింది. ఎల్‌ఐసి కూడా రూ.5977,12కోట్లుపెరిగి రూ.5,52,203.92కోట్లకు చేరింది. బజాజ్‌ఫైనాన్స్ రూ.3142.36కోట్లుపెరిగి రూ.6,40,387కోట్లకు చేరితే రిలయన్స్ గ్రూప్ 202.99 కోట్లుపెరిగి రూ.19,21,678.78కోట్లకు చేరింది. ఇకభారతి ఎయిర్‌టెల్ మార్కెట్ విలువలు రూ.15,338.66 కోట్లు క్షీణించి రూ.11,27,705.37 కోట్లకు చేరింది. ఐసిఐసిఐబ్యాంకు కూడా రూ.14,632.10 కోట్లు క్షీణించి రూ.9,97చ346.67 కోట్లకు చేరింది. ఇన్ఫోసిస్ ఎంకాప్ రూ.6791.58 కోట్లు క్షీనించి రూ.5,48,496.14 కోట్లకు చేరితే టిసిఎస్ కూడా రూ.1989.95 కోట్లు క్షీణించి రూ.9,72,053,48 కోట్లకు చేరింది. అయితే ఎప్పటిలాగే రిలయన్స్ టాప్ పన్‌గా నిలిస్తే ఆ తర్వాత స్థానాల్లో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, భారతి ఎయిర్‌టెల్, భారతీయ స్టేట్‌బ్యాంకు, ఐసిఐసిఐబ్యాంకు, టిసిఎస్, బజాజ్‌ఫైనాన్స్, ఎల్‌అండ్‌టి ఎల్‌ఐసి, ఇన్ఫోసిస్ కంపెనీలు నిలిచాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.

సరకు రవాణాలో విశాఖ పోర్టు సరికొత్త రికార్డు

విశాఖపట్నం, ప్రభాతవార్త

సరకు రవాణాలో విశాఖ పోర్టు సరికొత్త రికార్డు నెల కొంది. ఆ సంస్థ చైర్‌పర్సన్ డా.ఎం.అంగముత్తు సమర్ధ వంతమైన నాయకత్వంలో ఈ రికార్డు సాధ్యమైం దని అధికారులు తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరం లో కేవలం 327 రోజుల్లోనే 80.00 మిలియన్ మెట్రిక్ టన్నుల (80,082,108 ఎంఎంటీ)సరకు రవాణాను నిర్వహించి (ఈనెల 21వ తేదీ వరకు) చారిత్రాత్మక మైలురాయిని చేరుకుందన్నారు. పోర్టు తన 92 ఏళ్ల చరిత్రలో ఇది అతి తక్కువ సమయంలో 80ఎంఎంటీ సరకు

327 రోజుల్లో 80ఎంఎంటీల సరకు రవాణా

రవాణా నిర్వహణగా రికార్డు సృష్టించిందన్నారు. వాస్తవానికి 90 ఎంఎంటీల లక్ష్య సాధనతో అధికారుల్ని చైర్‌పర్సన్ నిరంతరం ప్రోత్సహిస్తూ, వ్యూహాత్మక దృష్టితో ముందుకు నడిపిస్తున్నారన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో మార్చి 23, 2025న 357రోజుల్లో 80.11ఎంఎంటీ రవాణా 10వ పేజీలో

నేడు డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండి

సీఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి

విశాఖపట్నం, ప్రభాతవార్త

ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని విద్యుత్ సంబంధిత సమస్యలను మరింత వేగవంతంగా పరిష్కరించే లక్ష్యంతో ప్రతి సోమవారం 'డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండి' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సంస్థ సీఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి పేర్కొన్నారు. సంస్థ పరిధిలోని శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, తూర్పు గోదావరి, కాకినాడ, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు ఫోన్ నంబరు 8688400499 ద్వారా విద్యుత్ సంబంధిత సమస్యలను తెలియజేయవచ్చని వెల్లడించారు. విశాఖపట్నం ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఉదయం 10.30 నుంచి 11.30 గంటల వరకు డయల్ యువర్ సీఎండి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, హెచ్చుతగ్గులు, కొత్త సర్వీసుల జారీలో జాప్యం, విద్యుత్ సరఫరా పునరుద్ధరణలో జాప్యం, ట్రాన్స్‌ఫార్మర్ల మార్పిడి, రూఫ్ టాప్ సోలార్, తదితర విద్యుత్ సంబంధిత సమస్యలపై ఫిర్యాదులను నేరుగా సీఎండి దృష్టికి తీసుకురావచ్చన్నారు. ఈ అవకాశాన్ని సంస్థ పరిధిలోని 11 జిల్లాల వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సీఎండి పృథ్వీతేజ్ విజ్ఞప్తి చేసారు.

జగన్ మోహన్ రెడ్డికి హిందుత్వంపై నమ్మకం లేదు

టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు

విశాఖపట్నం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

వైసిపి నాయకులకు హిందూ దేవతల అన్న హిందువుల అన్న లెక్కలేకుండా పోయిందని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆరోపించారు. ఆదివారం ఎన్టీఆర్ భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన జనసేన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి చక్రవర్తి, పార్లమెంటే అధ్యక్షులు పట్టాభి , పోతన రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి అధికారంలో ఉన్నప్పుడు చేసిన దుర్మార్గపు పనులు పక్కతో పట్టించడానికి కేవలం రాజకీయాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. జగన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు వెకిలి చేష్టలతో అధికారం దుర్వినియోగం చేశారని ఆయన దూయబెట్టారు. ఇప్పుడు హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా చర్యలు చేపడుతున్నారని అన్నారు. మన పురాణాల్లో రాక్షసులు ఉండేవారని వారు దేవాలయాలు నాశనం చేస్తూ ఉండేవారని మనకు పెద్దలు చెప్పే వారిని అదేవిధంగా వైసిపి రాక్షసులు దేవాలయాలు నాశనం చేస్తున్నారని ఆయన దుయ్యబడ్డారు. కల్తీ రోడ్డు విషయంలో కెమికల్స్ ఉన్నాయని నెయ్యి తయారీలో అసలు పాలు లేవని సిట్ చెప్పిందని ఆయన తెలిపారు. వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భార్యతో కలిసి పాల్గొనవలసిన ఉండగా ఆయన ఒక్కడే పాల్గొనేవాడని చెప్పారు. అదేవిధంగా స్వామివారి మాట వీధుల్లో చెప్పులతో జగన్ తిరిగాడని ఆయన ఆరోపించారు. హిందువులన్న వాడి మనోభావాలన్నా ఆయనకు నమ్మకం లేదన్నారు. దేశంలో అనేక మతాలు, సంస్కృతి సాంప్రదాయాలు ఉన్నాయని వాటిని గౌరవించవలసిన బాధ్యత నాయకులపై ఉంటుందని అన్నారు. పరకామణిలో చోరీ జరిగితే ఏ విధంగా సెటిల్మెంట్ చేశారని ఆయన ప్రశ్నించారు. తిరుమల సొమ్ము కూడా దారిపల్లించేందుకు ప్రయత్నాలు చేశారని ఆయన ఆరోపించారు. వైసిపి నాయకులు విఐపి టికెట్లు, సేవ టికెట్లు కూడా అమ్ముకున్నారని అన్నారు.

మార్చి 8న శ్రీ నూకాంబిక అమ్మవారి పునర్ నిర్మాణ ఆలయం అత్యంత వైభవంగా ప్రారంభోత్సవం

అనకాపల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల ఇలవేల్పు అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి కలశ స్థాపన మహోత్సవం మార్చి 8న అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు మాజీమంత్రి, స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ వెల్లడించారు. అప్పటి నుండి పునర్ నిర్మాణం జరిగిన ఆలయం ప్రారంభోత్సవం జరుగుతుందన్నారు. ఆదివారం అమ్మవారి ఆలయ కళ్యాణ మండపంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అమ్మవారి కొత్త అమావాస్య జాతర మార్చి 17న, కొత్త అమావాస్య మార్చి 18న జరగనున్న నేపథ్యంలో అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ పనులు పూర్తయిన సందర్భంగా ముందుగా అమ్మవారి కలశ స్థాపన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు 10వ పేజీలో

కలశ స్థాపన.. కొత్త అమావాస్య నుండి అమ్మవారి మూలవిరాట్ దర్శనం -జాతరను రాష్ట్ర పండగగా వైభవంగా నెలరోజులు నిర్వహిస్తాం.. అమ్మవారి శోభారథ యాత్ర ప్రారంభం.. ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ

అన్నదాన సత్రం నిర్మాణానికి ఎంవిఆర్ వితరణ

అనకాపల్లి ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

ప్రముఖ సామాజిక వేత్త ఎం వి ఆర్ ట్రస్ట్ చైర్మన్ ముత్యాల వెంకటేశ్వరరావు తన ఉదారత ను మరొకసారి చాటుకున్నారు. మండలంలోని సత్యనారాయణపురం కొండపై కొలువై ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారిని ఆదివారం రాత్రి ఎం వి ఆర్ దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు 10వ పేజీలో

దిల్ సుఖ్ నగర్లో ఘనంగా ప్రారంభమైన వైశ్యరాజు జ్యూయలర్స్ నూతన షోరూమ్

విశాఖపట్నం - ప్రభాతవార్త

దిల్ కుష్ ఆభరణాలు, ఆహ్లాదకర ఆఫర్లతో దిల్ సుఖ్‌నగర్, హైదరాబాద్ మెయిన్ రోడ్డులో వైశ్యరాజు జ్యూయలర్స్ వారి నూతన షోరూమ్ ఘనంగా ప్రారంభమైంది. ఈ శుభకార్యాన్ని ప్రముఖ సినీనటి అనుపమ పరమేశ్వరన్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. మొదటి కొనుగోలును జామి 10వ పేజీలో

కనకమహాలక్ష్మి కోఆపరేటివ్ బ్యాంకులో ఈ-కార్నర్ ప్రారంభం

10లో

సింగన్నగూడెం వద్ద జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

10లో

ఒళ్ళు జలదరించే ప్రమాద దృశ్యం -ఒకరు మృతి పలువురికి గాయాలు బాధితులంతా ఒరిస్సా వాసులు

సింగన్నగూడెం వద్ద జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

చింతూరు ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

చింతూరు మండలం సింగన్నగూడెం వద్ద జాతీయ రహదారి యన్.హెచ్.30పై ఆదివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.ఒరిస్సాకు చెందిన సిజి23యల్8406 నెంబరుగల ఇరిటిగా కారు అతివేగంగా సేఫ్టి రెయిలింగ్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు డ్రైవర్ పరేష్‌గౌడ్(30) అక్కడి అక్కడే మృతుచెందగా కారులో ప్రయాణిస్తున్న నలుగురికి తీవ్రగాయాలు అయ్యాయి. ఘటన స్థలం వద్ద ప్రమాదం జరిగిన తీరును చూస్తె ఒళ్ళు జలదరిస్తుంది. చింతూరు మండల కేంద్రానికి 5కిలోమీటర్ల దూరంలో సింగన్నగూడెం వద్ద కాస్త మలుపు ఉండటంతో భద్రత కోసం రెయిలింగ్ ఏర్పాటు చేశారు. కారు అదివేగంగా డ్రైవర్ నిద్రమత్తులో రైలింగ్‌ను ఢీకొట్టగా రెయిలింగ్ ప్లేట్ కారులో నుండి దాదాపు 20 అడుగుల బయటకు వచ్చిన దృశ్యం చూపరులను బయపడేలా చేసింది.ఈ ప్రమాదానికి సంబం ధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.ఒరిస్సాలోని నవరంగ్‌పూర్‌కు చెందిన ఐదుగురు యువతులు తమిళనాడులో ఒక పరిశ్రమలో పనిచేస్తున్నారు.వారికి సెలవు దొరకటంతో వారిని తమిళనాడు నుండి ఒరిస్సాలోని నవరంగ్‌పూర్ తీసుకొని రావటం కోసం సిజి23యల్8406 ఇరిటిగా కారులో ఇద్దరు డ్రైవర్లు ప్రభాకర్,పరేష్‌గౌడ్,బైసకు అనే పెద్దయాన గత ఐదురోజుల క్రితం తమిళనాడు చేరుకున్నారు. తమిళనాడు నుండి శుక్రవారం అర్ధరాత్రి వీరు ఒరిస్సాకు బయలు దేరారు. తమిళనాడు నుండి విజయ వాడ, భద్రాచలం మీదుగా ఒరిస్సాకు ప్రయాణిస్తున్న ఈ కారు ఎటపాక మండలం నెల్లిపాక సమీపం లోని కొత్త బంకు వద్దకు ఆదివారం తెల్లవారు జామున రాత్రి 2గంటలకు చేరుకొని అలసిపోయి ఉండ టంతో అక్కడ విశ్రాంతి తీసుకున్నారు. ఆదివారం తెల్లవారుజామున 5.30గంటల ప్రాంతంలో బయలు దేరారు. సుమారు 6గంటల ప్రాంతంలో కారు ప్రమాదానికి గురైంది.ఈ ప్రమాదంలో కారు నడుపు తున్న డ్రైవర్ పరేష్‌గౌడ్ మృతిచెందగా, జలమతి అనే మరో యువతికి కాళ్ళు చేతులు విరిగిపోయాయి. ప్రభాకర్ అనే డ్రైవర్‌కు తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. వీరితో పాటు కారులో ఉన్న మరో యువతి గాయపడింది. క్షతగాత్రులను ముందు చింతూరు ఏరియా ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం కోసం భద్రాచలం తరలించారు.ప్రమాద స్థలాన్ని చింతూరు ఎయస్‌పి బోడ్డు హెమంత్ సందర్శించి ప్రమాద స్థలంలో ఉన్న రెయిలింగ్ తొలగించి, కారు అక్కడ నుండి తొలగిం చారు. మృతిచెందిన డ్రైవర్ మృతదేహానికి శవపంచనామ నిర్వహించి బంధువులకు అప్పగించారు. చింతూరు యస్.ఐ.రమేష్ కేసు నమోదు చేసి దర్యప్తు చేస్తున్నారు.

దిల్ సుఖ్ నగర్లో ఘనంగా ప్రారంభమైన వైశ్యరాజు జ్యూయలర్స్ నూతన షోరూమ్

9వ పేజీ తరువాయి

భోజరాజు చేసి శుభారంభాన్ని మరింత ప్రత్యేకంగా నిలిపారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వైశ్యరాజు భద్రగిరి రాజు మాట్లాడుతూ హైదరాబాద్లో ఇది మా రెండవ బ్రాంచ్ కావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరిని ఆకట్టుకునే అద్భుతమైన డిజైన్లు, విస్తృత శ్రేణుల కలెక్షన్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రారంభోత్సవ ఆఫర్‌గా అన్ని రకాల 22కెటి బంగారు ఆభరణాలపై ప్లాట్ 6% తరుగుకే ఆభరణాలును పొందవచ్చు. వివిఎస్ క్లారిటీ, ఈఎఫ్ కలర్, ఐజిఐ సర్టిఫైడ్ డైమండ్ క్యారెట్స్ రూ.49,500 నుండి ప్రారంభం. అలాగే సాధారణ వెండి వస్తువులపై తరుగు లేదు, మజూరి లేదు, జిఎస్టీని కూడా మీ తరుపున మీమే చెల్లిస్తాము. అదనముగా కేజి వెండి వస్తువుల కొనుగోలుపై కేజికి 15,000 వరకు తగ్గింపు. ఈ ఆఫర్ కొన్ని రోజులు మాత్రమే! ప్రతి ఒక్కరూ షోరూమ్కు విచ్చేసి, ప్రత్యేక డిజైనర్ కలెక్షన్లు ఎంపిక చేసుకొని ఈ అద్భుత ఆఫర్లను వినియోగించుకోవాలని సంస్థ తరపున కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ వైశ్యరాజు ఫల్గుణరాజు, డైరెక్టర్లు వైశ్యరాజు నరేష్ రాజు, వైశ్యరాజు కిరణ్ కుమార్ రాజు పాల్గొన్నారు.

సరకు రవాణాలో విశాఖ పోర్టు సరికొత్త రికార్డు!

9వ పేజీ తరువాయి

జరగ్గా, 2023-24లో మార్చి 27, 2024న 362 రోజుల్లో 80.02 ఎంఎంటీల రవాణా సాధించామన్నారు. ఈ విజయం పోర్టు అధికారుల కార్యాచరణ నైపుణ్యం, సమర్థవంతమైన నిర్వహణ, భాగస్వామ్య సంస్థల మధ్య సమన్వయం, సరకు రవాణా వృద్ధిలో స్థిరమైన పురోగతి స్పష్టంగా ప్రతిఫలించాయన్నారు. ఈ రికార్డు సాధనలో భాగస్వాములైన అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది, స్టేక్‌హోల్డర్లను అంగముత్తు ప్రత్యేకంగా అభినందించారు.

మార్చి 8న శ్రీ నూకాంబిక అమ్మవారి పునర్ నిర్మాణ ఆలయం అత్యంత వైభవంగా ప్రారంభోత్సవం

9వ పేజీ తరువాయి

చెప్పారు. ఆలయ పునర్నిర్మాణ పనులు 2022లో మొదలై ఇప్పటికీ పూర్తయ్యాయని దాదాపు నాలుగేళ్ల సమయం పట్టిందని తెలిపారు. ఇంకా కొన్ని పనులు చేయాల్సి ఉందన్నారు. ఈ ఏడాది కొత్త అమావాస్యకు అమ్మవారి మూల విరాట్ దర్శనం భక్తులకు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. గత ఏడాది అమ్మవారి కొత్త అమావాస్య జాతరను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల ఆదేశాలతో ప్రభుత్వం ఈ జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించిందని చెప్పారు. ప్రజల సహకారంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా జాతరను నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. కాగా ఈ ఏడాది కూడా అదే తరహాలో జాతర నిర్వహణ ఉంటుందని స్పష్టం చేశారు. జాతర కార్యక్రమంలో భాగంగా ముందుగా మార్చి 5న పడిష కలశాల కార్యక్రమం ఉంటుందన్నారు. మార్చి 6, 7 తేదీల్లో చండీ హోమం, ఇతర హోమ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. 8న పూర్ణాహుతితో అమ్మవారి కలశ ప్రతిష్ట స్థాపన కన్నుల పండువగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, దేవాదాయ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జ్ మంత్రి, ఉత్తరాంధ్ర ఎమ్మెల్యేలను ఆహ్వానించినట్లు కొణతాల వెల్లడించారు. కాగా ఈ కలశ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ఆలయ పూర్వవైభవానికి తమ తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటివరకు గర్భాలయ ప్రాంగణం మొత్తం అభివృద్ధి చేయటం జరిగిందని తెలిపారు. ప్రాంగణం చుట్టూ కొన్ని మార్పులు చేయాల్సి ఉందన్నారు. చుట్టూ కాంపౌండ్ వాల్, మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవలసి ఉందని కొణతాల వెల్లడించారు. ఈ మేరకు ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు చెప్పారు. ప్రభుత్వ నివేదిక రాగానే ఈ కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని తెలిపారు. అనంతరం అమ్మవారి దేవస్థానం పునప్రతిష్ట, రాజగోపుర ప్రతిష్ట, మహా సంప్రోక్షణం మహోత్సవ ఆహ్వాన పత్రికలను ఆయన తన చేతుల మీదుగా ఆవిష్కరించారు. అమ్మవారి శోభా రథయాత్రను ఆలయం నుంచి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పీలా నాగ శ్రీను, ఆలయ సహాయ కమిషనర్ వై.శ్రీధర్, పాలకవర్గ సభ్యులు సూరే సతీష్, దాడి రవికుమార్, పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాంద్రేగుల రాజారావు, మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి, ఎర్రవరపు సంతోష్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

కనకమహాలక్ష్మి కోఆపరేటివ్ బ్యాంకులో ఈ-కార్నర్ ప్రారంభం

విశాఖపట్నం ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

విశాఖపట్నం కేంద్రంగా ఆంధ్ర రాష్ట్రంలో పలు జిల్లాల్లో అన్ని తరగతుల ప్రజలకు విశేష సేవలందిస్తున కనకమహాలక్ష్మి కోఆపరేటివ్ బ్యాంకు అక్కయ్యపాలెం ప్రధాన కార్యాలయం వద్ద ఆదివారం ఈ కార్నర్ ప్రారంభమైంది. బ్యాంకు చైర్మన్ కొమ్మారెడ్డి రాంబాబు ఈ కార్నర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాతాదారులకు మరిన్ని వినూత్న సేవలందించేందుకు గాను (ఏ సమయం లోనైన బ్యాంకు పని వేళలతో సంబంధం లేకుండా తమ ఖాతాలో నగదును డిపాజిట్ చేయడానికి వీలుగా ఈ కార్నర్ ప్రారంభించామని చెప్పారు. ఖాతాదారులు ఈ అవకాశాన్ని ఖాతాదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దీనిలో బ్యాంకు ముఖ్య కార్యనిర్వహణాధికారి కె.శ్యామ్ కిషోర్, సిబ్బంది పాల్గొన్నారు.

నర్సీపట్నం శాఖా గ్రంథాలయంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి

నర్సీపట్నం,ఫిబ్రవరి 22,ప్రభాతవార్త

నర్సీపట్నం శాఖా గ్రంథాలయంలో ఆదివారం గ్రంథాలయాధికారి పీ.దమయంతి ఆధ్వర్యంలో చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా మొట్టమొదటి స్వాతంత్ర సమరయోధులు అయిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంకు హాజరైన ఆడిటర్ వివి. విశ్వనాథం, రిటైర్డు వ్యాయామ ఉపాధ్యాయుడు పీ.ప్రభాకర్ నరసింహారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రభాకర్ మాస్టర్ మాట్లాడుతూ మనకు తెలియని స్వాతంత్ర్య సమరయోధులు ఎందరో ఉన్నారని, వారిని కూడా పాఠ్య పుస్తకాలలో వారి జీవిత చరిత్రలను తెలియజేసేలా ప్రచురించాలని కోరారు. ఈ రోజు ప్రపంచ ఆలోచన దినం అని, రేపటి భవిష్యత్తు కోసం ముందుగా ఆలోచన విధానం ఉండాలని చెప్పారు. అనంతరం ఉ పాధ్యాయులు రాజ్యలక్ష్మి అప్పటి బ్రిటిష్ రాక్షతత్వ పరిపాలన లో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఎందువలన పోరాటం చేశారన్న చరిత్రను క్లుప్తంగా వివరించడం జరిగింది. గ్రంథాలయాధికారి దమయంతి మాట్లాడుతూ బ్రిటీష్ వారి దుష్టపాలనపై ఎదిరించి తిరుగుబాటు చేసిన తెలుగు వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని, రాయలసీమలో రాయల కాలం నుండి పాలె గాళు ్ళ ప్రముఖమైన స్థానిక నాయకులుగా ఉండేవారని, అలాంటి వారితో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఒకరని, కంపెనీ దొరతనాన్ని ఎదిరించి వీర మరణం పొందారని అన్నారు.చివరిలో పిల్లలకు గేమ్స్ ఆడించారు. ఈ కార్యక్రమానికి పాఠకులు, యువతి యువకులు, వివిధ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

దళిత రైతుల భూములు లాక్కోవడం అన్యాయం

(రాంబిల్లి ఫిబ్రవరి 22 ప్రభాతవార్త)

అన్యాక్రాంతం పేరుతో దళిత రైతులకు ప్రభుత్వ ఇచ్చిన డి పట్టా భూముల్లో లాక్కోవడం తీవ్రమైన అన్యాయమని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు చెప్పారు, జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన్ను ఆదివారం సిపిఎం నాయకులు ఆధ్వర్యంలో మండలంలో పంచదారల దళిత రైతులు ఆయనకు వినతి పత్రం అందజేశారు, 48 ఏళ్ల క్రితం ప్రభుత్వం తమకు ఇచ్చిన డి పట్టా భూములను తప్పుడు పద్ధతుల్లో అధికారులు తీసుకోవాలని చూస్తున్నారని రైతులు ఆయనకు వివరించారు, తాము 21 రోజులుగా న్యాయం చేయాలని శాంతియుతంగా నిరసన చేస్తున్నామని చెప్పారు, తమకు అండగా నిలవాలని రైతులు శ్రీనివాసరావును కోరారు, రైతుల పోరాటానికి సిపిఎం పార్టీ అండగా ఉంటుందని ఆయన చెప్పారు, ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శంకర్రావు, గంటా శ్రీరామ్, మండల కార్యదర్శి జి దేవుడు నాయుడు, నాయకులు చందక రామకృష్ణ, బాధిత రైతులు అప్పారావు, అబద్ధం, రాజు, రమేష్ పాల్గొన్నారు.

క్రికెట్ గ్రౌండ్ అభివృద్ధికి ఆర్థిక విరాళం

(ఎస్ రాయవరం ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

కొత్త రేవు పోలవరం మాజీ సర్పంచ్ చోడిపిల్లి బంగారి ఆదివారం తమ గ్రామంలో నిర్మిస్తున్న క్రికెట్ గ్రౌండ్ అభివృద్ధి నిమిత్తం రూ.1,11,101 లను హోం మంత్రి అనిత సమక్షంలో గ్రామానికి అందించారు. గ్రామ అభివృద్ధే తన జీవిత లక్ష్యమని, గ్రామ అభివృద్ధికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తానని అయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బంగారి, మండల పార్టీ అధ్యక్షులు అబద్ధం, మాజీ అధ్యక్షులు వెంకటరాజు,జామి పొలమ్మ జామి మాధవ కొవిరి చిన బంగారి, కొత్తరేవుపోలవరం రేవుపోలవరం యువత పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి : క్రీడ అధికారిని పూజారి శైలజ

అనకాపల్లి రూరల్ ఫిబ్రవరి 22,ప్రభాతవార్త

యువత క్రీడల్లో రాణించి మంచి ఉద్యోగ అవకాశాలు పొందాలని క్రీడ అధికారిని పూజారి శైలజ ఆకాంక్షించారు. పట్టణంలో జిమ్ అంటే పేషన్ గల యువకులు మెయిన్ రోడ్ లలిత జ్యువెలర్స్ మెడ పైన అత్యంత భారీ వ్యయంతో ఏర్పాటు చేసిన బుల్ రాక్ ఫిట్నెస్ జిమ్ ను ఆదివారం సాయంత్రం ఆమె ప్రారంభించారు. జిమ్ నిర్వాహకులు పెంటకోట లోకేష్, ఇల్లపు సంతోష్ కుమార్, పెంటకోట శ్యామ్ కుమార్ లను అభినందిస్తూ పట్టణ ప్రజలకు అందుబాటులో మంచి వాతావరణంలో నెలకొల్పినందుకు అభినందించారు. జిమ్ కు వచ్చే విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన మంచి పౌష్టికాహారం నాచురల్ డైట్ ప్లాన్లు చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మరొక అతిథిగా శిలపరశెట్టి బాబి (నేషనల్ బాడీ బిల్డర్) పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపి, తమ వంతు సాయం అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మొల్లెటి వాసు, పెంటకొట షణ్ముఖేశ్వరరావు,సురేంద్ర, కళ్యాణ్ నారాయణ,ఇంకా ఇతర జిమ్ క్రీడాకారులు పాల్గొన్నారు.

చెట్టుపల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు

నర్సీపట్నం,ఫిబ్రవరి 22,ప్రభాతవార్త

నర్సీపట్నం మండలం చెట్టుపల్లి గ్రామంలో కూటమి నాయకులు ఆధ్వర్యంలో కాకినాడ కిరణ్ కంటి ఆసుపత్రి వారి నిర్వహణలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన ఉమ్మడి విశాఖ జిల్లా ఉపాధ్యక్షుడు వూడి చక్రవర్తి, గ్రామ సర్పంచ్ గజాల సూరిబాబు మాట్లాడుతూ చెట్టుపల్లి, పరిసర ప్రాంత ప్రజలు 240 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారని, వీరిలో 26 మంది వరకు ఆపరేషన్ పడుతుందని, వీరందరికి మరిన్ని కంటి పరీక్షల నిమిత్తం నర్సీపట్నంలో కిరణ్ కంటి ఆసుపత్రి వద్ద అన్ని పరీక్షలు చేసి ఉచితంగా కంటి అద్దాలు అందించడమే కాకుండా ఆపరేషన్ పడిన వారికి కాకినాడ కిరణ్ ఆసుపత్రి వద్ద ఆపరేషన్ చేయించి మరి వారి వారి ఇళ్ల వద్ద దించుతారని తెలిపారు. కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం పట్ల కూటమి నాయకుల తరఫున కాకినాడ కిరణ్ కంటి ఆసుపత్రి యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. మాకు సహకరించిన చెట్టుపల్లి సచివాలయ సిబ్బందికి, నర్సీపట్నం కిరణ్ కంటి ఆసుపత్రి సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఇన్నం రమణ, మోపాడ సత్యప్రసాద్, పసుపులేటి అప్పలనాయుడు, కలిమి సత్తిబాబు, నర్సీపట్నం కిరణ్, కంటి ఆసుపత్రి వైద్యులు, సిబ్బందితో పాటుగా కాకినాడ కిరణ్ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛ జలం స్వచ్ఛ మనసు ధన్ నిరంకార్‌జీ

(ఎస్ రాయవరం ఫిబ్రవరి 22 ప్రభాతవార్త)

సంత్ నిరంకారి మిషన్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రాజెక్ట్ అమృత్ "స్వచ్ఛ జలము - స్వచ్ఛ మనసు అను కార్యక్రమం వమ్మవరం నేస్తాలమ్మ తల్లి గుడి సమీపంలో వరహానదిలో ప్లాస్టిక్, నాచు, క్లీనింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవకులు అందరూ పాల్గొన్నారు. కశింకోట సెక్టార్ సంయోజకులు కె. చిదంబర రావు జీ వమ్మవరం ముఖి జి.నాగరాజు జీ ప్రచారకులు పి.సత్యవతి జీ.ఇన్చార్జిలు ఆర్.వెంకట లక్ష్మి. తదితల్లి సేవా కార్యక్రమం పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి జనసేన అండగా నిలుస్తుంది:ఎమ్మెల్యే కొణతాల

అనకాపల్లి ఫిబ్రవరి 22 (ప్రభాత వార్త)

ప్రజా సమస్య పరిష్కారానికి జనసేన పార్టీ అండగా నిలుస్తుందని మాజీమంత్రి స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ భరోసా కల్పించారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో అనకాపల్లి నియోజకవర్గ ప్రజల నుండి వారి సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలను ఆదివారం స్వీకరించారు. సమస్యలను శ్రద్ధగా విన్న ఆయన వారి సమస్యలపై సానుకూలంగా స్పందించి అతి త్వరలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా, ప్రజల సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన తెలియజేశారు.

అన్నదాన సత్రం నిర్మాణానికి ఎంవిఆర్ వితరణ

9వ పేజీ తరువాయి

సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎంవి ఆర్ కు ఆశీర్వాదం తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యుల విజ్ఞప్తి మేరకు ఎం వి ఆర్ స్పందించి ఉన్నఫలంగా అన్నదాన సత్రం నిర్మాణానికి 5 లక్షల 116 రూపాయలు చెక్కును విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో ఈ ప్రాంతం ఆజ్ఞాపికతంగా, పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందేందుకు తను వంతు సహకారాన్ని అందిస్తామని ఆలయ కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు. ఆలయానికి వచ్చిన ఎంవీఆర్ ను ఆలయ అభివృద్ధికి అడిగిన వెంటనే అధిక మొత్తంలో ఆర్థిక సహకారం అందించిన ఆయనకు ఆలీ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బోయిన రమణ, మోసూరి సత్తిబాబు, ఆలయ ప్రధాన అర్చకులు, ఎం వి ఆర్ యువసేన సభ్యులు గైపూరి రాజు, కలిమిశెట్టి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ఒక్క ఫోన్ కాల్‌తో ప్రాణరక్షణ

సీపీ స్పందనతో ఆత్మహత్యాయత్నం అడ్డుకున్న నగర పోలీసులు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ఆర్థిక ఇబ్బందులతో తీవ్ర మనస్తాపానికి గురైన ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడబోతుండగా, సకాలంలో స్పందించిన విశాఖ నగర పోలీసుల చొరవతో ప్రాణాపాయం తప్పింది. వివరాల్లోకి వెళితే... నగరానికి చెందిన ఓ వ్యక్తి తాను ఆత్మహత్య చేసుకుంటానని తన స్నేహితుడికి ఫోన్ ద్వారా తెలిపాడు. అప్రమత్తమైన స్నేహితుడు వెంటనే నగర పోలీసు కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి ప్రజల కోసం అందుబాటులో ఉంచిన 7995095799 నంబరుకు కాల్ చేసి సహాయం కోరాడు. విషయం తెలుసుకున్న సీపీ తక్షణమే స్పందించి టెక్ సెల్ ఎస్.ఐకు ఆ వ్యక్తి లొకేషన్‌ను గుర్తించాలని ఆదేశించారు. టెక్నికల్ టీమ్ వేగంగా పనిచేసి సదరు వ్యక్తి ఉన్న ప్రదేశాన్ని గుర్తించి కంచరపాలెం పోలీస్ స్టేషన్ ఎస్.ఐ రవికుమార్‌కు సమాచారం అందించింది. వెంటనే అక్కడికి చేరుకున్న కంచరపాలెం పోలీసులు ఆ వ్యక్తిని సకాలంలో గుర్తించి ఆత్మహత్యాయత్నాన్ని అడ్డుకున్నారు. అనంతరం బాధితుడికి కౌన్సెలింగ్ నిర్వహించి, కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఫోన్ చేసిన వెంటనే స్పందించి తన స్నేహితుడి ప్రాణాలు కాపాడిన సీపీ కి, కంచరపాలెం పోలీసులకు బాధితుడు మరియు అతని కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల హెల్ప్‌లైన్‌ను సంప్రదిస్తే తక్షణ సహాయం అందుతుందని అధికారులు సూచించారు.

అన్నదాన సత్రం నిర్మాణానికి ఎంవిఆర్ వితరణ

9వ పేజీ తరువాయి

అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎంవిఆర్‌కు ఆశీర్వాదం తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యుల విజ్ఞప్తి మేరకు ఎంవిఆర్ స్పందించి ఉన్నఫలంగా అన్నదాన సత్రం నిర్మాణానికి 5 లక్షల 116 రూపాయలు చెక్కును విరాళంగా అందజేశారు. ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో ఈ ప్రాంతం ఆత్యాత్మికంగా, పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందేందుకు తను వంతు సహకారాన్ని అందిస్తామని ఆలయ కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు. ఆలయానికి వచ్చిన ఎంవీఆర్‌ను ఆలయ అభివృద్ధికి అడిగిన వెంటనే అధిక మొత్తంలో ఆర్థిక సహకారం అందించిన ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బోయిన రమణ, మోసూరి సత్తిబాబు, ఆలయ ప్రధాన అర్చకులు, ఎంవిఆర్ యువసేన సభ్యులు గైపూరి రాజు, కలిమిశెట్టి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ వేదికను రాజకీయ వేదికగా మార్చడం దురదృష్టకరం

ఆవిష్కరణల దిశగా దేశం నడుస్తుంటే కాంగ్రెస్ అవివేక ప్రదర్శన : తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు

విశాఖపట్నం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

న్యూఢిల్లీలో నిర్వహించిన ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ వేదిక వద్ద ఇండియన్ యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు చేపట్టిన "షర్టుల విప్పి" ప్రదర్శనపై విశాఖపట్నంలో తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. జీవీఎంసీ ఎదురుగా ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కూటమి నాయకులు, కార్యకర్తలు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ..దేశ ప్రతిష్ఠను ప్రపంచ వేదికపై ప్రతిబింబించాల్సిన అంతర్జాతీయ సదస్సును యువ కాంగ్రెస్ రాజకీయ ప్రదర్శనగా మార్చడం తీవ్రంగా ఖండనీయమన్నారు. భారతదేశం కృత్రిమ మేధస్సు రంగంలో ఎదుగుతున్న శక్తిగా నిలుస్తున్న వేళ, ఇలాంటి అవివేక చర్యలు దేశ గౌరవాన్ని దెబ్బతీస్తాయని అన్నారు. ప్రపంచ దేశాలు భారత్‌ను అభివృద్ధి చెందుతున్న ఏఐ శక్తిగా చూస్తున్న సమయంలో, దేశ ప్రయోజనాల కంటే పార్టీ రాజకీయాలకు ప్రాధాన్యం ఇవ్వడం దురదృష్టకరమన్నారు. ఇలాంటి అంతర్జాతీయ వేదికలపై రాజకీయ హంగామాలు చేయడం ద్వారా మన దేశ ప్రతిష్ఠను తగ్గించడమే తప్ప మరే ప్రయోజనం ఉండదని పేర్కొన్నారు. భారతదేశం ఆవిష్కరణలు, సాంకేతిక ప్రగతి, యువత ప్రతిభతో ప్రపంచాన్ని ఆకర్షిస్తున్న వేళ, చిన్నచూపు రాజకీయాలతో దేశాన్ని అపహాస్యం చేయకూడదని పల్లా స్పష్టం చేశారు. దేశ నిర్మాణంలో భాగస్వాములుగా మారాల్సిన యువత, అంతర్జాతీయ వేదికలను అవమానించే చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పివిఎన్ మాధవ్, బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు పాల్గొని యువ కాంగ్రెస్ ప్రవర్తనను తీవ్రంగా ఖండించారు. అలాగే ఇతర కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై నిరసన వ్యక్తం చేశారు. దేశ గౌరవం రాజకీయాలకు అతీతమని, అభివృద్ధి, ఆవిష్కరణల దిశగా మనం ఐక్యంగా ముందుకు సాగాలని పల్లా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.

విశాఖ నగరంలో అద్భుతంగా 'హ్యాపీ సండే'

విశాఖపట్నం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

రాష్ట్ర మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ఆదేశాలు, మార్గ దర్శకాలతో విశాఖ నగరంలో అన్ని జోన్ల పరిధిలో "హ్యాపీ సండే" కార్య క్రమాలు ఆదివారం జీవీఎంసీ అద నపు కమిషనర్లు, జోనల్ కమిషనర్ల ఆధ్వర్యంలో అద్భుతంగా నిర్వహించామని, హ్యాపీ సండే కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో ఉత్సాహంగా ప్రజలు, నివాసిత సంక్షే

ఘనంగా శ్రీ రామదాసు జయంతి

విశాఖపట్నం ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

సాగర్ నగర్ శ్రీ మోగదారమ్మ శ్రీమహా లక్ష్మి పద్మాలయం ప్రాంగణంలో ఆలయ వ్యవస్థాపకులు ఆచార్య సూరపనేని లక్ష్మీ ప్రసాద్ సహకారంతో మౌనిక పబ్లికేషన్స్ వ్యవస్థాపకులు డి.శివకుమార్ సారధ్యంలో శ్రీ రామదాసు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ వాగ్గేయకార వైభవానికి ప్రతీకగా శ్రీరామదాసు నిలిచారని పేర్కొన్నారు. భద్రాచలంలో సీతాసమేతుడైన శ్రీరామచంద్రమూర్తికి ఆలయాన్ని నిర్మించడానికి తన పరిపూర్ణ మైన జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు. సభానంతరం మన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రాధాన్యతని స్తున్న గత కొన్ని సంవత్సరాలుగా కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఇస్తున్న చిన్నారుల తల్లిదండ్రులను ఘనంగా సత్కరించి కూచిపూడి నృత్య ప్రదర్శనలు చేస్తున్న చిన్నారులకు ప్రశంసాపత్రాలను అందజేసి కృతజ్ఞతలు తెలియజేయడమైనది. సన్నిధిలో గల కళావేదికపై శ్రీరామదాసు కీర్తనలకు చిన్నారులు కూచిపూడి నృత్య ప్రదర్శన చేసి ప్రశంసలు అందుకున్నారు. వేడుకగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మౌనిక పబ్లికేషన్స్ అధినేత డి.శివకుమార్, వి.రవి, ఏ.హేమరాను కుమార్, నాట్య గురువులు మౌనిక పట్నాయక్, రాజకుమారి, రాజేశ్వరి, రమ్య తదితరులు పాల్గొన్నారు.

విశాఖ మహిళా పోలీస్ స్టేషన్‌కు కొత్త ఏసీపీగా సి.హెచ్.అంబేడ్కర్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ మహిళా పోలీస్ స్టేషన్‌కు కొత్త అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ)గా సి.హెచ్. అంబేడ్కర్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు ఈ పదవిలో పలు మార్పులు చోటుచేసుకున్నాయి. గతంలో మహిళా పోలీస్ స్టేషన్ ఏసీపీగా సి.హెచ్. వివేకానంద బాధ్యతలు నిర్వర్తించారు. అనంతరం ఆయన బదిలీ కావడంతో ఆ స్థానంలో పాపారావును ప్రభుత్వం నియమించింది. కొంతకాలం విధులు నిర్వర్తించిన పాపారావు కూడా బదిలీ కావడంతో, నార్త్ ఏసీపీ అప్పలరాజు ఇన్‌చార్జ్‌గా అదనపు బాధ్యతలు చేపట్టారు.తాజాగా ప్రభుత్వం పూర్తి స్థాయి నియామకం చేస్తూ సి.హెచ్. అంబేడ్కర్‌ను మహిళా పోలీస్ స్టేషన్ ఏసీపీగా నియమించింది. మహిళల భద్రత, ఫిర్యాదుల పరిష్కారం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని అధికారులు తెలిపారు. కొత్త ఏసీపీ బాధ్యతలు స్వీకరించనున్న నేపథ్యంలో మహిళా పోలీస్ స్టేషన్ పరిధిలో పరిపాలనా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

మధురవాడ ఫ్రెండ్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

అధ్యక్షుడిగా పిల్లా వెంకటవిజయభాస్కర్ కుమార్ ఏకగ్రీవ ఎంపిక

మధురవాడ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

మధురవాడ వుడా రోడ్డులోని బృందావనం అపార్ట్ మెంట్‌లో ఆదివారం జరిగిన 'మధుర వాడ ఫ్రెండ్స్ అసోసియేషన్' ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా పిల్లా వెంకట విజయ భాస్కర్ కుమార్ ఎన్నిక కాగా, ఉపాధ్యక్షుడిగా కే. మోహన్ రెడ్డి, కార్యదర్శిగా మురళీకృష్ణ, కోశాధికారిగా పి.రంగబాబు, జాయింట్ సెక్రెటరీగా ఐ.ఎస్.పి. ఠాగూర్ బాధ్యతలు స్వీకరించారు. కార్యవర్గ సభ్యులుగా దల్లి రాజేష్, హరీష్, రమేష్, డేవిడ్ రాజ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు విజయభాస్కర్ కుమార్ మాట్లాడుతూ నేటి ఉరుకులు పరుగుల యాంత్రిక జీవనంలో ప్రతి ఒక్కరికీ మానసిక ఉల్లాసం, ఆటవిడుపు ఎంతో అవసరమని పేర్కొన్నారు. అందుకే తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో త్వరలోనే చెస్, క్యారమ్స్ వంటి ఇండోర్ గేమ్స్‌తో పాటు షటిల్ వంటి క్రీడలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడిం చారు. కేవలం క్రీడలకే పరిమితం కాకుండా, సామాజిక బాధ్యతతో కూడిన స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అసోసియేషన్‌ను మరింత విస్తరింపజేస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అసోసియేషన్ కార్యక్రమాల వివరాల కోసం 94400 90136 నంబరును సంప్రదించాలని కోరారు.

డా.చరపాక నాగార్జున రాజుకు 'అన్నదాన వైభవ రత్న' పురస్కారం

గాజువాక,ఫిబ్రవరి 22,ప్రభాతవార్త

ప్రముఖ సామాజిక కార్యకర్త, శ్రీ మణికంఠ సేవ పీఠం నిర్వాహకులు డాక్టర్ చరపాక నాగార్జున రాజుకు ప్రతిష్టాత్మకమైన 'అన్నదాన వైభవ రత్న' పురస్కారం లభించింది. ఆదివారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సీవీ రామన్ అకాడమీ (సామాజిక,సంస్కృతిక సేవా సంస్థ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా ప్రముఖ సినీ నిర్మాత, మాజీ ఎమ్మెల్యే శ్రీ అంబికా కృష్ణ, స్వయంభూ సాలగ్రామ శ్వేతార్క గణపతి సహిత శ్రీ చాముండేశ్వరి అనుగ్రహ పీఠాధిపతులు బ్రహ్మశ్రీ డా. శ్రీకృష్ణ చాముండేశ్వర మహర్షిలు పాల్గొని అవార్డులు అందజేశారు. గత 23 ఏళ్లుగా శ్రీ మణి కంఠ జ్యోతి భక్త సేవా సంఘం ద్వారా, గత మూడేళ్లుగా సేవా పీఠం ద్వారా నాగార్జున రాజు అలుపెరుగని సేవా యజ్ఞాన్ని కొనసాగిస్తున్నారు. హైందవ సంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణతో పాటు, నిరంతర అన్నదాన కార్యక్రమాల ద్వారా ఆయన చేస్తున్న కృషీవలుడి సేవలను గుర్తిస్తూ అకాడమీ ఈ గౌరవాన్ని ప్రకటించింది. ఆయనకు సువర్ణ కంకణం, బంగారు పతకం అందజేయడంతో పాటు శాలువా, పూల కిరీటంతో ఘనంగా సత్కరించనున్నారు. గాజువాక ప్రాంతానికి చెందిన నాగార్జున రాజుకు ఈ అరుదైన పురస్కారం దక్కడం పట్ల పలు భక్త బృందాలు, కుటుంబ సభ్యులు,స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.

ఏపీ ఐఎన్‌టీయూసీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా తెప్పల సాంబశివరావు ఎన్నిక

గాజువాక,ఫిబ్రవరి22,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐఎన్‌టీయూసీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. బుధవారం హైదరాబాద్‌లో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షుడిగా జి.సంజీవరెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మంత్రి రాజశేఖర్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా తెప్పల సాంబశివరావు ఎన్నికయ్యారు. కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామని ఈ సందర్భంగా సాంబశివరావు పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

రౌడీషీటర్‌పై కత్తితో దాడి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

నగరంలోని జగదాంబ జంక్షన్ సమీపంలో శనివారం రాత్రి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఓ మద్యం దుకాణం వద్ద ఆటో డ్రైవర్, రౌడీషీటర్ మధ్య జరిగిన వాగ్వాదం దాడికి దారితీసింది. పోలీసుల వివరాల ప్రకారం.. రౌడీషీటర్ అప్పల రాజు, ఆటో డ్రైవర్ మధ్య ఏదో విషయంపై తలెత్తిన వివాదం క్రమంగా తీవ్రరూపం దాల్చింది. ఈ క్రమంలో ఆగ్రహించిన ఆటో డ్రైవర్ కత్తితో అప్పలరాజుపై దాడి చేశాడు. దాడిలో ఆయన కడుపు భాగంలో గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న సిఐ దివాకర్ యాదవ్ సిబ్బందితో ఘటనాస్థలానికి చేరుకుని గాయపడిన అప్పలరాజును చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. సంఘటనకు గల కారణాలపై దర్యాప్తు కొనసాగుతోంది.

క్రికెటర్ శేఖర్‌కు రూ.3 లక్షల సాయం

గాజువాక,ఫిబ్రవరి 22,ప్రభాతవార్త

అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ క్రికెటర్, గాజువాక గ్రీన్స్ మాజీ క్రీడాకారుడు శేఖర్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.3 లక్షల చెక్కును ఆదివారం అందజేశారు. జింక్ మైదానంలో జరిగిన కార్యక్రమంలో గాజువాక ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు చేతుల మీదుగా ఈ సాయాన్ని పంపిణీ చేశారు. సీనియర్ క్రికెటర్ల చొరవతో ఈ నిధులు మంజూరయ్యాయి. ఈ కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, వీడీసీఏ ప్రతినిధి పురుషోత్తం రెడ్డి, సీనియర్ క్రీడాకారులు వై.వి. సాయికుమార్, నూకరాజు, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

మత్తుకు నో- భవిష్యత్తుకు ఎస్"

జంగాలపాలెంలో యువతతో పెందుర్తి సీఐ సతీష్ కుమార్ సమావేశం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

మత్తు పదార్థాలపై యువత అప్రమత్తంగా ఉండాలని పెందుర్తి ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ సూచించారు. జంగాలపాలెం గ్రామంలో ఆదివారం ఆయన గ్రామ విజిట్ నిర్వహించారు. హెలిప్యాడ్ గ్రౌండ్ వద్ద గ్రామ యువతతో సమావేశమై గ్రామ పరిస్థితులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలు, భద్రతా అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం, నిల్వ, రవాణా చేయడం చట్టపరంగా తీవ్రమైన నేరమని వివరించారు. అలాంటి కేసుల్లో ఇరుక్కుంటే చదువు, ఉద్యోగం, విదేశీ అవకాశాలు వంటి భవిష్యత్ లక్ష్యాలు దెబ్బతింటాయని స్పష్టం చేశారు.గ్రామంలో లేదా పరిసర ప్రాంతాల్లో ఎవరైనా మత్తు పదార్థాలకు సంబంధించిన అక్రమ కార్యకలాపాల్లో పాల్గొంటున్నట్లు తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచి మార్గంలో ముందుకు సాగాలని సూచించారు. మత్తు పదార్థాల నిర్మూలనలో పోలీసులు తీసుకుంటున్న కఠిన చర్యలను గ్రామస్తులు, యువత అభినందించారు. పోలీసులకు తమ పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి.. మీ భవిష్యత్తును రక్షించుకోండని ఇన్స్పెక్టర్ పిలుపునిచ్చారు.

భారత్ సాంకేతిక రంగ అభివృద్ధిలో ముందుకు వెళ్తుంది

మాధవధార, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

విశాఖ నార్త్ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు ఆదేశాలు మేరకు ఆదివారం 50వ వార్డు మాధవధారలో విశాఖ జిల్లా బిజెపి మహిళా మోర్చా ఉపాధ్యక్షులు బగాది శ్యామలా మూర్తి ఇంట్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 131వ "మన్ కీ బాత్" కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా పలువురు బీజేపీ నేతలు ఈ వీక్షించారు. ప్రధానమంత్రి సందేశాలు దేశ అభివృద్ధి, యువత ప్రోత్సాహం, స్వచ్ఛ భారత్, ఆత్మనిర్భర్ భారత్ వంటి అంశాలపై ప్రజలకు ప్రేరణనిచ్చే విధంగా ఉన్నాయని శ్యామల పేర్కొన్నారు. భారత్ సాంకేతిక రంగ అభివృద్ధిలో ముందుకు వెళ్తుందన్నారు. నరేంద్ర మోదీ మార్గదర్శకాలు ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. మాధవధర మండల బీజేపీ అధ్యక్షులు సత్తారు రామకృష్ణ, 50వ వార్డు బీజేపీ అధ్యక్షులు కూన వెంకటరావు, నాయకులు ఉన్నారు.

23న అనంతపద్మనాభస్వామి పెళ్లిరాట ఉత్సవం

పద్మనాభం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

పద్మనాభం పుణ్యక్షేత్రంలో ఈనెల 26 నుండి జరగనున్న అనంత పద్మనాభస్వామి కళ్యాణోత్సవాలలో భాగంగా అనంతుని పెళ్లిరాట ఉత్సవం ఈనెల 23న నిర్వహించ నున్నట్లు ఆలయ కార్యనిర్వాహక అధికారి ఎల్ఎన్ రాజు చెప్పారు. పూర్వం సాంప్రదా య ప్రకారం అనంతుని గిరిదిగువన ఉన్న కుంతీమాధవస్వామి ఆలయ గాలిగోపురం వద్ద ఉదయం పది గంటలకు స్వామివారి పెళ్లిరాట ఉత్సవం జరగనున్నట్లు ఆయన అన్నారు. ఈ ఉత్సవంకి సంబందించి ఏర్పాట్లు పూర్తయ్యాయని చెప్పారు. ఈ కార్యక్రమంను విజయవంతం చేయాలని కోరారు.

గుడిలోవలో త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవం

ఆనందపురం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

మండలంలోని గుడిలోవలో ఉన్న విజ్ఞాన విహార్ అనుబంధ సంస్థ భారతీ కళా విహార్ లో ఆదివారం 179 వ త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గాంగేయుల పద్మాక్షి అతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని జరిపించారు. దీప ప్రజ్వలన అనంతరం త్యాగరాజ స్వామి వారి అష్టోత్తర పూజ నిర్వహించారు. అనంతరం విజ్ఞాన విహార, శ్రీ సరస్వతి విద్యా విహార పాఠశాలల మృదంగం, గాత్ర ఉపాధ్యాయులచే పంచ రత్న సేవ చేసి, త్యాగరాజ స్వామి కీర్తనలు ఆలపించారు. ఆవాస విద్యాలయం ప్రధానాచార్యులు ఎన్. సాయిబ్రహ్మజి రావు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

జనసేన ఉద్యమి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

ఆనందపురం, ఫిబ్రవరి22, ప్రభాతవార్త

కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు జనసేన పార్టీలో గుర్తింపు ఉంటుందని క్రియా శీలక సభ్యత్వం ద్వారా పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆనందపురం మండల జనసేన పార్టీ అధ్యక్షులు తమ్మిన అప్పలరాజు పిలుపునిచ్చారు. ఆదివారం ఆనందపురం మండలం జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తమ్మిన అప్పలరాజు మాట్లాడుతూ కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు జనసేన పార్టీ గుర్తించి సముచిత స్థానం కల్పిస్తుందని ఎవరు అధైర్య పడవద్దని చెప్పారు. ఈనెల 26 నుంచి ప్రారంభం కానున్న ఉద్యమి, సాదక్ కార్యక్రమాలు ద్వారా ప్రతి గ్రామం నుంచి అధిక సంఖ్యలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలు నమోదు కావాలని తద్వారా జనసేన పార్టీకి బలం చేకూరుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కోరుకొండ మూర్తి, ఉపాధ్యక్షులు బాలు, శివకృష్ణ, వేములవలస పిఎసిఎస్ చైర్మన్ రౌతు నాగరాజు, ఏఎంసి డైరెక్టర్ కుప్పా రామలక్ష్మి, మండల ఐటీ కో-ఆర్డినేటర్ తాడివాడ ప్రశాంత్, వివిధ పంచాయతీ నాయకులు వీర మహిళలు పాల్గొన్నారు.

ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి నివాళులు అర్పించిన నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

తెలుగు నేల గర్వించదగ్గ తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు, బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని గడగడ లాడించిన వీరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి సందర్భంగా అయన చిత్రపటానికి నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా 1846 సంవత్సరంలో జరిగిన తిరుగు బాటుకు నాయకత్వం వహించిన మహనీయుడిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచారన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను అర్పించిన తొలి వీరులలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఒకరని పేర్కొన్నారు. యువత దేశభక్తి, త్యాగం, నిబద్ధత వంటి విలువలను అలవర్చుకోవాలని, సమాజ శ్రేయస్సు కోసం కృషి చేయాలని సీపీ తెలిపారు

జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో బి.హెచ్.పి.వి. వాకర్ల హవా

గాజువాక,ఫిబ్రవరి 22,ప్రభాతవార్త

ఇటీవల జరిగిన 45వ ఆల్ ఇండియా మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో బి.హెచ్.పి.వి. వాకర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు పతకాల పంట పండించారు. క్రీడాకారులు గంతకూరి సీతారాం (2 స్వర్ణ, 2 రజత), రామారావు (1 స్వర్ణ, 1 రజత) పతకాలు సాధించగా, ఇ వి ఎస్.ఆర్.కె. చైతన్య 5 కి.మీ. రేస్ వాక్‌లో రజతం గెలుచుకున్నారు. అలాగే బాపట్ల జాతీయ యోగా పోటీల్లో జి. అఖిల్ సూర్యతేజ కాంస్యం సాధించారు. విజేతలను కార్పొరేటర్లు పల్లా శ్రీను, ఉరుకూటి రామచంద్రరావు, అసోసియేషన్ సెక్రటరీ కె.తేజభాస్కరరావు, సంద్రాన నూకరాజు, ఉరుకూటి బాబూరావు తదితరులు ఘనంగా సన్మానించారు. అంతర్జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులను అసోసియేషన్ సభ్యులు అభినందించారు.

విశాఖలో కాంట్రాక్ట్ క్యారేజ్ బస్సులపై 41 కేసులు నమోదు

మాధవధాం, ఫిబ్రవరి 22,ప్రభాతవార్త

విశాఖలో 10 రోజులుగా రవాణా శాఖ అధికారులు కాంట్రాక్ట్ క్యారేజ్ బస్సులపై 41 కేసులు నమోదు చేసినట్టు ఉప రవాణా కమిషనర్ ఆర్‌సి.హెచ్.శ్రీనివాస్ ఆదివారం తెలిపారు. కాంట్రాక్ట్ క్యారేజ్ బస్సులపై తనిఖీ డ్రైవ్ నిర్వహించి అనుమతులు లేకుండా నడపడం, పర్మిట్ నిబంధనలు ఉల్లంఘించడం, పన్నులు చెల్లించకపోవడం, ఇతర మోటారు వాహన చట్ట ఉల్లంఘనలపై కేసులు వంటివి గుర్తించారు. నిబంధనలు ఉల్లంగించిన 41 బస్సులపై కేసులు నమోదు చేసి రూ.3,52,870 చలానా విధించారు.ప్రజల భద్రత దృష్ట్యా, చట్టాల అమలు కోసం ఇటువంటి తనిఖీలు కొనసాగుతాయని ఆర్‌సి.హెచ్.శ్రీనివాస్ తెలిపారు.

జీవీఎంసీలో నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

విశాఖపట్నం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోను, పునర్వ్యవస్థీకరణ చెందిన భీమిలి, మధురవాడ, ఈస్ట్, వెస్ట్, సౌత్, నార్త్, పెందుర్తి, గాజువాక, అగనంపూడి అనకాపల్లి జోన్ల కార్యాలయాల్లోనూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కార్యక్రమం" సోమవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించడం జరుగుతుందని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు. నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, నీటి సరఫరా, వీధి దీపాలు,హారికల్చర్, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర ప్రజలు అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చు ననివిశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ తెలియచేశారు.

చంద్ర గ్రహణం కారణంగా మార్చి 3న అనంత పద్మనాభస్వామి ఆలయం మూసివేత

పద్మనాభం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

పద్మనాభం గ్రామంలో వేంచేయున్న అనంత పద్మ నాభస్వామి, కుంతీమాధవస్వామి ఆలయాలు చంద్ర గ్రహణం కారణంగా మార్చి మూడవ తేదీన మూసి వేయనున్నట్లు ఆలయ ఈఒపిఎల్ఎన్ రాజు చెప్పారు. ఈ సందర్భంగా మద్యాహ్నం పన్నెండు గంటల నుండి రాత్రి వరకు స్వామివార్ల దర్శనాలు నిలిపివేస్తారని అన్నారు. ఈ విషయాన్ని భక్తులు గ్రహించాలని కోరారు.

రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

- త్రీ టౌన్ సీఐ పైడయ్య హెచ్చరక

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

రౌడీషీటర్లు చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ పైడయ్య ఆదివారం హెచ్చరించారు. త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఆయన రౌడీషీటర్లకు ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ పైడయ్య రౌడీషీటర్లను కట్టుబడి, సమాజానికి హాని చేయకుండా సత్ప్రవర్తనతో జీవించమని సూచించారు. అల్లర్లు, అలజడులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు. ప్రతి రౌడీషీటర్ పై పోలీసు నిఘా కొనసాగుతోందన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఏ విధమైన ఉపేక్షా లేదని ఆయన హెచ్చరించారు. రౌడీషీటర్లకు ప్రత్యేక ఆదేశాలుగా, స్టేషన్‌లో సంతకాలు తప్పనిసరిగా చేయడం, బయట ప్రాంతాలకు వెళ్ళేటప్పుడు స్టేషన్ అధికారి అనుమతి తీసుకోవడం, ఏవైనా అనుమానాస్పద కదలికలు గమనించినప్పుడు వెంటనే అదుపులోకి తీసుకోవడం, బైండోవర్ ప్రక్రియ కొనసాగించడం వంటి సూచనలు ఇచ్చారు. కౌన్సెలింగ్‌లో భాగంగా, రౌడీషీటర్లకు మంచి భవిష్యత్తు కోసం మార్పు అవసరాన్ని వివరించారు. సమాజంలో గౌరవప్రదమైన వ్యక్తులుగా మారేందుకు పోలీస్ సహకారంతో ప్రయత్నించమని, చట్టానికి లోబడి జీవనాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

గంటల్లోనే రౌడీషీటర్ అరెస్ట్

- ఎమ్మార్ పేట సీఐ దివాకర్ యాదవ్‌కు ప్రశంసలు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

మహారాణిపేట పోలీసులు మరోసారి తమ తక్షణ స్పందనకు మంచి ఉదాహరణగా నిలిచారు. జగదాంబ జంక్షన్ సమీపంలోని ఓ మద్యం దుకాణం వద్ద ఆటో డ్రైవర్, రౌడీషీటర్ మధ్య శనివారం రాత్రి తలెత్తిన ఘర్షణలో, రౌడీషీటర్ అప్పలరాజుపై ఆటో డ్రైవర్ కత్తితో దాడి చేసిన సంఘటనలో ఎమ్మార్పేట పోలీసులు స్మార్ట్‌గా వ్యవహరించారు.సమాచారం అందుకున్న వెంటనే సీఐ దివాకర్ యాదవ్ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన అప్పలరాజును వెంటనే ఆసుపత్రికి తరలించారు. పరారీలో ఉన్న నిందితుడిని గంటల వ్యవధిలో అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేయడం సిఐ దివాకర్ యాదవ్‌కు అతని సిబ్బందికి ప్రత్యేక గుర్తింపు తెచ్చింది. స్థానికులు, అధికారులు ఎమ్మార్ పేట సీఐ దివాకర్ యాదవ్ కృషిని ప్రశంసించారు.

విశాఖ తొలి మేయర్ ఎన్.ఎస్.ఎన్. రెడ్డికి ఘన నివాళి

గాజువాక,ఫిబ్రవరి 22,ప్రభాతవార్త

విశాఖ నగరపాలక సంస్థ ప్రథమ మేయర్, మాజీ ఎమ్మెల్యే ఎన్.ఎస్.ఎన్. రెడ్డి 96వ జయంతి వేడుకల ను ఆదివారం నగరంలో ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి బిజెపి రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్, గాజువాక నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ కరణంరెడ్డి నరసింగరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ విశాఖ జిల్లాలో భారతీయ జనతా పార్టీకి తొలి మేయర్ పదవిని అందించి, నగర అభివృద్ధిలో తనదైన ముద్ర వేసిన చరిత్ర ఎన్.ఎస్.ఎన్. రెడ్డికే దక్కుతుందన్నారు. పార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషి మరువలేనిదని, విశాఖలో మళ్ళీ అటువంటి స్వర్ణయుగం రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ములకలపల్లి ప్రకాష్, గూటూరు శంకరరావు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ కార్యకర్తలు దేశ ప్రతిష్టను దిగజార్చారు

గాజువాక,ఫిబ్రవరి 22,ప్రభాతవార్త

విశాఖ జివిఎంసి ఎదురుగా మహాత్మాగాంధీ విగ్రహం వద్ద కూటమి నాయకుల ఆధ్వర్యంలో గ్లోబల్ ఏఐ సమ్మిట్‌లో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు అర్ధ నగ్నంగా నిరసన చేసినదానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రాహుల్ గాంధీ డౌన్ డౌన్ కాంగ్రెస్ డౌన్ డౌన్ అంటూ నిరసన వ్యక్తం చేసారు. దేశ ప్రతిష్టను దిగజార్చేలా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తోందని మండిపడ్డారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బిజేపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు,బిజేపి ఫ్లోర్ లీడర్ విశాఖ నార్త్ శాసనసభ్యులు విష్ణు కుమార్ రాజు టిడిపి జిల్లా అధ్యక్షులు పట్టాభి, బిజేపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు, గూటూరు శంకరరావ

ong-6_ong-6.qxd 2/22/2026 11:39 PM Page 1

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం : రెండు పూరిళ్ళు దగ్ధం

వి.ఆర్.పురం,ఫిబ్రవరి 22,ప్రభాతవార్త

మండల పరిధిలోని మొద్దులగూడెం (తోటపల్లి) గ్రామంలో ఆదివారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో సోడె.శరత్ కుమార్, సోడె.సరోజిని అనే ఇద్దరు గిరిజనుల పూరి ఇళ్లు అగ్నికి పూర్తిగా ఆహుతి అయ్యాయి. ప్రమాదాన్ని పసిగట్టిన స్థానికులు మంటలు చుట్టు ప్రక్కల ఇళ్లకు వ్యాపించకుండా నియంత్రించటంతో, ఘోర ప్రమాదం తప్పినట్లు అయ్యింది. ఈ ప్రమాదంలో బాధితుల ఇళ్లలోని ధాన్యం, గృహ అలంకరణ పరికరాలు, మొత్తం కాలి బూడిదయ్యాయి. బాదితులకు కట్టు బట్టలు మినహా ఏమి మిగలలేదు. సమాచారం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు ఘటనా స్థలానికి వెళ్ళి పంచనామ నిర్వహించారు. ఆస్తి నష్టం ప్రాథమిక అంచనా వేశారు. ప్రభుత్వం తరుపున బాధితులకు తక్షణ సహాయం అందజేశారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రధాన రాజకీయ పార్టీల నాయకులు ఘటనా స్థలాన్ని సందర్శించి, బాధితులను పరామర్శించారు.

అగ్నికి ఆహుతైన జీడిమామిడి తోట - రెండు ఎకరాల జీవనాధారం భస్మం

అడ్డతీగల, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

పోలవరం జిల్లాలోని పోలవరం జిల్లా అడ్డతీగల మండలం పరిధిలో అగ్నిప్రమాదం చోటుచేసుకుని ఓ గిరిజన కుటుంబాన్ని ఆర్థికంగా తీవ్రంగా దెబ్బతీసింది. భీముడు పాకలు పంచాయతీకి చెందిన పింజరికొండ గ్రామంలో రెండు ఎకరాల జీడిమామిడి తోట అగ్నికి ఆహుతైన ఘటన స్థానికులను కలచివేసింది. గ్రామానికి చెందిన మొర్రం అబ్బాయి దొర.కామమ్మ దంపతులు జీవనాధారంగా సాగుచేస్తున్న ఈ తోట ఆదివారం ఉదయం సుమారు 11 గంటల సమయంలో మంటల్లో కాలి భస్మమైంది. సంఘటన సమయానికి అబ్బాయి దొర మేకల కాపుకు వెళ్లగా, కామమ్మ పక్క గ్రామానికి కూలి పనులకు వెళ్లినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో తోటలో మంటలు ఎలా చెలరేగాయన్నది స్పష్టంగా తెలియరాలేదు. అయితే పొలాల మధ్య ఎండిపోయిన ఆకులు, పొదలు ఎక్కువగా ఉండటం వల్ల మంటలు వేగంగా వ్యాపించినట్లు గ్రామస్తులు చెబుతున్నారు రెండు ఎకరాల్లో విస్తరించిన జీడిమామిడి తోట పూర్తిగా దగ్ధమవడంతో కుటుంబం ఒక్కసారిగా ఆదాయ వనరును కోల్పోయింది. ఈ తోటే మా కుటుంబానికి అన్నపూర్ణ. సంవత్సరానికి వచ్చే పంటపై అప్పులు తీర్చుకుంటాం, పిల్లల చదువులు నెట్టుకొస్తాం. ఇప్పుడు మాకు ఏ దిక్కు లేదు అంటూ అబ్బాయి దొర ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రతీ సోమవారం శివాలయం వద్ద అన్న సమారాధన

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

జడ్డంగి గ్రామంలో శతాబ్దికి పైగా చరిత్ర గల పవిత్ర శైవక్షేత్రం శ్రీశ్రీశ్రీ భ్రమరాంభికా మల్లిఖార్జున స్వామి ఆలయం వద్ద ప్రతీ సోమవారం భక్తులు సహకారంతో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయకమిటీ తెలిపారు. అన్నసంతర్పణ చేయనున్న భక్తులకు వారి గోత్రనామాలతో శివాలయంలో పూజలను చేయించడం జరుగుతుందని కమిటీ అన్నారు. భక్తులు ముందుగా పేర్లు వ్రాయించుకోవాలన్నారు. ఫిబ్రవరి 24 తేదీ సోమవారం ఉపాధ్యాయులు అడపా కామేశ్వరరావు ఆధ్వర్యంలో అన్నసమారాధన జరుగుతుందని అన్నారు. ప్రతీ సోమవారం ఆలయంలో అభిషేకాలు జరుగుతాయని కమిటీ తెలియజేస్తున్నారు. అన్న సమారాధన చేసి పరమేశ్వరుని ఆశీర్వాదములను పొందాలని కమిటీ కోరుతున్నారు.

ఆర్‌అండ్‌బి నూతన రోడ్డులో ఏర్పాటు చేసిన బోర్డులు మూనాళ్ళ ముచ్చటేనా..

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం నుండి వైకుంఠపురం వరకూ ఆర్ అండ్ శాఖ ఆధ్వర్యంలో రూ. 2 కోట్లు వ్యయంతో వేసిన బి. టి. రహదారి పనుల్లో అధికారులు పర్యవేక్షణ లోపం వల్ల ప్రమాదకర మలుపులు వద్ద ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులు పడిపోయాయి. ఇదే తరహాలో ఒకో చోట రంగులు మరొక చోట వంతెనకు రంగులు వేయలేదు. బోర్నగూడెం గిరిజన సంక్షేమ బాలురు ఆశ్రమోన్నత పాఠశాలకు 100 మీటర్లు దూరంలో వాగుపై ఈ ఇనుప వంతెన ఉంది. బోర్నగూడెం గ్రామం దాటిన తరువాత వైకుంటపురం మధ్యలో ఉన్న వంతెనకు రంగులను వేశారు.చెరుకుంపాలెం నుండి వేసిన ఈ బిటి రహదారిలో ఎక్కడా ప్రయాణికులకు గమ్యం తెలిపే కిలోమీటర్లు రాళ్ళను ఏర్పాటు చేయలేదు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో అప్పుడు ఏర్పాటు చేసిన కిలోమీటర్లు రాళ్లు ఉన్నా వాటి స్థానంలో కనీసం నూతన రాళ్ళను ఏర్పాటు పట్ల పట్టించు కోలేదు. కోట్ల రూపాయలు పనుల్లో కనీసం పర్యవేక్షణ లోపించిందని గిరిజన ప్రజలు ఆరోపిస్తున్నారు.

అరకులోయలో ఘనంగా యల్లారమ్మ తల్లి పండగ

అరకులోయ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :

అరకులోయ మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ యల్లారమ్మ తల్లి పండగ ఘనంగా ప్రారంభమైంది. మూడు రోజులపాటు ఘనంగా జరగనున్న అమ్మవారి ఉత్సవాలు ఆదివారం వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. ఆలయం వద్ద భక్తురాలు శాంతమ్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఉత్సవాల్లో భాగంగా మొదటిరోజు తొలెల్లు పండగ ఘనంగా జరిగింది.. ఈ సందర్భంగా భక్తురాలు శాంతమ్మ మాట్లాడుతూ అమ్మవారి పండగను ప్రతి ఏటా ఘనంగా నిర్వహిస్తున్నామని, ఈ ఏడాది కూడా శ్రీ ఎల్లారమ్మ తల్లి పండగను మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పండగలో భాగంగా 2 వ రోజు సోమవారం నాడు అమ్మవారి సంబరం, ఘటాల ఊరేగింపు, అన్న సమారాధన కార్యక్రమాలు ఉంటాయని, మూడవ రోజు అణుపు కార్యక్రమం వైభవంగా జరుగుతుందని భక్తురాలు శాంతమ్మ తెలియజేశారు. శ్రీ ఎల్లారమ్మ తల్లి అమ్మవారి ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆమె కోరారు. కాగా మూడు రోజులపాటు ఘనంగా జరిగే అమ్మవారి ఉత్సవాల్లో అల్లూరి సీతారామరాజు జిల్లా నలుమూలల నుండే కాకుండా మైదాన ప్రాంతాల నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో అరకులోకి చేరుకొని అమ్మవారిని దర్శించుకోవడం ఆనవాయితీగా మారింది.

ఇంటర్ పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు.. చీఫ్ సూపరింటెండెంట్ షీలా

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

సోమవారం నుండి రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాల పరీక్ష కేంద్రం జరిగే ఇంటర్ పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని చీఫ్ సూపరింటెండెంట్ షీలా తెలిపారు. ప్రథమ సంవత్సర తెలుగు పరీక్షను 391 మంది విద్యార్థినీ, విద్యార్థులు వ్రాయనున్నారని అన్నారు. గురుకుల కళాశాల నుండి 119 మంది, ప్రభుత్వ కళాశాల 199 మంది, జిల్లా పరిషత్ ప్లస్ టు నుండి 65 మంది, సప్లమెంటరీ 8 మంది పరీక్షలకు హాజరు కావాల్సి ఉందన్నారు. 15 గదుల్లో పరీక్షలను 391 మంది విద్యార్థులకు అవసరమైన త్రాగునీరు, వైద్య శిభిరంను ఏర్పాటు జరిగిందన్నారు. 21 సీసీ కెమెరాలు, 15 మంది ఇన్విజి లేటర్లు, అదనంగా ఒకరు ఉంటారని అన్నారు. పోలీసులు బందోబస్తు విధులు నిర్వహిస్తారని అన్నారు. 144 సెక్షన్ అమలులో ఉంటున్న కారణంగా పరీక్షలు జరిగే సమయంలో పరీక్ష కేంద్రానికి 100 మీటర్లు దూరం వరకూ ఎవరూ ఉండరాదని అన్నారు. డిపార్టుమెంటల్ ఆఫీసర్ కూడా విధులను నిర్వహిస్తారన్నారు.

పాడేరు నియోజవర్గ ప్రొటోకాల్ ఎమ్మెల్సీగా కావలి గ్రీష్మ నియామకం

పాడేరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

అల్లూరిసీతారా మరాజు జిల్లా పాడేరు అసెంబ్లీ నియోజకవర్గ ప్రొటోకాల్ ఎమ్మెల్సీగా కావలి గ్రీష్మను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.కూటమి ప్రభుత్వం ఇటీవల ఎమ్మెల్సీలకు కొన్ని అసెంబ్లీ నియోజకవర్గాల బాధ్యతలు అప్పగిస్తూ నిర్ణయం తీసుకుంది.ఈ నేపథ్యంలోనే ఎమ్మెల్సీ కావలి గ్రీష్మకు పాడేరు నియోజకవర్గ బాధ్యతలు అప్పగించారు.ఇక నుంచి పాడేరు అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రభుత్వ పరంగా ఏ ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలు నిర్వహించినా ప్రొటోకాల్ ఎమ్మెల్సీగా గ్రీష్మకు సంబంధిత అధికారులు ఆహ్వానించనున్నారు. దీంతో నియోజక వర్గంలో ఏ ప్రభుత్వ పథకాలు ప్రారంభోత్సవాలు.వివిధ అభివృద్ధి పనులకు శంఖుస్థాపన కార్యక్రమాలు. కూటమి ప్రభుత్వంచేపట్టే అధికారిక కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ పాల్గొననున్నారు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ రాజకీయ నేపథ్యం ఈ విధంగా ఉంది. శ్రీకా కుళం జిల్లా ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రం టిడిపి ప్రభుత్వంలో మంత్రిగా,అసెంబ్లీ స్పీకర్ గా గుర్తింపు పొందిన ప్రతిభాభారతి కుమార్తె గ్రీష్మ.2014లో తెలుగుదేశం పార్టీ గెలిచినా తర్వాత టీడీపీలో గ్రీష్మ క్రియాశీలంగా వ్యవహరిస్తూ వస్తున్నారు. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి పక్ష పార్టీ సభ్యురాలుగా వైసీపీ ప్రభుత్వంపై పదునై నవిరుచుకు పడుతూ విమర్శించడం. .అలాగే టిడిపి మహానాడు వేదిక నుంచి వైసీపీ నాయకులను తొడగొట్టి సవాల్ చేయడం ఐతే ఆసమయంలో గ్రీష్మ వాడిన అభ్యం తరకర భాషపై విమర్శలు వచ్చినా నాటి నుంచి టిడిపి ఫైర్ బ్రాండ్ గా గ్రీష్మగుర్తింపు పొందారు.2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి విడతలోనే రాష్ట్ర మహిళా ఆర్థిక సంస్థ చైర్మన్‌గా గ్రీష్మ నియమితులు అయ్యారు. గతంలో సిఎంఓలో కమ్యూనికేషన్ వ్యవహారాలు పర్యవేక్షించారు.గ్రీష్మ తాత కొత్తపల్లి పున్నయ్య గతంలో హైకోర్టు న్యాయమూర్తిగా ఎమ్మెల్యేగా పని చేశారు.ఫైర్ బ్రాండ్‌గా గుర్తింపు పొందిన ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ పాడేరు అసెంబ్లీ నియోజక వర్గ ప్రొటో ఎమ్మెల్సీగా నియామకం కావడం చర్చానీఅంశంగా మారింది.

వైకాపా మండల మహిళ అధ్యక్షులు సుశీలను పరామర్శించిన భాగ్యలక్ష్మి

- అధికారుల నిర్లక్ష్యంతోనే హైవే ప్రమాదాలు అంటూ భాగ్యలక్ష్మి ఆగ్రహం

పాడేరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

జాతీయ రహదారి పాడేరు మండలం చింతలవీధి వద్ద బైకు ప్రమాదంలో గాయపడ్డ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాడేరు మండల మహిళా విభాగం అధ్యక్షులు కోడా సుశీల దంపతులను ఆ పార్టీ ఎస్టీసెల్ రాష్ట్ర అధ్యక్షులు, పాడేరు మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ఆదివారం సాయంత్రం జిల్లా ఆస్పత్రిలో పరామర్శించి ఓదార్చారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సుశీలని తన భర్త కామరాజుని పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మెరుగైన వైద్యం అందించాలని అక్కడ వైద్యులకు సూచించారు. హైవే అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రమాదాలు: గిరిజన ప్రాంతంలో హైవే నిర్మాణం జరిగిన తర్వాత ప్రతిరోజు ప్రమాదాలు జరుగుతూనే ఉన్న హైవే అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని సందర్భంగా భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. చింతల వీధిలో గతంలో భారీ ప్రమాదం జరిగినప్పుడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల తరపున జాగ్రత్తలు తీసుకోవాలంటే డిమాండ్ చేసిన అక్కడ ప్రజలు ఆ ప్రమాదంపై ధర్నాలు, ఉద్యమాలు చేసిన అధికారులు మాత్రం కనీసం స్పందించలేదన్నారు. ఇప్పుడు కూడా రోజూ ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయని ఆ మాదిరిగానే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాడేరు మహిళా విభాగం మండల అధ్యక్షులు కోడా సుశీల గారు తన భర్తతో వస్తున్న క్రమంలో ప్రమాదానికి గురయ్యారన్నారు. అధికారులు చర్యలు తీసుకోకపోతే మరింత మంది ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోయే అవకాశం కూడా ఉందన్నారు. మైనర్లు వాహనాలు నడుపుతున్నా సరే: గిరిజన ప్రాంతంలో అత్యంత వేగంగా వాహనాల నడుపుతుంది మైనర్లేనని ఆ విషయం పోలీస్ అధికారులకు తెలిసిన పట్టించుకోవడంలేదని భాగ్యలక్ష్మి విమర్శించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేనివాళ్లే అత్యంత వేగంగా నడుపుతూ ప్రమాదాలకు కారణం అవుతున్న సరే వీటిని నివారించేందుకు పోలీసులు స్పెషల్ డ్రైవ్ లు నడపడం లేదని ఆమె నిలదీశారు. ఏ ప్రమాదం చూసుకున్న దాని వెనక మైనర్ల శాతమే ఎక్కువగా ఉంటున్న సరే అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లైసెన్స్ ఉన్నవాళ్లు మాత్రమే వాహనాలు నడపాలని నిబంధన మేరకు అధికారులు ఎక్కడకక్కడ చర్యలు తీసుకుంటే ఖచ్చితంగా ప్రమాదాల నివారించవచ్చని ఆమె అన్నారు. హైవేలో ఎక్కడా కూడా వాహన వేగానికి సంబంధించి బోర్డులు ఏర్పాటు చేయలేదన్నారు. హైవే అధికారులు పెట్రోలింగ్ చేయడంలో చూపని చొరవ నిర్మాణం పూర్తవకముందే టోల్ గేట్లు పెట్టడంలో చూపారని విమర్శించారు ప్రజలు ప్రమాదాలకు గురవుతుంటే వాళ్ళ ఆదాయం కోసం డబ్బులు వసూలు చేస్తున్నారని ప్రజల రక్షణ కోసం చర్యలు చేపట్లేదనీ భాగ్యలక్ష్మి అన్నారు.

ఇంటర్ పరీక్ష కేంద్రాలను సందర్శించిన ఏఎస్‌పి బొడ్డు హేమంత్

చింతూరు ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

చింతూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల లోని ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని చింతూరు ఏ ఎస్ పి బొడ్డు హేమంత్ ఆదివారం పరిశీలించారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ఫిబ్రవరి 23 నుండి మార్చ్ 23 వరకు జరగనున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం పరీక్ష కేంద్రం వద్ద చేసిన ఏర్పాట్లు గురించి కాలేజీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రతి గదిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థులకు మంచినీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. మాస్ కాపీయింగ్ జరక్కుండా చూడాలని కోరారు. పోలీస్ బందోబస్తుకు ఎంతమందిని పంపాలో అడిగి తెలుసుకున్నారు. పరీక్షల విధానంపై సూచనలు సలహాలు కళాశాల సిబ్బందికి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీతో పాటు చింతూరు ఎస్సై రమేష్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఆదివారం ఆసుపత్రుల్లో సేవలు శూన్యం..!

గూడెం కొత్త వీధి, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త)

గూడెం కొత్తవీధి మండలం పెదవలస ఆసుపత్రిలో వైద్యులు ఆదివారం అందుబాటులో ఉండక రోగులు ఇబ్బందికి గురి అవుతున్నారని స్థానిక గిరిజనులు తెలిపారు. ఆదివారం ఆసుపత్రిలో వైద్యులు లేకపోవడంతో స్థానికులు అసహనం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో రోగులు ఉన్నప్పటికీ వైద్యులు లేకపోవడంతో అత్యవసర సేవలకు ఆటంకం ఏర్పడుతుందని, అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి వస్తే రోగులు వెనుతిరిగాల్సి వస్తుందని ఆరోపిస్తున్నారు. కనీసం ఒక్క వైద్యుడిని అయినా అందుబాటులో ఉండేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

నేటి నుంచి ఇంటర్ పరీక్షలు: పకడ్బందీగా ఏర్పాట్లు

పాడేరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

అల్లూరి జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలు వద్ద కట్టుదిట్టమైన ఏర్పాటు పార్టీ చేశామని జిల్లా ఇంటర్మీడియట్ జిల్లా అధికారి సొంటెన బీమశంకరరావు పేర్కొన్నారు. ఈనెల 23వ తేదీ నుంచి మార్చి 24వ తేదీ వరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పరీక్షలు జరగనున్నాయన్నారు.అన్ని పరీక్ష కేంద్రాల్లో వైద్య సేవలు, తాగు నీరు మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేశామన్నారు. ఇంటర్మీడియట్ మొదటి సంత్సవరం పరీక్షలకు 7,346 మందిలో ఒకేషనల్ పరీక్షలకు 1204 మంది, ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం పరీక్ష లకు 6,747 మందికి గాను ఒకేషనల్ పరీక్షలకు 1,082 మంది కలిపి మొత్తం 14,093 మంది పరీక్షలకు విద్యార్థులు హాజరు కానున్నారన్నారు. సార్వత్రిక విద్యా విధానంలో(ఓపెన్ స్కూల్) 1190 మంది విద్యార్థులు హాజరు కానున్నారు ఉమ్మడి జిల్లాలో ఆరు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.పరీక్షల సమయంలో పరీక్ష కేంద్రాలు వద్ద 144 సెక్షన్ అమలు ఉంటుందన్నారు. ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు ఉదయం 8.30 గంటల విద్యార్థులు చేరుకోవాలని ఆయన స్పష్టం చేసారు.పరీక్ష సమయంలో పరీక్షలకు విఘాతం కలిగించేదుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అల్లూరి జిల్లా పోలవరం జిల్లాలో ఇంటర్ పరీక్షా కేంద్రాలు 26 కేంద్రాలు ఏర్పాటు చేశామని అల్లూరి జిల్లాలో 16 పరీక్షాకేంద్రాలు,పోలవరం జిల్లాలో 10 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.26 పరీక్షా కేంద్రాలకు 36 చీఫ్ సూపరిండెంట్లు,26 మంది డిపార్టుమెంటు ఆఫీసర్లు నియమించినట్టు భీమశంకర్ రావు తెలిపారు.పోలవరం,అల్లూరి జిల్లాల్లో రెండేసి ప్లేయింగ్ స్క్వాడ్లు చేశామన్నారు260 మందిని ఇన్విజిలేటర్లుగా ఏర్పాటు చేశామన్నారు.ప్రతీ పరీక్షా కేంద్రాల్లో సి సి కెమెరాలు ఏర్పాటు చేసి వాటిని పర్యవేక్షించడానికి కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు.

దాన ధర్మ ట్రస్టు పోటీల్లో జడ్డంగి భజన బృందం

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం రామన్నపాలెం గ్రామంలో ఆదివారం దాన ధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒక్క రోజు భజన పోటీలను నిర్వహించారు. ఈకార్యక్రమానికి విశిష్ట అతిథిగా శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టక్షరీ బృందావన రామానుజ జీయర్ స్వామీజీ, అతిథిగా రాట్నాల సూర్య (దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ కేంద్ర కమిటీ సభ్యులు) హాజరైనట్లు డి.వి.డి. ప్రసాద్ తెలిపారు. ఈపోటీల్లో జడ్డంగి గ్రామం నుండి భజన బృందం పాల్గొన్నారు. జడ్డంగి భజన బృందానికి మెమెంటో, నగదు ప్రోత్సాహాన్ని విజయవాడ వారాహి పీఠం అరుణానంద స్వామీజీ అందజేశారు. ఈకార్యక్రమంలో వారాహి పీఠం అరుణానంద స్వామీజీ, రాట్నాల సూర్య, దానధర్మ ప్రాంతీయ కమిటీ డి.వి.డి. ప్రసాద్, తాము సూరిబాబు, భజన బృందం సుంకర సత్తిబాబు, నక్క గోవింద్, పొన్నాడ సూరిబాబు, మీనవల్లి రాజుబాబు, చిట్రా నూకరాజు,చిట్రా శ్రీను పాల్గొన్నారు.

ఆధార్ లేక చిన్నారులు విద్యకు దూరం

గూడెం కొత్త వీధి, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త)

గూడెం పంచాయితీ పరిధిలో నివసిస్తున్న ఐదు కుటుంబాల పది మంది చిన్నారులు ఆధార్ కార్డుల లేమితో విద్యకు దూరమవుతున్నారు. గూడెం కొత్త వీధి పంచాయితీ కేంద్రానికి సుమారు 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ గ్రామంలో మొత్తం ఐదు కుటుంబాలు కలిపి 28 మంది నివసిస్తున్నారు. అందులో పది మంది చిన్నారులు ఉన్నారు.గ్రామస్తుల వివరాల ప్రకారం, ఈ పది మంది పిల్లల్లో ఇద్దరు 7-8 సంవత్సరాల వయస్సు గలవారు కాగా, మిగతా పిల్లలు 2 నుండి 5 సంవత్సరాల మధ్య వయస్సు కలిగినవారు. పిల్లలను పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు ఆసక్తి ఉన్నప్పటికీ, ఆధార్ కార్డు లేకపోవడంతో పాఠశాలల్లో చేర్పు సాధ్యంకాకపోతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తల్లిదండ్రులు చెబుతున్న వివరాల ప్రకారం, పిల్లల పేర్లపై రెండు మూడు సార్లు ఆధార్ నమోదు ప్రక్రియ పూర్తిచేసినా, ఇప్పటివరకు కార్డులు అందలేదని తెలిపారు.సంబంధిత అధికారులను సంప్రదించినా సరైన స్పందన లేకపోయిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. విద్య హక్కు చట్టం ప్రకారం ప్రతి బాలబాలికకు విద్య హక్కు ఉన్నప్పటికీ, ప్రాథమిక గుర్తింపు పత్రాల లేమి కారణంగా చిన్నారులు పాఠశాల విద్యకు దూరమవడం ఆందోళనకరంగా మారింది. అంతేకాక, ప్రభుత్వ పథకాలు, ఆంగన్‌వాడి సేవలు, ఆరోగ్య సదుపాయాలు కూడా ఆధార్ ఆధారంగానే అందుతున్న పరిస్థితిలో ఈ కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.వెంటనే ప్రత్యేక శిబిరం నిర్వహించి చిన్నారులకు ఆధార్ కార్డులు జారీ చేయాలని, విద్యా హక్కు కల్పించాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.ఈ సమస్యపై జిల్లా యంత్రాంగం స్పందించి, సంబంధిత అధికారులను గ్రామానికి పంపించి ఆధార్ నమోదు పూర్తి చేసి పిల్లలకు విద్యావకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

మే 10,11,12 తేదీల్లో పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారి రాష్ట్ర గిరిజన జాతర మహోత్సవాలు

పాడేరు,ఫిబ్రవరి22,. ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత,మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారి రాష్ట్ర గిరిజన జాతర మహోత్సవాలు మే నెల 10,11,12 వ తేదీల్లో అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ చైర్మన్,పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆదేశాలు మేరకు ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యంశర్మ, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబునాయుడు ప్రకటించారు.ఆదివారం సాయంత్రం ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కోటిబాబునాయుడు ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు,కమిటీ సభ్యులు సమక్షంలో అమ్మవారి ఉత్సవాలు తేదీల ఖరారు సమావేశం అమ్మవారి ఆలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యం శర్మ తేదీలకు సంబంధించిన ముహూర్తాలను పంచాంగంలో చూసి అమ్మవారి ఉత్సవాలు తేదీలను ఖరారు చేసారు.ఉత్సవాలను గత ఏడాది నిర్వహించిన ఉత్సవ కమిటీ తోనే ఈ ఏడాది కూడా ఉత్సవాలను నిర్వహించేందుకు ఆలయకమిటీ ముందుకు వచ్చింది.అమ్మవారి ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా ఆలయ కమిటీ చైర్మన్,పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు వ్యవహరిం చనున్నారు.పూర్తి స్తాయి ఉత్సవ కమిటీ ని మంగళవారం ప్రకటించనున్నట్టు ఆలయ ప్రధాన కార్యదర్శి కోటిబాబు పేర్కొన్నారు.అమ్మవారి తేదీల ఖరారు సమావేశంలో గ్రామ పెద్దలు రిటైర్డ్ హెచ్ఎం కిల్లు గంగన్న పడాల్,గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాసాడ ఈశ్వర రావు,స్తానిక న్యాయవాది తమర్భ ప్రసాదనాయుడు,పాడేరు మాజీ జెడ్పీటిసి రొబ్బా ఉషారాణి,బిజెపి ప్రతినిధులు కేజియా రాణి,సల్లా రామకృష్ణ, పొంగిమత్యకొం డబాబు,మాస్టర్ సూరిబాబు,సిపిఐ నాయకులు జల్లి రాజబాబు,అమర్, కృష్ణ,వైసిపి నాయకులు కూడా సుబ్రమణ్యం, టిడిపి నాయకులు సుబ్బలక్ష్మి,కాంగ్రెస్ పార్టీ నాయకులు రంజిత్,ఆలయ కమిటీ సభ్యులు లకే రత్నాబాయి,పలాసీ రమణమ్మ, మోద స్వరూప,కొణతాల సతీష్,బి.హరిబాబు,జంపరంగి సత్తిబాబు,బోనంగి వెంకటరమణ,చంద్రమోహన్ కుమార్,గుడెపు ప్రకాష్,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నిఘా నీడలో నేటినుండి ఇంటర్మీడియట్ పరీక్షలు..!

**- కూనవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రానిక

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

నెల్లిమర్ల, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

గత కొన్ని రోజులుగా హృదయ సంబంధ వ్యాధితో బాధపడుతున్న నెల్లిమర్లకు చెందిన వి.ప్రియాంకకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.2.06,900 చెక్కును ఎంఎల్ఏ లోకం నాగమధవి ఆదివారం ఆమెకు అందించారు. ప్రియాంక హృదయ సంబంధ వ్యాధితో బాధపడుతూ వైద్యుల సలహా మేరకు ఐదు లక్షల రూపాయలు విలువైన హార్ట్ పేస్ మేకర్‌ను గుండెలో ఏర్పాటు చేసుకున్నారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్న ప్రియాంక దీనస్థితిని నగర పంచాయతీ జనసేన పార్టీ నాయకులు గంట సతీష్, అప్పికొండ రవికుమార్ ఎమ్మెల్యే లోకం మాధవి దృష్టికి తీసుకువెళ్లడంతో ఆమె సానుకూలంగా స్పందించి సీఎం సహాయనిది మంజూరుకు కృషి చేశారు. ఈ మేరకు ఆమెకు 2.06,900 రూపాయల సహాయం మంజూరు అయింది. చెక్కును ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంట సతీష్, అప్పికొండ రవికుమార్ మాట్లాడుతూ నెల్లిమర్ల నగర్ పంచాయతీలో ఏ ఒక్కరికి సమస్య ఉన్న వెంటనే ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి వాటిని సాధ్యం అయినంత వరకు పరిష్కారం జరిగేలా కృషి చేస్తామని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా ఎన్నడూ లేని అభివృద్ధి నెల్లిమర్ల నగర పంచాయతీ లో జరుగుతుందని ఇది ఎమ్మెల్యే తీసుకున్న చొరవ కారణంగా అభివృద్ధి జరుగుతుందని వారు స్పష్టం చేశారు.

రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం మార్చి 8న

నెల్లిమర్ల, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గంతో పాటు రాష్ట్ర అనుబంధ విభాగ సంఘాల నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారమహోత్సవం మార్చి 8న విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞానకేంద్రంలో జరుగుతుందని సంఘం రాష్ట్ర కార్యదర్శి వానపల్లి వీరభద్ర రావు చెప్పారు. ఆయన ఆదివారం నెల్లిమర్లలో విలేకరులతో మాట్లాడారు. ఈ కార్యక్రమానికి అఖిలభారత పద్మశాలి సంఘం నేతలు, సిడబ్ల్యూసి సభ్యులు, వివిధ రాష్ట్రాల పద్మశాలి సంఘాల నాయకులు హాజరవుతారని తెలిపారు.అన్ని జిల్లాల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నేతలు, రాష్ట్ర గౌరవ సలహా సభ్యుల సమక్షంలో రాష్ట్ర కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేస్తుందని వీరభద్రరావు తెలిపారు.ఈ ప్రమాణ స్వీకార మహోత్సవంనకు నూతన కార్యవర్గ సభ్యులు,అనుబంధ విభాగాల కార్యవర్గం, అన్ని జిల్లా సంఘాల కార్యవర్గం,జిల్లా అనుబంధ విభాగాల కార్యవర్గం, కోస్తాఆంధ్ర, రాయలసీమ ప్రాంత సంఘాల నేతలు,అఖిలభారత పద్మశాలి సంఘంలో వున్న జాతీయ కమిటీ సభ్యులు హాజరుకావాలని ఆయన సూచించారు.

డాగ్ స్క్వాడ్ అండ్ బిడి టీంతో విస్తృత తనిఖీలు : టౌన్ సీఐ

సాలూరు ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి ఆదేశాల మేరకు మన్యం జిల్లాలో భయానక విధ్వంసకర ఘటనలు చోటు చేసుకోకుండా ముందుస్తుగా పోలీస్ తనిఖీలు చేపట్టారు. అందులో భాగంగా పట్టణ పరిదిలో ఉన్న పలు ప్రదేశాలలో పోలిస్ సిబ్బంది విస్తృతంగా తనిఖీలు నిర్వహించారని టౌన్ సీఐ అప్పలనాయుడు తెలిపారు. ఆయన తెలియజేసిన వివరాలు ప్రకారం భద్రత ప్రమాణాలు కట్టుదిట్టం చేస్తూ పలు చోట్ల ఆకస్మిక తనికీలు చేపట్టామన్నారు. అలాగే రైల్వేస్టేషన్ ఇంకా ఆర్టీసీ కాం ప్లెక్స్ అలాగే పలు ప్రాంతాల్లో బాంబ్ స్క్వాడ్ ఇంకా బిడి టీంతో క్షున్నంగా పరిశీలిం చారని క్లారిటీ ఇచ్చారు.అంతేకాకుండా ప్రజల్లో భద్రతభావం కల్పించడం అలాగే ఎలాంటి విద్వంస ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలలో భాగంగా విస్తృత తనిఖీలు పోలీస్ తనిఖీలు చేసారని సీఐ స్పష్టం చేసారు.ఎఎస్ఐ శ్రీనివాసరావు సిబ్బంది పాల్గొన్నారు.

గోవా గవర్నర్ అశోక్ గజపతిని కలిసిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్

విజయనగరం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త ప్రతినిధి



గోవా గవర్నర్, మాన్సాస్ వైర్పర్సన్ పూసపాటి అశోక్ గజపతి రాజుని రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిశారు. విజయనగరం లోని కోటలో ఆదివారం సాయంత్రం ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా ఇరువురు పలు అంశాలపై చర్చించారు.

ఎల్లారమ్మ పండుగ జాతర ఏర్పాట్లు ఘనంగా నిర్వహించాలి : ఎమ్మెల్యే కోళ్ల

శృంగవరపుకోట,ఫిబ్రవరి22,ప్రభాతవార్త

ఎస్.కోట నియోజకవర్గంలోని ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు తల్లి జామి మండల కేంద్రంలో ఉన్న శ్రీఎల్లారమ్మ తల్లి అమ్మవారి పండుగ జాతర మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అధికారులకు సూచించారు ఈనెల 23వ తేదీ (సోమవారం) నుంచి జరగనున్న ఎల్లారమ్మ జాతర మహోత్స ఏర్పాట్లను ఆమె స్వయంగా పరిశీలించారు.ముందుగా ఆమె అమ్మవారిని దర్శించుకున్నారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి దర్శనం కోసం రానున్న భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పక్కగా ఏర్పాట్లు చేయాలని ఆమె సూచించారు.గత ఏడాది లాగే ఈఏడాది కూడా అమ్మవారి పండుగ జాతర మహోత్సవ కార్యక్రమం ఆలయ అధికారులు సంభందిత అధికారులు సమన్వయంతో పని చేసి ఘనంగా నిర్వహించాలని ఆమె తెలిపారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు,అధికారులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో నీటి ఎద్దడి నివారణకు క్రాష్ ప్రోగ్రాం

క్రాస్ ప్రోగ్రాంను ప్రారంభించిన ఎంపీడీవో పైడితల్లి, ఏఈ గౌరీ శంకర్రావు

గరుగుబిల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

ప్రస్తుత వేసవి కాలంలో గ్రామ పంచా యతీల్లో త్రాగునీటి ఎద్దడి నివారణకు సంబంధించి మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీల్లో క్రాస్ ప్రోగ్రాశీ నిర్వహించడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడితల్లి అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఆది వారం ప్రస్తుత వేసవి కాలంలో గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి నివారణకు సంబంధించి నిర్వహించనున్న క్రాష్ ప్రోగ్రాంను ప్రారంభించారు. ఈసందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి పైడితల్లి మాట్లాడుతూ ఆయా గ్రామపంచాయతీల్లో పూర్తిస్థాయిలో మంచినీటి బోరు బావులను మెరుగు పరచడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి అవసరమైన సామాగ్రిని మండల పరిషత్తుకు మంజూరైన నిధులతో కొనుగోలు చేయడం జరిగిందన్నారు. మండల ఆర్డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఇంజనీర్ గోపి గౌరీశంక ర్రావు మాట్లాడుతూ మండల పరిధి లోని ఆయా గ్రామ పంచాయతీలలో క్రాష్ ప్రోగ్రాం నిర్వహణకు సంబం ధించి ముందుగా నిర్ణయించిన తేదీలలో బోరు బావులను మరమ్మత్తులు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఎల్ గోపాలరావు, కార్యాలయ సిబ్బంది ఎన్ కులశేఖర్, బెంకిలి శ్రీనివాసరావు, నెల్లి ఈశ్వరరావు, గుంట్రెడ్డి కృష్ణ ప్రసాద్, అలజంగి శ్రీకాంత్, గంట విజయలక్ష్మి, డాకోజు సూర్యప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సంధ్యారాణి కృషితో కొత్తవలస గ్రామానికి కోటి 20 లక్షలు రూపాయలతో అభివృద్ధి పనులు ప్రారంభం

పాచిపెంట, ఫిబ్రవరి 22ప్రభాతవార్త

మండలంలో కొట్టికపెంట పంచాయితీ కొత్తవలస గ్రామానికి సిసి రోడ్లు డ్రైనేజీలు పనులు నిర్మాణం కొరకు కోటి 20 లక్షల రూపాయలు జాతీయ ఉపాధి పథకం నిధులు శిశు సంక్షేమ గిరిజన శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి కృషి చేశారు. నిర్మాణ పనులుకి ఆదివారం సర్పంచ్ ఇజ్జాడ అప్పలనాయుడు భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టారు. గ్రామంలో కోటి 20 లక్షలతో 12 సీసీ రోడ్ల నిర్మాణం మరియు రోడ్డుకి ఇరువైపులా డ్రైనేజీలు నిర్మాణం కొరకు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మతల బలరాము మంత్రి దృష్టికి ప్రతిపాదనలు తీసుకెళ్లినట్లు ఆ మేరకు ఆమె ప్రత్యేక శ్రద్ధతో గ్రామానికి ఎన్ఆర్ఈజి ఎస్ నిధులు మంజూరుకు కృషి చేసినందుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేసలి పిఎసిఎస్ త్రీ మ్యాన్ కమిటీ అధ్యక్షులు ఎం. మజ్జరావు గ్రామస్తులు హాజరయ్యారు.

అగ్ని ప్రమాద బాధితులకు అండగా అమ్మ సేవా ఫౌండేషన్

దత్తిరాజేరు ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

మండలంలోని లింగరాజపురం గ్రామంలో ఇటీవల అగ్నిప్రమాదం జరిగిన కెల్ల సింహాచలశీ రెడ్డి చిన్నమ్మ యొక్క రెండు పూరీ ఇల్లులు కాలి బూడిద అయ్యాయి. సర్వం కోల్పోయి రోడ్డునపడి అనాధలైనవృద్ధులుకు అమ్మ సేవా ఫౌండేషన్ ఆదుకోవడంలో సంస్థ ముందు ఉంటాదని ఆ సంస్థఅధ్యక్షులు దేవరపు సురేష్ అన్నారు ఆదివారం ఆ గ్రామానికి వెళ్లి ప్రమాదం జరిగిన తీరును బాధితులను అడిగి తెలుసుకుని మనోధైర్యం చెప్పి వారికి సరిపడా నిత్యవసర వస్తువులు వంట సామాగ్రి అయినా ఫ్యాన్లులు దుస్తులు బియ్యం తదితర సామాగ్రిని వారికి అందజేశారు ఈ కార్యక్రమంలో సేవా ఫౌండేషన్ ఉపాధ్యక్షులు ఈశ్వరరావు సభ్యులు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు...

చీపురుపల్లి ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

చీపురుపల్లి పట్టణంలో వెలసిన శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి జాతర మహోత్సవాలను స్థానిక శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు ఆదివారం ఉదయం కుటుంబ సభ్యులతో దర్శించుకుని ముక్కులు చెల్లించుకున్నారు. అదేవిధంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శాసన మండలి విపక్ష నేత మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ కుటుంబ సభ్యులతో అమ్మవారిని దర్శించుకుని ముక్కులు చెల్లించుకున్నారు. అంతకుముందు జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులతో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు. చీపురుపల్లి శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి 28వ జాతర మహోత్సవం సందర్భంగా తొలి పూజ కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొన్న చీపురుపల్లి శాసనసభ్యులు, పోలిటి బ్యూరో సభ్యులు కిమిడి కళా వెంకటరావు, యువ నాయకులు టిడిపి రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు పాల్గొన్నారు.

ఏడువంపుల గెడ్డకు మోక్షం లేదా..?

రామభద్రపురం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

మండల పరిధిలో పాత రేగకొత్త రేగ మధ్య ఉన్న ఏడువులగడ్డ కు మోక్షం లేదాఆ గ్రామ ప్రజలు వాపోతున్నారు ఎన్నికలు ముందు రాజకీయ నాయకులు ఇచ్చినా హా మీలు నేటికీ అమలు కాలేదు అని మహిళలు అంటున్నారు మా ప్రభుత్వం అధికారం వచ్చిన వెంటనే ఈ కాజు వ నిర్మిస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఎటువంటి చలనం లేదని పలువురు వాపోతున్నారు ఈ కాజుగుండా 13 గిరిజన గ్రామాలు రాకపోకలు సాగిస్తున్నారు వర్షాకాలంలో స్కూలుకు వెళ్ళటానికి విద్యార్థులు కూడా నానా తంటాలు పడుతున్నారని విద్యార్థులు తల్లిదండ్రులు వాపోతున్నారు ఇప్పటికైనా జిల్లా అధికారులు రాజకీయనాయకులు స్పందించి కాజు వనిర్మాణాన్ని కృషి చేయాలని ఆ యగ్రామ ప్రజలు కోరుతున్నారు.

రికార్డులు సక్రమంగా లేని వాహనాలు సీజ్

దత్తిరాజేరు ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

కార్డెన్ అండ్ చర్చ్ కార్యక్రమంలో భాగంగా రికార్డులుసక్రమంగా లేని 25 మోటార్ సైకిల్. ను పోలీస్ స్టేషన్కు తరలించడం జరిగిందని బొబ్బిలి డి.ఎస్.పి భవ్య రెడ్డి అన్నారు ప్రజల రక్షణ భద్రతకే కార్డెన్అండ్ చర్చ్ ఆపరేషన్ జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాలతో ఆదివారం దత్తి రాజేరు మండలం పెదమానాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇంగిలాపల్లి గ్రామాల్లో ఆదివారం వేకువ జామున 5 గంటలకు డి.ఎస్.పి మరియు సి.ఐ మరియుఎస్ఐలు వందమంది సిబ్బందితో కార్డెన్ అండ్ చర్చ్ ఆపరేషన్ నిర్వహించి ఇళ్లల్లోనూ బహిరంగ ప్రదేశాల్లో ఆకస్మకంగా సోదాలు నిర్వహించారని గ్రామంలో నివాసమున్న అనుమానత వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేసేందుకు ప్రజల రక్షణకు భరోసా కల్పించేందుకు బృందాలుగా ఏర్పడి గ్రామంలోను గ్రామ శివారులోనూ సోదాలు నిర్వహించామన్నారు అపరిచిత వ్యక్తుల వివరాలు సేకరించి వారి వేలిముద్రలను ఎం ఎస్ సి డి పరికరాలతో తనిఖీలు చేశామన్నారు కార్డెన్ అండ్ చర్చ్ ఆపరేషన్లు ఇటువంటి నిషేధిత వస్తువులు గంజాయి నాటసార వంటివి లగ్గం కాలేదు అన్నారు కార్బన్ అండ్ చర్చ్ ఆపరేషన్ తర్వాత గ్రామస్తులతో డిఎస్పి జి భవిరెడ్డి సమావేశం అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడవద్దని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని గ్రామస్తులకు సూచించారు ఈ కార్యక్రమంలో సిఐలు ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎరువుల పంపిణీలో ఏకపక్ష వైఖరిపై సభ్యులు ధ్వజం

వ్యవసాయ అధికారిని నిలదీసిన ప్రజాప్రతినిధులు

గరివిడి ఫిబ్రవరి,22 ప్రభాతవార్త

ఎరువులు పంపిణీ లో ఏకపక్ష వైఖరి పై సభ్యులు ధ్వజమెత్తారు. అధికార పార్టీ నేతల కనుసన్నల్లోనే ఎరువుల పంపిణీ జరిగిందని సభ్యులు ఆక్షేపించారు. వ్యవసాయ శాఖ అధికారి తీరు గర్హనీయమని ముక్త కంఠంతో సభ్యులు మండిపడ్డారు. వ్యవసాయ శాఖ తీరుపై తీర్మానం చేస్తూ జిల్లా కలెక్టర్ కి పిర్యాదు చేయాలని సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఎంపిపి మీసాల విజయ లక్ష్మి అధ్యక్షతన గరివిడి మండల సర్వ సభ్య సమావేశం గరివిడి మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరం లో ఆదివారం జరిగింది. సమావేశంలో ఎంపిపి మీసాల విజయలక్ష్మి, వెదుల్లవలస సర్పంచ్ గుడివాడ తమ్మినాయుడు, కోనూరు సర్పంచ్ బూడి శ్రీరాములు నాయుడు ,అర్థమూరు సర్పంచ్ పొన్నాడ కుమార్ తదితరులు ఎరువులు ఏకపక్షంగా రైతులకు పంపిణీ చేశారని ధ్వజమెత్తారు. సభ్యులు వ్యవసాయ అధికారిని నిలదీయగా ఆయన సమాధానం చెప్పలేక నీళ్ళు నమిలారు. వ్యవసాయ అధికారి అధికార పక్ష నేతల కనుసన్నల్లోనే ఎరువులు పంపిణీ చేసి రైతులం దరికి న్యాయం చేయలేదని వారు విరుచుకుపడ్డారు. ఎంపీడీవో బాలసుబ్రహ్మణ్యం కలుగ జేసుకొని నచ్చ చెప్పే ప్రయత్నం చేసినా సభ్యులు శాంతించ లేదు. కోనూరు సొసైటీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున మా సొసైటీ కి వచ్చిన 1200 ఎరువులు బస్తాలు ఏ రైతులకు అందించారో చెప్పాలని కోనూరు సర్పంచ్ బూడి శ్రీరాములు పట్టుబట్టారు. విద్యుత్తు సమస్యలు పరిష్కరించాలని సభ్యులు విద్యుత్ అధికారి సన్యాసి నాయుడు కి విన్నవించారు. గరివిడి కె జి బి వి పాఠశాల ప్రాంగణంలో పాత భవనాన్ని కూల్చి కొత్తగా ఎవరు అనుమతితో నిర్మిస్తున్నారని, అలాగే ఇందిరమ్మ కాలనీ లో నిర్మిస్తున్న రహదారి పనులకు,భవన నిర్మాణ పనులకు ప్రోటోకాల్ పాటించక పోవడం పై కొండ పాలెం 3 ప్రాదేశిక సభ్యుడు యడ్ల సూర్యారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మేము ఉండి ఎందుకు దండగ అంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త పింఛన్లు మంజూరు పై వస్తున్న కథనాలకి సమాధానం చెప్పాలని ఎంపీడీవోకి సభ్యులు ప్రశ్నించారు. అయితే పింఛన్లుకి సంబంధించి పోర్టల్ ఇంకా ఓపెన్ అవలేదని ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం తెలిపారు. కొత్త పించ5మంజూరు అయిన వెంటనే సంబంధిత సిబ్బంది ద్వారా ధరఖాస్తు చేసుకోవచ్చని ఆయన స్పష్టం చేశారు.పింఛన్లు మంజూరు లేవు,ఇల్లు మంజూరు కాలేదని సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. సంకిలి నీటి పథకం ద్వారా కందిపేట, కె.పాలవలస, కొండ లక్ష్మీ పురం, తదితర శివారు గ్రామాలకు నీరు అందటం లేదని ఎంపిపి విజయ లక్ష్మి పేర్కొన్నారు. సమావేశంలో జెడ్పిటిసి సభ్యులు వాకాడ శ్రీనివాసరావు, వైస్ ఎంపిపి కృష్ణంరాజు, ఆర్ ఐ అచ్చుత రావు, మాజీ ఏ ఎం సి చైర్మన్ మీసాల విశ్వేశ్వర రావు, ఎం ఈ ఓ పి.రామారావు వైద్య,పంచాయతీ రాజ్,ఇరిగేషన్, తదితర శాఖాధికారులు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

గరివిడి రైల్వే స్టేషన్ మూడో నెంబర్ ప్లాట్ ఫారంలో బెంచీలు ఏర్పాటు చేయండి

గరివిడి ఫిబ్రవరి,22 ప్రభాతవార్త

గరివిడి రైల్వే స్టేషన్ లోగల మూడో నెంబర్ ప్లాట్ ఫారం లో బెంచీలు ఏర్పాటు చేయాలని ప్రయాణీకులు కోరుతున్నారు. ఒకటి, రెండో నెంబర్ ప్లాట్ ఫారాల్లో ప్రయాణీకులు కూర్చొనేందుకు బెంచీలు నెలకొల్పిన రైల్వే అధికారులు మూడో నెంబర్ ప్లాట్ ఫారం పై బెంచీలు ఏర్పాటు చేయక పోవడంతో ప్రయాణీకులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ప్రధానంగా ఈ ప్లాట్ ఫారం నుండి విజయనగరం,విశాఖపట్నం వైపు వెళ్లేందుకు ప్రయాణీకులు వేచి ఉంటారు. సంబంధిత రైల్వే అధికారులు ప్రయాణీకులు సౌకర్యార్థం బెంచీలు,నీడ కల్పించే షెల్టర్ లు నెలకొల్పాలని ప్రయాణీకులు విన్నవిస్తున్నారు. గతం లో కంటే గరివిడి రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనుల్లో పురోగతి కనిపిస్తూ,ప్రయాణీకులు కి ఎంతో సౌకర్యం వంతంగా రూపుదిద్దుకున్నప్పటికీ ఒక్క కూర్చొనే బెంచీలు ఏర్పాటుచేస్తే ప్రయాణీకులు కి మరింత సౌకర్యవంతంగా ఉండే అవకాశం ఉంటుంది.

కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : విజయనగరం
రికవరీ సెక్షన్, పాత బాలాజీ జంక్షన్, రింగ్ రోడ్డు, విజయనగరం-535002.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

టు:
ఋణగ్రహీత: శ్రీమతి షేక్ అజ్గర్ నజ్మా, భర్త: హజాగర్ హుస్సేన్, డి.నెం. 20-15-286, స్టేడియం కాలనీ, విజయనగరం, విజయనగరం జిల్లా, ఆంధ్రప్రదేశ్-535002.
డియర్ సర్ / మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా కెనరా బ్యాంక్, విజయనగరం-2 బ్రాంచ్ నుండి శ్రీమతి షేక్ అజ్గర్ నజ్మా, భర్త: హజాగర్ హుస్సేన్ వారు పొందిన లోన్/ఋణ సౌకర్యాల వివరములు:

లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం.	లోన్ మొత్తం మరియు లోన్ తేది	తేది నాటికి బకాయి మొత్తం వడ్డీతో	వడ్డీ రేటు
HOUSING FINANCE A/c No.160000527935	రూ.3,65,000/- తేది. 01.02.2022	రూ. 4,41,480.78/-	ప్రస్తుతం 8.45% + 2.00% పీనల్ వడ్డీ

మాకు తనఖా పెట్టిన వ్యక్తి/వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు/ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ **సదరు ఋణాన్ని తేది.30.11.2025 న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ)గా** వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా **రూ. 4,41,480.78/- (అక్షరాల నాలుగు లక్షల నలభై ఒక్క వేల నాలుగు వందల ఎనభై రూపాయలు మరియు డెబ్బై ఎనిమిది పైసలు మాత్రమే)** + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము.
ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.
SARFAESI చట్టం నందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిష్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువున పేర్కొనబడినవి

CERSAI ID: **400087441729: షెడ్యూల్-ఎ :** విజయనగరం జిల్లా రిజిస్ట్రేషన్, నెల్లిమర్ల సబ్ రిజిస్ట్రేషన్, యుఎ క్రింద మేజర్ గ్రామ పంచాయతీ పరిధి, నెల్లిమర్ల ఏరియా, నెల్లిమర్ల నగర పంచాయతీ, ఇండస్ట్రియల్ ఏరియా దగ్గర మరియు డి.నెం.1-1 దగ్గర, సర్వే నెం.335-4 నందు మొత్తం విస్తీర్ణం 36.54 సెంట్లు.
షెడ్యూల్-బి : విజయనగరం, నెల్లిమర్ల, PMAY(U)-వైఎస్ఆర్ జగనన్న నగర్ యొక్క సర్వే నెం.335-4 నందు మొత్తం బ్లాక్ ఏరియా 441.62 చ.గజాలలోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న భూమి 22 చ.గజాలు, అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని స్థలం 22 చ.గజాలు లేదా 18.39 చ.మీ.లలోని బిల్డింగ్ ఏరియా/నిర్మించబడిన 3974.58 చ.అ.లు లేదా 365.25 చ.మీ.లలోని విస్తీర్ణం 430 చ.అ.లతో (కామన్ ఏరియాలలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.S6, బ్లాక్ నెం.C11 లోని ఒక ఫ్లాట్. **బ్లాక్ హద్దులు (C11 బ్లాక్) : ఉత్తరం :** సెట్‌బ్యాక్ & 12 మీ.ల వెడల్పు రోడ్డు, **దక్షిణం :** సెట్‌బ్యాక్ & 12 మీ.ల వెడల్పు రోడ్డు, **తూర్పు :** సెట్‌బ్యాక్ & బ్లాక్ నెం.C12, **పడమర :** సెట్‌బ్యాక్ & పార్కింగ్ ఏరియా. **రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.S5 యొక్క హద్దులు : ఉత్తరం :** శూన్యాకాశం, **దక్షిణం :** ఫ్లాట్ నెం.S6, **తూర్పు :** శూన్యాకాశం, **పడమర :** వరండా & ఫ్లాట్ నెం.S4. **టైటిల్ హోల్డర్ : శ్రీమతి షేక్ అజ్గర్ నజ్మా.**

తేది : 16.02.2026 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయనగరం కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : విజయనగరం
రికవరీ సెక్షన్, పాత బాలాజీ జంక్షన్, రింగ్ రోడ్డు, విజయనగరం-535002.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

టు:
ఋణగ్రహీత: మహ్మద్ షాహినాబేగం, భర్త: మహ్మద్ కమల్, డి.నెం.:24-4-10, అశోక్ నగర్, కస్పా దగ్గర, విజయనగరం, ఆంధ్రప్రదేశ్ - 535002.
డియర్ సర్ / మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా కెనరా బ్యాంక్, ఫూల్‌బాగ్ (8480), విజయనగరం బ్రాంచ్ నుండి మహ్మద్ షాహినాబేగం, భర్త: మహ్మద్ కమల్ వారు పొందిన లోన్/ఋణ సౌకర్యాల వివరములు:

లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం.	లోన్ మొత్తం మరియు లోన్ తేది	తేది నాటికి బకాయి మొత్తం వడ్డీతో	వడ్డీ రేటు
HOUSING FINANCE A/c No.160000262533	రూ.3,65,000/- తేది. 13.10.2021	రూ. 3,64,976.86/-	ప్రస్తుతం 8.00% + 2.00% పీనల్ వడ్డీ

మాకు తనఖా పెట్టిన వ్యక్తి/వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు/ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పే

23- 2 pg 9..qxdP/P:23- 2 pg 9..qxd 1/1/02 7:08 AM Page 1

రంగును బట్టి తెలిసిపోతుంది !

వాటర్ బాటిల్‌కున్న మూత రంగును బట్టి నీళ్ల గుణాన్ని చెప్పొచ్చు అన్న సంగతి మీకు తెలుసా? విటమిన్లను బట్టే మూత రంగులు నిర్ణయిస్తారు. ఏ రంగు మూత ఏం చెబుతుందో తెలియాలంటే ఇది చదవాల్సిందే..

- నీళ్ల సీసాకు బ్లూ రంగు మూత ఉంటే... వాటిని సాధారణ ఆర్ వో నీళ్లగానే పరిగణిస్తారు. అంటే శుద్ధి చేసిన నీళ్లన్నమాట. చాలా బ్రాండ్లు ఇదే రకం రంగు మూతలను వాడతాయి.

2.పచ్చ రంగు... అది పర్యావరణానికి అనుకూలమైన నీటి గుర్తు. అంటే స్లేవర్లు, నిర్దిష్టమైన ఖనిజాలు ఎక్కువగా ఉన్న నీళ్లని అర్థమట.

- ఆల్కలైన్ స్థాయులు ఎక్కువగా ఉంటే రంగు మూతల్ని వాడతారు. ఇవి ఆరోగ్యానికి మేలుచేస్తాయి.
- సాధారణ, ప్యూరిఫైడ్ నీళ్లను అందించే సంస్థలు తెలుపు రంగు మూతలను వాడతాయి.
- ఆరోగ్యంగా ఉం విటమిన్లతోపాటు ఇతర పోషకాలు అధికంగా ఉన్న నీళ్ల బాటిళ్లకు పసుపు రంగు మూతలు పెడతారు.

అయితే అన్ని సంస్థలు ఈ నియమాల్ని పాటిస్తున్నాయా లేదా అనేది చెప్పడం కష్టమే. అందుకే నీళ్ల బాటిళ్లని కొనేటప్పుడు ఐఎస్ఐ ఐ మార్క్, లైసెన్స్ నంబర్, ప్యాకింగ్, ఎక్స్‌పైరీ డేట్, బ్రాండ్ బ్రాండ్ చూసి కొనడం మంచిది. ❑

ఆచితూచి అడుగేయాలి..

జీవితంలో ప్రతి దశా ప్రత్యేకమైనదే! ముఖ్యంగా 20-29 ఏళ్ల వయసులో కొన్ని కీలక సంఘటనలు జరుగుతుంటాయి. చదువు, ఉద్యోగం, వివాహం.. మరికొందరైతే పిల్లల్ని కూడా కంటుంటారు. అయితే ఇరవైల్లో ఉన్న వారు కొన్ని అంశాల్లో మాత్రం ఆచితూచి అడుగేయాలంటున్నారు నిపుణులు.

..పొదుపు తప్పనిసరి...

ప్రస్తుతం ఇరవైల్లో ఎన్నప్పుడే చాలామందికి ఉద్యోగాలు వస్తున్నాయి. దీంతో చిన్న వయసులోనే జీవితంలో స్థిరపడు తున్నారు. అయితే కొంతమంది ఇప్పట్నుంచే డబ్బు పొదుపేంటి? కొన్నాళ్లు ఎంజాయ్ చేద్దాం. అన్న ఆలోచనతో పొదుపును పక్కన పెట్టేస్తుంటారు. ఈ నిర్లక్ష్యం వల్ల భవిష్యత్తులో పలు ఇబ్బందుల ఎదుర్కోవాల్సి రావచ్చంటున్నారు నిపుణులు. అందుకే ఇరవైల్లో ఉన్నప్పుడే డబ్బు పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలి. అప్పుడే జీవితంపై పూర్తి అవగాహన వస్తుంది. భవిష్యత్తులో ఆర్థికపరంగా ఎలాంటి సమస్యల్లేకుండా జాగ్రత్తపడచ్చు.

ఇలాంటి స్నేహితులు ! ఉద్యోగాల పేరుతో ఇరవైల్లోనే జీవితంలో స్థిరపడే సరికి కొత్త అనుభూతి పొందుతుంటారు చాలామంది. ఈ క్రమంలో ఆఫీస్‌లో, కెరీర్ పరంగా కొత్త వ్యక్తులు పరిచయమవుతుంటారు. వారితో స్నేహం ఏర్పడుతుంది. అయితే ఈ స్నేహాలు మనల్ని సానుకూలంగా ముందుకు నడిపించేవైతే పర్లేదు. కానీ మనల్ని తప్పుదోవ పటి ంచేవైతే ఆదిలోనే జాగ్రత్తపడాలంటున్నారు నిపుణులు. అదేవిధంగా మీ బలాబలాలు, బలహీనతలు, మంచి చెడ్డలు.. తదితర విషయాల గురించి ఆలోచించే వారితో స్నేహబంధాన్ని ఏర్పరచుకుంటే వ్యక్తిగతంగా, కెరీర్ పరంగా ప్రయోజనకరంగా ఉంటుంది.

ప్రేమా? ఆకర్షణా ? ...ఇరవైల్లోనే చాలామంది ప్రేమలో పడుతుంటారు. అది ప్రేమో, ఆకర్షణో తెలియక తప్పటడుగు వేసేవారూ లేకపోలేదు. కాబట్టి ఈ విషయంలో అవగాహన పెంచుకోవడం ముఖ్యం. అలాగే కొంతమంది ప్రేమ విషయంలో పలు సమస్యలు ఎదురైనా.. వారి తోనే జీవితం కొనసాగించ డానికి ఆసక్తి చూపుతుం టారు. పెళ్లయ్యాక వాళ్లే మారు తారులే అన్న ఆలోచనతో వివాహ బంధం లోకి అడుగుపెడు తుం టారు. ఇలాంటి తప్పటడుగులే వేయద్దంటు న్నారు నిపుణులు. ఇలాంటి చెడు నిర్ణయాల వల్ల జీవితాంతం ఇబ్బంది పడాల్సి వస్తుందం టున్నారు. అందుకే ఇలాంటి చేటు చేసే బంధాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది. ఇలాంటి వాళ్లనే కాదు. వాళ్ల జ్ఞాపకాల్నీ మదిలో నుంచి తొలగిస్తే జీవితంలో పాజిటివిటీతో ముందుకెళ్లచ్చు.

ఆసక్తికి ప్రాధాన్యం ... కొంతమందికి ఇరవైల్లో ఉన్నప్పుడు తమకు ఆసక్తి ఉన్న రంగంలోకి అడుగు పెట్టాలా? లేక డబ్బు ఎక్కువగా సంపాదించగలిగే రంగంలోకి వెళ్లాలా? అన్న సందేహం కలుగు తుంటుంది. ఈ క్రమలో డబ్బుకు ఓటేసేవారే ఎక్కువ మంది ఉందచ్చు. కానీ డబ్బు వస్తుంది కదా.. అని ప్రస్తుతం ఆ కెరీర్‌ని ఎంచుకున్నా.. భవిష్యత్తులో పలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి రావచ్చు. ❑

పొట్టకూటి కోసం ఆటోడ్రైవర్‌గా ..

కష్టాలు, కన్నీళ్లు ప్రతి ఒక్కరి జీవితంలో ఉంటాయి. వాటికి ఎదురొడ్డి పోరాడిన వారే నలుగురిలోనూ ప్రత్యేకంగా నిలవగలుగుతారు. ఒడిశాకు చెందిన సంతోషి డియో ఇదే కోవకు చెందుతుంది.

చిన్న వయసులోనే వివాహ బంధంలోకి అడుగుపెట్టిన ఆమె.. అత్తింట్లో పడరాని కష్టాలు పడ్డాయి. గృహ హింసనూ ఎదుర్కొంది. రోజులు గడిచే కొద్దీ ఆ హింసను తట్టుకోలేకపోయిన ఆమె.. ఇక తన వల్ల కాదని ఆ బంధం నుంచి బయటకొచ్చింది. పొట్టకూటి కోసం, తన బిడ్డ కడుపు నింపడానికి ఆటోడ్రైవర్గా అవతారమెత్తింది. అక్కడితో ఆగిపోకుండా భారీ వాహనాలు సైతం నడిపి వార్తల్లో కెక్కింది. ప్రస్తుతం సొంతం గా ఓ ఆటో కొనుక్కొని వెల తిరిగేసరికి వేల రూపాయలు ఆర్జిస్తోంది. తన భవిష్యత్ కల అయిన ట్రాన్స్‌పోర్ట్ వ్యాపారానికి ఇదే నాంది అని చెబుతోన్న సంతోషి సక్సెస్ ను ఇటీవల ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మరి ప్రశంసల్లో ముంచె త్తారు. దీంతో ఆమె పేరు, కథ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

వేధింపులతో విసిగిపోయా!..... ఒడిశాకి చెందిన సంతోషిది పేద కుటుంబం కావడంతో 16 ఏళ్లకే ఆమె పెళ్లి చేసుకుంది. ఆమె తల్లిదండ్రులు. ఎన్నో కలలతో అత్తారింట్లో అడుగుపెట్టిన ఆమె కొన్నాళ్ల పాటు సంతోషంగా గడిపింది. ఆ తర్వాతే అత్తింటి వారి నుంచి వేధింపులు మొదలయ్యాయి. అదనపు కట్నం తీసుకు రావాల్సిందిగా అత్తమామలు, భర్త ఆమెను హింసించేవారు. అంతలోనే ఆమెకు ఓ పాప పుట్టింది. ఆ చిన్నారి అనాథ కాకూడదని కొన్నేళ్ల పాటు మౌనంగానే ఈ గృహ హింసను భరిస్తూ వచ్చింది. అయితే అంతకంతకూ తనపై వేధింపులు పెరిగిపోవడంతో ఇక తన వల్ల కాదని.. పాపను తీసుకొని ఆ ఇంటి నుంచి బయటికొచ్చింది సంతోషం తొలుత అత్తారింటి నుంచి పుట్టింటికి చేరా. అక్కడ నాకు తగిన మద్దతు లభించకపోగా... చుట్టుపక్కల వాళ్ళు నలుగురూ నానా మాటలు అన్నారు. దాంతో ఆ ఊళ్లోనే ఉండకూడదని చెన్నై వచ్చేశా. ఓ స్పిన్నింగ్ మిల్లులో పని దొరికింది. అటు పని చేసుకుంటూ, ఇటు పసి పాప బాధ్యతలు చూస్తూ ఎంతో కష్టపడ్డా. అయితే ఓరోజు పనికి వెళ్తున్నప్పుడు ఓ మహిళ ఆటో చూశా. నేనెందుకు నడపకూడదు అనుకున్నా. అందులోనూ నాకు డ్రైవింగ్ అంటే చాలా ఇష్టం. ఈ ఆలోచనతోనే అప్పటిదాకా నేను దాచుకున్న డబ్బుతో ఓ సెకండ్ హ్యాండ్ ఆటో కొన్నా. అదే ఆటోలో నా బిడ్డను తీసుకొని తిరిగిమా ఊరికి వెళ్లిపోయా.. అంటూ తాను పడిన కష్టాలను గుర్తుచేసుకుందామె. ❑

కైలాసంలో సమాధానం

పార్వతీదేవి సమేతమై ఉన్న పరమేశ్వరుడికి నమస్కరించి వెనువెంటనే జరిగిన ఘోరం గురించి తెలిపారు. కుంభీపాక నరకం ఉన్నట్లుండి స్వర్గధామంగా మారి పోయిందని, దానికి కారణమేమిటో తెలియడం లేదని, పాపులంతా అలా స్వర్ణసుఖాలను అనుభవించటం ధర్మవిరుద్ధం కదా అని తెలిపారు.శివుడు వారి మాటలను విని..చిరునవ్వు నవ్వి.. దీనిలో వింత ఏమీ లేదు. నరకకూపం దగ్గరకు దూర్వాసుడు వెళ్లి లోనికి తొంగి చూసిన సమయంలో ముని నుదటి మీద ఉన్న మూడు విభూతి రేఖల్లోని కొన్ని అణువులు కెళ్లి ఆ కూపంలో పడ్డాయి. ఆ పవిత్ర అనువుల ప్రభావమే ఇది అని చెప్పారు. ఆ సమయంలోనే కుంభీపాక కూపంలో పడి ఉన్న ప్రాణి కోటి అంతా ద్వి విమానం అధిరోహించి కైలాసం చేరుకున్నారు. భరదగణాలు అనే పేరుతో ఇప్పటికీ వారక్కడే ఉంటున్నారు. పరమేశ్వరుడు ఆ కుంభీపాక కూపాన్ని పితృదేవతలకు పనికి వచ్చే ఉత్తమ తీర్థంగా మార్చారు. ఆ తీర్థం పక్కనే శివపర్వాతుల మూర్తులను ప్రతిష్ఠించమని చెప్పి ఆ మూర్తులు పూజలందు కుంటారని, ఆ ప్రాంతం పితృతీర్థంగా మారిపోతుందని చెప్పాడు. యముడు చేసేదిలేక పితృలోకానికి చాలా దూరంగా మళ్లీ ఒక కొత్త కుంభీపాక నరక కూపాన్ని నిర్మించి పరిసరాలకు విభూతి ధరించిన శివభక్తులెవరూ రాకుండా కట్టడి చేశాడు. విభూతిలోని కొన్ని కణాలకే అంతటి మహత్తర శక్తి ఉందని ఈ కథ తెలుపుతోంది. అందుకే విభూతిని ధరించటం మనతో పాటు ఇతరులకు శుభాన్ని అందిస్తుంది.

అరటి పండు కేక్

కావాల్సినవి: అరటిపండ్లు 3, గోధుమపిండి పావుకప్పు, పాలు పావుకప్పు, బేకింగ్ సోడా అరచెంచా, నూనె లేదా నెయ్యి అరకప్పు, చక్కెర అరకప్పు, కోకోపౌడర్ 2 చెంచాలు.

తయారీ: బాగా పండిన అరటిపండ్లను ఒక పాత్రలో మెత్తగా మెదిపి అందులో గోధుమపిండి, పాలు, నెయ్యి, చక్కెర, బేకింగ్ సోడా, కోకోపౌడర్ వేసి బాగా కలిపి గిలకొట్టాలి. ఆ మిశ్రమాన్ని నూనె రాసిన కేక్ ట్రేలో వేసి పక్కకు పెట్టుకోవాలి. ఒక వెడల్పాటి పాత్రను 10 నిమిషాలపాటు వేడి చేశాక చిన్న బౌల్ లేదా స్టాండ్ పెట్టి, కేక్ ట్రేను ఉంచి అరగంట ఉడికించాలి. చల్లారాక ప్లేట్‌లోకి తీసుకోవాలి. ❑

కివీతో ప్రయోజనాలెన్నో..

ఇది విదేశీ పండు అయినా ఇప్పుడు మనదగ్గరా ఎక్కువగానే పండిస్తున్నారు. ఇందులో ఉండే విటమిన్లూ, ఖనిజాలు ఆరోగ్యానికి ఎతో మేలు అంటున్నారు నిపుణులు.అవేంటో చూసేద్దాం.

- కివీలోని ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్-బి 6 పుష్కలంగా ఉన్నాయి. వీటిని రోజూ అరటి, స్ట్రాబెర్రీ వంటి పండ్లతో కలిపి ఉదయం లేదా సాయంత్రం తినడంవల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది.
- పండ్లు అంటేనే పిల్లలు తినడానికి ఇష్టపడరు. అందుకే వీటిని అనినన రకాల ఫ్రూట్స్‌తో కలిపి సలాడ్స్‌గా లేదా ఐస్‌క్రీమ్‌గా మార్చి వాళ్లకి ఇవ్వండి. ఇష్టపడి తింటారు. ఇది మెదడు చురుకుగా పనిచేసేలా చేస్తుంది.

కొందరిలో ఎముకల పనితీరు, కంటి చూపు మందగిస్తుంది. కివీని రోజూ తీసుకోవడం వల్ల దీనిలో ఉండే కాల్షియం, ఫాస్ఫరస్ ఎముకలను బలపరు స్తాయి. విటమిన్-ఎ కంటిచూపును మెరుగుపరుస్తుంది.

- కొంతమందిలో అలసట లేదా ఒత్తిడి కారణంగా నిద్రలేమి కనిపిస్తుంటుంది. కివీ తింటే సెరటోనిస్ హార్మోన్ ఉత్పత్తి పెరిగి ప్రశాంతమైన నిద్ర పడుతుంది.
- కివీలోని విటమిన్-సి, యాంటీ ఆక్సిడెంట్లూ ఆస్తమా ఉన్నవారిలో శ్వాసకోశ సమస్యలను తగ్గిస్తాయి. ఇందులోని పొటాషియం రక్తపోటు స్థాయిలను తగ్గించడంలో సాయపడుతుంది. ❑

మే 15న మా ఇంటి బంగారం

సమంత రూత్ ప్రభు - నందిని రెడ్డి కలయికలో వస్తు న్న ప్రతి ష్టాత్మక చిత్రం మా ఇంటి బంగారం విడుదల తేదీ ఖరారైంది. ఈ చిత్రం 2026 మే 15న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. గతంలో సూపర్ హిట్‌గా నిలిచిన బేబీ తర్వాత సమంత రూత్ ప్రభు మరియు దర్శకురాలు నందినీరెడ్డి మరోసారి కలిసి పనిచేస్తుండటంతో చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. సమంత రూత్‌ప్రభు ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ సినిమాను త్రలాల మూవింగ్ పిక్చర్స్ నిర్మిస్తోంది. ఈసారి యాక్షన్ డ్రామా జానర్‌లో రూపొందుతున్న ఈ చిత్రం భావోద్వేగాలు, కమర్షియల్ అంశాలు సమన్వయంతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఇటీవల విడుదలైన టీజర్‌కు మంచి స్పందన లభించగా, తాజాగా విడుదల తేదీని తెలియజేస్తూ విడుదల చేసిన పోస్టర్ కూడా ఆకట్టుకుంది. ఈ చిత్రంలో దిగంత్, గుల్షన్ దేవయ్య కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సంగీతాన్ని సంతోష్ నారాయణ అందిస్తుండగా, ఛాయాగ్రహణాన్ని ఓం ప్రకాష్ నిర్వహిస్తున్నారు. చిత్రీకరణ చివరి దశకు చేరుకున్న ఈ చిత్రం 2026 సమ్మర్‌లో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాలలో ఒకటిగా నిలుస్తోంది.

తేజ

జై హనుమాన్ శుభారంభం

దైవభక్తి, సాంస్కృతిక వైభవం నిండిన వాతావరణంలో దర్శకుడు ప్రశాంత్ వర్మ రూపొందిస్తున్న ప్రతిష్టాత్మక పురాణ చిత్రం జై హనుమాన్ ప్రారంభ పూజలు హంపిలోని అంజనాద్రి బెట్ట వద్ద ఘనంగా నిర్వహించారు. హనుమంతుని జన్మస్థలంగా విశ్వసించే ఈ పవిత్ర ప్రదేశంలో ప్రారంభం కావడం చిత్రానికి విశేష ప్రాధాన్యతను తీసుకువచ్చింది. గతంలో ఘన విజయం సాధించిన హనుమాన్ తరువాత తన చిత్ర విశ్వంలో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుడుతున్న ప్రశాంత్ వర్మకు ఈ చిత్రానికి మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణ సహకారం అందిస్తుండగా, టి- సిరీస్ సమర్పిస్తోంది. ఆధ్యాత్మికతతో పాటు విశాలమైన రూపకల్పనతో ఈ చిత్రం మహత్తర స్థాయిలో రూపొం దనుం ది. జాతీయ పురస్కార గ్రహీత రిషబ్ సెట్టి ఈ చిత్రంలో ఆంజనేయస్వామి పాత్రను ధరించనున్నారు. కాంతార చిత్రంతో జాతీ య స్థాయిలో గుర్తింపు పొందిన ఆయన, ఇటీవల విడుదలైన మొదటి దర్శన చిత్రంతోనే దేశవ్యాప్తంగా విశేష స్పందన అందుకున్నారు. ప్రారంభ కార్యక్రమంలో భూషన్ కుమార్ శుభారంభ శంఖం మోగించగా, అనిల్ థడాని చిత్రీకరణ యంత్రాన్ని ప్రారంభించారు. తొలి దృశ్యాన్ని తేజ సజ్జ దర్శకత్వం వహించారు. అంతకుముందు అనిల్ థడాని, భూషణ్ కుమార్, నవీన్ యెర్నేని, రవి శంకర్ కలిసి కథా గ్రంథాన్ని దర్శకుడు ప్రశాంత్ వర్మకు అందజేశారు.ఈ చిత్రానికి సంగీతాన్ని ఎం.ఎం కీరవాణి సమకూర్చుతుండగా, ఛాయాగ్రహణాన్ని ఎస్. తిరునావుక్కరసర్ నిర్వహిస్తున్నారు. శ్రీనాగేంద్ర నిర్మాణ రూపకల్పన బాధ్యతలను చేపట్టారు.

సామాజిక అంశాల సమ్మేళనం

రఫ్ నోట్ ప్రొడక్షన్ సంస్థ నిర్మిస్తున్న ప్రతిష్టాత్మక తమిళ-తెలుగు ద్విభాషా చిత్రం గాడ్స్ అండ్ సోల్జర్స్ ప్రధాన చిత్రీకరణ పూర్తైంది. ప్రముఖ దర్శకుడు, సినిమాటోగ్రాఫర్ విజయ్ మిల్టన్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం విభిన్న ప్రదేశాల్లో విస్తృతంగా షూటింగ్ జరుపుకుంది. ప్రస్తుతం చిత్రబృందం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో నిమగ్నమైంది. భారీ స్థాయిలో, భావోద్వేగాల నేపథ్యంతో తెరకెక్కుతున్న ఈ చిత్రం, విజయ్ మిల్టన్ శైలికి అనుగుణంగా వాస్తవిక కథనంతో పాటు వాణిజ్య అంశాలను మేళవించిన సినిమాటిక్ అనుభూతిని అందించనుంది. ఈ చిత్రంలో విశిష్టమైన నటీనటుల సమాహారం ఉంది. ఆరి అరుజునన్ తొలిసారి పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. రాజ్ తరుణ్ ఈ చిత్రంతో తమిళంలో అడుగుపెడుతున్నారు. ప్రత్యేక ఆకర్షణగా స్వతంత్ర సంగీత కళాకారుడు వేధన్ కూడా ఒక ముఖ్యమైన పాత్రలో నటిస్తున్నారు. తన ప్రత్యేక గాత్రం, సామాజిక అంశాలపై ఆధారిత గీతాలతో యువతలో గుర్తింపు పొందిన వేధన్ పాల్గొనడం ద్వారా చిత్రానికి సాంస్కృతిక, సంగీత పరమైన ప్రత్యేకత కలగనుంది. షూటింగ్ పూర్తైన సందర్భంగా దర్శకుడు విజయ్ మిల్టన్ తన సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సినిమా కోసం అందరూ శారీరకంగా, భావోద్వేగంగా కష్టపడ్డారని తెలిపారు. రఫ్ నోట్ ప్రొడక్షన్ నిర్మిస్తున్న ఈ చిత్రం యాక్షన్, భావోద్వేగం, సామాజిక అంశాల సమ్మేళనంగా తమిళ, తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకునేలా రూపొందుతోంది.

మెగా సత్కారం

మెగాస్టార్ చిరంజీవి బిగ్గెస్ట్ రీజినల్ బ్లాక్ బస్టర్ మన శంకర వర ప్రసాద్ గారు సెలబ్రేషన్స్ కొనసాగుతున్నాయి. చిత్రం ఘన విజయం సాధించిన సందర్భంగా తాజాగా శ్రీ కె.వి. రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో చిరంజీవిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చిత్ర దర్శకుడు అనిల్ రావిపూడి, నిర్మాతలు సాహు గారపాటి, సుష్మిత కొణిదెలతో పాటు కె రాఘవేంద్రరావు, సి. అశ్వనీదత్, అల్లు అరవింద్, సురేష్ బాబు, ఎ.కోదండరామిరెడ్డి, బి గోపాల్, వి వి వినాయక్, బాబీ, బుచ్చిబాబు సానా, బండ్ల గణేష్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు, పలువురు సినీ రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు. మన శంకర వర ప్రసాద్ గారు సంక్రాంతి సందర్భంగా థియేటర్లలో అద్భుతాలు సృష్టించి ప్రపంచవ్యాప్తంగా 400 కోట్లకు పైగా వసూళ్లతో బిగ్గెస్ట్ రీజినల్ హిట్‌గా నిలిచింది. చిరంజీవి గారి కెరీర్‌లో 400 కోట్లు కలెక్ట్ చేసిన తొలి చిత్రంగా చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల ఈ చిత్రాన్ని నిర్మించారు.

అన్ని భాషల్లోనూ అశోకుడు

సతీష్ నీనసాం కథానాయకుడిగా కాంతార ఫేమ్ సప్తమి గౌడ హీరోయిన్‌గా నటిస్తున్న చిత్రం ది రైజ్ ఆఫ్ అశోక. కన్నడ, తెలుగు, తమిళ భాషలో ఏకకాలంలో రూపొందుతున్న ఈ చిత్రానికి వినోద్.వి.దుండలే దర్శకుడు. వృద్ధి క్రియేషన్స్ అండ్ సతీష్ పిక్చర్ హౌస్ పతాకంపై వర్ధన్ హరి, జైష్ణవి, సతీష్ నీనసాం సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని తెలుగులో కళాసృష్టి ఇంటర్నేషనల్ పతాకంపై రవిశంకర్ తెలుగులో ఈ చిత్రాన్ని ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో పంపిణి చేస్తున్నారు. ఈ చిత్రాన్ని ఈ నెల 27న ఈ చిత్రం అన్ని భాషల్లో విడుదల కాబోతుంది. ఈ సందర్భంగా సత్యదేవ్ మట్లాడుతూ తెలుగు ప్రేక్షకులు కంటెంట్ సినిమాలను ఆదరిస్తారు. ఈ సినిమాను కూడా ఆదరిస్తారు. ట్రైలర్ చూసి మా ఆడియన్స్ ఈ సినిమా చూడాలని డిసైడ్ అయ్యారు. హీరో సతీష్ నీనసాం మాట్లాడుతూ తెలుగు భాష అంటే నాకు ఎంతో గౌరవం. ఇప్పుడిప్పుడే నేర్చుకుంటున్నాను. రవిశంకర్ ఈ సినిమా చూసి తెలుగులో విడుదల చేస్తున్నారు. సప్తమి గౌడ మాట్లాడుతూ అందరికి ఈ ట్రైలర్ నచ్చిందని అనుకుంటున్నాను. తెలుగు ప్రేక్షకుల సపోర్ట్ మాకు కావాలి. మా ట్రైలర్‌ను విడుదల చేసి, మమ్ములను ఎంకరైజ్ చేస్తున్న సత్యదేవ్ గారికి కృతజ్ఞతలు. నిర్మాత మాట్లాడుతూ తెలుగు ఆడియన్స్‌కు కనెక్ట్ అయ్యే సినిమా ఇది. కళా సృష్టి అధినేత రవిశంకర్ మాట్లాడుతూ ఏపీ, తెలంగాణతో పాటు ఒరిస్సాలో నా సంస్థ ద్వారా విడుదల చేస్తున్నాను.



వినోదం ఇవ్వడమే లక్ష్యం

ప్రామిసింగ్ కథానాయకుడు సుహాస్, శివానీ నాగారం జంటగా రూపొందిన హిలేరియస్ ఎంటర్‌టైనర్ హే బల్‌వంత్. గోపీ అచ్చర దర్శకత్వంలో త్రిశుల్ విజనరీ స్టూడియోస్ పతాకంపై బి.నరేంద్ర రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. బన్నీవాస్, వంశీ నందిపాటిల సక్సెస్‌ఫుల్ ద్వయం నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్‌పై ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా కమెడియన్ సుదర్శన్ మాట్లాడుతూ సినిమాకు చాలా క్రేజీ రెస్పాన్స్ వస్తోంది. నేను పోషించిన బంక పాత్రను ఆడియన్స్ బాగా ఎంజాయ్ చేస్తున్నారు. ఈ చిత్రంలో నా పాత్రకు ఇంపార్టెన్స్ వల్ల పాత్ర బాగా ఎలివేట్ అయ్యింది. డ్రింకింగ్ సీన్, వెన్నెల కిపోర్‌తో చేసిన ప్రకృతి చికిత్సాలయం సీన్స్‌కు థియేటర్స్‌కు ఊగిపోతున్నాయి. అనుకోకుండా సినీ పరిశ్రమకు వచ్చాం. కమెడియన్‌గా ఇప్పుడిప్పుడు ఎదుగుతున్నాను. హీరోగా అవకాశం వచ్చినా ఇప్పుడే చేయను. గతంలో కూడా హాస్య నటులుగా తమకంటూ ఓ గుర్తింపు వచ్చిన తరువాత వాళ్లు హీరోలుగా చేశారు. నా కెరీర్ ఇప్పుడే ఊపందుకుంటోంది. ఈ సమయంలో అలాంటి ఆలోచన లేదు. హీరోగా చేస్తే కమెడియన్‌గా అవకాశాలు తగ్గిపోతాయని భయం కూడా ఉంది. నా మీదే నేను పంచ్‌లు వేసుకోవటానికి ఎలాంటి పట్టింపూ లేదు. ఫైనల్‌గా ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేయడమే ముఖ్యం. దాని కోసం ఎలాంటి పాత్రలైనా చేస్తాను. ప్రస్తుతం బిజీగా ఉండటంతో కొన్ని సార్లు డేట్స్ క్లాష్ వల్ల మంచి సినిమాలు కూడా వదులుకోవాల్సి వస్తోంది. మృత్యుంజయతో పాటు, గొదావరి గట్టు మీదలో కూడా మంచి పాత్రలు చేశాను. త్వరలోనే అవి విడుదల కానున్నాయి. వీటితో పాటు మరికొన్ని చిత్రాల్లో నటిస్తున్నాను.

బ్యాండ్ మేళంతో తిప్పుకుంటన్నవ్



మ్యాంగో మాస్ మీడియా సమర్పణలో కోన ఫిల్మ్ కార్పొరేషన్ బ్యానర్ మీద కోన వెంకట్ రూపొందించిన చిత్రం బ్యాండ్ మేళం. సతీష్ జవ్వాజీ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో హర్ష్ రోషన్, శ్రీదేవీ జంటగా నటించారు. కావ్య, శ్రావ్య నిర్మించిన ఈ మూవీని మార్చి 13న విడుద చేయబోతోన్నారు. బ్యాండ్ మేళం సినిమా నుంచి ఇప్పటి వరకు రిలీజ్ చేసిన కంటెంట్ ఆడియెన్స్‌లో క్యూరియాసిటీని పెంచిన సంగతి తెలిసిందే. వాలెంటైన్స్ డే సందర్భంగా వదిలిన గ్లింప్స్ యూత్‌ని ఇట్టే ఆకట్టుకుంది. తిప్పుకుంటన్నవ్ అంటూ సాగే ఈ పాటను రాము రాథోడ్, అదితి భవరాజు ఆలపించారు. విజయ్ బుల్గానిన్ ట్యూన్ అయితే ఎంతో శ్రావ్యంగా ఉంది. ఈ పాటకు ఆస్కార్ అవార్డ్ గ్రహీత చంద్రబోస్ సాహిత్యాన్ని అందించారు.

శ్రీకాకుళం వార్త

నేటి నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు

విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలి : జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి

వీరఘట్టం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

జిల్లాలో నేటి (సోమవారం) నుంచి ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి విద్యార్థులకు పిలుపు నిచ్చారు. ఈ మేరకు ఆదివారం విడుదల చేశారు. పరీక్షలు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతా యని, విద్యార్థులు గంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని, ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతిం చరని కలెక్టర్ స్పష్టం చేశారు. పరీక్షల్లో అక్రమాలకు తావులేకుండా ప్రతి కేంద్రం వద్ద సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేశారని, ఫ్లయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్లతో నిరంతర నిఘా ఉంటుందన్నారు. పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, క్యాలిక్యులేటర్లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరని చెప్పారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స మందులు అందుబాటులో ఉంటాయని, నిరంతర విద్యుత్ సరఫరా ఉం డేలా ఆదేశించినట్లు తెలిపారు. విద్యార్థులు సకాలంలో కేంద్రాలకు చేరుకోవడా నికి వీలుగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతోందని, పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో కీలకమన్నారు. కాపీయింగ్ వంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, విద్యార్థులు క్రమశిక్షణతో పరీక్షలు రాసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, సమీపంలోని జిరాక్స్ సెంటర్లు పరీక్షా సమయంలో మూసి ఉంచాలని కలెక్టర్ ఆదేశించామన్నారు.

శివాలయంకు వెళ్లేందుకు సీసీ రోడ్డు నిర్మాణం

కంచిలి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: కంచిలి మండలం బూరగాం గ్రామ పంచాయతీ శివాలయం గుడికి వెళ్లేం దుకు సీసీ రోడ్డు 15 లక్షల రూపా యలతో కంచిలి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాదిన రామారావు చేతుల మీదుగా ప్రారంభించారు. కురయ్య, టీవీ రమణ, సర్పంచ్ ప్రతినిధి అప్పారావు, జనసేన ఈశ్వర్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ప్రతి సంఘ సభ్యురాలు వ్యాపారవేత్తగా ఎదగాలి : డీఆర్‌డీఏ పీడీ సుధారాణి

వీరఘట్టం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : ఎస్ హెచ్ జి గ్రూపులో ప్రతి మహిళ వ్యాపారవేత్తగా ఎదగాలని డిఆర్డిఏ పీడీ సుధారాణి అన్నారు. ఆదివారం మండలంలోని తలవరం గ్రామంలో జరుగుతున్న సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా ఆమె మాట్లాడారు. ముఖ్యంగా స్వయం శక్తి సంఘాల సభ్యులు జీవనోపాదులు అబివృద్ధి చేసుకోవాలన్నారు. ప్రతి కుటుంబంలో ఒక వ్యక్తి వ్యాపార వేత్తగా చేయడం కోసం ఉద్దేశించిన సంఘాలు అంచెలంచెలుగా ఎదగాలని ఆమె పిలుపు నిచ్చారు. ఎస్‌హెచ్‌జి సభ్యులు ప్రతి ఒక్కరూ జీవనోపాదులను మెరుగుపర్చుకొని ఆదాయాన్ని అబివృద్ధి చేసుకోవాలని అన్నారు. సర్వేను పక్కగా నిర్వహించాలని ఎక్కడ ఎటువంటి తప్పిదాలు జరగకూడదని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం కే.రాము, సీసీ డి.అనిత, వివోఏలతో పాటు ఈ నారీలు ఎస్ హెచ్ జి గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వైద్య విద్య పూర్తి చేసిన డాక్టర్ పూజారి

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: మండలంలోని పెద్ద హరిశ్చంద్రపురం గ్రామానికి చెందిన డాక్టర్ పూజారి తారక్ సత్యతేజ ప్రసాద్ వైద్య విద్య (ఎంబిబిఎస్) పూర్తి చేసి, యూనివర్సిటీ ఉన్నతాధికారుల చేతుల మీదుగా డాక్టర్ పట్టాను తీసుకున్నారు. గన్నవరం పిన్నమనేని సిద్ధార్థమెడికల్ కళాశాలలో విద్యను అభ్యసించారు. ఈయన తండ్రి సత్యన్నారాయణ వ్యవసాయ శాఖలో అధికారిగా, తల్లి శైలజ తెలుగుదేశం పార్టీ టెక్కలి నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలిగా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, వారి గ్రామస్తులు డాక్టర్ పూజారినీ అభినందించారు.

సమాజ శ్రేయస్సు కోరే వారు పాత్రికేయులు

టిడిపి మండల పార్టీ నాయకుడు నూకరాజు

ఆముదాలవలస, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త)

సమాజ శ్రేయస్సు కోరేవారే పాత్రికేయులని టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు నూకరాజు, 6వ వార్డు ఇన్‌చార్జ్ పాతిన రమణ అన్నారు. ఇటీవల నూతనంగా ఎన్నిక కాబడిన ఆమదాలవలస ప్రింట్ మీడియా అధ్యక్షుడు గురుగుబెల్లి రమణారావు, ఉపాధ్యక్షుడు తాండ్ర అప్పల నాయుడు, కార్యదర్శి అన్నెపు మోహనరావు, కోశాధికారి లక్కోజి దురా రావు, సంయుక్త కార్యదర్శి పేడాడ వాసుదేవరాలకు ఆత్మీయ సత్కారాన్ని నాదానపురం గ్రామంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత్రికేయులు అలు పెరగని కార్మికులని కొనియాడారు. సమాజం శ్రేయస్సు, ప్రజాహితం కోసం నిత్యం వార్తల సేకరణలో ముందుంటున్నారని చెప్పారు. అటువంటి పాత్రికేయులకు ఆత్మీయ సత్కారం చేయడం ఆనందంగా ఉందన్నారు. వార్డు ఇన్‌చార్జ్ పాతిన రమణ మాట్లాడుతూ పాత్రికేయులు సమస్యలు గుర్తించి వాటిని వార్త రూపంలో మలచి పరిష్కారానికి మార్గాలు చూపుతున్న నిర్దేశకులని వారి సేవలను కొనియాడారు. సమాజంలో నాలుగో స్తంభంగా ఉన్న పాత్రికేయులు ప్రభుత్వానికి ప్రజలకు వారదిగా ఉంటున్నారని చెప్పారు. పాత్రికేయులకు సన్మానించిన వారిలో సనపల రాజేష్‌తో పాటు సీనియర్ పాత్రికేయులు కె.వి.రమణ మూర్తి, దుప్పల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ధర్మారావు కుటుంబానికి అండగా నిలిచిన తోటి విద్యార్థులు

కవిటి, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త)

ధర్మారావు కుటుంబానికి భార్య నాగమణికి అండగా నిలిచారు తోటి పూర్వ విద్యార్థులు. మండలం కవిటి పంచాయతీ రామయ్యపుట్టి గ్రామానికి చెందిన నాగమణి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుంది. ఇందుకు లక్షల రూపాయల్లో ఖర్చులు అవుతున్నాయి. భర్త ధర్మారావు ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే. స్థితిని తెలుసుకున్న తన తోటి 1992 పూర్వ విద్యార్థులు నాగమణి ఆరోగ్య కొచ్చి నిమిత్తం రూ.30 వేల ఆర్థిక సహకారాన్ని ఆదివారం రామయ్యపుట్టు గ్రామంలో అందించి ఆదుకున్నారు. ఈ కార్యక్రమంలో తోటి పూర్వ విద్యార్థులతో పాటు గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నాగమణి ఆరోగ్య విషయమై దాతలు సహకారం అందించవలసిన పరిస్థితి ఉందన్నారు.

అభివృద్ధిలో మేము సైతం అంటున్న ఎమ్మెల్యే గోవిందరావు అనుచరులు

పాతపట్నం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

పాతపట్నం నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే మామిడి గోవిందరావు తీసుకున్న సంకల్పం ప్రజల్లో విశేష స్పందన రేపు తోంది. ఆయన అభివృద్ధి దృక్పథం చూసి ఆయన సన్నిహిత మిత్రులు కూడా అభివృద్ధిలో మేము సైతం భాగస్వాములం అంటూ ముందుకు రావడం నియోజకవర్గ ప్రజలకు ఆనంద దాయకమైన విషయం. పాతపట్నం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే సన్నిహితులు సుమారు రూ.11 లక్షల వ్యయంతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధమయ్యారు. అందులో భాగంగా స్థానిక ఎర్ర చెరువు పార్క్ వద్ద ఐ లవ్ యూ పాతపట్నం చిహ్నం నిర్మాణానికి ఆయన సన్నిహిత మిత్రులైన పద్ద లోకేశ్వరరావు, రెంటికోట మాధవరావు, శ్రీరామ్, రమణ సుమారు 3 లక్షల రూపాయలతో స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. ఈ నిర్మాణానికి ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఇటీవల శంకుస్థాపన చేసి ప్రారంభించారు. అదేవిధంగా పాతపట్నం శ్రీ నీలమణి దుర్గా అమ్మవారి ఆలయ ప్రాంగణంలో భక్తులకు, ప్రజలకు ఉపయోగపడే విధంగా సుమారు రూ. 8 నుండి 10 లక్షల వ్యయంతో ఆడిటోరియం నిర్మాణానికి రెంటికోట మాధవరావు ముందుకు రావడం విశేషం. ఈ నిర్మాణానికి అవసరమైన ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధి కొరకు ఇచ్చిన పిలుపుకు స్పందిస్తూ ఆయన సన్నిహితులు ముందుకు రావడం ఈ ప్రాంత అభివృద్ధికి నూతన దిశను చూపుతోంది. పాతపట్నంను మరింత అభివృద్ధి పథంలో నడిపేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎమ్మెల్యే గోవిందరావు, కూటమి నాయకులు పిలుపునిచ్చారు.

ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే కూన

ఆమదాలవలస, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త)

ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించటమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ తెలిపారు. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆముదాల వలస ప్రభుత్వ సామాజిక 30 పడకల ఆసుపత్రిని ఎమ్మెల్యే, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని శుభ్రత, పారిశుధ్య పరిస్థితులు, రోగులకు అందు తున్న వైద్య సేవలు, సిబ్బంది హాజరు తదితర అంశాలను ఎమ్మెల్యే రవికుమార్ సమగ్రంగా పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి వారికి అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రి ప్రాంగణం పరిశుభ్రంగా ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికా రులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లా డుతూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఆసుపత్రుల్లో శుభ్రత పాటించడం ద్వారా రోగులకు మరింత మెరుగైన వాతావరణం కల్పించవచ్చని అన్నారు. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయ డంలో ప్రజల సహకారం కూడా అవసరమని ఆయన పేర్కొన్నారు. ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాలపై అధికారులతో చర్చించి, లోపాలుంటే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. జనసేన నియో జకవర్గం ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహన్రావు, పట్టణ పార్టీ అధ్యక్షులు సంపదరావు, మురళీధర్, కె.వి రాజ్యలక్ష్మి, తమ్మినేని అమర్నాథ్, ఎండ అప్పలనాయుడు, కూన ఆంజనేయులు, రెడ్డి రాంబాబు, నాగళ్ళ మురళీధర్, రాడా విజయ్ కుమార్, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank — ప్రాంతీయ కార్యాలయం : విజయనగరం, రికవరీ సెక్షన్, పాత బాలాజీ జంక్షన్, రింగ్ రోడ్డు, విజయనగరం-535002.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

టు:

1) శ్రీమతి దొట్టుకుర్తి సావిత్రి, భర్త: జగన్నాయకులు, డి.నెం. 5-2-92, నర్సీపురం, పంప్ హౌస్ దగ్గర, పలాస మండలం, పలాస, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్ - 532222. (ఋణగ్రహీత).

2) శ్రీ దొట్టుకుర్తి జగన్నాయకులు, డి.నెం. 5-2-92, నర్సీపురం, పంప్ హౌస్ దగ్గర, పలాస మండలం, పలాస, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్ - 532222. (సహ-ఋణగ్రహీత).

డియర్ సర్ / మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.

మా కెనరా బ్యాంక్, పలాస కాశీబుగ్గ బ్రాంచ్ నుండి శ్రీమతి దొట్టుకుర్తి సావిత్రి, భర్త: జగన్నాయకులు వారు పొందిన లోన్/ఋణ సౌకర్యాల వివరములు:

లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం.	లోన్ మొత్తం మరియు లోన్ తేది	తేది నాటికి బకాయి మొత్తం వడ్డీతో	వడ్డీ రేటు
HOUSING FINANCE A/c No.160000340422	రూ.3,15,000/- తేది. 19.11.2021	రూ. 3,39,044/-	ప్రస్తుతం 8.05% + 2.00% పీనల్ వడ్డీ

మాకు తనఖా పెట్టిన వ్యక్తి/వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు/ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ నదరు ఋణాన్ని తేది.17.11.2025 న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ)గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ. 3,39,044.00/- (అక్షరాల మూడు లక్షల ముప్పై తొమ్మిది వేల నలభై నాలుగు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే నదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము.

ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. నదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.

SARFAESI చట్టం నందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువున పేర్కొనబడినవి

సెర్సాయి ఐడి: 400080392297: షెడ్యూల్-ఎ : శ్రీకాకుళం జిల్లా, కాశీబుగ్గ సబ్ రిజిస్ట్రేషన్, పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి, బొడ్డపాడు ఏరియా, సర్వే నెం. 67/5 లో మొత్తం ఎ.20.00 సెంట్ల భూమి. **షెడ్యూల్-బి :** బొడ్డపాడు, PMAY(U)-వైఎస్ఆర్ జగనన్న నగర్ యొక్క సర్వే నెం.67/5 నందు మొత్తం బ్లాక్ ఏరియా 543.09 చ.గజములోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న భూమి 19 చ.గజాలు విస్తీర్ణం నందు 365 చ.అడుగులతో (కామన్ ఏరియాలలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.S11, బ్లాక్ నెం.B5 లోని ఒక ఫ్లాట్. **బ్లాక్ హద్దులు (B5 బ్లాక్): ఉత్తరం :** రోడ్డు, **దక్షిణం :** B5 & B11 ఫ్లాట్లు మధ్య ఓపెన్ ప్లేస్, **తూర్పు :** ఓపెన్ ప్లేస్, **పడమర :** రోడ్డు. **రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.S11 యొక్క హద్దులు : ఉత్తరం :** ఫ్లాట్ నెం.S12, **దక్షిణం :** ఫ్లాట్ నెం.S10, **తూర్పు :** వరండా & ఫ్లాట్ నెం.S2, **పడమర :** శూన్యాకాశం. **టైటిల్ హోల్డర్ : శ్రీమతి దొట్టుకుర్తి సావిత్రి.**

తేది : 16.02.2026 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయనగరం కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank — ప్రాంతీయ కార్యాలయం : విజయనగరం, రికవరీ సెక్షన్, పాత బాలాజీ జంక్షన్, రింగ్ రోడ్డు, విజయనగరం-535002.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

టు:

1) శ్రీ గొల్లంగి బద్రయ్య, తండ్రి: తవిటయ్య, డి.నెం. 2-1-95, పద్మనాభపురం, పలాస మండలం, పలాస, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్ - 532222 (ఋణగ్రహీత).

2) శ్రీ గొల్లంగి ముత్యాలమ్మ, C/o గొల్లంగి బద్రయ్య, డి.నెం. 2-1-95, పద్మనాభపురం, పలాస మండలం, పలాస, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్ - 532222 (సహ-ఋణగ్రహీత).

డియర్ సర్ / మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.

మా కెనరా బ్యాంక్, పలాస కాశీబుగ్గ బ్రాంచ్ నుండి 1. శ్రీ గొల్లంగి బద్రయ్య మరియు 2. శ్రీమతి గొల్లంగి ముత్యాలమ్మ వారు పొందిన లోన్/ఋణ సౌకర్యాల వివరములు:

లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం.	లోన్ మొత్తం మరియు లోన్ తేది	తేది నాటికి బకాయి మొత్తం వడ్డీతో	వడ్డీ రేటు
HOUSING FINANCE A/c No.160000316538	రూ.3,15,000/- తేది. 10.11.2021	రూ. 3,40,261/-	ప్రస్తుతం 8.10% + 2.00% పీనల్ వడ్డీ

మాకు తనఖా పెట్టిన వ్యక్తి/వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు/ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ నదరు ఋణాన్ని తేది.08.01.2026 న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ)గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ. 3,40,261/- (అక్షరాల మూడు లక్షల నలభై వేల రెండు వందల అరవై ఒకటి రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే నదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము.

ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. నదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.

SARFAESI చట్టం నందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువున పేర్కొనబడినవి

సెర్సాయి ఐడి: 400087429470: షెడ్యూల్-ఎ : శ్రీకాకుళం జిల్లా, కాశీబుగ్గ సబ్ రిజిస్ట్రేషన్, పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి, బొడ్డపాడు ఏరియా, సర్వే నెం. 67/5 లో మొత్తం ఎ.20.00 సెంట్ల భూమి. **షెడ్యూల్-బి :** బొడ్డపాడు, PMAY(U)-వైఎస్ఆర్ జగనన్న నగర్ యొక్క సర్వే నెం.67/5 నందు మొత్తం బ్లాక్ ఏరియా 543.09 చ.గజములోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న భూమి 19 చ.గజాలు విస్తీర్ణం నందు 365 చ.అడుగులతో (కామన్ ఏరియాలలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం.G11, బ్లాక్ నెం.B5 లోని ఒక ఫ్లాట్. **బ్లాక్ హద్దులు (B5 బ్లాక్): ఉత్తరం :** రోడ్డు, **దక్షిణం :** B5 & B11 ఫ్లాట్లు మధ్య ఓపెన్ ప్లేస్, **తూర్పు :** ఓపెన్ ప్లేస్, **పడమర :** రోడ్డు. **గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం.G11 యొక్క హద్దులు : ఉత్తరం :** ఫ్లాట్ నెం.G12, **దక్షిణం :** ఫ్లాట్ నెం.G10, **తూర్పు :** వరండా & ఫ్లాట్ నెం. G2, **పడమర :** రోడ్డు. **టైటిల్ హోల్డర్ : శ్రీ గొల్లంగి బద్రయ్య.**

తేది : 16.02.2026 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయనగరం కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank — ప్రాంతీయ కార్యాలయం : విజయనగరం, రికవరీ సెక్షన్, పాత బాలాజీ జంక్షన్, రింగ్ రోడ్డు, విజయనగరం-535002.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

టు:

ఋణగ్రహీత : శ్రీమతి బల్లంకి లక్ష్మి, భర్త: బల్లంకి కృష్ణ, డి.నెం. 16-10-48, పొందారవీధి, ఫజుల్ బేగ్ పేట, గుజరాతీపేట, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్ - 532005.

సహ-ఋణగ్రహీత : శ్రీ బల్లంకి శ్రీకాంత్, తండ్రి: బల్లంకి కృష్ణ, డి.నెం. 16-10-48, పొందారవీధి, ఫజుల్ బేగ్ పేట, గుజరాతీపేట, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్ - 532005.

డియర్ సర్ / మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.

మా కెనరా బ్యాంక్, శ్రీకాకుళం-2 బ్రాంచ్ నుండి 1) శ్రీమతి బల్లంకి లక్ష్మి మరియు 2) శ్రీ బల్లంకి శ్రీకాంత్ వారు పొందిన లోన్/ఋణ సౌకర్యాల వివరములు:

లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం.	లోన్ మొత్తం మరియు లోన్ తేది	తేది నాటికి బకాయి మొత్తం వడ్డీతో	వడ్డీ రేటు
HOUSING LOAN A/c No.160000313015	రూ.3,65,000/- తేది. 09.11.2021	రూ. 4,70,497.71/-	ప్రస్తుతం 8.05% + 2.00% పీనల్ వడ్డీ

మాకు తనఖా పెట్టిన వ్యక్తి/వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు/ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ నదరు ఋణాన్ని తేది. 09.03.2025 న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ)గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ.4,70,497.71/- (అక్షరాల నాలుగు లక్షల డెబ్బై వేల నాలుగు వందల తొంభై ఏడు రూపాయలు మరియు డెబ్బై ఒక్క పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే నదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము.

ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. నదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.

SARFAESI చట్టం నందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువున పేర్కొనబడినవి

సెర్సాయి ఐడి: 411628811701: పాత్రునివలస గ్రామం దగ్గర, బలగ రూరల్ PMAY(U)-వైఎస్ఆర్ జగనన్న నగర్ యొక్క సర్వే నెం.170-1 మరియు 170-2 నందు మొత్తం బ్లాక్ ఏరియా 441.57 చ.గజములోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న భూమి 22 చ.గజాలు భూమి నందు విస్తీర్ణం 430 చ.అడుగులతో (కామన్ ఏరియాలు యొక్క అనుపాత వాటాతో కలిపి) మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం.T1, బ్లాక్ నెం.C2 లోని ఒక ఫ్లాట్. **బ్లాక్ హద్దులు (C2 బ్లాక్): ఉత్తరం:** C2 & C6 ఫ్లాట్లు మధ

vsp - 11_vsp - 11.qxd 2/22/2026 11:40 PM Page 1

మై హోమ్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నగదు పురస్కారాలు

ఎలమంచిలి ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

మండలంలోని ములకలాపల్లి గ్రామంలో గల మైహోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (సిమెంట్ ఫ్యాక్టరీ) యాజమాన్యం సి.ఎస్.ఆర్ నందు భాగంగా ఎలమంచిలి మండలం పరిధిలో ప్రస్తుతం 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు వారి 8,9 తరగతులలో చూపిన ప్రతిభ ఆధారంగా, ఏటికొప్పాక, పులపర్తి, పురుషోత్తపురం, రేగుపాలెం, యలమచిలి గర్ల్స్ హైస్కూల్, స్టేషన్ రోడ్ స్కూల్, గవర్నమెంట్ హైస్కూల్, కొత్తపేట స్కూల్, సోమలింగపాలెం, జంపపాలెం స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు ప్రథమ బహుమతి 8,000/, ద్వితీయ బహుమతి 6,000/, తృతీయ బహుమతి గా 4,000/ చప్పున 10 స్కూల్స్ కి రూ 1,80,000/ చెక్కులు , ప్రశంస పత్రాలు అందజేసిన ఫ్యాక్టరీ యూనిట్ హెడ్ బి.రామస్వామి. ఈ సందర్భంగా బి రామస్వామి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థుల్లోని నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు వారు కృషికి ఫలితంగా సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం నిర్ణయం మేరకు అందజేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ సీనియర్ డి.జి.ఎమ్ (పి.అండ్.ఎ) ఎల్. శ్రీనివాసరావు, సి.ఎస్.ఓ డి. వెంకటరావు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

50ఏళ్ళు నిండిన టైలర్స్ పింఛన్లు మంజూరు చేయాలి: సత్యనారాయణ

ఎలమంచిలి,ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

50 సంవత్సరాలు నిండిన టైలర్స్ కు పింఛన్లు మంజూరు చేయాలని వియ్యపు సత్యనారాయణ డిమాండ్ చేశారు. తాడేపల్లిగూడెంలో జరిగిన టైలర్స్ సమావేశానికి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సమావేశంలో దర్జీ సోదరుల సమస్యలైన 50 సంవత్సరాలు నిండిన టైలర్స్ పింఛన్లు మంజూరు చేయాలని, 150 యూనిట్ విద్యుత్ ఉచితంగా టైలర్స్ షాపులకు ఇప్పించాలని, టైలర్స్ సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని టైలర్స్ ఫెడరేషన్ చైర్మన్ స్వామి ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం జిల్లా నుండి భాస్కరరావు త్రినాథ్, గాజువాక నుండి న్యాయవాది పుల్లయ్య నాయుడు, అతికిన శెట్టి సత్యనారాయణ, అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నుండి టైలర్స్ సొసైటీ అధ్యక్షులు వియ్యపు సత్యనారాయణ పాల్గొన్నారు

బ్రిటిష్ పాలకులను గడగడలాడించిన వీరుడు ఉయ్యాలవాడ

- ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటనారాయణ

అనకాపల్లి, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త)

తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు, బ్రిటిష్ పాలనపై సింహ స్వప్నమై నిలిచిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 175వ వర్ధంతి వేడుకలను ఆదివారం అనకాపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు అనకాపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎం.వెంకట నారాయణ ఉయ్యాలవాడ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటనారాయణ మాట్లాడుతూ, రాయలసీమ గడ్డపై పరాయి పాలనను ఎదిరించి, తెలుగు వారి పౌరుషాన్ని ప్రపంచానికి చాటిన ధీశాలి నరసింహారెడ్డిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొని నరసింహారెడ్డి త్యాగాలను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు.

సైబర్ నేరాలపై రూరల్ ఎస్సై ఉపేంద్ర అవగాహన

ఎలమంచిలి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

మండలంలోని పేట బయ్యవరం గ్రామంలో గ్రామస్తులకు యువతకు రోడ్డు భద్రత, సైబర్ సెక్యూరిటీ, మాదకద్రవ్యాల పై రూరల్ ఎస్సై ఉపేంద్ర అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ ఎస్సై ఉపేంద్ర మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని రోడ్డు భద్రత నియమాలను పాటించాలని అతివేగం ప్రమాదమని నిదానంగా వెళ్లాలని సూచించారు. సైబర్ సెక్యూరిటీ మోసాలు గురించి తెలియజేస్తూ అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసిన స్పందించరాదని ఓటీపీలు తెలియని వారికి చెప్పకూడదని, మాధవి ద్రవ్యాలకు పట్ల యువత జీవితం నాశనం చేసుకుంటున్నారని యువతను మా దగ్గర బారిన పడకుండా జాగ్రత్తలు వహించాలని మీ పరిసరాల్లో మాదకద్రవ్యాలపై ఎటువంటి సమాచారం ఉన్న వెంటనే పోలీస్ స్టేషన్కు తెలియచేయాలని, సమాచారము ఇచ్చిన వారి వివరాలు గోప్యత గా ఉంచుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యువత పాల్గొన్నారు.

నూకాంబిక ఆలయ నిర్మాణం పరిశీలించిన ఎమ్మెల్యే కొణతాల

అనకాపల్లి ఫిబ్రవరి 22 :(ప్రభాతవార్త)

ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో నూతన దేవాలయ నిర్మాణ పనులను మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆదివారం పరిశీలించారు. మార్చి 8వ తేదీన అమ్మవారి ఆలయం పునర్ ప్రారంభోత్సవం కాబోతున్న నేపథ్యంలో ఆలయ నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పనులు వేగవంతం జరిగేలా చర్యలు చేపడుతున్నారు. ఆలయ ప్రారంభోత్సవ ముహూర్తం సమీపిస్తున్న తరుణంలో మిగిలి ఉన్న పనులను వేగవంతం చేయాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు. ముందుగా ఆలయానికి వచ్చిన ఆయనను ఆలయ కార్యవర్గం, సిబ్బంది పూర్ణకుంభంతో మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికారు. శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పీలా నాగ శ్రీను ధర్మకర్తలు, కార్యనిర్వాహణ అధికారి వై శ్రీధర్, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు

రహదారి పనులకు శంకుస్థాపన.!

(నక్కపల్లి, ప్రభాతవార్త)

మండలంలోని గొడిచెర్ల గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా గ్రామ అభివృద్ధిలో భాగంగా పి.హెచ్.సి ఆసుపత్రి నుంచి కొత్త కాలనీ వెళ్లే రహదారి పనులకు ఆదివారం మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు వైబోయిన వెంకటరమణ చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ రహదారికి సుమారు పది లక్షల రూపాయలు కేటాయించి సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నక్కపల్లి మండల ఉపాధ్యక్షులు నల్లల రత్నాజి. కూటమి నాయకులు నల్లల నారాయణరావు, యన్ యస్ వి సత్యనారాయణ ,గెడ్డమూరి రమణ, గర్లంక దివాణం, నల్లల సత్తిబాబు, బోయిన సురేష్, నల్లల సుబ్బు,కోరుకొండ రామక్రిష్ణ,వారా గాంధీ, తూము శివ, అభిలాష్, నాని, జగదీష్, వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

జనసైనికులతో ఎమ్మెల్యే భేటీ

- అభివృద్ధి దిశగా అడుగులు

(రాంబిల్లి ఫిబ్రవరి 22 ప్రభాతవార్త)

రాంబిల్లి మండలం వెంకటాపురం గ్రామంలో ఉన్న జనసేన పార్టీ నియోజకవర్గ కేంద్ర కార్యాలయంలో నాలుగు మండలాల జనసైనికులతో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సమావేశమయ్యారు, ప్రజాకేంద్రిత రాజకీయాలను లక్ష్యంగా పెట్టుకొని అభివృద్ధి, పారదర్శకత, సామాజిక న్యాయం అనే ప్రధాన సూత్రాలపై మన నాయకుడు కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారని, మనము కూడా తన బాటలోనే నడవాలని పిలుపునిచ్చారు, అవినీతి రహిత పాలన, ప్రభుత్వ నిధుల సరైన వినియోగం, ప్రభుత్వ వ్యవస్థల్లో బాధ్యతాయుత ధోరణి ఉండాలని కోరారు, గ్రామాలే రాష్ట్రానికి పునాది అన్న భావనతో పనిచేస్తూ మన నియోజకవర్గంలో ఉన్న రైతులకు సరైన మద్దతు ధర సాగునీటి సౌకర్యాలు వ్యవసాయనికి సాంకేతిక సహాయం అందించాలనే లక్ష్యంతో ప్రతి కార్యకర్త పనిచేయాలని కోరారు, మహిళల భద్రత, స్వయం ఉపాధి అవకాశాలు, మహిళల సమాన హక్కులు, సమాన అవకాశాలు, సమాజ అభివృద్ధి జరగాలని ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని తక్షణ పరిష్కారానికి కృషి చేయాలని కోరారు, పార్టీ బలోపేతమే లక్ష్యంగా కార్యకర్తల పని చేయాలని ఇప్పటివరకు అయిన అన్ని అభివృద్ధి పనులను గ్రామాల్లో ప్రజలకు వివరించి ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తన వద్దకు తెలియజేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల ముఖ్య నేతలు, జన సేన కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణోత్సవాల గోడ స్టిక్కర్లను విడుదల చేసిన రాష్ట్ర హోంమంత్రి "అనిత"

(నక్కపల్లి, ప్రభాతవార్త)

ఉత్తరాంధ్ర భక్తుల కొంగు బంగారం శ్రీ ఉపమాక వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణోత్సవాల్లో భాగంగా అందుకు సంబంధించిన గోడ స్టిక్కర్లను రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా ఆలయ ప్రాంగణంలో శనివారం రాత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ ఈ ఏడాది కనివిని ఎరుగని రీతిలో కల్యాణోత్సవాలు జరిగేటట్లు ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని పనిచేయాలని, ఏ ఒక్క భక్తుడికి ఎటువంటి అసౌకర్యం జరగకుండా స్వామివారిని దర్శించుకుని సంతోషం వెళ్ళేటట్లు అన్ని రంగాలకు చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 27వ తేదీన ఏకాదశి సందర్భంగా ధ్వజారోహణ , కన్యావరుల సంవాదం, రథోత్సవం, కళ్యాణ మహోత్సవం జరుగుతున్న నేపథ్యంలో ఘనంగా ఉత్సవాలను నిర్వహించేందుకు భక్తులు, ప్రజలు, అధికారులు, యువకులు సహకరించాలని కోరారు. ఈ ఏడాది ఊహించని విధంగా లక్షలాది మంది భక్తులు స్వామివారి దర్శనానికి వస్తారని అంచనాలు ఉన్నాయి కనుక వారికి తగ్గట్టు ఏర్పాటు చేసే విషయంలో అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ ,జనసేన పార్టీ నియోజకవర్గ కన్వీనర్ గెడ్డం బుజ్జి, పిఎసిఎస్ అధ్యక్షులు, మాజీ దేవస్థానం చైర్మన్ కొప్పిశెట్టిబుజ్జి, మాజీ జడ్పిటిసిలు కొప్పిశెట్టి కొండబాబు, కురందాసు నూకరాజు ,పిఎసిఎస్ అధ్యక్షులు వెలగా శ్రీనివాసరావు, టిడిపి మండల శాఖ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, బిజెపి మండల శాఖ అధ్యక్షులు పోలినాటి నానాజీ, జనసేన పార్టీ ఉపమాక గ్రామ శాఖ అధ్యక్షులు పాము గణేశ్వరరావు, సర్పంచ్ ప్రగడ వీరబాబు, పిక్కీ గంగరాజు, తోలేటి శ్రీను, కొప్పిశెట్టి శ్రీను, దొరబాబు, గింజల శ్రీనివాసరావు, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు వైబోయిన వెంకటరమణ, ఎంపీటీసీ సభ్యులు మెరుగు నాగేశ్వరరావు, సర్పంచ్ కాళ్ళ శ్రీను, మండల పార్టీ ఉపాధ్యక్షులు అయినంపూడి అప్పలరాజు, తెలుగు యువత మండల శాఖ అధ్యక్షులు కమ్మేళ శివరామకృష్ణంరాజు, దార్ల కృష్ణ పలువురు ఉన్నారు.

జోగుంపేట హైస్కూల్లో పూర్వ విద్యార్థుల కలయిక

గొలుగొండ ఫిబ్రవరి 21,ప్రభాతవార్త

జోగంపేట జిల్లా పరిషత్ హైస్కూల్ 95 96 పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం అదే పాఠశాలలో గెట్ టుగెదర్ ఏర్పాటు చేసుకున్నారు. 30 ఏళ్ల క్రితం పదో తరగతిలో కలిసి చదువుకుని అనంతరం వేరు వేరు వృత్తుల్లో స్థిరపడి ఇలా కలుసుకోవడం ప్రతి ఒక్కరు గత జ్ఞాపకాలను గుర్తు చేసింది. ఈ కలయికలో అప్పటి ఉపాధ్యాయులు ప్రకాశరావు, కామేశ్వరరావు, లక్ష్మణరావు పాల్గొనడం వారిలో మరింత ఆనందాన్ని నింపింది. 30 సంవత్సరాల తర్వాత కలుసుకొని ఆనాటి తీపి గుర్తులను నెమరు వేసుకుని రోజంతా ఆహ్లాదంగా గడిపారు. ఈ సందర్భంగా ఆనందోత్సవాలుతో ఉపాధ్యాయులు విద్యార్థులు కేరింతలు కొట్టారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు హై స్కూల్ లో సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహం ఏర్పాటు చేసేందుకు పదివేల రూపాయలను చైర్మన్ గుడివాడ మురళి కి అందజేశారు. అలాగే బ్యాచ్ లో ఉన్న పూర్వ విద్యార్థుల్లో ఆర్థిక ఇబ్బందులతో సత మతమవుతున్న వారికి ఆర్థిక భరోసా కల్పించేందుకు బ్యాచ్ లో వెనకబడి ఉన్న స్నేహితురాలు కుటుంబానికి స్నేహితులందరు కలిసి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ మురళి పూర్వ విద్యార్థులు, అప్పటి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలకు నాసిరకం కోడిగుడ్లు..

ఎలమంచిలి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



పట్టణంలోని అంగన్వాడీ కేంద్రంలో కోడిగుడ్లు పాడైపోయిన ఇస్తున్నారంటూ తీసుకున్నవారు వాపోతున్నారు. అంగన్వాడీ కేంద్రాలకు పౌష్టికాహారం కూడిన వాటినే సరఫరా చేస్తామని బాలింతలకు మరింత జాగ్రత్తలు తీసుకుంటామని ప్రభుత్వం,అధికారులు తెలియజేస్తున్న కోడి గుడ్లు సరఫరాచేసేవారు దీనిని పెడచో పెడుతున్నారంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అంగన్వాడీ కేంద్రాలకు సరుకు సరఫరా చేసే వారిపై పూర్తిగా పరిశీలించిన తర్వాతే అంగన్వాడీ కేంద్రాలకు కోడిగుడ్లను సరఫరా చేసే విధంగా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

సీనియర్ పారా సిట్టింగ్ వాలీబాల్ నేషనల్స్ టోర్నమెంట్‌కి ఎంపికైన అన్నం గణేష్

ఎస్ రాయవరం ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

మండలంలోని సోము దేవ పల్లి గ్రామానికి చెందిన అన్నం గణేష్ ఈ నెల ఫిబ్రవరి 25 నుండి 28 వరకు ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రం మీరట్ లో జరుగు తున్న 14 సీనియర్ పారా సిట్టింగ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరుపున ప్రాతినిధ్యం వహిస్తున్నాను అన్నం గణేష్‌ని గ్రామస్తులు, నాయకులు అభినందించారు.

ఘనంగా రజకుల బల్లల పండగ

(ఎస్ రాయవరం ఫిబ్రవరి 22 ప్రభాతవార్త)

మండల కేంద్రమైన ఎస్ రాయవరం గ్రామంలో ఆదివారం రజకుల బల్లల పండుగ ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయబద్ధంగా వారి వారి ఇళ్లనుండి అందరు కలిసి భారీ ఊరేగింపుతో పలు సాంస్కృతిక కార్యక్రమాలతో ఊరేగింపుగా రేవు వద్దకు చేరుకొని వారి ఇష్ట దైవమైన పరమశివునికి అలాగే రేవులో ఉన్న బల్లలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలు గ్రామంల నుండి ప్రజలు వచ్చి పలు సాంస్కృతి కార్యక్రమాలు తిలకించారు.

ముమ్మరంగా వాహనాలు తనిఖీలు

(ఎస్ రాయవరం ఫిబ్రవరి 22 ప్రభాతవార్త)

మండలంలోని జంగులూరు వేలంపాలం రహదారి వద్ద ఆదివారం ఎస్ ఐ విభీషణరావు ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహనాలు తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ ధరించన వాహనదారులకు జరిమానాలు విధించామన్నారు. వాహనాలు రికార్డుల సక్రంగా లేని వారిపై కేసు నమోదు చేసినట్టు ఆయన తెలిపారు.

దళిత రైతుల భూములు లాక్కోవడం అన్యాయం

(రాంబిల్లి ఫిబ్రవరి 22 ప్రభాతవార్త)

అన్యాక్రాంతం పేరుతో దళిత రైతులకు ప్రభుత్వ ఇచ్చిన డి పట్టా భూముల్లో లాక్కోవడం తీవ్రమైన అన్యాయ మని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు చెప్పారు, జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన్ను ఆదివారం సిపిఎం నాయకులు ఆధ్వర్యంలో మండలంలో పంచదా రల దళిత రైతులు ఆయనకు వినతి పత్రం అందజేశారు. 48 ఏళ్ల క్రితం ప్రభుత్వం తమకు ఇచ్చిన డి పట్టా భూములను తప్పుడు పద్ధతుల్లో అధికారులు తీసుకోవాలని చూస్తున్నారని రైతులు ఆయనకు వివరించారు, తాము 21రోజులుగా న్యాయం చేయాలని శాంతియుతంగా నిరసన చేస్తున్నామని చెప్పారు, తమకు అండగా నిలవాలని రైతులు శ్రీనివాసరావును కోరారు, రైతుల పోరాటానికి సిపిఎం పార్టీ అండగా ఉంటుందని ఆయన చెప్పారు, కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శంకర్రావు, గంటా శ్రీరామ్, మండల కార్యదర్శి జి దేవుడు నాయుడు, నాయకులు చందక రామకృష్ణ, బాధిత రైతులు అప్పారావు, అబద్ధం, రాజు, రమేష్ పాల్గొన్నారు.

నియోజకవర్గంలో ఈ నెల 26 నుంచి సభ్యత్వ నమోదు ప్రక్రియ

అనకాపల్లి ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త)

ఉద్యమంగా అందరూ జనసేన పార్టీకి భాగస్వామ్యం కావాలని మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పిలుపునిచ్చారు. స్థానిక జనసేనపార్టీ కార్యాలయంలో తొలి దశ సభ్యత్వాలు పై పార్టీ నాయకులు కార్యకర్తలు, వీరహిళలు కు ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈనెల 26వ తారీకు నుండి ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఎవరైతే పార్టీలో నాయకుడిగా ఎదగాలనుకుంటున్నారో వారు క్షేత్రస్థాయిలో పని చేసే కార్యకర్త కష్టాన్ని గుర్తించాలి. పార్టీ ఉన్నతి కోసం ఉద్యమి, సాధక్, ప్రదాతగా మారి పనిచేయాలి అప్పుడే వారు పార్టీలో సంపూర్ణ నాయకులుగా ఎదుగుతారు అని అన్నారు. అనకాపల్లి నియోజకవర్గంలో ఇప్పటివరకు జనసేన సభ్యత్వం తీసుకుని మరణించిన 20 మందికి ప్రమాద బీమా చెక్కులు 1 కోటి రూపాయలు. అలాగే ఆసుపత్రి ఖర్చులకు 9 మందికి 2,63,000/ రూపాయలు మొత్తం 1,02,63,000/ అనకాపల్లి నియోజకవర్గంలో జనసేన భీమా అందించడం జరిగింది అన్నారు. అనకాపల్లి నియోజకవర్గంలో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి గ్రామస్థాయి మండల స్థాయి వార్డు స్థాయి లలో సాధకులను ఎంపిక చేయడం జరిగిందని, వీరందరూ ప్రధానపాత్ర వహించి ఉత్సాహంగా పాల్గొని అతి ఎక్కువ సభ్యత్వ నమోదు చేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్రమంగా మద్యం రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్టు

కసింకోట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

కసింకోట సిఐ అల్లు స్వామి నాయుడు ఆదేశాల మేరకు, కశింకోట పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా మద్యం రవాణా చేసి అమ్మకానికి తీసుకువెళ్తున్న వ్యక్తిని పట్టుకున్నామనీ ఎస్సై పి. మనోజ్ కుమార్ తెలిపారు.22న పోలీస్ సిబ్బంది పిసి రామి రెడ్డి తో కలిసి గస్తీ నిర్వహిస్తుండగా, తాళ్ళపాలెం గ్రామ శివారులో ఒక వ్యక్తి అనుమానాస్పదంగా తెల్లని గోనె సంచి మూటతో కనిపించాడు. పోలీసులు గమనించగానే అతడు పారిపోవడానికి ప్రయత్నించగా, వెంటనే అతడిని పట్టుకొని విచారించడమైనదని చెప్పారు. విచారణలో అతడు తన పేరు కొణతాల కాశీవిశ్వనాథం, వయస్సు 43 సంవత్సరాలు, నివాసం తుమ్మపాల గ్రామం, అనకాపల్లి మండలం అని తెలిపాడు. ప్రభుత్వ అనుమతులు లేదా లైసెన్స్ లేకుండా మద్యం బాటిళ్లు కొనుగోలు చేసి, ఎక్కువ ధరకు అమ్మేందుకు తీసుకువెళ్తున్నట్లు అంగీకరించాడనీ తెలిపారు. వ్యక్తి వద్ద ఉన్న తెల్లని గోనె సంచిని పరిశీలించగా, అందులో బెంగళూరు విస్కీ - 180 ఎంఎల్ మద్యం బాటిళ్లు 20 లు లభించాయి. వాటి మొత్తం విలువ రూ.1,980/. ప్రభుత్వ అనుమతులు లేకుండా మద్యం రవాణా చేయడం, అమ్మకం నేరమని తెలియజేసి, నిందితుడిని, మద్యం బాటిళ్లను స్వాధీనపరచుకున్నామని చెప్పారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి, తదుపరి చట్టపరమైన చర్యలు చేపడుతున్నట్లు ఎస్సై మనోజ్ కుమార్ తెలిపారు.

ఉపమాక వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణ ఏర్పాట్లు..

- టిడిపి నాయకులు పరిశీలన.!

(నక్కపల్లి, ప్రభాతవార్త)

రాష్ట్ర హోమ్, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు ఆలయంలో జరుగుతున్న వార్షిక కళ్యాణ ఏర్పాట్లను నియోజవర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, జిల్లా తెలుగుదేశం ఉపాధ్యక్షులు కురందాసు నూకరాజు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు, నక్కపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి లు ఆదివారం పరిశీలించారు.స్వామివారి కళ్యాణానికి పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉందని, భక్తులుకు త్రాగునీరు, ప్రసాదాలు, మజ్జిగ అందేలా చూడాలని, దర్శనానికి ఇబ్బంది కలగకుండా తగిన ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆలయ అధికారులతో మాట్లాడారు. కల్యాణ ఉత్సవాలకు సంబంధించి రాష్ట్ర హోం మంత్రి ఈనెల 26 వ తేదీన వచ్చి ఏర్పాట్లు పరిశీలిస్తారని ఈ సందర్భంగా చెప్పారు. ఏర్పాట్లపై టిడిపి నాయకులు టీటీడీ సివిల్ డి ఈ ఆనందరామ్,సివిల్ ఏ ఈ శివరామరాజు,ఆలయ ఇన్స్పెక్టర్ కుర్మేశ్వరరావు లతో మాట్లాడుతూ ఆలయానికి వేస్తున్న రంగులు చూసి సంతోషం వ్యక్తం చేశారు. వారితోపాటు తెలుగుదేశం పార్టీ ఉపమాక గ్రామ శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి శ్రీను, టీడీపీ నాయకులు కొంకిపూడి దొరబాబు, తోలేటి శ్రీను, కొప్పిశెట్టి హరిబాబు తదితరులు ఉన్నారు .

పార్టీ శ్రేణుల్లో సరికొత్త జోసెఫ్‌ను నింపిన టిడిపి జిల్లా కార్యాలయ శంకుస్థాపన

- ప్రధాన అతిథులుగా రాజకీయ కురువృద్ధులు దాడి, పప్పల

అనకాపల్లి ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త)

అధికార తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్రమైన అనకాపల్లిలో సొంత భవనం నిర్మాణానికి సిద్ధమైంది. మండలంలోని కొత్తూరు గ్రామంలో సుమారు రెండు ఎకరాలు స్థలంలో పార్టీ నూతన కార్యాలయం నిర్మాణానికి ఆదివారం అట్టహాసంగా శంకుస్థాపన చేశారు. జిల్లా మంత్రి వంగలపూడి అనితతో పాటు సీనియర్ రాజకీయవాదులు మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, పార్లమెంట్ మాజీ సభ్యులు అప్పల చలపతిరావు, మరో మాజీ మంత్రి మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి ప్రధాన అతిథులుగా విచ్చేశారు. సుదీర్ఘకాలం తర్వాత జిల్లా తెలుగుదేశం పార్టీలో సీనియర్ రాజకీయవాదులైన మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, మాజీ ఎంపీ చలపతిరావు ఈ కార్యక్రమానికి హాజరు కావడం పార్టీ శ్రేణుల్లో సరికొత్త జోష్ ను నింపింది. ఇద్దరు సీనియర్ నేతలతో జిల్లా మంత్రి వంగలపూడి అనిత ను సైతం ముగ్గురికి ఒకే గజమాలు వేసి పార్టీ నేతలు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. సుదీర్ఘ చరిత్ర కలిగిన తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్రమైన అనకాపల్లిలో నూతనంగా భవనం ఏర్పాటు చేసుకోవడం తమకు ఎంతో ఆనందంగా ఉందని సీనియర్ నేతలు చలపతిరావు వీరభద్రరావు పార్టీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ మాజీ శాసనసభ్యులు పీలా